www.ninadam.co.in

# నినాదం

తెలుగు దినపత్రిక

గురువారం 24- 4 - 2025 | సంపుటి : 21 | సంచిక : 215 | పేజీలు : 12 + 8 వెల : రూ. 7/-

నిఖార్సైన జర్నలిజం

Published from **Vijayawada** Circulated from Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## మద్యం కుంభకోణంలో మరో నిందితుడు అరెస్ట్



2వ పేజిలో..

TV3 CHANNEL

## ఆర్టీసీ బస్సుకు తృటిలో తప్పిన పెను ప్రమాదం..

2లో.

ఉగ్రదాడిలో ఆంధ్రావాసుల

## దుర్మరణం..

సీఎం చంద్రబాబు సంతాపం



**అమరావతి, (నినాదం):** పహల్గాంలో ఉగ్రదాడిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. అందులో ఒకరు విశాఖ పట్నంకు చెందిన రిటైర్డ్ బ్యాంక్‌ఎంప్లాయ్ చంద్రమౌళి కాగా.. మరొకరు నెల్లూరు జిల్లా కావలికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ మధుసూదన్ ఉన్నారు. ఈమేరకు ఇవాళవారి మృతి పట్ల సీఎం చంద్రబాబు సంతాపం వ్యక్తం చేశారు.అదేవిధంగా మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

మృతులకు రూ.10 లక్షల

## పరిహారం

చంద్రబాబు



ఉగ్ర రక్కసిపై

## గళమెత్తిన కశ్మీర్..

ఆరేళ్లలో తొలిసారి బంద్!



ఉగ్ర రక్కసికి జమ్మూ కశ్మీర్ మరో సారి ఉలిక్కిపడింది. పహల్గాంలో చోటుచేసుకున్న ఉగ్రదాడితో స్థానికుల్లో తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి.దీంతో శ్రీనగర్ సహా స్థానికంగా అనేక ప్రాంతాల్లో స్వచ్ఛందంగా బంద్ పాటించారు. వీధుల్లోకి వచ్చి నిరస నలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీఅధ్యక్షురాలు మెహబూబా ముఫ్తీ మాట్లాడుతూ..దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పారు. తాజా ఘటనతో కశ్మీరీలు సిగ్గుతో తల దించుకుంటున్నారని అన్నారు. అటు నేషనల్ కాన్ఫరెన్స్ కూడా లాల్‌చౌక్ సెంటర్‌లో నిరసన కార్యక్రమం చేపట్టింది.

2వ పేజిలో..

పహల్గామ్ ఉగ్రదాడికి కారకులైనవారిని విడిచి పెట్టబోమని కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ హెచ్చరించారు. దుర్మార్గపు చర్యలను సహించే ప్రసక్తే లేదని తెలిపారు. బుధవారం ఆయన అర్జున్ సింగ్ స్మారక ఉపన్యాసంలో మాట్లాడారు. ఉగ్రవాదం పట్ల భారత్ జీరో టాలరెన్స్ విధా నాన్ని అనుసరిస్తోందని, నేరస్థులను చట్టం ముందు నిలబెట్టడానికి ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందన్నారు.

న్యూఢిల్లీ, (నినాదం):

ఉగ్రదాడి దోషులను

# విడిచిపెట్టబోము

కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్



ఉగ్రదాడి ఎఫెక్ట్...

రాష్ట్రాన్ని వీడుతున్న

## టూరిస్టులు



## టెన్త్ ఫలితాలు విద్యార్థినికి 600/600 మార్కులు

**కాకినాడ, (నినాదం):** ఏపీ టెన్త్ ఫలితాల్లో ఓ విద్యార్థిని అరుదైన ఘనత సాధించింది. కాకినాడకు చెందిన నేహాంజని అనే బాలికకు 600/600 మార్కులు వచ్చాయి. నగరంలోని భాష్యం పాఠశాలలో బాలిక చదువుతోంది. మరోవైపు ఎలమంచిలి శ్రీచైతన్య స్కూల్‌లో చదువుతున్న ఎండ అనీష అనే విద్యార్థిని 599 మార్కులు సాధించింది. పల్నాడు జిల్లాలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థినికి 598 మార్కులు వచ్చాయి. ఒప్పిచర్ల జడ్పీ హైస్కూల్‌లో చదువుతున్న పావని చంద్రిక ఈ ఘనత సాధించింది. ఆమెను హెచ్‌ఎం విజయ లలిత, తోటి ఉపాధ్యాయులు, గ్రామస్థులు అభినందించారు.




# 53 చోట్ల కత్తిపోట్లు

ఆ కిరాతకుల్ని వదిలిపెట్టం: సీఎం చంద్రబాబు

**ఒంగోలు, (నినాదం)**

తెదేపా నేత వీరయ్య చౌదరి హత్యోదంతంపై సీఎం చంద్రబాబు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. నాగులుప్పలపాడు మండలంలోని అమ్మనబ్రోలుకు వెళ్లిన ముఖ్యమంత్రి.. వీరయ్య చౌదరి భౌతిక కాయానికి నివాళులర్పించి ఆయన కుటుంబ సభ్యుల్ని ఓదార్చి ధైర్యం చెప్పారు. అనంతరం చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ.. ఈ ఘటనపై అన్ని కోణాల్లో ముమ్మర దర్యాప్తు జరుగుతోందని, 12 బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తెదేపా ప్రభుత్వ హయాంలో హింసకు తావులేదన్నారు. ఈ దుర్మార్గానికి పాల్పడిన వారిని ఎట్టిపరిస్థితుల్లో వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు.



**దిల్లీలో ఉండగా తెలిసింది..**

**గొప్ప నేతను కోల్పోవడం బాధాకరం**

"నేను దిల్లీలో ఉన్నప్పుడు ఈవార్త తెలిసింది. వెంటనే ఎస్పీతో మాట్లాడాను. ఈ హత్య జరిగిన విధానం చూస్తే.. కరడుగట్టిన నేరస్థులు సైతం చేయని రీతిలో ఉంది. భౌతికకాయంపై 53 చోట్ల కత్తిపోట్లు ఉన్నాయి. ఇదిచూసిన తర్వాత రాష్ట్రంలో ఇలాంటి ఘోరమైన వ్యక్తులు కూడా ఉన్నారా? అనిపిస్తోంది. వీరయ్య చౌదరి మంచి నాయకుడు. సమర్థమంతమైన వ్యక్తి. యువగళం సందర్భంలో 100 రోజుల పాటు లోకేశ్‌తో తిరిగారు. అమరావతి రైతుల పాదయాత్ర సమ యంలో అండగా నిలబడ్డారు. పార్టీకి ఒక సమర్థమైన వ్యక్తిగా పనిచేశారు. ఈ మండలంలో 10వేల ఓట్లు మెజార్టీ సాధించే పరిస్థితులో ఉన్నాడంటే ఎంత మంచి నాయకుడో అర్థం చేసుకోవచ్చు. ఇలాంటి మంచి నేతను కోల్పోవడం బాధాకరం. వీరయ్య చౌదరి హత్యకు కారణాల్ని పరిశీలిస్తున్నాం. వ్యక్తిగత కక్షలా.. ఆర్థిక వ్యవహారాలా? రాజకీయంగా ఎదుగుదల తట్టుకోలేక చేశారా? అనే కోణంలో దర్యాప్తు జరుగుతోంది.


2వ పేజిలో..

పహల్గాం ఉగ్రదాడి..

## తీవ్రంగా కలచివేస్తోంది

డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్

**పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి తనను తీవ్రంగా కలచివేస్తోందని ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అన్నారు.ఈ దాడిలో మరణిం చిన వారి కుటుంబాలకు సాను భూతి తెలుపుతూ జనసేన పార్టీ రెండు తెలుగు రాష్ట్రాల్లో 3 రోజులు సంతాప దినాలు పాటించనున్నట్లు తెలిపారు.**



**- అమరావతి, (నినాదం)**

"పహల్గాంలో జరిగిన దారుణమైన దాడి తీవ్రంగా కలచివేస్తోంది. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నా. వారి గౌరవార్థం జనసేన పార్టీ తెలుగు రాష్ట్రాల్లో మూడు రోజులపాటు సంతాప దినాలను పాటిస్తుంది. మా పార్టీ జెండాను అవనతం చేస్తున్నాం. ఈ క్లిష్ట సమయంలో దృఢంగా ఉందాం. మన భారత ఐక్యతను ఉగ్రవాదం విచ్ఛిన్నం చేయలేదు. ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుంది. ఇలాంటి దారుణాలు మరోసారి జరగ కుండా చూడాలి. మన సాయుధ దళాలపై నాకు పూర్తి నమ్మకం ఉంది. సమష్టిగా మనం దీన్ని అధిగ మిద్దాం.. కలిసి కట్టుగా ఉందాం" అని పవన్ పోస్ట్ చేశారు. ఉగ్ర దాడిని ఖండిస్తూ మంగళగిరి లోని జనసేన కార్యాలయంలో పార్టీ జెండాను అవనతం చేశారు.

## నటి జత్వానీ అక్రమ అరెస్ట్ కేసు

**పీఎస్ఆర్ ఆదేశాలతో ఫోర్జరీ డాక్యుమెంట్లతో ఫేక్ ఆధారాలు..**

అంజేయులు రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు



**అమరావతి, (నినాదం):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నటి జత్వానీ అక్రమ అరెస్ట్‌కేసు .పోలీసులు, ఇతర అధికారులు మెడకు చుట్టుకుంది. నాడు ఈ కేసులో కీలకంగా వ్యవహరించిన అధికారులను ఏపీ పోలీసులు అరెస్ట్ చేసి విచారిస్తున్నారు. ఇందులో భాగంగా.. సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులును అరెస్ట్ చేసిన పోలీసులు విచారణ అనంతరం ఆరోగ్య పరీక్షలు నిర్వహించి.. కోర్టు ఆదేశాల మేరకు విజయవాడ సబ్ జైలుకు తరలించారు. ఈ కేసులో పోలీసులు దాఖలు చేసిన రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ముంబైకు చెందిన నటీ జత్వానీని ఎలాగైన కేసు నమోదు చేయాలని ఐపీఎస్ అధికారులు అయిన కాంతిరాణా, విశాల్ గున్నీ లకు ఆదేశాలు ఇచ్చినట్లు స్పష్టం చేశారు. అలాగే మహి ళపై కేసు నమోదుకు అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి ప్రభా వితం చేశారని, పోలీసుల రిపోర్టులో స్పష్టం చేశారు. అయితే పీఎస్ఆర్ ఆదేశాలతో ఆయా పోలీస్ అధికారులు ఫోర్జరీ డాక్యుమెంట్లతో ఫేక్ ఆధారాలను కల్పించి.. రిపోర్టులో వెల్లడించినట్లు రిమాండ్ రిపోర్టులో పోలీసులు తెలిపారు.



## పొగాకు బస్తాలకు నిప్పు

గిట్టుబాటు ధర లేక ఆందోళనలో రైతులు

2లో..

**నందికొట్కూరు,(నినాదం):**

పొగాకు రైతుల కడుపు మండింది. పండించిన పంటకు గిట్టు బాటు ధర లేకపోవడంతో మనోవేదనకు గురైయ్యారు. ఈ క్రమంలో పొగాకు బస్తాలకు నిప్పు పెట్టి జాతీయ రహదారిపై ఆందోళనకు దిగారు. కంపెనీ యాజమాన్యం నిర్ణయించిన ధరకే పొగాకు కొనుగోలు చేయాలని లేని పక్షంలో ఆత్మహత్యలే శరణ్యం అంటూ నిరసన చేపట్టారు.

## బాలికలదే పైచేయి

**10 ఫలితాల్లో**

**81.14 శాతం ఉత్తీర్ణత**



పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 81.14శాతం ఉత్తీర్ణత నమోదైంది. పరీక్షలకు మొత్తం 6,14,459 మంది విద్యార్థులు హాజరుకాగా.. వారిలో 4,98,585 మంది పాసైనట్లు మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఉత్తీర్ణులైన విద్యార్థులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఫలితాల్లో 93.90శాతం ఉత్తీర్ణతతో పార్వతీపురం మన్యం జిల్లా అగ్రస్థానం,. అల్లూరి సీతారామరాజు జిల్లా చివరిస్థానంలో నిలిచింది. బాలికల్లో 84.09శాతం, బాలురలో 78.31 శాతం పాసయ్యారు. 1,680 పాఠశాలలు శతశాతం ఉత్తీర్ణత సాధించాయి. మే 19 నుంచి 28 వరకు పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు.

## ఆ ఘటన గురించి విని షాకయ్యాను..

మాజీ సీఎం సంచలన ట్వీట్

**అమరావతి, (నినాదం):**

**జమ్మూ కాశ్మీర్‌లో పహల్గాంలో టూరిస్టులపై జరిగిన ఉగ్రదాడి ఘటనను ఏపీ మాజీ సీఎం, వైసీపీ నేత వైఎస్ జగన్ తీవ్రంగా ఖండించారు. మంగళవారం జమ్మూకాశ్మీర్ పహల్గామ్ ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రమూకలు దాడి చేసిన ఘటన దేశాన్నే కుదిపేసింది. ఈ ఉగ్రదాడిలో 28 మంది మృతి చెందారు. అక్కడికి వెళ్లిన టూరిస్టులను మతం గురించి అడిగి మరీ ముష్కరులు కాల్చి చంపారు.**



ఈ అమానుష ఘటనపై మాజీ సీఎం జగన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ క్రమంలో పహల్గామ్ ఉగ్రదాడి ఘటన గురించి విని షాకయ్యానని తెలి పారు. ఈ పిరికిపం దల హింసాత్మక చర్యలను వైఎస్ జగన్ తీవ్రంగా ఖండించారు. ఉగ్రదాడి ఘటనలో మృతి చెందిన కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని తెలియ జేశారు. పర్యాటకు లను అమానవీయంగా చంపే శారని అన్నారు. ఏపీకి చెందిన ఇద్దరు వ్యక్తులు ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోవడం మన సును కలచివేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం అండగా నిలవాలని మాజీ సీఎం జగన్ ట్విట్టర్ వేదికగా కోరారు.

చైనాపై సుంకాలు

## తగ్గుతాయి..

సున్నాకు మాత్రం రావు: ట్రంప్

2లో..




**వాషింగ్టన్, (నినాదం):** చైనా ఉత్పత్తులపై అగ్రరాజ్యం 145 శాతం సుంకాలు విధించిన విషయం తెలి సిందే. చైనా ప్రతీకార చర్యల ఫలితంగా ఆదేశ ఉత్పత్తులపై టారిఫ్‌లను 245 శాతం పెంచుతున్నట్లు అమెరికా ప్రకటిం చడంతో ప్రపంచంలోని రెండుఅతిపెద్ద ఆర్థికవ్యవస్థల మధ్య వాణిజ్యయుద్ధం తారస్థాయికి చేరింది. కాగా ఈ విషయంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. చైనా నుంచి దిగుమతి చేసుకొనే వస్తువులపై సుం కాలు గణనీయంగా తగ్గుతాయని.. కానీ సున్నా మాత్రం కావని అన్నారు. భవిష్యత్తులో చైనాతో జరగనున్న చర్చల్లో బీజింగ్‌తో స్నేహపూర్వక సంబంధాలు కొనసాగించడానికి ప్రయత్నిస్తానన్నారు.

## అమ్మోనియం గ్యాస్ లీక్..

ఐదుగురికి తీవ్ర గాయాలు

**పశ్చిమ గోదావరి జిల్లా, నినాదం):** రొయ్యల పరిశ్రమలో గ్యాస్ లీక్ అయింది. రోజు మాదిరిగా కార్మికులు పని చేస్తున్నారు. అయితే ఒక్కసారిగా గ్యాస్ పైప్ పగిలింది. దీంతో ముగ్గురు కార్మికులు గాయపడ్డారు. ఈ దాటికి భవనం స్లాబ్ పెచ్చులూడిపోయాయి. ఈ ఘటనలో మరోఇద్దరు కార్మికులకు గాయాలు కావడంతో మొత్తం ఐదుగురిని ఆస్పత్రికి తరలించారు. పశ్చిమ గోదావరి జిల్లా మొగల్లులో వశిష్ట మెరైన్ రొయ్యల పరిశ్రమ ఉంది. రోజూ మాదిరిగానే ఫ్రిడ్జ్‌ను కూలింగ్ చేసేందుకు అమ్మోనియం గ్యాస్‌ను పంపుతున్నారు. అయితే ఒక్కసారిగా పైప్ పగిలిపోయింది. ఈ ఘటనలో పశ్చిమబెంగాల్, అస్సాం,ఒడిసాకు చెందిన కార్మికులు గాయపడ్డారు. వీరిని ఐసీయూలో ఉంచి చికిత్స అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



నీటి ఎద్దడి నివారణను

## ఛాలెంజ్‌గా తీసుకోవాలి'..

**అధికారులకు మంత్రి నాదెండ్ల దిశానిర్దేశం**



**ఏలూరు, (నినాదం):** అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల లక్ష్యాలు సాధించడానికి అధికారులు కలిసి కట్టుగా పనిచేయాలని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ దిశా నిర్దేశం చేశారు. స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో ల్యాండ్ అసైన్మెంట్ ఇతర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పై జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు.

2లో..

# ఉగ్ర రక్కసిపై గళమెత్తిన కశ్మీర్..

ఉగ్ర రక్కసికి జమ్మూ కశ్మీర్ మరోసారి ఉలిక్కి పడింది. పహల్గాంలో చోటుచేసుకున్న ఉగ్రదాడితో స్థానికుల్లో తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. దీంతో శ్రీనగర్ సహా స్థానికంగా అనేక ప్రాంతాల్లో స్వచ్ఛందంగా బంద్ పాటించారు. వీధుల్లోకి వచ్చి నిరసనలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తీ మాట్లాడుతూ.. దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పారు. తాజా ఘటనతో కశ్మీరీలు సిగ్గుతో తల దించుకుంటున్నారని అన్నారు. అటు నేషనల్ కాన్ఫరెన్స్ కూడా లాల్‌చౌక్ సెంటర్‌లో నిరసన కార్యక్రమం చేపట్టింది.

**ఆరేళ్లలో తొలిసారి..**

రాజకీయ పార్టీలు సహా అన్ని వర్గాల ప్రజలు ఉగ్ర చర్యలను ఖండిస్తూ నిరసనలు చేపట్టారు. ఈ క్రమంలో శ్రీనగర్ సహా అనేక చోట్ల బంద్ పాటించారు. కశ్మీర్ ఆర్థిక వ్యవస్థ మూలాలను దెబ్బతీశారని ఉగ్రవాదులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే, ఇటీవలి కాలంలో దుకాణాలు మూతపడటం ఇదే తొలిసారి. ఆగస్టు 2019కు ముందు ఇక్కడ ఇటువంటివి సర్వసాధారణం కాగా.. ఆర్టికల్ 370 రద్దు తర్వాత, గత ఆరేళ్లలో కశ్మీర్‌లో బంద్ పాటించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం.

**పహల్గాం ఉగ్ర దాడి.. పాక్ ఆర్మీ చీఫ్ ఉసిగొల్పారా..?**

"ఇటువంటివి మళ్లీ పునరావృతం కాకూడదు. కశ్మీర్ పేరుతో, ఏదైనా వర్గం పేరుతో ఇలాంటివి మరోసారి జరగకూడదు. అమాయకుల ప్రాణాలు తీయడం అంటే మొత్తం మానవాళినే చంపడంతో సమానం" అని హాజీ బాషిర్ అహ్మద్ అనే శ్రీనగర్ వాసి మీడియాతో పేర్కొన్నాడు. వీలైనంత త్వరగా ఉగ్రవాద మూలాలను పెకిలివేసేలా చర్యలు చేపట్టాలని స్థానిక పండ్ల వ్యాపారి జీఎం బాండే పేర్కొన్నాడు. కశ్మీరీ



ప్రజలు ఉగ్రవాదానికి ఎప్పుడూ వ్యతిరేకమేనన్నాడు. అయితే, కశ్మీరీ సమాజాన్ని కించపరచడం, స్థానిక ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసేందుకు కుట్రలు జరుగుతున్నాయని అన్నారు. ఉగ్రవాద నిర్మూలనకు ప్రభుత్వం ఏం చర్య తీసుకున్నా తాము మద్దతు ఇస్తామన్నారు.

**ప్రపంచానికి సందేశం చాటేందుకే..**

ఉత్తర కశ్మీర్‌లోని కుప్వారా జిల్లా హంద్వారాలో నిరసనలు చేపట్టారు. ఉగ్ర చర్యకు వ్యతిరేకంగా దక్షిణ కశ్మీర్‌లోనూ నిరసనలు వెల్లువెత్తాయి. 2016లో హిజ్‌బుల్ ముజాహిదీన్ ఉగ్రవాది బుర్హాన్ వానీ హతమైన తర్వాత ఇదే విధంగా స్థానికులు వీధుల్లోకి వచ్చారు. కశ్మీరీలు ఉగ్రవాదంతో లేరనే సందేశాన్ని ప్రపంచానికి చాటేందుకే ఈ నిరసనలు చేస్తున్నామని, పర్యటకులపై దాడిని ఖండిస్తున్నామని స్థానిక సామాజిక కార్యకర్త తౌసీఫ్ అహ్మద్ పేర్కొన్నారు.

దాడికి పాల్పడినవారు జమ్మూ కశ్మీర్ ప్రజల మేలు కోరే వారు కాదని నేషనల్ కాన్ఫరెన్స్ నేత, శ్రీనగర్ ఎంపీ అగా సయ్యద్ రుహుల్లా మెహ్‌దీ పేర్కొన్నారు. నిందితులను త్వరలోనే పట్టుకొని చట్టం ముందు నిలబెడుతామన్నారు. రాంబన్ జిల్లాలోనూ నిరసనలు జరిగాయి. ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడిన ఘటనలతో విలవిలలాడుతున్నప్పటికీ.. ఉగ్రదాడికి నిరసనగా బంద్ పాటించి శాంతియుతంగా నిరసనలు చేపట్టారు. ఈ పట్టణ చరిత్రలో తొలిసారిగా హిందూ, ముస్లిం వర్గాలు కలిసి ఉగ్రచర్యకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం గమనార్హం.

## ఉగ్రదాడిలో ఆంధ్రావాసుల దుర్మరణం
### సీఎం చంద్రబాబు సంతాపం

**అమరావతి, (నినాదం):** పహల్గాంలో ఉగ్రదాడిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. అందులో ఒకరు విశాఖపట్నం కు చెందిన రిటైర్డ్ బ్యాంక్ ఎంప్లాయ్ చంద్రమౌళి కాగా.. మరొకరు నెల్లూరు జిల్లా కావలికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ మధుసూదన్ ఉన్నారు. ఈ మేరకు ఇవాళ వారి మృతి పట్ల సీఎం చంద్రబాబు సంతాపం వ్యక్తం చేశారు. అదేవిధంగా మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం ఆయన చంద్రబాబు మాట్లాడుతూ.. ఈ నష్టాన్ని భరించే శక్తి బాధిత కుటుంబాలకు ఇవ్వాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని అన్నారు. ఉగ్రవాద చర్యలు సమాజంపై ఒక మాయని మచ్చ అని ఆగ్రహం వ్యక్తం చేశారు.కాగా, పహల్గాం ఉగ్రదాడిలో విశాఖపట్నం కు చెందిన రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగి చంద్రమౌళి దుర్మరణం పాలయ్యారు. ఉగ్రవాదులకు చంద్రమౌళి ఎదురుపడగా.. పారిపోతున్న క్రమంలో వెటాడి.. వెంటాడి మరి ఉగ్రవాదులు అతడిని కాల్చి చంపారు. చంపొద్దని వేడుకున్నా.. 'ఏదైనా ఉంటే వెళ్లి మీ ప్రధాని మోడీకి చెప్పుకోండి' అంటూ చంద్రమౌళిపై విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. తీవ్ర గాయాలతో అతడు అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. అయితే, కాల్పులు జరిగిన సుమారు 3 గంటల అనంతరం చంద్రమౌళి మృతదేహాన్ని సహచర టూరిస్టులు గుర్తించారు. విషయం తెలుసుకున్న మృతుడి కుటుంబ సభ్యులు హుటాహుటిన పహల్గాంకు బయలుదేరారు. ఇక దాడిలో నెల్లూరు జిల్లా కావలికి చెందని మధుసూదన్ ప్రాణాలు కోల్పోయారు. అయితే, మధుసూదన్ కుటుంబం ఇటీవలే బెంగళూరు లో స్థిరపడింది. ఈ క్రమంలోనే ఆయన ఫ్యామిలీతో కలిసి కశ్మీర్ పర్యటనకు వెళ్లగా మధుసూదన్‌పై ఉగ్రవాదులు కాల్పులు జరపడంతో అతడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు.

## ఉగ్రదాడి ఎఫెక్ట్...
## రాష్ట్రాన్ని వీడుతున్న టూరిస్టులు

**పహల్గామ్ :** జమ్ముకాశ్మీర్లోని పహల్గామ్‌లో మంగళవారం ఉగ్రవాదులు టూరిస్టుల మీద కాల్పులు జరిపిన సంగతి తెలిసిందే. ఈ దాడిలో 28 మంది మరణించగా.. మరో 20 మంది ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనకు సంబంధించిన పలు వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ భీకర ఉగ్రదాడికి వణికిపోయిన పర్యాటకులు కాశ్మీర్ ను వీడుతున్నారు. బుధవారం కేవలం 6 గంటల్లోనే 2 ఓ విమానాల్లో 3400 మంది ప్రయాణికులు రాష్ట్రాన్ని వదిలి వెళ్లిపోయారు. శ్రీనగర్ ఎయిర్పోర్టులో పర్యాటకుల రద్దీ పెరగడంతో.. వారికి విమానాశ్రయ సిబ్బంది ఆహారం, నీళ్ళు అందించారు. ప్రయాణికులను చెరవేసేందుకు మరిన్ని ఫ్లైట్లు అందుబాటులో ఉంచుతామని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. కాగా జమ్ము కాశ్మీర్లో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులపై ఆ రాష్ట్ర సీఎం ఒమర్ అబ్దులా స్పందించారు. పర్యాటకులు రాష్ట్రాన్ని వీడుతుంటే బాధగా ఉందన్నారు. అయినప్పటికీ వారి పరిస్థితిని అర్థం చేసుకోగలను అని తెలిపారు. అదనపు విమానాలతోపాటు రోడ్డు మార్గంలోనూ పర్యాటకులకు రవాణా సౌకర్యాలు కల్పిస్తున్నట్టు వెల్లడించారు.

## పర్యాటకులపై కాల్పులు..
## అత్యంత హేయమైన చర్య:
### మంత్రి పార్థసారథి



**పహల్గామ్:** జమ్మూ కాశ్మీర్‌లోని బైసరన్, పహల్గామ్, అనంత్‌నాగ్‌లలో అమాయక పర్యాటకులు, స్థానికులపై నిన్న(మంగళవారం) జరిగిన ఉగ్రదాడిని ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాలశాఖమంత్రి కొలుసు పార్థసారధి తీవ్రంగా ఖండించారు. దీనిని హేయమైన చర్యగా ఆయన పేర్కొన్నారు. 30 మంది అమాయ కుల ప్రాణాలు బలిగొన్న, అనేక మందిని గాయపరిచిన సంఘటన అనాగరిక చర్య అన్నారు. మానవత్వం, శాంతి, కాశ్మీర్ ఆతిథ్య స్ఫూర్తిపై దాడిగా ఆయన పేర్కొన్నారు. బాధితుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను అన్నారు. నాగరిక సమాజంలో ఎటువంటి హింసకు స్థానం లేదన్నారు. అత్యంత హేయమైన దాడికి పాల్పడిన హంతకులు, వెనుక ఉన్న వారిని న్యాయస్థానం ముందుకు తీసుకురావాలన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా జమ్మూ కాశ్మీర్ ప్రజలతో సంఘీభావంగా భారత్ ఐక్యంగా నిలుస్తుందని మంత్రి పేర్కొన్నారు.

## పహల్గం ఉగ్రదాడి మృతులకు
### రూ.10 లక్షల పరిహారం: చంద్రబాబు

**వాషింగ్టన్, (నినాదం)::** పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి లో మృతి చెందిన ఏపీ వాసులకు సీఎం చంద్రబాబు నాయుడు నష్ట పరిహారం ప్రకటించారు. ఉగ్రదాడిలో మృతి చెందిన చంద్రమౌళి కి బుధవారం వైజాగ్ లో నివాళులు అర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఉగ్రదాడి అనాగరిక చర్యగా పేర్కొన్నారు. కశ్మీర్లో ఇప్పుడిప్పుడే అభివృద్ధి జరుగుతుండగా.. ఈ దాడితో అవన్నీ కుంటుపడతాయని అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ దాడిని ఖండిచాలని పిలుపునిచ్చిన చంద్రబాబు నాయుడు.. సరిహద్దుల్లో ముష్కరుల చొరబాటును అడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఉగ్రదాడిలో వైజాగ్ కు చెందిన చంద్రమౌళితోపాటు, కావలికి చెందిన మధుసూదన్ రావులు మృతి చెందారన్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరపున రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నట్టు వెల్లడించారు.

## మద్యం కుంభకోణంలో
## మరో నిందితుడు అరెస్ట్

**అమరావతి, (నినాదం):** ఏపీలో కూటమి ప్రభుత్వం అక్రమాలకు పాల్పడిన వారిపై ప్రత్యేక ఫోకస్ పెట్టింది. ఈ క్రమంలో అక్రమాలకు పాల్పడిన నిందితులు ఎవరైనా సరే అరెస్ట్ చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ తరుణంలో ఏపీ )లో అరెస్టుల పర్వం కొనసాగుతోంది. ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. మద్యం కుంభకోణం వ్యవహారంలో పోలీసులు మరో నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటికే మద్యం కుంభకోణం కేసులో రాజ్ కసిరెడ్డి అరెస్ట్ అయిన విషయం తెలిసిందే. తాజాగా %ూ%8 బూనేటీ చాణక్యను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దుబాయ్ నుంచి వచ్చిన అతడిని హైదరాబాద్‌లో అరెస్ట్ చేసి ఆంధ్రప్రదేశ్‌కి తరలిస్తున్నట్లు సమాచారం. మరోవైపు.. రాజ్ కసిరెడ్డి నాలుగు సార్లు విచారణకు గైర్హాజరయ్యారు. ఈ క్రమంలో సోమవారం సాయంత్రం శంషాబాద్ విమానాశ్రయంలో పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో రాజ్ కసిరెడ్డి విచారణలో పూర్తి వివరాలు వెల్లడించలేదని సిట్ అధికారులు కోర్టులో కస్టడీ పిటిషన్ దాఖలు చేశారు.

# ఉగ్రదాడి దోషులను విడిచిపెట్టబోము..

### కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్

పహల్గామ్ ఉగ్రదాడికి కారకులైన వారిని విడిచి పెట్టబోమని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరించారు. దుర్మార్గపు చర్యలను సహించే ప్రసక్తే లేదని తెలిపారు. బుధవారం ఆయన అర్జన్ సింగ్ స్మారక ఉపన్యాసంలో మాట్లాడారు. ఉగ్రవాదం పట్ల భారత్ జీరో టాలరెన్స్‌విధానాన్ని అనుసరిస్తోందని, నేరస్థులను చట్టం ముందు నిలబెట్టడానికి ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందన్నారు. పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి అమానుషమని, ఇది తీవ్ర దు:ఖాన్ని మిగిల్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దాడి పిరికి పంద చర్య అని వారు ఒక మతాన్ని లక్ష్యంగా చేసుకుని దాడులకు పాల్పడ్డారని వెల్లడించారు. బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. భారత్ ఒక పురాతన నాగరికత కలిగిన దేశమని ఈ తరహా ఉగ్రవాద కార్యకలా పాలకు భయపడే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఘటనకు త్వరలోనే ప్రతీకారం ఉంటుం దని స్పష్టం చేశారు. తమపై దాడి చేసిన వారిని మాత్రమే గాక తెర వెనుక దాగి ఉన్న వారిని సైతం లక్ష్యంగా చేసుకుంటామన్నారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో ఐక్యంగా ఉన్నామన్నారు. భారత్‌పై కుట్రలకు పాల్పడేవారిని గుర్తిస్తామని తెలిపారు. కాగా, జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో 27 మంది టూరిస్టులు ప్రాణాలు కోల్పోయా రు. ఈ దాడికి లష్కరే తోయిబాకు చెందిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ బాధ్యత వహించింది.

# 53 చోట్ల కత్తిపోట్లు.. ఆ కిరాతకుల్ని వదిలిపెట్టం

**సమాచారం తెలిస్తే.. సమాచారం ఇవ్వండి**

విభేదాలు వచ్చినప్పుడు హత్యలు చేయడం రాక్షస మనస్తత్వం. రాష్ట్రంలో ఇలాంటి ఘోరాలు జరగడాన్ని జీర్ణించుకోలేకపోతున్నా. నేర రాజకీయాలు చేసేవారిని ఉపేక్షించం. ఈ ఘటనలో నిందితుల గురించి తెలిస్తే టోల్‌ఫ్రీ నంబర్ 9121104784కు చెప్పాలని కార్యకర్తలు, సామాన్య ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతాం. ఇలాంటి నేరాలకు పాల్పడిన వారిని నూటికి నూరు శాతం పట్టుకొని శిక్షిస్తాం. హత్యా రాజకీయాలు చేసే వ్యక్తులు, హత్యలు చేసే వ్యక్తులకు ఒకటే హెచ్చరిస్తున్నా.. ఇలాంటి తప్పుడు పనులు చేసిన మీరు కూడా చివరకు కాలగర్భంలో కలిసిపోతారని గుర్తుంచుకోండి.

**నిందితుల్ని పట్టుకొని శిక్షించే దాకా వదలం**

వీరయ్య చౌదరి భార్య, కుమారుడితో మాట్లాడుతుంటే.. అసలు వాళ్లకు ఏమీ తెలియదు. ఆయన మిత్రులు, బంధువులతో, డ్రైవర్‌తో మాట్లాడాను. ఈ ఘటన జరిగినప్పుడు ఆఫీస్‌లో ఆయనతో పాటు ఉన్న వ్యక్తినీ మెడపై కత్తి పెట్టి బెదిరించారు. ఎవరూ గుర్తుపట్టకుండా నిందితులు ముసుగు వేసుకొని ఈ కిరాతకానికి ఒడిగట్టారు. ఏది ఏమైనా నిందితుల్ని పట్టుకొని శిక్షించి.. వీరయ్య చౌదరి ఆత్మకు శాంతి కలిగేలా చేస్తాం. ఈ ఘటనకు సంబంధించి ఏ సమాచారం ఉన్నా ఇవ్వండి. ఎవరినీ వదిలిపెట్టం. దొరికే వరకూ గాలిస్తాం. నిందితుల్ని పట్టుకొనే వరకు దర్యాప్తు కొనసాగుతుంది.

**పార్టీ కుటుంబ పెద్దగా నేనున్నా.. అధైర్యపడొద్దు..**

వీరయ్య చౌదరి కుటుంబానికి అండగా ఉంటాం. ఆదుకుంటాం. మా కుటుంబ సభ్యుల మాదిరిగానే చూసుకుంటాం. కార్యకర్తలు ఎవరూ అధైర్యపడొద్దు. పార్టీ కుటుంబ పెద్దగా నేనున్నా. మీకు అండగా ఉంటాను. ఇలాంటి దుర్మార్గులు, నేర రాజకీయాలు చేసేవారిని తుదముట్టించేంత వరకు ఈ పోరాటం ఆగదు. రాష్ట్రంలో గత ఐదేళ్లు చూశాం. నేర చరిత్రకు మళ్లీ ఒకసారి శ్రీకారం చుట్టే పరిస్థితి కనిపించింది. హత్యలు చేయడం నీచమైన, దుర్మార్గమైన చర్య. ఈ హత్యోదంతాన్ని ఛేదించే వరకు పోలీస్ వ్యవస్థ నిద్రపోదు. నిందితుల్ని పట్టుకుంటాం. శిక్షిస్తాం" అని చంద్రబాబు స్పష్టం చేశారు.

# చైనాపై సుంకాలు తగ్గుతాయి..
### సున్నాకు మాత్రం రావు: ట్రంప్

**వాషింగ్టన్, (నినాదం):** చైనా ఉత్పత్తులపై అగ్రరాజ్యం 145 శాతం సుంకాలు విధించిన విషయం తెలిసిందే. చైనా ప్రతీకార చర్యల ఫలితంగా ఆ దేశ ఉత్పత్తులపైటారిఫ్‌లను 245 శాతం పెంచుతున్నట్లు అమెరికా ప్రకటించడంతో ప్రపంచంలోని రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య వాణిజ్యయుద్ధం తారస్థాయికి చేరింది. కాగా ఈ విషయంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. చైనా నుంచి దిగుమతి చేసుకొనే వస్తువులపై సుంకాలు గణనీయంగా తగ్గుతాయని.. కానీ సున్నా మాత్రం కావని అన్నారు. భవిష్యత్తులో చైనాతో జరగనున్న చర్చల్లో బీజింగ్‌తో స్నేహపూర్వక సంబంధాలు కొనసాగించడానికి ప్రయత్నిస్తానన్నారు. అయితే దశాబ్దాల అమెరికా వాణిజ్య విధానాన్ని దెబ్బతీసినందుకు గాను డ్రాగన్ తమతో ఏదైనా ఒక ఒప్పందానికి తప్పక అంగీకారం తెలపాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ప్రస్తుతం తాము చైనాతో జరుపుతున్న వాణిజ్య చర్చలు సజావుగానే జరుగుతున్నాయని.. ఎందుకంటే ప్రతి దేశం అమెరికా మార్కెట్‌లో ఉండాలని కోరుకుంటుందన్నారు. ఆ దేశంతో తాము ఒప్పందాన్ని కుదుర్చుకోవడానికి ఎదురు చూస్తున్నామన్నారు.

కాగా చైనాపై విధిం చిన సుంకాల్లో తగ్గింపులు ఉండొచ్చని ఇప్పటికే ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్ సంకేతాలు ఇచ్చారు. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడి ప్రకటన ప్రాధాన్యం సంతరించు కుంది. ప్రపంచ దేశాలపై సుంకాల విధింపులో భాగంగా వాణిజ్యదేశాలతోపాటు ట్రంప్ చైనా పైనా సుంకాలు విధించిన విషయం తెలిసిందే. దీనికి ధీటుగా గతంలో అమెరికా ఉత్పత్తులపై 84 శాతం సుంకాలను విధించిన డ్రాగన్.. తాజాగా వాటిని 125 శాతానికి పెంచింది. అంతేకాకుండా అమెరికాకు చెందిన బోయింగ్ కంపెనీ విమానాల ఆర్డర్లను తీసుకోవద్దని తమ కంపెనీలను ఆదేశించడం తో పాటు కీలకమైన ఖనిజాల ఎగుమతిని నిలిపివేసింది.

దీంతో ఆగ్రహించిన అగ్రరాజ్యం చైనా ఎగుమతులపై ఏకంగా 245 శాతం సుంకాలు విధిస్తామని ప్రకటించింది. కాగా ఈ తతంగమంతా ఆచరణాత్మక ప్రాముఖ్యత లేనిదని, ఈ చర్యలు దీర్ఘకాలంలో రెండు దేశాలపైనా ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయని చైనా పేర్కొంది.

# నీటి ఎద్దడి నివారణను ఛాలెంజ్‌గా తీసుకోవాలి

ఏలూరు జిల్లాను 5వ స్థానం నుంచి మూడవ స్థానానికి తీసుకురావాలన్నారు. జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి చెందితే ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు. పి-4 కార్యక్రమం కింద ప్రతికుటుంబంలో ఒకరికి ఉపాధి, వ్యాపారవేత్తగా తీసుకురావడానికి అనువైన పరిస్థితులు కల్పించాలన్నారు. దీపం పథకం మొదటి దశలో సబ్సిడీ అందించామని, అదే విధంగా రెండవ దశలో కూడా లబ్ధిదారులకు అందించడంలో ఎంపీడీవోలు, తహశీల్దార్లు సమిష్టిగా సమీక్షించాలన్నారు. హౌసింగ్ విషయంలో కూడా ప్రణాళిక బద్ధంగా వ్యవహరించాలన్నారు.



త్వరలో 9,407 కోట్ల రూపాయలతో తల్లికి వందనం అమలు చేయబోతున్నామన్నారు. కుటుంబంలో ఎంతమంది పిల్లలున్నా తల్లికి వందనం వర్తింప చేస్తామన్నారు. తాగునీటి విషయంలో అత్యధిక ప్రాధాన్యతనిచ్చి నీటి ఎద్దడి నివారణను ఛాలెంజ్‌గా తీసుకోవాలన్నారు. ఇందుకోసం జిల్లా కలెక్టర్ వద్ద అందుబాటులో నిధులు ఉంచారన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే పీజీఆర్‌ఎస్‌లో అందే అర్జీలను వాస్తవ పరిస్థితులను పరిగణలోకి తీసుకొని పరిష్కరించాలని అన్నారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి, జాయింట్ కలెక్టర్ పి. ధాత్రి రెడ్డి, డిఆర్‌ఓ వి. విశ్వేశ్వరరావు, సబ్ కలెక్టర్ స్మరణ్ రాజ్ పాల్గొన్నారు.

## వైసీపీ కార్యకర్తలు
## రౌడీల్లా ప్రవర్తిస్తున్నారు..
### మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఫైర్



**ఒంగోలు, (నినాదం):** ఒంగోలుకు చెందిన టీడీపీ నేత, పార్టీ అధికార ప్రతినిధి ముప్పవరపు వీరయ్య చౌదరి మంగళవారం దారుణ హత్యకు గురైన విషయం తెలిసిందే. పద్మ టవర్స్ లోని తన కార్యాలయంలో ఉన్న ఆయనపై ముసుగులో వచ్చిన ముగ్గురు దుండగులు కత్తులతో మూకుమ్మడిగా దాడులు చేశారు. దీంతో తీవ్రగాయాల పాలైన వీరయ్య చౌదరిని స్థానికులు సమీపం లోని ఆసుపత్రికి తరలించగా.. ఆయన అప్పటికే ప్రాణాలు కోల్పయినట్లుగా ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే వీరయ్య చౌదరి హత్యపై మంత్రి రాంప్ర సాద్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. టీడీపీ నేత హత్య తనను ఎంతగానే బాధించిందని అన్నారు. హత్యా రాజకీయాను ప్రోత్సహించే వారిని ఇక నుంచి వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఫైర్ అయ్యారు. ఈ హత్య విషయంలో నిందితులు ఎంతటి వారైనా తప్పించుకోలేరని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారినా.. వైసీపీ నాయకులు మాత్రం ఇంకా రౌడీల్లా చలామణి అవుతూ ప్రజలకు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని కామెంట్ చేశారు. ఇక వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన లిక్కర్ స్కామ్‌లో ఎంతటివారు ఉన్నా వదలిపెట్టబోమనిహెచ్చరించారు. భూకబ్జాలకుపాల్పడిన పెద్దిరెడ్డి రాంచంద్రారెడ్డి చట్టం నుంచి తప్పించుకోలేరని ధ్వజమెత్తారు. త్వరలోనే మాజీ మంత్రి రోజా , పెద్దిరెడ్డి జైలుకెళ్లడం ఖాయమని మంత్రి రాంప్రసాద్ రెడ్డి అన్నారు.

## ఆర్టీసీ బస్సుకు తృటిలో తప్పిన
## పెను ప్రమాదం.. 55 మంది సేఫ్




**అన్నవరం, (నినాదం):** ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం దేవస్థానంలోని ఘాట్ రోడ్డులో పెను ప్రమాదం తప్పింది. బస్సులో ఉన్న పెళ్లి బృందం ఆ బస్సు వెనక్కి పడుతున్నట్లు అనిపించడంతో తీవ్ర భయాందోళనకు గురయ్యారు. డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించి బస్సును ఆపేశారు. దీంతో బస్సు అక్కడే ఆగిపోయింది. వివరాల్లోకి వెళితే.. నర్సీపట్నం నుంచి అన్నవరం కొండ పైకి పెళ్లి చేయడానికి వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. నర్సీపట్నం నుంచి అన్నవరం కొండపైకి పెళ్లి బస్సు వస్తోంది. ఈ క్రమంలో ఎగువ ఘాట్ రోడ్డులోని మూడో మలుపు తిరుగుతుండగా యాక్సిల్ విరిగిపోవడంతో ఆర్టీసీ బస్సు వెనక్కి దొర్లింది. అయితే సమయస్ఫూర్తితో బస్సు డ్రైవర్ బస్సును నిలిపివేశారు. ఈ ప్రమాద సమయంలో బస్సులో 55 మంది ప్రయాణికులు ఉన్నారు. పెను ప్రమాదం తప్పడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ క్రమంలో ట్రాఫిక్‌కి అంతరాయం కలగకుండా బస్సును ట్రాక్టర్ సాయంతో భద్రతా సిబ్బంది తొలగిస్తున్నారు.

## పొగాకు బస్తాలకు
## నిప్పంటించిన రైతులు..

**నందికొట్కూరు,(నినాదం):**

పొగాకు రైతుల కడుపు మండింది. పండించిన పంటకు గిట్టుబాటు ధర లేకపోవడంతో మనోవేదనకు గురైయ్యారు. ఈ క్రమంలో పొగాకు బస్తాలకు నిప్పు పెట్టి జాతీయ రహదారిపై ఆందోళనకు దిగారు. కంపెనీ యాజమాన్యం నిర్ణయించిన ధరకే పొగాకు కొనుగోలు చేయాలని లేని పక్షంలో ఆత్మహత్యలే శరణ్యం అంటూ నిరసన చేపట్టారు. నంద్యాల జిల్లా నందికొట్కూరు పొగాకు మార్కెట్ వద్ద రైతులు మద్దతు ధర కోసం ఆందోళన చేపట్టారు. అలియన్స్ కంపెనీ యాజమాన్యం క్వింటా రూ.15,500కు పొగాకు కొనుగోలు చేసే విధంగా రైతుల వద్ద అగ్రిమెంట్ చేసుకున్నారు. కానీ కంపెనీ యాజమాన్యం ఆ ధరకు కొనుగోలు చేయ కుండా ఇష్టారాజ్యంగా ధరలు కేటాయిస్తూ రైతులను మోసం చేస్తున్నారని రైతులు పొగాకు మార్కెట్ వద్ద ఆందోళనకు దిగారు. మిడుతూరు మండలం చౌట్కూరు గ్రామానికి చెందిన కేశాలు, ఆంజనేయులు, ఖాజావలి, రామకృష్ణ, వెంకటరమణ, అలీవ్ బాష, మరికొంత మంది రైతులు పొగాకు పంటను మార్కెట్‌కు తీసుకొచ్చారు. కంపెనీ యాజమాన్యం పొగాకు నాణ్యత లేదని కొనుగోలు చేయమని, కేజీ రూ.50నుంచి రూ.70ల ప్రకారం కొనుగోలు చేస్తామని చెప్పడంతో రైతులు ఆగ్రహించారు. అగ్రిమెంట్ ప్రకారం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. యాజమాన్యం రైతుల పట్ల దురుసుగా ప్రవర్తించడంతో రైతులు మనోవేదనకు గురైయ్యారు. ఆగ్రహించిన రైతులు కర్నూలు గుంటూరు జాతీయ రహదారి పై పొగాకు బస్తాలకు నిప్పు పెట్టి ఆందోళన చేపట్టారు. పంటకు మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. రైతుల ఆందోళనతో జాతీయ రహదారి పై భారీగా వాహనాలు రాకపోకలు నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న నందికొట్కూరు టౌన్ ఎస్సై సురేష్ సంఘటన స్థలానికి చేరుకొని రైతులతో చర్చలు జరిపారు. కంపెనీ యాజమాన్యం తో మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తామని రైతులకు హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు.

## వీరయ్య కుటుంబానికి సీఎం పరామర్శ




**అమరావతి, (నినాదం):** రాష్ట్రంలో నిన్న(మంగళవారం) టీడీపీ నేత వీరయ్య చౌదరి దారుణ హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ విషాద ఘటన గురించి తెలుసుకున్న మంత్రు లు, సీఎం చంద్రబాబుదిగ్భ్రాంతి వ్యక్తం చేస్తు న్నారు. ఈక్రమంలో సీఎం చంద్రబాబు బుధవా రం మధ్యా హ్నం అమరావతినుంచి ప్రకాశం జిల్లాకు బయలుదేరారు. ఈక్రమంలో తాజా గా సీఎం చంద్రబాబు ప్రకాశం జిల్లా నాగులు ప్పలపాడు మండలం అమ్మన బ్రోలుకు చేరుకున్నారు. ఈతరుణంలో ఒంగోలు లో హత్యకు గురైన టీడీపీ నేత ముప్పవరపు వీరయ్య చౌదరి కుటుంబాన్ని సీఎం చంద్రబాబు పరామర్శిం చారు. వీరయ్య మృతదేహానికి నివాళులర్పించి అంత్యక్రియల్లో పాల్గొన్నా రు. ఈక్రమంలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. వీరయ్య చౌదరి హత్య కేసుపై అన్ని విధాలుగా దర్యాప్తు జరుపుతున్నట్లు వెల్లడించారు. నిందితులు కోసం 12 బృందాలు గాలింపు చర్యలు చేపట్టారని తెలిపారు. వీరయ్యను దారుణంగా హత్య చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ కోసం వీరయ్య చేసిన సేవలను సీఎం చంద్రబాబు కొనియాడారు.

# అంతా జగన్ ఆదేశాలతోనే..

- పార్టీ ఫండ్ ఎక్కువ వచ్చేలా మద్యం విధానం
- సిట్ విచారణలో గుట్టు విప్పిన కెసిరెడ్డి
- జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డికి ప్రతి నెలా రూ.50-60 కోట్లు
- మిథున్‌రెడ్డి, విజయసాయిరెడ్డి, బాలాజీలకూ వెళ్లేవి
- సత్యప్రసాద్‌కు కన్ఫర్డ్ ఐఏఎస్ ఇస్తామని ప్రలోభపెట్టారు
- మొత్తం ముడుపులు రూ.3,200 కోట్లు
- బంగారం కొనుగోలు, షెల్ కంపెనీలు, స్థిరాస్తి సంస్థల ఖాతాల్లోకి మళ్లింపు
- ముడుపులిచ్చిన కంపెనీలకే సరఫరా ఆర్డర్లు
- రాజ్ కెసిరెడ్డి రిమాండ్ రిపోర్టులో పేర్కొన్న సిట్

**అమరావతి, (నినాదం):** వైకాపా హయాంలో అత్యధికంగా మద్యం సరఫరా ఆర్డర్లు దక్కించుకున్న కంపెనీలు, డిస్టిలరీల నుంచి రాజ్ కెసిరెడ్డి ప్రతి నెలా రూ.50-60 కోట్ల ముడుపులు వసూలు చేసి.. ఆ మొత్తాన్ని నాటి ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, విజయసా యిరెడ్డిలతో పాటు బాలాజీ అనే మరో వ్యక్తికి అందజేసేవారని సిట్ దర్యాప్తులో గుర్తించింది. 2019-24 మధ్య ఇలా ఏకంగా రూ.3,200 కోట్ల ముడుపులు వసూలు చేసినట్లు నిర్ధారించింది. ఈ మొత్తం కుట్ర రూపకల్పన, ముడుపుల వసూళ్ల నెట్‌వర్క్ నిర్వహణలో నాటి సీఎం జగన్‌కు ఐటీ సలహాదారుగా పనిచేసిన రాజ్ కెసిరెడ్డి కీలకపాత్ర పోషించారని తేల్చింది. ఎంపీ మిథున్‌రెడ్డి, విజయసాయిరెడ్డి, ఎస్పీవై ఆగ్రో ఇండస్ట్రీస్ యజమాని సజ్జల శ్రీధర్‌రెడ్డి, అప్పటి సీఎంవో కార్యదర్శి ధనుంజయరెడ్డి, సీఎం ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డి, ఏపీఎస్‌బీసీఎల్ నాటి ఎండీ వాసుదేవరెడ్డి, ప్రత్యేకాధికారి డి.సత్యప్రసాద్‌తో పాటు బాలాజీ అనే వ్యక్తితో కలిసి ఆయన ఇదంతా చేశారని వెల్లడించింది. ప్రభుత్వమే దుకాణాలు నడిపేలా నూతన మద్యం విధానాన్ని రూపొందించే బాధ్యతను నాటి సీఎం జగన్‌మోహన్‌రెడ్డే తనకు అప్పగించారని రాజ్ కెసిరెడ్డి తమ విచారణలో చెప్పారని సిట్ పేర్కొంది.

ప్రభుత్వానికి మరింత ఆదాయం రావటమే కాక పార్టీ ఫండ్ కింద వైకాపాకు భారీగా నిధులు సమకూరేందుకు వీలుగా ఈ మద్యం విధానం ఉండేలా చూడాలని జగన్ తనకు నిర్దేశించినట్లు రాజ్ కెసిరెడ్డి చెప్పారని స్పష్టం చేసింది. మద్యం కుంభకోణం కేసులో ప్రధాన నిందితుడు (ఏ1) అయిన రాజ్ కెసిరెడ్డిని సోమవారం సాయంత్రం సిట్ అరెస్టు చేసింది. మంగళవారం మధ్యాహ్నం విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తీసుకొచ్చి వైద్య పరీక్షలు చేయించారు. ఆయన ఆరోగ్యం బాగానే ఉన్నట్లు వైద్యులు ధ్రువీకరించడంతో మంగళవారం సాయంత్రం ఆయన్ను విజయవాడలోని ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానంలో హాజరుపరిచారు. ఈ కేసులో ఇప్పటి వరకూ తమ దర్యాప్తులో తేలిన



అంశాలతో పాటు రాజ్ కెసిరెడ్డి ప్రమేయం తదితర అంశాలను సిట్ రిమాండ్ రిపోర్టులో పొందుపరిచి, న్యాయ స్థానానికి సమర్పించింది. ఆయనకు రిమాండు విధించాలని కోరింది. ముడుపుల వసూళ్లకు వీలుగా మద్యం విధానం రూపకల్పనలో జరి గిన కుట్ర, దాని అమలు, ముడుపుల వసూళ్లకు అనుసరించిన విధానం, ఆ ముడుపుల సొమ్మును వైట్‌లోకి మార్చేందుకు ఏయే రూపాల్లోకి, ఎక్కడెక్కడికి ఎలా మళ్లించారు? దీని కోసం డొల్ల కంపెనీల ఏర్పాటు, హవాలా లావాదేవీలు ఎలా నిర్వహించారు? ప్రభుత్వ ఖజానాకు ఎలా నష్టం కలిగించారు? అందులో ఎవరెవరి పాత్ర ఏంటి? తదితర అంశాలన్నింటినీ రిమాండు రిపోర్టులో పేర్కొంది.

IN THE COURT OF THE HON'BLE PRL SENIOR CIVIL JUDGE CUM CHEIF JUDICIAL MAGISTRATE MEDCHAL MALKAJGIRI DISTRICT AT:: KUSHAIGUDA
O. S. NO. 43 OF 2025

Between:
P.N. Amaravathi ... Plaintiff
G. Ranjith Kumar & others ...Defendants
And
To,
1). G. Shivani D/o. Late G. Mallesh, R/O.H.No.1-5-32, Old Alwal, Secunderabad, T.S.
2). G.Manjula W/o. Late G. Mallesh, R/o.H.No. 1-5-32, Old Alwal, Secunderabad, T.S.
3). G.Shiva Shankar S/o. Late G.Mallesh, R/o.H.No. 1-5-32, Old Alwal, Secunderabad, T.S.
4). G. Shivarani D/o. Late G.Krishna R/o.H.No. 1-5-32, Old Alwal, Secunderabad, T.S.
...Defendant No. 4,5,6,7

Please take notice that, the Plaintiff has filed the O.S. No. 43 of 2025 before the Hon'ble Prl Senior Civil Judge cum Cheif Judicial Magistrate Medchal Malkajgiri District at kushaiguda, against Defendant No. 4,5,6,7, and the above matter is posted to 1-05-2025 at 10.30 A.M for your appearance in the above said case, if you fail/s to attend the above Court on the above said date, the matter will be heard and decided against Defendant No.4,5,6,7.

// BY ORDER OF THE COURT//
M/s. J. RAJESWAR
Advocate
H.No. 20-112/A, ROAD NO.4, SHARADA NAGAR, RANGA REDDY DISTRICT AT:: HYDERABAD, PIN: 500060
Cell No. 9346468920

# ఉన్నత చదువుతో జిల్లాకు మంచి పేరు తేవాలి

## ● మంత్రి సీతక్క



ములుగు ప్రతినిధి, (నినాదం): ఉన్నత చదువుతో జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలను ప్రకటించిన సందర్భంలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో జిల్లాను మొదటి స్థానంలో నిలిపిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమాన్ని బుధవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. అధ్యక్షతన నిర్వహించగా మంత్రి పాల్గొని విద్యార్థులను సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉన్నత చదువులు చదవడం గొప్పకాదని, ఉన్నత చదువులు చదివిన వారు సేవాభావం కలిగి ఉండి సేవ చేసినప్పుడే వారి ప్రతిభకు గుర్తింపు లభిస్తుందన్నారు. జిల్లాలోని విద్యార్థులు ఇంటర్‌లో మొదటి స్థానంలో నిలవడం ఆశించదగ్గ విషయమని, ఎంత నేర్చుకున్నామనేది ముఖ్యం కాదని నేర్చుకునే విషయాలు అనేకంగా ఉంటాయని అన్నారు. ఎవరైనా సముద్రాన్ని దాటగలరు కానీ జ్ఞానం ఎంత నేర్చుకున్న సరిపోదని అన్నారు. పోటీ పరీక్షల్లో నెగ్గడానికి జ్ఞానం పెంపొందించుకోవాలని, ఉన్నత చదువులు చదివిన వారు సేవ భావం లేనప్పుడు వారి చదువుకు గుర్తింపు ఉండదని అభిప్రాయపడ్డారు. ఉన్నత చదువులు చదివిన వారు మారుమూల గ్రామాలలోని ప్రజలకు సేవలు అందించడానికి ముందుకు రావాలని, తాను సైతం భీకరమైన కరోనా సమయంలో ఏజెన్సీ గ్రామాలలో పలు కార్యక్రమాలు నిర్వహించడంతోనే తనకు గుర్తింపు లభించిందని వివరించారు. పిల్లలను పెద్దలను గౌరవించడం నేర్చుకోవడంతో పాటు సమాజ సేవ బాధ్యతలను నేర్చుకోవాలని, హాయ్ అనే పలకరింపు పదం మన సంస్కారం కాదని, నమస్కారం అని తెలిపారు. ములుగు జిల్లా విద్యార్థులలో పాటు తాను బాధ్యతలు వహిస్తున్న అసిఫాబాద్ జిల్లా విద్యార్థులు రెండవ స్థానంలో ఉండడం తనకు గర్వకారణంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ప్రతి విద్యార్థి రాష్ట్రంలో దేశంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని, ములుగు జిల్లా విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలపడానికి కలెక్టర్, విద్యాశాఖ అధికారులు చొరవ చూపడం అభినందనీయమని హర్షం వ్యక్తం చేశారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందజేయడంతో పాటు సన్మాన కార్యక్రమాన్ని, పలు స్వచ్ఛంద సంస్థల ద్వారా అవార్డులు ఇప్పిస్తామని అన్నారు. ప్రతి ఒక్కరు క్రమ శిక్షణతో ఎదుగుతూ సమాజ స్థితిగతులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, జిల్లా ఇంటర్మీడియట్ విద్య శాఖ అధికారి చంద్రకళ, లెక్చరర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణాఫ్రికా జీ-20 సదస్సుకు డిగ్రీ కళాశాల విద్యార్థులు



వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్): దక్షిణాఫ్రికాలో జరిగే జీ -20 సదస్సులో పాల్గొనే వనపర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (కో-ఎడ్యుకేషన్) విద్యార్థిని, విద్యార్థులకు బుధవారం ఆన్ లైన్ ఇంటర్వ్యూ నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ రఘునందన్ తెలిపారు. దక్షిణాఫ్రికాలో మే నెల చివరి వారంలో జరగబోయే జీ-20 స్టూడెంట్ సదస్సు ఫైనల్ ఇంటర్వ్యూకు ఎంపికైన విద్యార్థిని, విద్యార్థులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి నలుగురు స్టూడెంట్స్ ఎంపికయ్యారని, మహాత్మా గాంధీ యూనివర్సిటీ నుంచి గణేష్, జవహర్ లాల్ ఉన్నారని సూచించారు. సుమారుగా మూడు గంటల పాటు గూగుల్ మీటింగ్ ద్వారా ఐదు రాష్ట్రాల నుంచి ప్రతినిధులు, అసోసియేట్ ప్రొఫెసర్లు ఇంటర్వ్యూ ప్యానల్ కు హాజరై పాల్గొన్న స్టూడెంట్స్ కు జీ -20 సదస్సు, పర్యావరణం, వ్యవసాయ మార్కెట్లో మధ్యవర్తుల సవాళ్లు- పరిష్కారాలు, సుస్థిర -సమ్మిళిత అభివృద్ధి, అనే అంశాలపై ఇంటర్వ్యూలో ప్రశ్నలు అడిగి ఫైనల్ ఇంటర్వ్యూకు గైడెన్స్ ఇచ్చినట్లు ప్రోగ్రాం అధ్యక్షులు దామ్ సింగ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఉమా, జీ -20 ప్రాజెక్టు మేనేజ్మెంట్ గణేష్, వెంకటస్వామి పాల్గొన్నారు.

**BRANCH SHIFTING**

మా విలువైన కస్టమర్ల కోసం, మా
**HYDERABAD - CHAMPAPET**
బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి **25.07.2025** నుండి మార్చబడు తుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది;
**Muthoot Finance Ltd**
Ground Floor, H. No: 9-5-1,
Beside D-Mart, Champapet - X- Road,
Hyderabad District,
Telangana State, Pin – 500079.
Phone No - 04024532997/09188902799
09567263857.
Email id - mgcha820@muthootgroup.com
"ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి".
మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.
Muthoot Finance
A Muthoot M George Enterprise

**BRANCH SHIFTING**

మా విలువైన కస్టమర్ల కోసం, మా
**ADILABAD - M G ROAD**
బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి **24.07.2025** నుండి మార్చబడు తుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది;
**Muthoot Finance Ltd**
Ground Floor, H.No: 4-3-7/2/5,
Plot No: 15, Bhuktapur,
Near Gandhi Printing Press,
Adilabad, Adilabad District,
Telangana State, Pin – 504001.
Phone No – 9567165944, 9188903408
Email id - mgadi2243@muthootgroup.com
"ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి".
మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.
Muthoot Finance
A Muthoot M George Enterprise

**HINDUJA HOUSING FINANCE LIMITED**
రిజిస్టర్డ్ కార్యాలయం:27-ఎ, డెవలప్డ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600 032, ఇండియా. E-mail: auction@hindujahousingfinance.com

అనుబంధం- IV-A (రూల్ 8(6))లోని నిబంధనను చూడండి

**ఇ-వేలం సహిత అమ్మకం కొరకు బహిరంగ ప్రకటన (అనుబంధం – IV-A) (రూల్ 8(6))**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకపై "చట్టం") క్రింద హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHFL), కార్పొరేట్ కార్యాలయం: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, ... ప్రాంతీయ కార్యాలయం: 8-4-238/6 1వ అంతస్తు, హనుమాన్ నగర్, కరీంనగర్, తెలంగాణ -505001కు తనఖా ... యొక్క అధీకృత అధికారి ("AO") క్రింద తెలిపిన రుణ ఖాతాలు/ప్రాస్పెక్ట్ నంబర్లలో చట్టం యొక్క ... అనుగుణంగా దిగువ ఆస్తి/లను స్వాధీనం చేసుకున్నారు. బకాయిల మొత్తం రూ. 40,07,916/- ... ఎక్కడ అలానే & అక్కడ ఏమున్నదో అదే ప్రాతిపదికన విక్రయించబడును. వెబ్‌సైట్: www.bankeauctions.com ... ప్లాట్‌ఫారమ్ ద్వారా దిగువ సంతకందారుచే విక్రయించబడును.

**ఆస్తి తనిఖీ తేదీ: 18-05-2025. ఇ-వేలం తేదీ/సమయం: 28-మే-2025 1100 గంటలు–1300 గంటలు. ఇఎండి సమర్పణ తేదీ: 26-మే-2025న 3-00 గం. బిడ్ పెంపుదల మొత్తం రూ.10,000/-**

| క్ర.సం. | లోన్ నెం. / రుణగ్రహీత(లు) / సహ-రుణగ్రహీత(లు) / హామీదారు(లు) | బకాయి మొత్తం / స్వాధీనత తేదీ | రిజర్వ్ ధర / బయానా |
|---|---|---|---|
| 1 | AP/WGL/KRNR/A000000605. 1. శ్రీ బూర్ల కృష్ణ....రుణగ్రహీత 2. శ్రీమతి బూర్ల పావని....సహ-రుణగ్రహీత. [illegible] కరీంనగర్, తెలంగాణ, భారతదేశం - 505451. డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 28.10.2024 & రూ. 10,97,881/- | 11-05-2025 నాటికి బకాయి ఉన్న మొత్తం రూ. 11,61,782/-; స్వాధీనత తేదీ: 22-01-2025 | రిజర్వ్ ధర రూ. 23,15,781/-; బయానా రూ. 2,31,578/- |
| 2 | AP/WGL/WRNG/A000000198. [illegible] డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 26.04.2023 మరియు రూ. 2,24,031/- | 11-05-2025 నాటికి బకాయి ఉన్న మొత్తం రూ. 2,43,163/-; స్వాధీనత తేదీ: 12.09.2024 | రిజర్వ్ ధర రూ. 12,87,600/-; బయానా రూ. 1,28,760/- |
| 3 | AP/KRM/JGTL/A000000175 & CO/CPC/CPCO/A000000238. [illegible] డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 10/07/2024 మరియు రూ. 10,71,273/- | 11-05-2025 నాటికి బకాయి ఉన్న మొత్తం రూ. 11,49,595/-; స్వాధీనత తేదీ: 19-10-2024 | రిజర్వ్ ధర రూ. 15,08,160/-; బయానా రూ. 1,50,816/- |
| 4 | AP/KRM/JGTL/A000000159. [illegible] డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 21/11/2024 మరియు రూ. 7,50,837/- | 11-05-2025 నాటికి బకాయి ఉన్న మొత్తం రూ. 8,03,436/-; స్వాధీనత తేదీ: 15-02-2025 | రిజర్వ్ ధర రూ. 15,93,976/-; బయానా రూ. 1,59,398/- |
| 5 | AP/KRM/JGTL/A000000158. [illegible] డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 17/09/2024 మరియు రూ. 7,57,077/- | 11-05-2025 నాటికి బకాయి ఉన్న మొత్తం రూ. 7,87,638/-; స్వాధీనత తేదీ: 19-12-2024 | రిజర్వ్ ధర రూ. 13,05,736/-; బయానా రూ. 1,30,574/- |
| 6 | AP/WGL/WRNG/A000000391. [illegible] డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 28/10/2024 మరియు రూ. 5,15,167/- | 11-05-2025 నాటికి బకాయి ఉన్న మొత్తం రూ. 5,42,433/-; స్వాధీనత తేదీ: 22-01-2025 | రిజర్వ్ ధర రూ. 13,55,340/-; బయానా రూ. 1,35,534/- |
| 7 | AP/WGL/WRNG/A000000385. [illegible] డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 10/07/2024 మరియు రూ. 8,48,057/- | 11-05-2025 నాటికి బకాయి ఉన్న మొత్తం రూ. 9,92,404/-; స్వాధీనత తేదీ: 21-10-2024 | రిజర్వ్ ధర రూ. 12,84,960/-; బయానా రూ. 1,28,496/- |

స్థిరాస్తి వివరణ (1–7): [illegible] ... ఎ. వెంకటరమణ ఓపెన్ ప్లేస్, పశ్చిమం: జి.పి. రోడ్డు. ఉత్తరం: ఎ. మల్లయ్య ఓపెన్ ప్లేస్, దక్షిణం: ఎ. శ్రీను ఇల్లు.

**8** AP/WGL/KRNR/A000000403 & AP/WGL/KRNR/A000000627. 1. శ్రీ కాళిదాస్ క్రాంతి....రుణగ్రహీత 2. శ్రీమతి కాళిదాసు ఉమా....సహ-రుణగ్రహీత. ఇం.నెం. 2-7-38 దిబివాడ, కరీంనగర్, అర్బన్ కరీంనగర్, తెలంగాణ, భారతదేశం 505001
17-04-2025 నాటికి మొత్తం బకాయిలు రూ. 26,80,135/- | రిజర్వ్ ధర రూ.34,30,220/- | బయానా రూ.3,43,022/- | స్వాధీనత తేదీ: 04-11-2024
డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 31/07/2024 మరియు రూ. 24,35,479/-
స్థిరాస్తి వివరణ: కరీంనగర్ జిల్లా, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మరియు కరీంనగర్ టౌన్, ధోబివాడ (ముకరంపుర) లొకాలిటీ వద్ద ఉన్న 108.33 చ.గ.లు లేదా 90.99 చ.మీ.ల విస్తీర్ణము గల భూమిలో 732.00 చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగిన ఇం.నంబర్ 2-7-38 గల ఆర్‌సిసి రూఫ్డ్ ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఎస్. ఐచాన్ యొక్క ఇం.నెం.2-7-15. పడమర: 30'-00" వెడల్పు రోడ్డు. ఉత్తరం: 10'-00" వెడల్పు రోడ్డు. దక్షిణం: మైసమ్మ ఆలయం.

**9** AP/KRM/JGTL/A000000078 & CO/CPC/CPOF/A000001374. 1. శ్రీ మాదాసు రాధా....రుణగ్రహీత 2. శ్రీ మాదాసు సాయిరాం ....సహ-రుణగ్రహీత ఇం.నెం:1-4-307 కోరుట్ల జగిత్యాల, టిఎస్, కోరుట్ల, సెమిఅర్బన్, జగిత్యాల, తెలంగాణ, భారతదేశం 505326
11-05-2025 నాటికి మొత్తం బకాయిలు రూ. 23,87,523/- | రిజర్వ్ ధర రూ.27,20,880/- | బయానా రూ.2,72,088/- | స్వాధీనత తేదీ: 05-11-2024
డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 31/07/2024 మరియు రూ. 23,06,380/-
స్థిరాస్తి వివరణ: జగిత్యాల జిల్లా, కోరుట్ల మండలం, కోరుట్ల మున్సిపాలిటీ, కోరుట్ల టౌన్ వద్ద ఉన్న సర్వే నెం. 1239/1 నుండి 9లోని మొత్తం 153.70 చ.గ.లు లేదా 128.50 చ.మీ.ల విస్తీర్ణము గల భూమి, (రోడ్డు ప్రభావిత ఏరియా 13.82 చ.గ.లు), 139.88 చ.గ.ల విస్తీర్ణము గల భూమిలో గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా 683.29 చదరపు అడుగులు మరియు మొదటి అంతస్తు ప్లింత్ ఏరియా 683.29 చదరపు అడుగులు కలిగిన నూతనముగా నిర్మిస్తున్న ఆర్‌సిసి గృహం (ఇంటి నెం. ఇంకా కేటాయించబడలేదు). సరిహద్దులు: తూర్పు: 21 అడుగుల వెడల్పు రోడ్డు. పశ్చిమం: నీలి చిన్న వెంకటి ఓపెన్ ప్లేస్, ఉత్తరం: మాచా రాధా భాయ్ అలియాస్ మాచా రాధా ఓపెన్ ప్లేస్, దక్షిణం: మచా రాధా భాయ్ అలియాస్ మచా రాధా ఓపెన్ ప్లేస్.

**చెల్లింపు విధానం: - అన్ని చెల్లింపులు కరీంనగర్‌లో చెల్లించబడేలా హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరుతో డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా లేదా RTGS/NEFT ద్వారా చేయబడతాయి.**

ప్రత్యేక సూచనలు/జాగ్రత్త: బిడ్డర్లు తమ సొంత ప్రయోజనాల దృష్ట్యా చివరి నిమిషాలు/సెకన్లలో బిడ్డింగ్ చేయడాన్ని నివారించాలి. అటువంటి సందర్భాలలో బిడ్డర్ వైపు నుండి ఏవైనా లోపాలు/వైఫల్యానికి (ఇంటర్నెట్ వైఫల్యం, విద్యుత్ వైఫల్యం మొదలైనవి) హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ లేదా సర్వీస్ ప్రొవైడర్ బాధ్యత వహించవు. అటువంటి అనిశ్చిత పరిస్థితిని నివారించడానికి, బిడ్డర్లు బ్యాకప్ విద్యుత్ సరఫరా మరియు అవసరమైన అన్ని ఏర్పాట్లు / ప్రత్యామ్నాయాలను చేయాలని అభ్యర్థించారు, తద్వారా వారు అటువంటి పరిస్థితిని అధిగమించగలుగుతారు మరియు వేలంలో విజయవంతంగా పాల్గొనగలుగుతారు.

**10** AP/WGL/WRNG/A000000369. 1. శ్రీ మాలోతు శ్రీనివాస్..రుణగ్రహీత 2. శ్రీమతి మాలోతు పద్మ..సహ రుణగ్రహీత. 6-120, ఎబి తాండా. చింత నెక్కొండ, వరంగల్ 506122 చింత నెక్కొండ, మెయిన్ రోడ్ దగ్గర, సెమిఅర్బన్, వరంగల్, తెలంగాణ, భారతదేశం - 506122 మరియు ఇంకా: 6-191, అడ్డబాట తండా, చింతనెక్కొండ, వరంగల్, ఎబి తండా, చింతా నెక్కొండ, సెమిఅర్బన్, తెలంగాణ 506122.
11-05-2025 నాటికి బకాయిపడిన మొత్తం రూ.8,41,489/- | రిజర్వ్ ధర రూ.16,34,870.40 | బయానా రూ.1,63,487/- | స్వాధీనత తేదీ: 05-11-2024
డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 31/07/2024 మరియు రూ.7,36,886/-
స్థిరాస్తి వివరణ: రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ మరియు సబ్ రిజిస్ట్రార్ వర్ధన్నపేట్ పరిధిలోని మరియు వరంగల్ జిల్లా, పర్వతగిరి మండలం, అద్దబట్ల తాండ గ్రామం & జిపి వద్ద ఉన్న టైల్స్ ప్లింత్ ఏరియా 401.20 చ.అ.లు, 500.66 చదరపు గజాలు లేదా 418.62 చదరపు మీటర్లు విస్తీర్ణము గల గ్రామ పంచాయతీ ఇం.నెం. 6-191 గల ఖాళీ ప్రదేశముతో గృహం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పర్వతగిరి నుండి చింత నెక్కొండ రోడ్డు. పశ్చిమం: 14'-00" వెడల్పు రోడ్డు. ఉత్తరం: 14'-00" వెడల్పు రోడ్డు. దక్షిణం: మాలోతు బాలు ఇల్లు.

**11** AP/KRM/JGTL/A000000228 & CO/CPC/CPOF/A000002405. 1. శ్రీ మేడి రాకేష్ గుప్తా....రుణగ్రహీత 2. శ్రీమతి మేడి మధు శ్రీ....సహ-రుణగ్రహీత. ఇం.నెం. 6-55/4, మెయిన్ రోడ్, మల్లాపూర్, మెట్‌పల్లి, జగిత్యాల్, టిఎస్. 505331, మెట్‌పల్లి అర్బన్, జగిత్యాల్, తెలంగాణ, భారతదేశం - 505331.
11-05-2025 నాటికి బకాయిపడిన మొత్తం రూ.33,46,399/- | రిజర్వ్ ధర రూ.59,15,203/- | బయానా రూ.5,91,520/- | స్వాధీనత తేదీ: 15-02-2025
డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 21/11/2024 మరియు రూ. 32,76,514/-
స్థిరాస్తి వివరణ: రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్ మరియు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా మెట్‌పల్లి అధికార పరిధిలోని జగిత్యాల జిల్లా, మల్లాపూర్ గ్రామం మరియు మండలం వద్ద ఉన్న ఆర్‌సిసి ప్లింత్ ఏరియా గ్రౌండ్ ఫ్లోర్ 1967.07 1967.07 చదరపు అడుగులు మరియు మొదటి అంతస్తు ప్లింత్ ఏరియా 350.32 చదరపు అడుగులు, 259.98 చ.గ.లు లేదా 217.36 చ.మీ.ల విస్తీర్ణము గల సర్వే నెం. 754/6లోని గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు ఆర్‌సిసి రూఫ్ కలిగిన ఇంటి నెం. 6-55/4 యావదాస్తి. ఆస్తి సరిహద్దులు: తూర్పు: 30 అడుగుల వెడల్పు రోడ్డు, పశ్చిమం: ఇట్టేడి పెద్ద గంగారాం ఇల్లు, ఉత్తరం: యొగ్యారపు వెంకటాద్రి ఇల్లు, దక్షిణం: మేడి విశ్వనాథం మరియు ఇతరుల ఇల్లు.

**12** AP/WGL/KMAM/A000000023. 1. శ్రీ నాగలింగం ప్రొద్దుటూరి ... రుణగ్రహీత 2. శ్రీదేవి ప్రొద్దుటూరి.... సహ రుణగ్రహీత. 1-1-11/1 నర్సంపేట రోడ్ మహబూబాబాద్ మండలం మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్, నర్సంపేట రోడ్, అర్బన్, వరంగల్, తెలంగాణ, భారతదేశం 506101
11-05-2025 నాటికి బకాయిపడిన మొత్తం రూ.17,44,162/- | రిజర్వ్ ధర రూ.50,60,040/- | బయానా రూ.5,06,004/- | స్వాధీనత తేదీ: 23-07-2024
డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 26/10/2024 మరియు రూ. 15,88,468/-
స్థిరాస్తి వివరణ: మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, హహబూబాబాద్ గ్రామం & రెవెన్యూ పరిధిలోని 69.50 చ.గ.ల విస్తీర్ణము గల స్థలములో నిర్మించబడిన ఇం.నెం. 1-1-11/1 గల నివాస గృహం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ప్రొద్దుటూరి సత్య నారాయణ ఇల్లు ఇంటి నెం.1-1-11/ఏ & జాయింట్. పడమర: మొహమ్మద్ ఖాజా స్థలం, ఉత్తరం: పి.డబ్ల్యుడి రోడ్డు. దక్షిణం: ప్రొద్దుటూరి లక్ష్మీ కాంతయ్య ఇల్లు.

**13** AP/KRM/JGTL/A000000094 & CO/CPC/CPOF/A000001757. 1. శ్రీ పడఘనే సురేష్...రుణగ్రహీత. 2. శ్రీమతి హాప్పే దామిని....సహ-రుణగ్రహీత. ఇం.నం 5-85/1 సుంకెట్, గ్రామీణ, నిజామాబాద్, తెలంగాణ, భారతదేశం 503225.
11-05-2025 నాటికి బకాయిపడిన మొత్తం రూ.8,94,386/- | రిజర్వ్ ధర రూ.19,80,472/- | బయానా రూ.1,98,047/- | స్వాధీనత తేదీ: 06-11-2024
డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 31/07/2024 మరియు రూ. 8,26,733/-
స్థిరాస్తి వివరణ: నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలం, సుంకెట్ గ్రామపంచాయతీ వద్ద ఉన్న సర్వే నెం.15 లోని డోర్ నెం.6-86/5 లో 221.65 చదరపు గజాల విస్తీర్ణంలో గ్రౌండ్ ఫ్లోర్ తో నిర్మించిన భూమి మరియు ఆర్.సి.సి భవనం (1116.00 చదరపు అడుగులు) యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 18 అడుగుల జిపి రోడ్. పశ్చిమం: 18 అడుగుల జిపి రోడ్. ఉత్తరం: ఎస్‌సి కమ్యూనిటీ ఓపెన్ ప్లేస్, దక్షిణం: రవి ఓపెన్ ప్లేస్.

**14** AP/KRM/PDPL/A000000044 & AP/KRM/PDPL/A000000085 & CO/CPC/CPOF/A000001928. 1. శ్రీ పర్శ ప్రభాకర్....రుణగ్రహీత 2. శ్రీ పర్శ మల్లేశ్వరి....సహ రుణగ్రహీత. ఇం.నెం: 7-3-26, జనగామ, సెమిఅర్బన్, రామగుండం, తెలంగాణ, భారతదేశం - 505206
11-05-2025 నాటికి బకాయిపడిన మొత్తం రూ.17,42,908/- | రిజర్వ్ ధర రూ.30,21,600/- | బయానా రూ.3,02,160/- | స్వాధీనత తేదీ: 30-01-2025
డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 05/11/2024 మరియు రూ.18,68,490/-
స్థిరాస్తి వివరణ: భారతదేశం -505206, తెలంగాణ, జనగామ, రామగుండం. జనగామ, రామగుండం. సెమిఅర్బన్, రామగుండం, ఇం.నెం. 7-3-20, సమీపంలో, రామగుండం మునిసిపాలిటీ ప్రాంతం జనగామ రెవెన్యూ గ్రామం, జనగామ గ్రామం యొక్క ప్రాంతం సర్వే నం: 264/ఎఫ్ విస్తీర్ణం 211.75 చదరపు గజాలు, 177.23 చదరపు మీటర్లకు సమానం, సర్వే నెం: 264/ఎఫ్‌లోని ఓపెన్ ప్లేస్ యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: విక్రేత ఓపెన్ ప్లేస్ & 5-అడుగుల వెడల్పు రోడ్డు, పశ్చిమం: 12-అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం: గుండబోయిన శంకరయ్య ఇల్లు (ఇం.నం. ఇంకా కేటాయించబడలేదు), దక్షిణం: కుదుకల కనుకయ్య ఇల్లు (ఇం.నం: 7-3-20).

**15** AP/WGL/WRNG/A000000331. 1. శ్రీ పట్టాపురం శివ కుమార్ ....రుణగ్రహీత 2. శ్రీమతి మిడిదొడ్డి సంధ్య....సహ రుణగ్రహీత. 2-20, వడ్లకొండ, పర్వతగిరి వరంగల్ వడ్లకొండ, గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గర, సెమిఅర్బన్, వరంగల్, తెలంగాణ, భారతదేశం - 506365
11-05-2025 నాటికి బకాయి ఉన్న మొత్తం రూ.12,20,873/- | రిజర్వ్ ధర రూ.15,84,480/- | బయానా రూ.1,58,448/- | స్వాధీనత తేదీ: 22-10-2024
డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 07/06/2024 మరియు రూ. 8,82,736/-
స్థిరాస్తి వివరణ: రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ మరియు సబ్ రిజిస్ట్రార్ వర్ధన్నపేట్- 506365 పరిధిలోని వరంగల్ జిల్లా, పర్వతగిరి మండలం, వడ్లకొండ గ్రామం & జిపి వద్ద ఉన్న 518.00 చ.అ.ల ఆర్‌సిసి ప్లింత్ ఏరియాతో 302.00 చదరపు గజాలు లేదా 252.00 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఓపెన్ ప్లేస్ కలిగిన ఇల్లు ఇంటి నంబర్ 2-26 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పార్వతగిరి నుండి ఉప్పరపల్లి క్రాస్ రోడ్, పశ్చిమం: కందికొండ కొమురయ్య ఓపెన్ ప్లేస్, ఉత్తరం: పట్టపురం రమేష్ ఇల్లు, దక్షిణం: సిసి రోడ్.

**16** AP/WGL/KMAM/A000000078. 1. శ్రీ ప్రసాద్ గోత్రు....రుణగ్రహీత 2. శ్రీమతి కళ్యాణి గోత్రు....సహ-రుణగ్రహీత. 7-152, అంబేద్కర్ నగర్, కల్లూరు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, గ్రామీణ, కల్లూరు, తెలంగాణ, భారతదేశం-507209
11-05-2025 నాటికి బకాయి ఉన్న మొత్తం రూ.8,85,408/- | రిజర్వ్ ధర రూ.13,69,600/- | బయానా రూ.1,36,960/- | స్వాధీనత తేదీ: 20-12-2024
డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 17/09/2024 మరియు రూ. 7,72,384/-
స్థిరాస్తి వివరణ: తెలంగాణ రాష్ట్రం-507209, ఖమ్మం జిల్లా, కల్లూరు మండలం, కల్లూరు గ్రామం, అంబేద్కర్ నగర్, ఆర్‌సిసి 215 చదరపు అడుగులు మరియు టిన్:305 చదరపు అడుగులు, మొత్తం 520 చదరపు అడుగులు, విస్తీర్ణం 226.66 చదరపు గజాలు లేదా 189.51 చదరపు మీటర్లు, కొత్తగా నిర్మిస్తున్న ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: కృపానందం ఇల్లు.. పడమర: భాస్కర్ రావు ఇల్లు. ఉత్తరం: గ్రామ పంచాయతీ రోడ్డు, దక్షిణం: జి కాంతయ్య ఇల్లు.

**17** AP/KRM/JGTL/A000000004. 1. శ్రీ రాజన్న గుమ్ముల.... రుణగ్రహీత 2. శ్రీ గుమ్ముల భాగ్యలక్ష్మి....సహ-రుణగ్రహీత ఇంటి సంఖ్య: 4-3-45/బి, బీట్ బజార్, జగిత్యాల, అర్బన్, జగిత్యాల, తెలంగాణ, భారతదేశం - 505327
26-09-2024 నాటికి బకాయి ఉన్న మొత్తం రూ.15,20,211/- | రిజర్వ్ ధర రూ.56,64,400/- | బయానా రూ.5,66,440/- | స్వాధీనత తేదీ: 19-10-2024
డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 09/07/2024 మరియు రూ. 12,98,990/-
స్థిరాస్తి వివరణ: రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్ మరియు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా జగిత్యాల పరిధిలోని జగిత్యాల మున్సిపాలిటీ క్రింద జగిత్యాల టౌన్ & జిల్లా, శివారు వద్ద ఉన్న ఆస్తి మొత్తం ఏరియా 315.00 చగ..లు 263.38 చ.మీ.లు, ఓపెన్ ఏరియా 143.98 చ.గ.లు 120.38 చ.మీ.లు, గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి 1539.23 చ.అ.లు, 171.02 చ.గ.లు 143.00 చ.మీ.లు ప్లింత్ ఏరియా కలిగిన సర్వే నెం. 1410లోని నెం.4-3-45/8:ఎన్ గల ఆర్‌సిసి గృహం యావదాస్తి. ఆస్తి సరిహద్దులు: తూర్పు: గుమ్ముల శివ కుమార్ స్థలం, పశ్చిమం: వి. వెంకటి ఇల్లు (హౌస్ నెం.4-3-45/ఎ), ఉత్తరం: 26 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: హన్మండ్లు ఇల్లు (హౌస్ నం. 4-3-41).

**18** AP/WGL/WRNG/A000000463. 1. శ్రీ రాజేష్ అట్టెం....రుణగ్రహీత 2. శ్రీమతి వనితా అట్టెం....సహ-రుణగ్రహీత ఇంటి నెం. 3-63, బారిగలపల్లి, ఇంచర్ల, ములుగు, ములుగు సెమిఅర్బన్, వరంగల్, తెలంగాణ, భారతదేశం - 506352
11-05-2025 నాటికి బకాయి ఉన్న మొత్తం రూ.9,65,989/- | రిజర్వ్ ధర రూ.19,18,513/- | బయానా రూ.1,91,851/- | స్వాధీనత తేదీ: 18-12-2024
డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 17/09/2024 మరియు రూ. 8,18,723/-
స్థిరాస్తి వివరణ: రిజిస్ట్రేషన్ జిల్లా ములుగు మరియు సబ్ రిజిస్ట్రార్ ములుగు పరిధిలోని ములుగు మండలం జిల్లా, బరిగలనిపల్లి (ఇంచెర్ల) జిపి గ్రామం వద్ద ఉన్న 188.83 చదరపు గజాలు లేదా 157.99 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఓపెన్ ప్లేస్ ఇం.నెం. 3-63 కలిగిన ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: బి రాజయ్య భూమి. పశ్చిమం: జి.పి. రోడ్డు. ఉత్తరం: కె సాంబయ్య ఇల్లు. దక్షిణం: సిహెచ్.శేఖర్.

**19** AP/WGL/WRNG/A000000465. 1. శ్రీ రమేష్ ఒగ్గు....రుణగ్రహీత 2. శ్రీమతి భాగ్యశ్రీ ఒగ్గు....సహ రుణగ్రహీత 3. శ్రీ సాయిప్రసన్న ఒగ్గు....సహ రుణగ్రహీత. ఇం.నెం. 7-7-150/ఎ, జమ్మికుంట, కరీంనగర్, అర్బన్, కరీంనగర్, తెలంగాణ, భారతదేశం-505122. ఇంకా: ఇం.నెం. 1-3-6, జమ్మికుంట గ్రామం మరియు మండలం, కరీంనగర్ జిల్లా, అర్బన్, వరంగల్, తెలంగాణ, భారతదేశం-505122
23-04-2025 నాటికి బకాయి ఉన్న మొత్తం రూ.31,86,245/- | రిజర్వ్ ధర రూ.37,17,476/- | బయానా రూ.3,71,748/- | స్వాధీనత తేదీ: 01-10-2024
డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 09-07-2024 మరియు రూ. 30,63,054/-
స్థిరాస్తి వివరణ: హుజురాబాద్ ఎస్ఆర్ఓ మరియు కరీంనగర్ డిఆర్ఓ- 505122 పరిధిలోని తెలంగాణ, కరీంనగర్ జిల్లా, జమ్మికుంట గ్రామం, మండలం మరియు మున్సిపాలిటీ, మేధారివడ్డ వద్ద 95.38 చదరపు గజాల విస్తీర్ణంలో గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి ప్లింత్ ఏరియా 801.08 చదరపు అడుగులు మరియు మొదటి అంతస్తు ఆర్‌సిసి ప్లింత్ ఏరియా 388.87 చదరపు అడుగులు కలిగిన ఇల్లు నం. 1-3-6తో ఆర్‌సిసి భవనము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఎంపి రోడ్డు, పశ్చిమం: ఎంపి రోడ్డు, ఉత్తరం: వడ్లకొండ సాయిలు యొక్క ఇం.నెం.1-3-7, దక్షిణం: గైని రాజమల్లమ్మ ప్లాట్.

**20** AP/WGL/WRNG/A000000575. 1. శ్రీమతి స్వర్ణలత సిద్ది... .రుణగ్రహీత 2. శ్రీ సిద్ది చక్రపాణి....సహ రుణగ్రహీత. ఇం.నెం. 2-24, కొండపర్తి, కాజీపేట, అర్బన్, వరంగల్, తెలంగాణ, భారతదేశం - 506003
11-05-2025 నాటికి బకాయి ఉన్న మొత్తం రూ.7,00,301/- | రిజర్వ్ ధర రూ.7,61,120/- | బయానా రూ.76,112/- | స్వాధీనత తేదీ: 04-11-2024
డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 31/07/2024 మరియు రూ. 5,37,996/-
స్థిరాస్తి వివరణ: సబ్ రిజిస్ట్రార్ వరంగల్ ఫోర్ట్ పరిధిలోని వరంగల్ జిల్లా, ఐనవోలు మండలం, కొండపర్తి గ్రామం వద్ద ఉన్న 65.14 చదరపు గజాలు లేదా 54.46 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఓపెన్ ఇంటి నెం.2-24 కలిగిన ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: జి.పి. రోడ్డు. పశ్చిమం: ఎం. నారాయణ రెడ్డి ఇల్లు ఉత్తరం: వరగంటి శ్యాంసుందర్ రెడ్డి ఇల్లు దక్షిణం: ఇతరుల ఓపెన్ ప్లేస్.

**21** AP/WGL/WRNG/A000000077. 1. శ్రీ సంతోష్ కుమార్ కుచన .... రుణగ్రహీత 2. శ్రీ భవానీ కుచన .... సహ రుణగ్రహీత. 18-7-1, కరీమాబాద్, కరీమాబాద్, గుండుబావి, అర్బన్, వరంగల్, తెలంగాణ, భారతదేశం - 506002
11-05-2025 నాటికి బకాయిపడిన మొత్తం రూ.12,19,273/- | రిజర్వ్ ధర రూ.19,20,880/- | బయానా రూ.1,92,088/- | స్వాధీనత తేదీ: 19-10-2024
డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 07/06/2024 మరియు రూ. 10,33,436/-
స్థిరాస్తి వివరణ: సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, వరంగల్ (ఫోర్ట్) పరిధిలోని రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ పరిధిలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎ.సి. షీట్ రూఫ్ నిర్మాణం, 114.00 చదరపు గజాలు, 95.31 చదరపు మీటర్లకు సమానం మరియు ప్లింత్ ఏరియా 560.00 చ.అ.లు వరంగల్ సిటీ & (అర్బన్) జిల్లా, కరీమాబాద్, గుండు బావి వద్ద ఉన్న జి.డబ్ల్యు.ఎం.సి. ఇం.నెం. 18-7-1 గల ఖాళీ ప్రదేశముతో ప్రస్తుతమున్న ఎ.సి. షీట్ రూఫ్ ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 30-0" వెడల్పు రోడ్, పడమర: వి. శ్రీనివాస్ ఇల్లు మరియు ఓపెన్ ప్లేస్, ఉత్తరం: 18-0" వెడల్పు రోడ్, దక్షిణ: కె. సదానందం యొక్క ఇం.నెం.18-7-2.

**22** AP/WGL/WRNG/A000000275 & CO/CPC/CPCO/A000000169. 1. శ్రీ సిలువేరు ప్రవీణ్ కుమార్ .... రుణగ్రహీత 2. శ్రీ సిలువేరు రమ్య .... సహ రుణగ్రహీత. నెం. 2-121 గొర్రెకుంట గీసుకొండ వరంగల్ ప్రస్తుత చిరునామా నెం. 45-7-128 గొర్రెకుంట, గీసుకొండ వరంగల్, సెమిఅర్బన్, వరంగల్, తెలంగాణ, ఇండియా - 506006. ఇంకా: ప్లాట్ నెం.2, సర్వే నెం 581. హెచ్.నెం.485-7-12. మున్సిపల్ ఇం.నెం. 45-7-10/1 (పాత) పి.పి. ఇం.నెం. 7-10/1 (పాతది), గొర్రెకుంటలో ఉంది, గీసుకొండ మండలం, వరంగల్ రూరల్ జిల్లా. సెమిఅర్బన్, వరంగల్, తెలంగాణ, భారతదేశం - 506006.
11-05-2025 నాటికి బకాయిపడిన మొత్తం రూ.14,64,371 | రిజర్వ్ ధర రూ.31,79,200/- | బయానా రూ.3,17,920/- | స్వాధీనత తేదీ: 22-01-2025
డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 31/10/2024 మరియు రూ.13,92,680/-
స్థిరాస్తి వివరణ: ఎస్ఆర్ఓ వరంగల్ పరిధిలోని తెలంగాణ, వరంగల్ రూరల్ జిల్లా, గీసుగొండ మండలం, గొర్రెకుంట గ్రామం, సర్వే నెం. 581 లోని డోర్ నంబర్ 45-7-128 (కొత్తది), మున్సిపల్ హౌస్ నంబర్ 45-7-10/1 (పాతది), జి.పి. హౌస్ నంబర్ 7-10/1 (పాతది) గల 178 చ.గ.ల భూమిలో నిర్మించబడిన గ్రౌండ్ ఫ్లోర్‌తో ఆర్‌సిసి భవనము మరియు భూమి యావదాస్తి. 970.00 చ.అ.ల సరిహద్దులు: తూర్పు: ఎస్ శ్రీలత యొక్క ఓపెన్ ప్లాట్ (పార్ట్ 2). పశ్చిమం: ప్రేమ్‌కుమార్ శెట్టి యార్ యొక్క ఓపెన్ ప్లాట్ (పార్ట్ 2). ఉత్తరం: జి. మల్లయ్య యొక్క హౌస్ నంబర్ 45-7-123. దక్షిణం: ఉన్న 80"-0" వెడల్పు రోడ్డు.

**23** AP/WGL/WRNG/A000000127. 1. శ్రీలత బానోత్....రుణగ్రహీత. 2. శ్రీ రవీందర్ ధరావత్....సహ-రుణగ్రహీత. 12-186/1, తొర్రూర్, మెయిన్ రోడ్, రూరల్, వరంగల్, తెలంగాణ, భారతదేశం-506163
11-05-2025 నాటికి బకాయిపడిన మొత్తం రూ.6,93,870/- | రిజర్వ్ ధర రూ.20,44,853/- | బయానా రూ.2,04,485/- | స్వాధీనత తేదీ: 23-12-2024
డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 17/09/2024 మరియు రూ. 6,53,845/-
స్థిరాస్తి వివరణ: జిల్లా రిజిస్ట్రార్ మహబూబాబాద్ జిల్లా మరియు సబ్ రిజిస్ట్రార్ మహబూబాబాద్ అధికార పరిధిలోని మహబూబాబాద్ జిల్లా, తొర్రూర్ మండలం, తొర్రూర్ రెవెన్యూ గ్రామం, తొర్రూర్ గ్రామ పంచాయతీ వద్ద ఉన్న జి.పి. ఇంటి నెం. 12-186/1 గల 75 చ.గ.ల ప్లాట్ ఏరియాలో 253.37 చ.అ.ల ప్లింత్ ఏరియాతో ఆర్‌సిసి భవనము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ధరావత్ లక్ష్మి యొక్క ఇంటి నెం.12-186. పశ్చిమం: సునావత్ షాజాజీ ఇల్లు. ఉత్తరం: 20 అడుగుల జి.పి. రోడ్, దక్షిణం: వస్రాం శ్రీనివాస్ ఇల్లు.

**24** AP/WGL/KMAM/A000000049. 1 శ్రీ వీరస్వామి చింతమల్ల ...రుణగ్రహీత 2. శ్రీమతి ధనలక్ష్మి చింతమల్ల....సహ-రుణగ్రహీత. 11-6-149/ఎ, మేకలబాద పార్క్-2, ఖమ్మం, మెయిన్ రోడ్, రూరల్, ఖమ్మం, తెలంగాణ, భారతదేశం - 507001
11-05-2025 నాటికి బకాయిపడిన మొత్తం రూ.7,56,596/- | రిజర్వ్ ధర రూ.11,89,300/- | బయానా రూ.1,18,930/- | స్వాధీనత తేదీ: 21-10-2024
డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 02/05/2024 మరియు రూ. 5,80,374/-
స్థిరాస్తి వివరణ: తెలంగాణ, ఖమ్మం జిల్లా, నెహ్రూనగర్, శివారు, మేకలబండ పార్క్-2 వద్ద ఉన్న ఇం.నెం. 11-6-149/ఎ గల 143.50.00 చదరపు గజాలు లేదా 119.98 చదరపు మీటర్లు విస్తీర్ణము గల నిర్మిస్తున్న ఇం.నం: 11-6-149/ఎ యావదాస్తి. ఆస్తి సరిహద్దులు: తూర్పు: ఉమ్మడి గల్లీ, పశ్చిమం: పావురాల రాములు ఇల్లు., ఉత్తరం: ఇతరుల ఓపెన్ ప్లేస్, దక్షిణం: ఆంథోటి లక్ష్మయ్య ఇల్లు.

**25** AP/WGL/WRNG/A000000078. 1. శ్రీ వినీత్ గోర్రే....రుణగ్రహీత 2. శ్రీ ఆడమ్ గోర్రే....సహ-రుణగ్రహీత 3. శ్రీమతి పావని గోర్రే....సహ-రుణగ్రహీత. 10-20, దామెర, ఎల్కతుర్తి, సెమిఅర్బన్, వరంగల్, తెలంగాణ, భారతదేశం - 505476
11-05-2025 నాటికి బకాయిపడిన మొత్తం రూ.6,04,076/- | రిజర్వ్ ధర రూ.22,10,231/- | బయానా రూ.2,21,023/- | స్వాధీనత తేదీ: 20-12-2024
డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 17/09/2024 మరియు రూ. 5,73,552/-
స్థిరాస్తి వివరణ: రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ మరియు సబ్ రిజిస్ట్రార్ భీమదేవరపల్లి పరిధిలోని వరంగల్ అర్బన్ జిల్లా, ఎల్కతుర్తి మండలం, దామెర రెవెన్యూ గ్రామం వద్ద ఉన్న 619.92 చ.అ.ల ఆర్.సి.సి. ప్లింత్ ఏరియాతో కవర్ చేయబడిన సర్వే నెం. 38/1 లోని 10-20 382.78 చదరపు గజాలు లేదా 320.04 చదరపు మీటర్ల విస్తీర్ణం గల ఇంటి నెం. 10-20 గల ఖాళీ ప్రదేశముతో ప్రస్తుతమున్న ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: జిపి రోడ్డు.. పడమర: గొర్రె కొమ్రయ్య ఇల్లు, ఉత్తరం: గొర్రె దేవయ్య ఇల్లు. దక్షిణం: యెల్లయ్య ఇల్లు.

**26** AP/WGL/WRNG/A000000462. 1. శ్రీ విరాగోని రాజు....రుణగ్రహీత 2. శ్రీమతి విరాగోని సరిత....సహ-రుణగ్రహీత. 18-3-238/7 & 9/1 కాశికుంట కరీంబాద్ వరంగల్, పట్టణం, వరంగల్, తెలంగాణ, భారతదేశం - 506002
11-05-2025 నాటికి బకాయి ఉన్న మొత్తం రూ.7,63,366/- | రిజర్వ్ ధర రూ.13,25,112/- | బయానా రూ.1,32,511/- | స్వాధీనత తేదీ: 04-11-2024
డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 30/07/2024 మరియు రూ. 7,58,160/-
స్థిరాస్తి వివరణ: ఎస్ఆర్ఓ వరంగల్ ఫోర్ట్ పరిధిలోని ఆధార్ నంబర్.5389 8926 0170, వరంగల్ జిల్లా, కరీమాబాద్, కాశీకుంట, నివాస భూమి 68.29 చ.గ.ల విస్తీర్ణములో నిర్మించబడిన జిడబ్ల్యుఎంసి ఇం.నెం. 18-3-238/789/1తో ఆర్‌సిసి భవనము మరియు భూమి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 18-3-238/7/9 (భాగం), పశ్చిమం: ఇతరుల ఇల్లు ఉత్తరం: 20-0 వెడల్పు రోడ్డు, దక్షిణం: సయ్యద్ షా అలీ యొక్క ఇం.నం. 18-3-255.

**27** AP/KRM/JGTL/A000000258. 1. శ్రీ యల్లా జల....రుణగ్రహీత 2. శ్రీ యల్లా మహిపాల్ రెడ్డి....సహ-రుణగ్రహీత. 4-51/7, ముత్యంపేట, మల్లియల్ జగిత్యాల్, అర్బన్, తెలంగాణ, భారతదేశం - 505452
11-05-2025 నాటికి బకాయి ఉన్న మొత్తం రూ.10,74,366/- | రిజర్వ్ ధర రూ.16,48,526/- | బయానా రూ.1,64,853/- | స్వాధీనత తేదీ: 12-03-2025
డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 27/11/2024 మరియు రూ. 9,84,173/-
స్థిరాస్తి వివరణ: కరీంనగర్ రిజిష్ట్రేషన్ జిల్లా మరియు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా అధికార పరిధిలోని జగిత్యాల జిల్లా, మల్లియాల్ మండలం, ముత్యంపేట శివారు & జిపి వద్ద ఉన్న 546.57 చ.అ.ల ఆర్‌సిసి ప్లింత్ ఏరియా, మొత్తం 287.34 చదరపు గజాలు లేదా 240.25 చదరపు మీటర్లు విస్తీర్ణము కలిగిన ఆర్‌సిసి రూఫ్ ఇంటి నెం. 4-51/7 గల ఆస్తి యావత్తు. ఆస్తి సరిహద్దులు: తూర్పు: యల్లా మల్లా రెడ్డి ఓపెన్ ప్లేస్, పశ్చిమం: యల్లా తిరుపతి రెడ్డి ఇల్లు & ఓపెన్ ప్లేస్ & రోడ్డు, ఉత్తరం: కాంధారి ముత్యం రెడ్డి ఓపెన్ ప్లేస్, దక్షిణం: యజమానుల ఇల్లు.

**28** AP/KRM/JGTL/A000000116. 1. శ్రీమతి మొలంగూర్ దివ్య వాణి రుణగ్రహీత 2. శ్రీ మొలంగూర్ బాబు గౌడ్....సహ-రుణగ్రహీత. హౌ 1-4-261/2 చైతన్య నగర్ మెట్‌పల్లి జగిత్యాల, సెమిఅర్బన్, తెలంగాణ, భారతదేశం - 505325. మరియు ఇంకా: ఇం.నెం. 2-1-బిఎ0017 సర్వే నం. 1343/ఎ, ప్లాట్ నం. 7 గంగా లక్ష్మీ సీడ్స్ ఏరియా మెట్‌పల్లి జగిత్యాల, అర్బన్, జగిత్యాల, తెలంగాణ భారతదేశం - 505325
11-05-2025 నాటికి బకాయి ఉన్న మొత్తం రూ.21,95,037/- | రిజర్వ్ ధర రూ.24,41,760/- | బయానా రూ.2,44,176/- | స్వాధీనత తేదీ: 20-09-2024
డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 05.06.2024 మరియు రూ. 20,53,688/-
స్థిరాస్తి వివరణ: జగిత్యాల జిల్లా, మెట్‌పల్లి మండలం, మెట్‌పల్లి మున్సిపాలిటీ, మెట్‌పల్లి టౌన్, సర్వే నెం. 1343/ఎలోని 144 చ.గ.లు లేదా 120.39 చ.మీ.ల విస్తీర్ణము గల మొత్తం భూమిలో 120 చ.గ.ల విస్తీర్ణము గల భూమి (రోడ్డు ప్రభావిత ఏరియా 24 చ.గ.లు) లోని ప్లాట్ నెం. 7 పై 604.71 చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగిన భూమి, ఇం.నెం. 2-1-బిఎ0017 గల ఆర్.సి.సి. ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: కల్లెడ నారాయణ యొక్క ఇల్లు, ఇంటి నెం. కేటాయించబడలేదు. పశ్చిమం: 18" వెడల్పు రోడ్డు. ఉత్తరం: ద్యావరశెట్టి సంతోష్ ఇల్లు, పి.నం.6. దక్షిణం: పిట్టల నరేందర్ ఇల్లు, పి.నం.8.

**29** AP/WGL/WRNG/A000000129. 1. శ్రీమతి లక్ష్మీ కొండ.... రుణగ్రహీత 2. శ్రీ సత్య నారాయణ కొండ....సహ-రుణగ్రహీత. 1-13-360, యెల్లముల రోడ్డు, బస్ స్టాండ్ దగ్గర, అర్బన్, జనగాం, తెలంగాణ, భారతదేశం - 506167.
26-09-2024 నాటికి బకాయి ఉన్న మొత్తం రూ.13,61,708/- | రిజర్వ్ ధర రూ. 14,78,400/- | బయానా రూ.1,47,840/- | స్వాధీనత తేదీ: 23-07-2024
డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 27/02/2024 మరియు రూ. 10,74,435/-
స్థిరాస్తుల వివరణ: జాయింట్ సబ్ రిజిస్ట్రార్-5, జనగాం, జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయం వరంగల్ అధికార పరిధిలోని జనగాం జిల్లా, జనగాం టౌన్ మరియు మండలం వద్ద ఉన్న మొదటి అంతస్తులో 456.00 చ.అ.లు మరియు గ్రౌండ్ ఫ్లోర్‌లో 456.00 చ.అ.లు ప్లింత్ ఏరియాతో సర్వే నెం. 429, 436 మరియు 432 లలోని ప్లాట్ నెం. 168లో 80.00 చ.గ.ల విస్తీర్ణము గల మొత్తం ఏరియాలో ఇం.నెం. 1-12-బిఎ0019 గల ఇల్లు. సరిహద్దులు:- తూర్పు: ప్లాట్ నెం. 164, పశ్చిమం: రోడ్డు. ఉత్తరం: ప్లాట్ నెం. 167, దక్షిణం: ప్లాట్ నెం. 169.

**30** AP/WGL/KMAM/A000000065. 1. శ్రీమతి మంజుల కుక్కల....రుణగ్రహీత 2. శ్రీ ఆనంద రావు కుక్కల....సహ-రుణగ్రహీత. 2-629/2, బోదులబండ జిపి, నేలకొండపల్లి, మెయిన్ రోడ్, రూరల్, నేలకొండపల్లె, తెలంగాణ, భారతదేశం - 507160
11-05-2025 నాటికి బకాయి ఉన్న మొత్తం రూ.8,83,356/- | రిజర్వ్ ధర రూ.13,83,648/- | బయానా రూ.1,38,365/- | స్వాధీనత తేదీ: 19-10-2024
డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 02/05/2024 మరియు రూ. 7,84,571/-
స్థిరాస్తి వివరణ: తెలంగాణ రాష్ట్రం- 507160, ఖమ్మం జిల్లా, నెలకొండపల్లి మండలం, బోదులబండ గ్రామం వద్ద ఉన్న 153-47 చదరపు గజాలు లేదా 128.32 చదరపు మీటర్లు విస్తీర్ణము గల ఇం.నెం. 2-629/2 గల నూతనముగా నిర్మిస్తున్న గృహం యావదాస్తి. ఆస్తి సరిహద్దులు: తూర్పు: ఎరికి జకరయ్య ఇల్లు, పశ్చిమం: జిపి రోడ్., ఉత్తరం: కుక్కల నాగయ్య ఇల్లు, దక్షిణం: కుక్కల ఈదయ్య ఇల్లు

**ప్రదేశం: తెలంగాణ తేదీ: 24.04.2025** **సం/-అధీకృత అధికారి- హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**

ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనలు: 1. ఆస్తి "ఎక్కడ ఉందో, ఏదైతే ఉంది & రికోర్స్ బేసిస్ లేకుండా" విక్రయించబడుతోంది. అటువంటి విక్రయం ఎలాంటి వారెంటీలు & నష్టపరిహారం లేకుండా ఉంటుంది. 2. ఆస్తి / అస్సెట్స్ వివరాలు (ఇ-వేలం విక్రయ నోటీసులో పేర్కొన్న పరిధి & కొలతలు సెక్యూర్డ్ క్రెడిటార్ మరియు సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ఉత్తమ సమాచారం కోసం పేర్కొనబడ్డాయి మరియు ఏదైనా లోపం, తప్పు ప్రకటన లేదా విస్మరణకు జవాబుదారీ కాదు. వాస్తవమైనది ప్రస్తుతం ఉన్న & కొలతలు భిన్నంగా ఉండవచ్చు 3. సెక్యూర్డ్ క్రెడిటర్ జారీ చేసిన ఇ-వేలం విక్రయ నోటీసు అనేది సాధారణ ప్రజలకు తమ బిడ్‌లను సమర్పించమని ఆహ్వానం మరియు ఇది సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క పక్షాన ఎటువంటి నిబద్ధత లేదా ప్రాతినిధ్యం వహించదు. ఆసక్తిగల బిడ్డర్లు సెక్యూర్డ్ క్రెడిటార్‌తో టైటిల్ డీడ్‌ల కాపీలను పరిశీలించాలని మరియు బిడ్/ల సమర్పణకు ముందు ఆస్తిని ప్రభావితం చేసే ఆస్తి / ఆస్తులు మరియు క్లెయిమ్‌లు / బకాయిల యొక్క టైటిల్ & ప్రస్తుత స్థితి గురించి స్వంత స్వతంత్ర విచారణలు / తగిన శ్రద్ధ వహించాలని సూచించారు. 4. వేలం/బిడ్డింగ్ https://www.bankeauctions.com వెబ్‌సైట్ ద్వారా "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ మోడ్" ద్వారా మాత్రమే జరుగుతుంది లేదా సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా అందించబడిన వేలం. ఇ-వేలం ప్లాట్‌ఫారమ్ ద్వారా మొత్తం వేలం ప్రక్రియను ఏర్పాటు చేసి సమన్వయం చేస్తుంది. 5. బిడ్డర్లు తమ ఎంపిక స్థలం నుండి బిడ్డింగ్ కోసం ఇ-వేలంలో పాల్గొనవచ్చు. ఇంటర్నెట్ కనెక్టివిటీని బిడ్డర్ స్వయంగా నిర్ధారించుకోవాలి. ఇంటర్నెట్ కనెక్టివిటీ, నెట్‌వర్క్ సమస్యలు, సిస్టమ్ క్రాష్ స్వంతం, పవర్ ఫెయిల్యూర్ మొదలైన వాటికి సెక్యూర్డ్ క్రెడిటార్/సర్వీస్ ప్రొవైడర్ బాధ్యత వహించరు. 6. వివరాలు, సహాయం, విధానం మరియు ఇ-వేలంలో ఆన్‌లైన్ బిడ్డింగ్ కోసం కాబోయే బిడ్డర్లు సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ప్లాట్ నెం– 68, 3వ అంతస్తు సెక్టార్ 44 గుర్గావ్ హర్యానా -122003 (సంప్రదింపులు నం. 7291981124,25,26 )మద్దతు ఇమెయిల్ Support@bankeauctions.com, శ్రీ పి. ధరణి కృష్ణ మొబైల్ 9948182222. ఇమెయిల్: andhra@c1india.com 7. ఇ-వేలం విక్రయంలో పాల్గొనడానికి ఉద్దేశించిన బిడ్డర్లు ముందుగా https://www.bankeauctions.comలో తమ పేరును నమోదు చేసుకోవాలి మరియు వినియోగదారు ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందాలి. సర్వీస్ ప్రొవైడర్ నుండి పాస్‌వర్డ్‌ను స్వీకరించిన వెంటనే దానిని మార్చుకోవాలని ఉద్దేశించిన బిడ్డర్లు సూచించబడతారు. 8. ఇ-వేలంలో పాల్గొనేందుకు, ఆసక్తి ఉన్న బిడ్డర్లు 26-మే-2025న లేదా అలోగా "హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున డిమాండ్ డ్రాఫ్ట్/NEFT/RTGS ద్వారా 10% రిజర్వ్ ధర (పైన పేర్కొన్న విధంగా) వాపసు చేయదగిన బయానాను డిపాజిట్ చేయాలి. ఉద్దేశించిన బిడ్డర్లు బిడ్ ఫారమ్ (https://www.bankeauctions.comలో అందుబాటులో ఉన్న ఫార్మాట్) ను పూర్తి చేసి, డిమాండ్ డ్రాఫ్ట్ చెల్లింపుతో పాటు, బయానా కొరకు అధీకృత అధికారి హెచ్‌హెచ్‌ఎఫ్ ప్రాంతీయ కార్యాలయం నం. హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, 8-4-238/6 1వ అంతస్తు, హనుమాన్ నగర్, కరీంనగర్, తెలంగాణ -505001 చిరునామాకు మే 26, 2025న మధ్యాహ్నం 03:00 గంటలలోపు సీల్ కవర్‌లో బయానా నిమిత్తం డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా దాఖలు చేయవలెను. సీల్ కవర్‌పై ఆస్తి కొరకు (పైన పేర్కొన్న విధంగా) "Bid for participating in E-Auction Sale అని వ్రాయవలెను. 9. బయానాతో బిడ్‌ల సమర్పణ చివరి తేదీ ముగిసిన తర్వాత, అధీకృత అధికారి అతనికి అందిన బిడ్‌లను పరిశీలించి, అర్హత కలిగిన బిడ్డర్‌ల వివరాలను నిర్ధారించాలి (సెక్యూర్డ్ క్రెడిటర్ వద్ద రిజర్వ్ ధర కంటే ఎక్కువగా తమ బిడ్‌లను కోట్ చేసి, పేర్కొన్న బయానాను చెల్లించిన వారు) సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ ఇ-వేలం విక్రయ నోటీసులో పేర్కొన్న తేదీ మరియు సమయంలో ఆన్‌లైన్ ఇంటర్-సే బిడ్డింగ్ / వేలం ప్రక్రియలో పాల్గొనేందుకు ఆ బిడ్డర్‌లను మాత్రమే అనుమతించడానికి వీలు కల్పిస్తుంది. 10.అర్హత కలిగిన బిడ్డర్లలో ఇంటర్-సే బిడ్డింగ్ అర్హత కలిగిన బిడ్డర్లు కోట్ చేసిన అత్యధిక బిడ్ నుండి ప్రారంభమవుతుంది. ఇంటర్-సే బిడ్డింగ్ ప్రక్రియలో, ప్రతి ఒక్కటి "10" నిమిషాల అపరిమిత పొడిగింపు ఉంటుంది, అంటే చివరి పొడిగింపు నుండి 10 నిమిషాలలోపు బిడ్ చేస్తే ప్రతిసారి వేలం ముగింపు సమయం 10 నిమిషాలు స్వయంచాలకంగా పొడిగించబడుతుంది. 11. ఒకసారి చేసిన బిడ్‌లు రద్దు చేయబడవు లేదా ఉపసంహరించబడవు. బిడ్డర్‌కు ఇచ్చిన వినియోగదారు ఐడి నుండి చేసిన అన్ని బిడ్‌లు అతను మాత్రమే చేసినవిగా పరిగణించబడతాయి., 12. ఇ-వేలం ప్రక్రియ ముగిసిన వెంటనే, అత్యధిక బిడ్డర్ తాను కోట్ చేసిన బిడ్ యొక్క తుది మొత్తాన్ని అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, కె.శంకర్, రీజనల్ ఆఫీస్, నెం.8-4-238/6 1వ అంతస్తు, హనుమాన్ నగర్, కరీంనగర్, తెలంగాణ -505001 వారికి ఇ-మెయిల్ ద్వారా నిర్ధారించుకోవాలి మరియు ఇ-వేలం విక్రయ ప్రక్రియలో విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడినందుకు సర్వీస్ ప్రొవైడర్. 13. విజయవంతమైన బిడ్డర్ అమ్మకం జరిగిన అదే రోజున అతనికి పేరున ఖరారైన వెంటనే బిడ్ మొత్తంలో 25% (బయానాతో సహా) డిపాజిట్ చేయాలి మరియు హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరున DD/Pay order/NEFT/RTGS/Chq ద్వారా విక్రయించిన తేదీ నుండి 15 రోజులలోపు బిడ్ మొత్తంలో మిగిలిన 75%ను చెల్లించవలెను. 14. విజయవంతమైన బిడ్డర్ / వేలం కొనుగోలుదారు నిర్ణీత సమయంలోగా పైన పేర్కొన్న మొత్తాలను చెల్లించడంలో విఫలమైనట్లయితే, అమ్మకం రద్దు చేయబడుతుంది మరియు ఇప్పటికే చెల్లించిన మొత్తం (బయానాతో సహా) జప్తు చేయబడుతుంది మరియు ఆస్తి మళ్లీ జప్తు చేయబడుతుంది మరియు తిరిగి అమ్మకానికి పెట్టబడుతుంది. 15. విజయవంతమైన బిడ్డర్ యొక్క అభ్యర్థన మేరకు, అధీకృత అధికారి తన సంపూర్ణ అభీష్టానుసారం బిడ్ మొత్తంలో మిగిలిన మొత్తాన్ని డిపాజిట్ చేయడానికి వ్రాతపూర్వకంగా తదుపరి సమయాన్ని మంజూరు చేయవచ్చును. 16. విజయవంతమైన బిడ్డర్ అమ్మకపు ధరలో 1% టిడిఎస్‌కి చెల్లించాలి (విక్రయం ద్వారా వచ్చిన మొత్తంలో) మరియు టిడిఎస్ సర్టిఫికేట్‌ను అధీకృత అధికారికి సమర్పించాలి మరియు మొత్తం అమ్మకపు ధర (టిడిఎస్ నిమిత్తం 1% తగ్గింపు తర్వాత) జమ చేయాలి, బయానా సర్దుబాటు చేయబడుతుంది. అధీకృత అధికారి ఆఫర్‌ను అంగీకరించిన 15 పని రోజులలోపు లేదా అధీకృత అధికారి అంగీకరించి భావించిన ఇతర పొడిగించిన సమయం లోపు డిపాజిట్ చేయవలెను. లేనిచో బయానా జప్తు చేయబడుతుంది. 17. మునిసిపల్/పంచాయితీ పన్నులు, విద్యుత్ బకాయిలు (ఏదైనా ఉంటే) మరియు ఏదైనా ఇతర అధికారుల బకాయిలు (ఏదైనా ఉంటే) సేల్ సర్టిఫికేట్ జారీ చేయడానికి ముందు విజయవంతమైన బిడ్డర్ చెల్లించాలి. ఆస్తికి సంబంధించిన అన్ని చట్టబద్ధమైన బకాయిలను పరిగణనలోకి తీసుకుని బిడ్లు వేయబడతాయి. 18. మొత్తం కొనుగోలు ధర / బిడ్ మొత్తాన్ని డిపాజిట్ చేసిన తర్వాత మరియు అన్ని పన్నులు / ఛార్జీల చెల్లింపుకు సంబంధించి అవసరమైన రుజువును అందించిన తర్వాత మాత్రమే విజయవంతమైన బిడ్డర్‌కు అనుకూలంగా అధీకృత అధికారి ద్వారా సేల్ సర్టిఫికేట్ జారీ చేయబడుతుంది. 19. రవాణా, స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు మరియు ఇతర అనుషంగిక ఛార్జీల కోసం వర్తించే చట్టపరమైన ఛార్జీలను వేలం కొనుగోలుదారు భరించాలి. 20. అధీకృత అధికారి ఎటువంటి కారణం చెప్పకుండానే ఇ-వేలం విక్రయ ప్రక్రియను వాయిదా వేయవచ్చు / రద్దు చేయవచ్చు. షెడ్యూల్ చేయబడిన ఇ-వేలం విక్రయం షెడ్యూల్ చేయబడిన విక్రయ తేదీ నుండి 30 రోజుల ముందు తదుపరి తేదీకి వాయిదా వేయబడినట్లయితే, అది సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్‌లో ప్రదర్శించబడుతుంది. 21. అధీకృత అధికారి నిర్ణయం అంతిమమైనది మరియు కట్టుబడి ఉండవలెను మరియు ప్రశ్నించుటకు వీలులేదు. 22. బిడ్‌లను సమర్పించిన అన్ని బిడ్డర్లు, ఇ-వేలం విక్రయం యొక్క నిబంధనలు మరియు షరతులను చదివి, అర్థం చేసుకున్నట్లు భావించబడతారు మరియు వాటికి కట్టుబడి ఉండాలి. 23. మరిన్ని వివరాలు మరియు సందేహాల కోసం, అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌ను సంప్రదించండి: శ్రీ కె.శంకర్, మొబైల్ నం. 9676399441 & 9704128567. 24. పైన తెలిపిన తేదీ/ప్రదేశం వద్ద వేలం అమ్మకం నిర్వహించుట గురించి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)ను అనుసరించి పై సదరు రుణ ఖాతా యొక్క రుణగ్రహీత/తనఖాదారు/హామీదారులకు ఈ ప్రచురణ కూడా 30 (ముప్పై) రోజుల నోటీసుగా ఉంటుంది.

# భారతదేశంలో ఫాసిజం – కారణాలు

సంపాదకీయం

భారత దేశంలో ఫాసిజం ఎదగటానికి కారణాలు ఏమిటనేది ఇప్పుడు అందరూ తేల్చుకోవాల్సిన విషయం. అది తేలితేనే ఫాసిజానికి వ్యతిరేక పోరాటాన్ని సరిగ్గా చేపట్టవచ్చు. యూరప్ దేశాల్లో ఫాసిజం రావడానికి ఆర్థిక విషయాలే కారణం అయ్యాయి కాబట్టి భారతదేశంలో కూడా ఫాసిజానికి మూలాలను ఆర్థిక కారణాల్లోనే వెతకటానికి చాలామంది ప్రయత్నం చేస్తున్నారు. ఈ దేశంలో ఫాసిజం తలెత్తటానికి కారణం ఆర్థిక అంశాలే అని చెప్పాలంటే పెట్టుబడిదారీ విధానం సంక్షోభం లోనైనా ఉండాలి లేదా 'సామ్రాజ్యవాద భారతదేశం' సంక్షోభంలోనైనా ఉండాలి లేదా ప్రజలు పెట్టుబడిదారీ విధానాన్ని కూలదోల్చక తప్పదని, వర్గ పోరాటాలు తీవ్రతరమైనా చేసి ఉండాలి. సామాజిక, ఆర్థిక విషయాల పట్ల కొద్దిపాటి అవగాహన ఉన్న ఎవరైనా ఈ దేశంలో ఇప్పుడు ఈ మూడూ లేవని చెప్పటానికి పెద్ద పరిశోధన చేయక్కర్లేదు. గత ఏడెనిమిది దశబ్దాలుగా ఈ దేశంలో పెరిగిన పారిశ్రామికీకరణ వల్ల లక్షలాది గ్రామాలలోని కోట్లాదిమంది శ్రామిక ప్రజలు కులవ్యవస్థతో ముడిపడిన ఆర్థికవ్యవస్థ, అణచివేత, అవమానాలు, కడుపు నింపుకోవడానికి సరిపడా తిండిలేని స్థితి నుండి మారి, ఈ రోజు మెరుగైన స్థితికి చేరారు. చాలామంది చదువుకుని, చదువు లేకపోయినా పట్టణాలకు వలస వెళ్ళి, కులవృత్తికి సంబంధం లేని గౌరవప్రదమైన ఉద్యోగాలనూ, ఉపాధులనూ పొందగలిగారు. కనీసం, దేశ స్వాతంత్ర కాలం నాటి మిశ్రమ ఆర్థిక విధానం అలాగే కొనసాగి ఉన్నా ఈ సరళి మరింత వేగంగా, మరింత అభివృద్ధిదాయకంగా జరిగి ఉండేది. ప్రధానంగా తొంబైల తర్వాత ఉద్యోగాలను కల్పించే ఉత్పత్తి, సేవా రంగాలన్నీ వేగంగా ప్రభుత్వ యాజమాన్యం నుండి ప్రైవేటు యాజమాన్యంలోకి వెళ్లిపోయాయి. దేశీ, విదేశీ కార్పోరేట్ ప్రైవేట్ కంపెనీలన్నీ ఇప్పుడు వస్తు ఉత్పత్తి కంటే సేవా రంగాల్లో ఎక్కువ లాభాలను గడిస్తున్నాయి. రెండింటిలోనూ ప్రత్యక్ష మానవ శ్రమ ద్వారా కంటే అత్యాధునిక యంత్రీకరణ ద్వారా ఎక్కువ పని జరుగుతున్నది. అలాగే, మానవ శ్రమదోపిడీ కంటే సహజ వనరులను హస్తగతం చేసుకోవటం ద్వారా కార్పొరేట్లు తమ సంపదను అనేక రెట్లకు పెంచుకుంటున్నారు. ఫలితంగా ప్రజలకు కొన్ని ఉపాధులు దొరుకుతున్నా, గతంలో దొరికినన్ని భద్రత కలిగిన ఉద్యోగాలు దొరకటం లేదు. ప్రజలు సహజ వనరుల మీద కలిగి ఉన్న సమిష్టి హక్కును కోల్పోతున్నారు. లక్షలాది మంది విస్తాపనకు గురవుతున్నారు.

ఇది ఆదర్శనీయమైన అభివృద్ధి నమూనా కాదని, ఇది విధ్వంసకర అభివృద్ధి అని కొంతమందికే తెలుసు. సామాన్య ప్రజలకుమాత్రం ఆ సమయానికి ఉన్న స్థితి నుంచి మెరుగైన స్థితికి వెళ్లటమే తెలుసు. అందువల్ల వాళ్లు పట్టణాలకు వలసలు వెళ్ళైనా మెరుగైన జీవితం వెతుక్కుంటున్నారు. ఈ వలసలను పెట్టుబడిదారులు ఉద్దేశ్య పూర్వకంగా కూడా ప్రోత్సహించవచ్చు. వ్యక్తులుగా కొంతమంది, వారికి అబ్బిన చైతన్యంతో, ఇంతకంటే మెరుగైన సమాజం కోసం ఈ కొత్త శ్రమ దోపిడీనీ, వనరుల దోపిడీనీ వ్యతిరేకించవచ్చు. కానీ నష్టపోతున్న విశాల ప్రజా రాశులు తమని ఈ ఆర్థిక వ్యవస్థ బాధిత వర్గంగా భావించుకోవటం లేదు. ఢిల్లీ పరిసర ప్రాంతాలలో జరిగిన రైతాంగ పోరాటాలు, బస్తర్ లో కార్పొరేట్ల ఖనిజ దాహానికి వ్యతిరేకంగా జరుగుతున్న ఆదివాసి పోరాటాలు మినహాయిస్తే, కారణాలేమైనా, దేశంలో పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా చెప్పుకోదగ్గ పోరాటాలు నమోదు కాకపోవటాన్ని మనం గమనించాలి. కాబట్టి, పెట్టుబడి దారీ వ్యవస్థకు తక్షణం ఈ దేశ ప్రజలతో వచ్చిన ముప్పేమీ లేదు. మరో రకంగా చెప్పాలంటే ఈ కాలంలోని సగటు పౌరుల ఆర్థిక స్థాయి పాత తరాలు కలిగి ఉండిన స్థాయి కంటే పెరిగిందిగానీ తగ్గలేదు. ఈ విషయాన్ని వారు ఖర్చు చేసే విధానాన్ని బట్టి కూడా అంచనా వేయవచ్చు. ప్రజల్లో లేని ఆర్థిక సంక్షోభం ఈ దేశపు ఫాసిజాన్ని వివరించలేదు. అంటే, ఆర్థిక శక్తులు ఈ దేశపు ఫాసిజానికి కారణం కాదు. కనీసం ప్రాథమిక కారణం కాదు. అయితే, గత మూడున్నర దశాబ్దాలనుండి దేశంలో అంతర్జాతీయ కార్పొరేట్ల కోసం అమలైన ప్రైవేటీకరణ, సరళీకరణ, ప్రపంచీకరణ విధానాలు తెచ్చిన మార్పులు ఇక్కడి జాత్యహంకార వర్గాలు మరింత బలపడటానికి బాగా తోడ్పడ్డాయి. ఈ పరిణామం పరోక్షంగా పాసిజానికి మార్గం సుగమం చేసింది.

సాధారణంగా ఆయా దేశాల్లోని రాజకీయ సంక్షోభం లేదా అనిశ్చితి వంటివి కూడా ఫాసిజం తలెత్తటానికి కారణాలౌతాయి. అయితే, ఈ దేశంలో అటువంటి పరిస్థితి ఎమర్జెన్సీ సమయంలో కొద్దికాలం తప్ప ఎన్నడూ లేదు. నిజానికి ఆర్థిక వ్యవస్థ, రాజకీయ వ్యవస్థల్లో సంక్షోభమే యూరోప్ దేశాల్లో ఫాసిజానికి కారణమయ్యాయి. కానీ మనదేశంలో ఈ రెండూ లేకుండానే మనం ఫాసిజంలోకి వచ్చేశాం. అదే మనదేశ ప్రత్యేకత. అయితే ఎవరి అవసరం ఈ దేశాన్ని ఈ తరహా ఫాసిజంలోకి నడిపిస్తున్నదో తెలుసుకోవాలంటే ఈ దేశ చరిత్రలోకి వెళ్ళాల్సిందే. ఈ దేశంలోని సామాజిక వ్యవస్థ, ఆ వ్యవస్థలో తరతరాలుగా ఆధిపత్యాన్ని కొనసాగించిన వర్గాల స్వభావాన్ని పక్కనబెట్టి ఇక్కడ జరిగే ఏ పరిణామాన్నీ అర్థం చేసుకోలేం. ఇక్కడ రెండు వేల సంవత్సరాలపాటు జనాభాలో పది శాతం కూడా లేని బ్రాహ్మణ, క్షత్రియ, సంపన్న వైశ్య, శూద్ర భూస్వామ్య వర్గాలవారు మిగిలిన తొంబై శాతం ప్రజలపై అంతులేని సామాజిక, ఆర్థిక, రాజకీయ అణచివేతలను అమలు చేశారు. ఈ మనువాద ప్రియులకు ముస్లిం, బ్రిటీష్ పాలకులను తరిమి వేయటం మీద కంటే, వాళ్ళకు సామంతులుగా ఉంటూ అయినా, స్థానిక అణగారిన ప్రజలను తమ కాళ్ల కింద తొక్కి పెట్టటంలోనే ఎక్కువ ఆసక్తి ఉండింది. ఇప్పటికీ వారి విధానం అదే. వీళ్ళ ఆధిపత్య దాహానికి తొంబై శాతం ప్రజలను చదువు లేకుండా, గౌరవం లేకుండా, ఆర్థికంగా మరింత పై స్థాయికి ఎదిగే అవకాశం లేకుండా చేశారు. రెండు వేల ఏళ్ల వారి సుదీర్ఘ ఆధిపత్యానికి రెండు వందల ఏళ్ల నుండి బీటలు వారటం మొదలైంది. బ్రిటీష్ వారు సృష్టించిన ఆధునిక ఉద్యోగ, ఉపాధి, విద్యా, రాజకీయ అవకాశాలు ఒక వైపు, ఆ ఫలితంగా ఎదిగిన సంఘ సంస్కర్తలు, సామాజిక విప్లవకారుల తిరుగుబాట్లు మరొకవైపు బ్రాహ్మణీయ వర్గాలకు సామాజికంగా అందరిలో ఒక్కరిగా మాత్రమే బ్రతకాల్సిన పరిస్థితుల్ని తీసుకువచ్చాయి. ఆధునిక ప్రజాస్వామిక వాదుల భారత జాతీయవాదం సైతం వర్ణధర్మ బ్రాహ్మలకు రుచించలేదు. తాము తరతరాలుగా అనుభవించిన ఆధిపత్యం చేజారటాన్ని ఆ వర్గాలు జీర్ణించుకోలేక పోయాయి. వారికి మద్దతుగా కమ్యూనిస్టుల నుండీ, నక్సలైట్ల నుండీ ఎదురైన దెబ్బలతో గాయపడుతూ, విద్యా ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్ల ద్వారా తమతో సమాన స్థాయికి నిమ్నకులాలు చేరటాన్ని జీర్ణించుకోలేకపోతున్న శూద్ర సంపన్న కులాలు తోడయ్యాయి. ఈ అగ్ర వర్ణ, అగ్రకులాలు కలిసి తమ గత వైభవాన్ని తిరిగి, ఆధునిక కాలానికి తగినట్టుగా పునరుద్ధరించుకుని, సుస్థిరం చేసుకునే ప్రయత్నమే హిందుత్వ. దానికి ఆకర్షణీయమైన పేరే హిందూ ధర్మ పరిరక్షణ. ఈ ప్రాజెక్టుకు గత వంద సంవత్సరాల నుండి విజయవంతంగా నాయకత్వం వహిస్తున్న సంస్థ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్. ఆరెస్సెస్ సిద్ధాంతాన్ని దేశంలోని అగ్రకులాలు బాగా ముందుకు తీసుకుపోయాయి. మంద బలం కోసం బీసీలనూ, గిరిజనులనూ, ఆ తరువాత దళితులనూ ఒక పథకం ప్రకారం కలుపుకున్నారు. అంటే ఏ వర్గాలతో తాము ఊరేగే పల్లకీ మోయబడాలో ఆ వర్గాలతోనే ఆ సంస్కృతి చాలా గొప్పదని నమ్మింప చేయగలిగారు. పాలక వర్గాల సంస్కృతే అత్యున్నత సంస్కృతి అనుకుంటున్న నిమ్న వర్గాలు అనుకరణ జాడ్యంలో పడి తమను తాము మర్చిపోతున్నారు.

అగ్రవర్ణ, అగ్రకుల శక్తుల లక్ష్యం హిందూ రాజ్యాన్ని పునరుద్ధరించటం. అందులో పై మూడు వర్ణాలు, వాళ్లకు అవకాశం లేనిచోట శూద్ర అగ్రకులాలూ ఏ శ్రమా చేయకుండా సంపదనూ, అధికారాన్నీ, గౌరవాన్నీ , సర్వసుఖాలనూ అనుభవించాలి. హిందూ మతంలోని మిగతా శూద్ర ప్రజలంతా వారికి సేవలు చేయాలి. అదే హిందూ రాజ్యంలో జరిగేది. అందుకోసం హిందూ ధర్మమే గొప్పదని ప్రచారం చేయాలి. హిందూ ధర్మంలో నూటికి తొంబై శాతం మందికి నష్టం తప్ప లాభమేమీ లేకపోయినా, అందులో ఏదో గొప్పతనం ఉండే ఉంటుందని అంతా నమ్మేలా ఉదరగొట్టాలి. అది నమ్మిన తర్వాత హిందూ ధర్మ గొప్పతనం ఫలానా వారి వల్ల ప్రమాదంలో పడిందని, అందరికీ ఒక బూచి శత్రువును చూపించాలి. ఆ బూచి ముస్లిమ్స్ కావచ్చు, క్రిస్టియన్స్ కావచ్చు, కమ్యూనిస్టులు కావచ్చు, హేతువాదులు కావచ్చు. సాధారణంగా సందర్భాన్ని బట్టి, స్థలాన్ని బట్టి ఈ వర్గాల్లో ఏదో ఒక దాన్ని ఎంచుకుంటారు. వారి మీద అకారణమైన, విపరీతమైన ద్వేషాన్ని హిందూమత అనుయాయుల్లో పెంచుతారు. అందుకోసం అంతులేని అబద్ధాలు, అతిశయోక్తులు, వక్రీకరణలకు దిగుతారు. ఫలితంగా మత ఆధారిత విద్వేషం పెరుగుతుంది. ప్రైవేట్ హింసకూ, మూకదాడులకూ, అణచివేతకూ, అవమానాలకూ, భయాలకూ లక్ష్యిత గ్రూపులు గురవుతుంటాయి. ఇలా మెజారిటీ ప్రజలను మతప్రాతిపదికన తమ వైపుకు తిప్పుకునే బ్రాహ్మణ, అగ్రకుల జాత్యహంకార వర్గాలు ఇక్కడ అధికారంలోకి వచ్చారు.


ఈ హిందూత్వ పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు పరిపాలనలో ఉన్న అధికార గణమంతా వీరి సిద్ధాంతాలకు ఐచ్ఛికంగా సహకరించటమో లేక లొంగిపోవటమో జరుగుతున్నది. రాజ్యాంగ సంస్థలన్నీ మతతత్వ సంస్థల చెప్పుచేతుల్లోకి వెళ్లి రాజ్యాంగాన్నీ, ప్రజాస్వామ్యాన్నీ నిరర్థకం చేస్తున్నాయి. ప్రజలు ఎప్పుడైనా తమ హక్కుల కోసం ఆందోళన చేస్తే దేశభక్తి గల పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని, ఆ వర్గ ప్రజలకే దేశభక్తి లేదని, వారు పరాయి దేశస్థుల భావజాలంలో ఉన్నారని వారిపై దాడులకు దిగుతున్నారు. ఇక, ఈ కాలానికి తగిన దేశీ, విదేశీ ఆర్థిక దోపిడీదారులందరూ ఎవరికి వీలైనంత వారు దోచుకోవచ్చు. స్వదేశీ "కార్పోరేట్లు"గా ఎదిగే అవకాశం మాత్రం కొన్ని వర్గాలకే రిజర్వు చేయబడుతుంది. పెరుగుతున్న ఆర్థిక అసమానతలకు సమాంతరంగా రాజ్య అణచివేత పెరుగుతుంది. ఈ పాటికే ప్రతిపక్షాలను, స్వతంత్ర మీడియాను పాలకులు శత్రువులుగా పరిగణిస్తున్నారు. దేశంలో ఒకే పార్టీ, ఒకే సిద్ధాంతం, ఒకే మతం, ఒకే సంస్కృతి, ఒకే చట్టం, ఒకే భాష, ఒకే కేంద్రీకృత అధికారం మొదలగు సిద్ధాంతాలు అందరి మెదళ్ళలోకి ఎక్కించబడుతున్నాయి. అవి రాజుల కాలం నాటి కాలం చెల్లిన విషయాలు కదా అని అంటే మాకు అటువంటి రామరాజ్యం, హైందవ రాజ్యమే కావాలంటారు. ఇవన్నీ ఫాసిస్టు రాజ్య మౌళిక లక్షణాలు. వాటికి హిందూత్వ శక్తులే కారణం. ఈ పరిణామాలు కేవలం రెండు మూడు దశాబ్దాల వేగవంతమైన ఆర్థిక విధానాల ఫలితం కాదు, ఇది వంద సంవత్సరాల బ్రాహ్మణీయ శక్తుల కల. వారి ప్రాజెక్టు ఫలితం. కాబట్టి ఈ దేశంలో ఫాసిజానికి బ్రాహ్మణీయ శక్తులే ప్రాథమిక కారణం. 'పెట్టుబడి' అనేది హిందూత్వ శక్తులు పూర్తిస్థాయి ఫాసిస్టులుగా ఎదగటానికి సహాయం మాత్రం చేసింది.



డాక్టర్ ఎస్. తిరుపతయ్య,
మానవ హక్కుల వేదిక,
9849228212

## స్థానిక సమస్యల పరిష్కారం...

# పంచాయితీ రాజ్ లక్ష్యం



జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం ఏప్రిల్ 24న భారతదేశంలో ప్రతి ఏటా నిర్వహిస్తారు. పంచాయితీ రాజ్ వ్యవస్థను పటిష్ఠం చేయడం కోసం కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ అధ్వర్యంతో ఈ దినోత్సవం నిర్వహించ బడుతుంది. భారత దేశంలోని అతి ప్రాచీన వ్యవస్థ పంచాయతీరాజ్ వ్యవస్థ. గ్రామస్థాయిలో అమల్లో ఉండే అతి ప్రాచీన పాలనా వ్యవస్థే పంచాయతీ. ఇదే స్థానిక స్వపరిపాలనా సంస్థల వ్యవస్థ. ప్రాచీన కాలంలో పనిచేస్తున్న గ్రామ పాలనా వ్యవస్థ నాటి సాంఘిక పరిస్థితుల కనుగుణంగా గ్రామ వృత్తి పనివారల ప్రతినిధులతో పనిచేయగా, బ్రిటిష్ పాలన కాలంలో గవర్నర్ జనరల్ రిప్పన్ ప్రోత్సాహంతో స్థానిక స్వ పరిపాలనా సంస్థలు రూపు దిద్దుకున్నాయి. 1919, 1935 భారత ప్రభుత్వ చట్టాలు కొంత వీటికి బలం చేకూర్చాయి. భారత దేశంలో మూడంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థను ప్రారంభించిన తొలి రాష్ట్రం రాజస్థాన్ కాగా, 1959 నవంబరు 1న, ఆంధ్ర ప్రదేశ్ లో దేశంలోనే రెండవదిగా, మహబూబ్ నగర్ జిల్లా, షాద్‌నగర్లో ప్రారంభమైంది. గ్రామ స్థాయిలో గ్రామ పంచాయతీ, బ్లాకు స్థాయిలో పంచాయతి సమితి, జిల్లా స్థాయి లో జిల్లా పరిషత్ ఏర్పడింది. 1986లో బ్లాకు స్థాయి వ్యవస్థని మండల పరిషత్ గా మార్చారు. కేంద్ర ప్రభుత్వ చొరవతో ప్రయోగా త్మక ప్రాతిపదికగా, సమాజ వికాసా భివృద్ధి కార్యక్రమం (కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్) 1952లో ప్రారంభమైంది. ఈ కార్యక్రమం ద్వారా దేశంలో బాగా వెనుక బడిన గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, రవాణా సౌకర్యా లు, కుటీర పరిశ్రమలు అనే ఐదు రంగాలకు ప్రాధాన్యం ఇచ్చారు. 1953లో ఈ పథకాన్నే జాతీయ విస్తరణ సేవా పథకం (నేషనల్ ఎక్స్‌టెన్షన్ సర్వీస్ స్కీమ్) గా దేశ మంతటా అమలు చేశారు. ఈ కార్యక్రమాల ప్రభావాన్ని అంచనా వేయడానికి బల్వంతరాయ్ మెహతా అధ్యక్షతన నిపుణుల కమిటీ ని 1956లో నియమించారు. ఈ కమిటీ తన నివేదికను 1957లో సమర్పించింది. ఈ కమిటీ సిఫారసులే పంచాయతీరాజ్ వ్యవస్థ (ప్రజాస్వామ్య వికేంద్రీకరణ) ఏర్పాటుకు మూలాధారం అయినాయి. బల్వంతరాయ్ మెహతా స్వాతంత్ర్యం తరువాత మెహతా భారతదేశ లోక్‌సభకు పార్లమెంటు సభ్యునిగా రెండుసార్లు ఎన్నికయ్యా డు. పార్లమెంట్ అంచనా కమిటీ అధ్యక్షుడుగా ఉన్నాడు. ప్రణాళిక ప్రాజెక్ట్స్ కమిటీ అధ్యక్షుడుగా రాష్ట్రాలలో మూడు అంచెల వ్యవస్థ స్థాపన కోసం మెరుగైన విధానానికి అద్భుతమైన నివేదికను సిద్ధం చేశాడు. తద్వారా భారత దేశపు పంచాయితీ రాజ్ ఫాదర్‌గా ప్రశంసించబడ్డాడు. 1952, అక్టోబరు 2న ప్రవేశ పెట్టిన సమాజ అభివృద్ధి కార్యక్రమం ప్రాతి పదికగా, జాతీయాభివృద్ధి మండలి 1957, జనవరి, 16న బల్వంత్ రాయ్ గోపాల్ మెహతా అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ 1953, అక్టోబరు 2న ప్రవేశ పెట్టిన జాతీయ విస్తరణ సేవా కార్యక్రమం పథకాలు ఎంతవరకు విజయవంతం అయినాయో సమీక్షించి, గ్రామ పరిపాలనలో ప్రజలకు భాగస్వామ్యం కల్పించడానికి అవసరమయ్యే సంస్థాగత ఏర్పాటును సిఫార్సు చేసింది. బల్వంతరాయ్ మెహతా కమిటీ ప్రజాస్వామ్య వికేంద్రీకరణ ప్రజల భాగస్వామ్యం అనే అంశాలతో 3 – అంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ ను సిఫారసు చేస్తూ, తన నివేదిక ను 1957, నవంబరు 24న జాతీ యాభివృద్ధి మండలికి సమర్పించిం ది. కమిటీ నివేదికను జాతీయా భివృద్ధి మండలి 1958, జనవరిలో ఆమోదించింది. ఈ నివేదికలోని అంశాల అమలు వివిధ రాష్ట్రాలు పంచాయతీ రాజ్ సంస్థఏర్పాటుకు ప్రయత్నించాయి. భారత దేశంలో 1959 అక్టోబరు 2న రాజస్థాన్‌లోని నాగూర్ జిల్లాలో పంచాయతీరాజ్ వ్యవస్థను లాంచ నంగా ప్రారంభించారు. రాజస్థాన్ రాష్ట్రంలో, నాగోర్ జిల్లాలోని, సికార్ అనే ప్రాంతంలో ఈ విధానా న్ని ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ప్రారంభిస్తూ చేసిన వ్యాఖ్యానం..."నేడు ప్రారంభమవుతున్న స్థానిక స్వపరిపాలనా సంస్థలు భారత ప్రజాస్వామ్యానికి ప్రాతిపదికగా పనిచేస్తూ జాతి నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తూ, భవిష్యత్ నాయకత్వానికి పాఠశాలలుగా తోడ్పడతాయి". మూడు అంచెల విధానాన్ని ప్రారంభించిన రెండో రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. 1959, నవంబరు 1న ఆంధ్రప్రదేశ్లోని రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ వద్ద నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నెహ్రూ ప్రారంభించారు. బల్వంతరాయ్ మెహతా కమిటీ చేసిన ముఖ్యమైన సిఫార్సులు... దేశంలో 3 అంచెల పంచాయతీ రాజ్ విధానం ఏర్పాటు చేయాలి.1) జిల్లా స్థాయిలో – జిల్లా పరిషత్, 2) బ్లాకు స్థాయిలో – పంచాయతీ సమితి, 3) గ్రామ స్థాయిలో గ్రామ పంచాయతీప్రజల భాగస్వామ్యం కల్పించడానికి పంచాయతీరాజ్ వ్యవస్థను నెలకొల్పాలి. గ్రామ పంచాయతీ వ్యవస్థకు ప్రత్యక్ష ఎన్నిక లను నిర్వహించాలి. ఈ ఎన్నికలు పార్టీ ప్రాతిపదికన కాకుండా, స్వతంత్ర ప్రాతిపదికపై జరపాలి. స్థానిక సంస్థలకు ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి నియమబద్ధంగా ఎన్నికలు జరపాలి. స్థానిక సంస్థలకు తగిన అధికారాలను, ఆర్థిక వనరులను సమకూర్చాలి. భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి పథకాలన్నీ స్థానికసంస్థల ద్వారానే నిర్వహించాలి. స్థానిక స్వపరిపాలనలో జిల్లా కలెక్టరు కీలకపాత్ర పోషించాలి. కింది స్థాయి లో మినహాయించి, మాధ్యమిక, ఉన్నత స్థాయుల్లో పరోక్ష ఎన్నికలు నిర్వహించాలి. అధికారాల, పరి పాలనా, వనరుల, ప్రణాళికా, ప్రజాస్వామ్య వికేంద్రీకరణలు జరగాలి. పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం గ్రాంట్లు మంజూరు చేయాలని బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ సూచించింది. స్థానిక సమస్యలను స్థానికంగా పరిష్కరించడం, ప్రజలను రాజకీయంగా చైతన్యం చేయడం పంచాయతీ రాజ్ వ్యవస్థ యొక్క ప్రధాన లక్ష్యం. ఆ లక్ష్య సాధన కోసం స్వాతంత్ర్యానంతరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తనవంతు కృషి చేస్తూనే ఉన్నాయి.

రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494

# సమ్మిళిత అభివృద్ధికి స్థానికుల చేతిలో సుపరిపాలన

పురాతన వేదకాలం నుంచే గ్రామ సభల పేరుతో అభివృద్ధి పథకాల రచనలు చేయడం ప్రారంభమైంది. ఈ స్థానిక స్వయం పాలన విధానమే నేడు చట్టరూపం పంచాయతీరాజ్ వ్యవస్థగా రూపాంతరం చెందింది. రాజ్యాంగ 73వ సవరణ చట్టం, 1992 ద్వారా 24 ఏప్రిల్ 1993 నుంచి అమలులోకి వచ్చిన పంచాయతీరాజ్ వ్యవస్థ నేడు స్థానికుల స్వయం పాలనకు రాచబాటలు వేసింది. ఈ విధంగా స్థానిక సంస్థల బలోపేతమే లక్ష్యంగా ఏర్పడిన పంచాయతీరాజ్ వ్యవస్థ అమలు తేదీని ఆధారంగా చేసుకొని ప్రతి ఏట 24 ఏప్రిల్ రోజున దేశ వ్యాప్తంగా "జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం" లేదా "నేషనల్ పంచాయతీరాజ్ డే"ను పాటించుట ఆనవాయితీగా వస్తోంది.

**పంచాయతీరాజ్ వ్యవస్థ లక్ష్యాలు:**

భారత రాజ్యాంగ సవరణ రూపంలో అమలులోకి వచ్చిన పంచాయతీ రాజ్ వ్యవస్థల ద్వారా గ్రామీణాభివృద్ధి, అట్టడుగు వర్గాల సంక్షేమం, సమన్యాయం, మహిళా వికాసం, మహిళా సాధికారత, పారదర్శకత, జవాబుదారీతనం, స్థానిక సంస్థల బలోపేతం, గ్రామీణ పౌర సమాజ సాధికారత లాంటి ప్రయోజనాలు కల్పించడం జరుగుతున్నది. పరిపాలన వికేంద్రీకరణ, ఈ–పరిపాలన వినియోగం, స్థానికుల్లో ఉత్పత్తి సామర్థ్యం పెంచడం, ఆర్థిక చేయూతను ఇవ్వడం లాంటి బాధ్యతలు పంచాయతీరాజ్ వ్యవస్థకు అప్పగించారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం వేదికగా స్థానికులకు అవగాహన కల్పించడం, చర్చలు జరపడం, ఉత్తమమైన పథకాలు లేదా విజయవంతమైన ప్రయోగాలకు అవార్డులు ఇవ్వడం లాంటి కార్యక్రమాలను నిర్వహిస్తారు. ఇదే వేదికగా స్థానికులు తమ పరిపాలనను తాము చేసుకోవడం, గ్రామీణాభివృద్ధికి బాటలు వేయడం, గ్రామీణ మహిళల్ని శక్తినంతులుగా మార్చడం, పరిపాలనలో అంతర్జాల వినియోగం పెంచడం లాంటి అంశాలను వివరించడం జరుగుతున్నది.

**మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ:**


నేటి పంచాయతీరాజ్ వ్యవస్థలో మూడంచెల పాలనా వ్యవస్థలను రాజ్యాంగం కల్పించింది. గ్రామ స్థాయి గ్రామ పంచాయతీ స్వయంపాలన, బ్లాక్ స్థాయిలో పంచాయతీ సమితి, జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్ వ్యవస్థలుగా పంచాయతీరాజ్‌ను విభజించడం జరిగింది. మన రాజ్యాంగమే పంచాయతీరాజ్ వ్యవస్థను "స్వయంపాలన వ్యవస్థలు"గా నామకరణం చేయడం ముదావహం. నేడు దేశవ్యాప్తంగా 2.63 లక్షల పంచాయతీలు, 31.47 లక్షల ఎన్నికైన అభ్యర్థులు, అందులో 14.54 లక్షల మహిళా అభ్యర్థులు ఉండడం విశేషం. స్థానిక సంస్థలు స్వయంపాలనకు ప్రతిరూపాలుగా నిలుస్తున్నాయి. తమ అవసరాలకు అనుగుణంగా తామే నిర్ణయాలు తీసుకుంటూ గ్రామీణాభివృద్ధి దిశగా వడి వడిగా అడుగులు వేస్తున్న నేటి పంచాయతీరాజ్ వ్యవస్థలు మరింత మెరుగైన సేవలను అందించేందుకు ముందుకు రావాలని సామాన్యులు కోరుకుంటున్నారు. ఈ స్థానిక సంస్థలు బలపడితే పట్టణాలకు వలసలు తగ్గడం, వాతావరణం ప్రతికూల మార్పులను కట్టడి చేయడం, సమ్మిళిత గ్రామీణ సమగ్రాభివృద్ధికి బాటలు పడడం జరుగుతుందని, అలా జరిగితేనే అసలైన లక్ష్యాలు నెరవేరుతాయని ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు.

– డాక్టర్: బుర్ర మధుసూదన్ రెడ్డి, 9949700037

# నాటక రంగానికి జీవితం అంకితం చేసిన శేఖర్ బాబు

పందిళ్ళ శేఖర్‌బాబు (ఆగష్టు 15, 1961 – ఏప్రిల్ 24, 2015) రంగస్థల (పౌరాణిక) నటుడు, దర్శకుడు, నిర్వాహకుడు. ఆయన 1961, ఆగష్టు 15 వ తేదీన వరంగల్ జిల్లా, ధర్మసాగర్లో రాజయ్యశాస్త్రి, సుచేత దంపతులకు జన్మించారు. బాల్యమంతా ధర్మసాగరంలోనే గడించింది. హనుమకొండలో ఇంటర్మీడియట్ చదివారు. అనంతరం దేవాదాయ ధర్మదాయ శాఖలో ఉద్యోగిగా చేరడం, కార్యనిర్వహణధికారిగా ఉన్నతస్థానం సాధించడం అన్ని వరంగల్ లోనే జరిగాయి. అంతటితో ఆగకుండా కాకతీయ విశ్వవిద్యాలయం నుండి ఎం.ఏ చదివి, ఆ తరువాత ఎల్.ఎల్.బి. చేశారు. పందిళ్ళ శేఖర్‌బాబు తన 12వ ఏట 1973లో ఆత్మహత్య సాంఘిక నాటికలో సన్యాసి రాజు పాత్రతో రంగ ప్రవేశం చేసారు. తొలి ప్రయత్నంలోనే బహుమతుల (ద్వితీయ ఉత్తమ నాటిక, ఉత్తమ నటుడు) ను అందుకున్నారు. నాటక ప్రవేశం సాంఘిక నాటిక ద్వారా జరిగినా ఈయనకు పేరు తెచ్చినవి మాత్రం పౌరాణికాలు. 1997వ సంవత్సరం మార్చి 1న ఈయన పౌరాణిక నాటక రంగంలోకి అడుగు పెట్టారు. సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పాలకుర్తి సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో, శ్రీకృష్ణ పాత్రలో ప్రేక్షకులను అలరించారు. రవీంద్ర భారతి, తెలుగు విశ్వ విద్యాలయం, సుందరయ్య విజ్ఞాన కేంద్రం (హైద్రాబాద్), మహతి (తిరుపతి), హనుమంత రాయ గ్రంథాలయం, తుమ్మలపల్లి కళాక్షేత్రం, ఘంటసాల కళావేదిక (విజయవాడ), శ్రీ వేంకటేశ్వర విజ్ఞానకేంద్రం (గుంటూరు) మొదలైన ప్రముఖ వేదికలపై, ఇతర ప్రాంతాల్లో దాదాపు 500 నాటక ప్రదర్శనల్లో నటించారు. శ్రీకృష్ణ రాయబారంలో శ్రీకృష్ణుడిగా, అర్జునుడిగా, దుర్యోధనుడిగా, శ్రీకృష్ణ తులాభారంలో శ్రీకృష్ణుడిగా, నారదుడిగా, శ్రీరామాంజనేయ యుద్ధంలో శ్రీరాముడిగా, హరిశ్చంద్రలో హరిశ్చంద్రుడిగా, గయోపాఖ్యానంలో శ్రీకృష్ణుడిగా, అర్జునుడిగా, అక్రూరుడిగా, నారదుడిగా,లవకుశలో రాముడిగా,యయాతిలో యయాతిగా,చింతామణిలో బిల్వమంగళుడిగా, భవానీ శంకరుడిగా, బభ్రువాహనలో అర్జునుడిగా, అన్నమయ్యగా నటించారు. 1998లో తెలుగు పద్యాన్ని బ్రతికించండి– పద్యనాటక మనుగడకు సహకరించండి అనే నినాదంతో 'తెలంగాణా డ్రమెటిక్ అసోసియేషన్'ను స్థాపించారు. ఈ సంస్థ, ఒకవైపు ప్రసిద్ధమైన నాటకాలను ప్రదర్శిస్తూ, మరోకవైపు ఎంతో సమర్థవంతంగా నాటక పోటీలను నిర్వహిస్తూ వచ్చింది. రాష్ట్రంలోని ఎన్నో పట్టణాలలో ఎన్నో ప్రదర్శనల్ని దిగ్విజయంగా ప్రదర్శించి, ప్రేక్షకుల్ని పరవశింప జేసింది తెలంగాణా డ్రమెటిక్ అసోసియేషన్. 2007లో 'శ్రీకృష్ణరాయబారం' నాటకానికి ఉత్తమ నటుడు, ఉత్తమ పద్యపఠనం విభాగాలలో రెండు గరుడ అవార్డులు (స్వీయ దర్శకత్వం), 2011లో 'యయాతి' నాటకానికి ద్వితీయ ఉత్తమ ప్రదర్శన, ఉత్తమ నటుడు, ఉత్తమ పాత్రోచిత నటుడు విభాగాలలో మూడు గరుడ అవార్డులు (స్వీయ దర్శకత్వం), 2012లో యయాతి' నాటకానికి ఉత్తమ నటుడు, ఉత్తమ సంగీతం విభాగాలలో రెండు గరుడ అవార్డులు, 'బభ్రువాహన' పద్య నాటికకు తృతీయ ఉత్తమ ప్రదర్శన, ఉత్తమ నటి, ఉత్తమ పాత్రోచితనటి విభాగాలలో మూడు గరుడ అవార్డులు లభించడంలో ఆయన కృషి ఎంతో ఉంది. నటులకు ప్రోత్సాహాన్నిచ్చి, వివిధ పరిషత్తులతోపాటు, ప్రముఖ వేదికలపై నాటకాల నిర్వాహణ, దర్శకత్వ బాధ్యతల నిర్వాహణ గావించారు. 2008 నుండి 'వరంగల్ జిల్లా రంగస్థల కళాకారుల ఐక్యవేదిక' అధ్యక్షునిగా, ప్రతి యేటా క్రమంతప్పకుండా నాటిక పోటీలను నిర్వహించారు. 'రంగస్థల కళాకారుల క్రెడిట్ సొసైటీ'ని నిర్వహిస్తూ, తద్వారా వచ్చే లాభాలు, వడ్డీల నుండి 50 శాతం 'ఐక్యవేదిక'కు కేటాయించి, సంస్థకు ఆర్థికంగా పరిపుష్టం గావించారు. న్యాయ నిర్ణేతగా ఆయన నిర్ణయం నిష్పాక్షికమైనది. రాగద్వేషాలకు తావీయకుండా, ప్రతిభకు పట్టంకట్టడంలో ఆయనది అందెవేసిన చేయి. అందుకే రాష్ట్రంలోని ఎన్నో పరిషత్తులు నాటక పోటీలకు గుణనిర్ణేతగా ఆయయను ఆహ్వానించి గౌరవిస్తున్నాయి. 2008లో రాజమండ్రి లో జరిగిన నంది నాటకోత్సవాలకు పౌరాణిక నాటక విభాగంలో ప్రాథమిక న్యాయ నిర్ణేతగా 2009, 2011 సంవత్సరంలో అభినయ పరిషత్ వారు నిర్వహించే హనుమ అవార్డుల పోటీల పౌరాణిక నాటక విభాగంలో న్యాయ నిర్ణేతగా, 2012లో రవీంద్రభారతిలో జరిగిన పి.ఎం.కె.ఎం. సాంఘీక నాటకపోటీలకు న్యాయనిర్ణేతగా వ్యవహరించారు. శేఖర్ బాబు నిర్విరామ కృషికి, దీక్షాదక్షతలను గుర్తించిన అనేక సంస్థలు ఆయనకు నటశేఖర, పౌరాణిక నట సార్వభౌమ, పౌరాణిక విద్వన్మణి, మెగా సిటిజన్, శ్రీపాద నాటక కళాపరిషత్ వారి పురస్కారం, పద్యనాటక కళాధురీణ వంటి బిరుదులనిచ్చి సత్కారం చేశాయి. 2000 సంవత్సరం ఫిబ్రవరి 5వ తేదీ నుండి 11వ తేదీవరకు 7రోజుల పాటు వరుసగా ఒకే వేదికపై శ్రీకృష్ణ రాయబారం, లవకుశ, సత్య హరిశ్చంద్ర, శ్రీకృష్ణ తులాభారం, చింతామణి, గయో పాఖ్యానం, శ్రీరామాంజనేయ యుద్ధం నాటకాలను 'పద్య నాటక సప్తాహం' పేరిట, ఏడు రోజులు వరుసగా ప్రదర్శించి, ప్రధాన పాత్రలను ధరించారు. 2011లో మరలా 'పద్యనాటక సప్తకం ' నిర్వహించి స్వీయ దర్శకత్వంలో 7 నాటకాలను, వారాని కొకటి చొప్పున ప్రదర్శించి, ప్రధాన పాత్రలు ధరించి, నిర్వాహణ వ్యయం 3 లక్షలు భరించారు. 2012లో తొలి తెలుగు సినీ రచయిత, 'పరబ్రహ్మ పరమేశ్వర' ప్రార్థనా గీత రచయిత చందాల కేశవదాసు 136వ జయంతి ఉత్సవం తెలుగు విశ్వవిద్యాలయం ఆడిటోరియం (హైద్రాబాద్) లో నిర్వహించారు. 2010లో అజో–విభో ఫౌండేషన్ వారు వరంగల్ లో నిర్వహించిన, 'సాహితీమూర్తి పురస్కారం' డా. నల్లాన్ చక్రవర్తుల రఘునాధ చార్యులకు ప్రదానం చేసిన కార్యక్రమాన్ని కలిసి నిర్వహించారు. అనారోగ్య కారణాల వల్ల హైదరాబాద్ లో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఏప్రిల్ 24, 2015 న మరణించారు.

# పుష్టి మత స్థాపకుడు వల్లభాచార్యుడు...



అన్య మత మార్పిడులు అధికమై, హైందవ సనాతన సాంప్రదాయాలు కనుమరుగు అవుతున్న విషమ పరిస్థితులు, పుష్టి మత స్థాపకుడు శ్రీపాద వల్లభాచార్య అవతరణకు కారణ భూతాలు అయినాయి. వైదిక నిష్టా గరిష్ఠుల కుటుంబంలో జన్మించి వైష్ణవ మతాచార్యుడు అయిన జగద్గురు, మహాప్రభు శ్రీమత్ వల్లభాచార్య, భారతా వనిలో శుద్ధ అద్వైతాన్ని పాటించే పుష్టి మత స్థాపనా చార్యులు అయినారు. క్రీస్తుశకము 1479 లో (విక్రమార్క శకం 1535) చైత్ర కృష్ణ పక్ష ఏకాదశి( వరూధిని ఏకాదశి) నాడు లక్ష్మణ భట్టు, ఎలమగర దంపతులకు రెండవ కుమారునిగా వల్లభుడు అవతరించారు. 100 సోమ యాగాలు చేశాక, తాను తమ వంశములో ఉదయిస్తానని శ్రీకృష్ణ భగవానుడు, వల్లభుని పూర్వజు లైన యజ్ఞ నారాయణా చార్యులకు చేసిన ఆదేశానుసారం, ఆయన తరువాతి వారైన లక్ష్మీ నారాయణ భట్టు, శతాధిక సోమ యాగాలు పూర్తి చేసిన క్రమంలో, కాశీలో వల్లభుడు భూమిపై అవత రించారు. బాల్యం నుండే వేదాలు ఉపనిషత్తులు, అష్టాదశ పురాణా లు పఠించి, తర్వాతి కాలంలో, ఆది శంకర, రామానుజ, మధ్వా చార్య, బౌద్ధ, జైన సిద్ధాంతాలపై ఆమూలాగ్ర అవగాహన పొంది, దేశం నలుమూలల పర్యటించి, భక్తి మార్గం నిర్దేశకులు అయినారు. "భగవత్ సాన్నిహిత్య సాధనకు సాధువులే కానక్కరలేదని, కౌటిం బిక జీవన విధానంలోనూ, కృష్ణ భగవానుని భక్తితో కొలిస్తే, ముక్తి లభించగలదని", కొత్త సంప్రదాయానికి పురుడు పోసారు. భారతావనిలో ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ లాంటి చోట్ల " కొత్త ప్రతిపాదన" ప్రభావం చూపి, వందలాదిగా వల్లభుని అనుసరించారు. వైష్ణవ మత వ్యాప్తికి, నడుము బిగించి, దేశాటన చేస్తూ, వివిధ చోట్ల భిన్న మతస్థులతో వాదోపవాదాలు జరిపి, తన మతానికి వారిని మళ్ళించారు. శ్రీకృష్ణ దేవరాయల దర్బారులో, మధ్వాచార్య, శంకరాచార్య అనుయాయుల మధ్య జరిగిన చర్చలలో పాల్గొని, 27 రోజులు విస్తృతంగా చర్చించి, శైవులకు ఓడించి, సభికులను ఒప్పించి, మెప్పించి, కనకాభిషేకం చేయించుకున్నారు. అదే సమయంలో, ఆచార్య "జగద్గురు" బిరుదాంకితులు అయినారు. ఉజ్జయిని, ప్రయాగ, కాశీ, హరిద్వార్, బద్రీనాథ్, కేదార్నాథ్ తదితరాలను సందర్శించి, చివరకు మధుర వద్ద, బృందావనంలో కొంతకాలం గడిపారు. శ్రీకృష్ణుడు స్వప్న సాక్షాత్కారియై, గోవర్ధన గిరిపై శ్రీనాథ విగ్రహం కలదని, దాన్ని వెలికి తీసి, ఆలయం నిర్మించి, విగ్రహ ప్రతిష్ట చేసి, పూజాదికాలు జరిగేలా చూడాలని చేసిన ఆదేశానుసారం, 1520 లో శ్రీనాథ ఆలయం నిర్మించారు. అందుకే వల్లభుని మతాన్ని "శ్రీనాథ మతం" అంటారు. "చివరికి కాశీ" లో స్థిరపడ్డారు. బాదరాయణ బ్రహ్మ సూత్రాలకు, జైమినీ పూర్వ మీమాంస సూత్రాలకు, అను భాష్యం రచించారు. భాగవత దశమ స్కందానికి సుబోధిని వ్యాఖ్యాన గ్రంథ రచన చేశారు. మధురాష్టకం, చతు చతు శ్లోకీ, వచనామృతం, భాగవత ఏకాదశ స్కంధ అర్థ నిరూపణ కారిక, భక్తి వర్దిని, అంతఃకరణ ప్రబోధ, సిద్ధాంత రహస్యం, పుష్టి ప్రవాహ మర్యాద, శ్రీకృష్ణ జన్మ పత్రిక, పురుషోత్తమ సహస్ర నామాలు, యమునాష్టకం, సిద్ధాంత ముక్తావళి, నవరత్నం లాంటి గ్రంథాలు ఎన్నో విరచించారు. శంకరాచార్యుని సిద్ధాంతాలతో విభేదించి, మాయావృతం కాని పరబ్రహ్మమే పరమ సత్యమని ప్రతిపాదించిన కారణంగానే, ఆయన వాదానికి శుద్ధ అద్వైతం అనే నామం శాశ్వతమైంది. పరమాత్మ సచ్చిదానంద స్వరూపం కాగా, జీవుడు సత్ చిత్ రూపం మాత్రమే. జీవుని నుండి, ఈశ్వ రుడు ఆనందాన్ని మరుగు పరిచాడు. అందుకే జీవుడు అజ్ఞాన వశుడై, సంసార బద్ధుడై, దుఃఖ బాధితుడు అవుతున్నాడు, అని తాత్విక చింతనను మిగుల ప్రచారం చేశారు. 1531 లో ఆషాఢ శుక్ల పక్షంలో తమ 52వ ఏట శ్రీనాధుని అజ్ఞాను వర్తియై, ప్రాపంచిక జీవితాన్ని వదిలి గంగానదిలో జల సమాధి అయినారు.

రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494

# రజితోత్సవ సభను విజయవంతం చేసుకుందాం

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్
- పహల్గం ఉగ్రదాడిలో మరణించిన భారతీయులకు

నివాళులర్పించిన బీఆర్ఎస్ నాయకులు



ఎల్కతుర్తి: ఏప్రిల్ 23 (నినాదం న్యూస్) : రజితోత్సవ సభను విజయవంతం చేసుకుందాం అని టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. బుధవారం మండలం లోని చింతలపల్లిలో ఈ నెల 27న బిఆర్ఎస్ పార్టీ నిర్వహించబోయే రజతోత్సవ సభ ప్రాంగణాన్ని నాయకులతో కలిసి పరిశీలించారు.
ముందుగా కాశ్మీర్లో టెర్రరిస్టుల దాడిలో మృతి చెందిన టూరిస్టులకు సంతాపం తెలుపుతూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ,టీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కేసీఆర్ నాయకత్వములో 24 సంవత్సరాల క్రితం ఉద్యమ సంస్థగా ఏర్పడి 14 సంవత్సరాల ఉద్యమ కాలంలో దేశ వ్యాప్తంగా బలం కూడగట్టుకుంది అన్నారు. 2001 ఏప్రిల్ 27 నాడు పురుడు పోసుకుంది దేశంలో ఎన్నో పార్టీలు పుట్టాయి. కనుమరుగు అయ్యాయి.కానీ 24 సంవత్సరాలు పూర్తి చేసుకొని ముందుకు పోతున్నాం.తెలుగు రాష్ట్రాల్లో నిలదొక్కుకుని ఉన్నవి రెండే రెండు పార్టీలు ఒకటి ఎన్టీఆర్ నాయకత్వంలో తెలుగుదేశం ,మరోటి ఉద్యమ నాయకుడు కేసీఆర్ ఏర్పాటు చేసిన టీఆర్ఎస్ పార్టీ. ఒక జనతా గ్యారేజ్ లా హైడ్ర భాదితులు,యూనివర్సిటీ విద్యార్థుల గొంతుతో, లాగచెర్ల బాధితులకు అండగా మళ్ళీ ఉద్యమం మొదలు పెట్టడం కోసం ప్రజలు సిద్ధంగా ఉన్నారు.30 నుండి 40 వేల వాహనాలు వచ్చిన 1000 ఎకరాల పార్కింగ్ స్థలం ఏర్పాటు చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

**భారీ ఎత్తున ప్రజలు రాబోతున్నారు.**

ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పకడ్బందీగా సభ ప్రాంగణానికి దగ్గర్లోనే పార్కింగ్ స్థలం ఏర్పాటు చేశాం. వేసవి కాలం కాబట్టి 10 లక్షల మజ్జిగ ప్యాకెట్లు,10 లక్షల మంచి నీటి ప్యాకెట్లు, అలాగే వడ దెబ్బ తగిలితే ఏదైనా అవసరం వుంటే 100 మంది వైద్య బృందాన్ని, అంబులెన్సలను ఏర్పాటు చేసుకున్నాం. అలాగే తాత్కాలిక టాయిలెట్లు కూడా ఏర్పడి చేస్తున్నాము. అన్నారు. కాంగ్రెస్ గవర్నమెంట్ కాబట్టి కరెంట్ సప్లై మీద నమ్మకం లేదు, అందుకని 200 జనరేటర్లతో ప్రత్యేక పవర్ సప్లై కొరకు సిద్ధం చేశామని కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి వీరిని నమ్ముకుంటే ఏదో రకంగా మోసం చేస్తారని అన్నారు.ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు కష్టపడి సభ ప్రాంగణాన్ని సిద్ధం చేస్తున్నారని వారికి కృతజ్ఞతలు అని అన్నారు. ఈరోజు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అరాచకాలను ఎండ కట్టడానికి వారిని ప్రశ్నించడానికి బిజెపిని కూడా నిలదీయడానికి కదిలి రావడానికి ప్రతి ఒక్కరు తరలిరావాలని కోరారు.కేసీఆర్ బహుశా నాలుగున్నర గంటలకు ఇక్కడికి చేరుకుంటారని, అయిదు ఆరు గంటల మధ్యలో సభ మొదలవుతుందని తెలిపారు. కెసిఆర్ హెలికాప్టర్ ద్వారా వస్తున్నారని సమయానికి వస్తారు కాబట్టి, మనం కూడా సమయానికి వచ్చేలా ప్రణాళికలు చేసుకోవాలని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. 27 నాడు ఎక్కడికి అక్కడ గులాబీ జెండాలో ఎగురవేసి వరంగల్ సభకు తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు కేసీఆర్ కరోనా సమయంలో ఏం చెప్తారు అని ఎలాగైతే ఉత్సాహంగా ప్రజలు ఎదురు చూసారో ఇప్పుడు మరోసారి అదే ఉత్సాహంతో కెసిఆర్ ఏం మాట్లాడతారు చూడడం కొరకు ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు .రజతోత్సవం కాబట్టి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసుకుంటున్నాం .ఇప్పటివరకు యంత్రాంగం సహకరించింది సహకరిస్తుందని అనుకుంటున్నాం, ఎందుకంటే ప్రజలను ఎత్తి కొట్టడానికి ఏదో రెచ్చగొట్టడానికి కాకుండా శాంతియుతంగా సభను పెట్టుకుంటున్నాం అని అన్నారు. ఆయన వెంట టిఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు వినయ్ భాస్కర్, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మధుసూద నా చారి, సత్యవతి రాథోడ్, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి,చల్ల రాజేశ్వర్ రెడ్డి, రాజయ్య, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్, తదితరులున్నారు.

## కలకలం రేపుతున్న ఫోక్సో కేసులు

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రం లో ఇటీవల కాలంలో చిన్నారులను టార్గెట్‌గా చేసుకుని చాలా మంది చిన్నారులపై అఘాయిత్యానికిపాల్పడుతున్న సంఘటనలు వరుసగా వెలుగు చూస్తున్నాయి. వీటిపై 2024లో దాదాపు 449 కేసులు నమోదయ్యాయి. మరోవైపు ఈ ఏడాది మార్చి వరకు 157 కేసులు నమోదు అయ్యాయి. ఇందులో ఇప్పటి వరకు పోలీసుల విచారణలో ఎక్కువ మంది పిల్లలకు తెలిసిన వారే ఈ అఘాయిత్యాలకు పాల్పడుతున్నట్లు వెల్లడైంది. ఫోక్సో కేసులు నమోదు చేస్తున్నప్పటికీ చాలా మందిలో మార్పు రాలేదు. చిన్న పిల్లలను టార్గెట్‌గా చేసుకుని వాళ్లపై అఘాయిత్యాలకు పాల్పడుతున్నారు. ఈ ఘటనలు తెలంగాణ రాష్ట్రంలో కలకలం సృష్టిస్తున్నాయి.
ఇప్పటికే ఈ కేసులపై న్యాయస్థానాల్లో చార్జిషీటులు ఫైల్ చేసి నిందితులకు శిక్షలు ఖారారు చేస్తున్నప్పటికీ.. ఫోక్సో కేసులపై అవగాహన లేకపోవడం.. చాలా మంది తల్లిదండ్రులు కూడా ముందుకు వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేయడానికి వెనుకడుగు వేస్తున్నారు.

## ఇంటర్ పరీక్షల్లో ఫెయిల్

**- ఒక్కరోజే ఆరుగురు ఇంటర్ విద్యార్థుల ఆత్మహత్య!**

ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో ఒక సబ్జెక్ట్ ఫెయిలైందనీ.. హయత్ నగర్, తట్టి అన్నారం, వైయస్సార్ కాలనీకి చెందిన అరుంధతి (17) ఇంటర్ ఫస్ట్ ఇయర్ బైపీసీ చదువుతోంది. నిన్న విడుదలైన పరీక్ష ఫలితాల్లో బోటనీ సబ్జెక్టులో అరుంధతి ఫెయిల్ అయింది. దీంతో తీవ్ర మనస్తాపం చెందిన విద్యార్థిని మధ్యాహ్నం ఇంట్లో ఉరి వేసుకుని దారుణానికి పాల్పడింది. గమనించిన కుటుంబసభ్యులు వెంటనే నాగోల్ లోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. మృతురాలి సోదరుడు గౌతం ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

**కెమిస్ట్రీలో ఫెయిలైనందుకు బంజారాహిల్స్‌లో మరొకరు..**

ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో ఓ సబ్జెక్ట్ ఫెయిల్ అయినందుకు తీవ్ర మనస్తాపానికి గురైన బంజారాహిల్స్ రోడ్ నంబర్-2లోని ఇందిరానగర్ లో నివాసం ఉంటున్న సుమతి, రామకృష్ణుల కూతురు సిద్ధి (16).. కెమిస్ట్రీలో ఫెయిల్ అయింది. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఆమె ఇంట్లో ఎవరూలేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. అప్పటి వరకూ కళ్లముందే ఉన్న తమ కూతురు విగతజీవిగా మారడంతో రామకృష్ణ దంపతులు కన్నీరుమున్నీరయ్యారు.

**బల్లంపేటలో ఇంకొకరు..**

నసక్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అవంతీనగర్ తోటలో నివాసముంటున్న ప్రైవేట్ ఉద్యోగి సత్యనారాయణ కుమారుడు ప్రశాంత్ (17) బల్లంపేటలోని 9 ఎడ్యుకేషన్ కళాశాలలో ఇంటర్ చదువుతున్నాడు. బుధవారం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో ఓ సబ్జెక్టులో ఫెయిలైనట్లు రావడంతో తీవ్ర మనస్తాపానికి గురై ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మరోవైపు పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం ఘనశ్యాందాసనగర్ (జీడీనగర్) గ్రామానికి చెందిన సాపల్ల ఎల్లయ్య, గంగమ్మ దంపతుల కుమార్తె శరణ్య (17) అనే విద్యార్థిని, భువనగిరి మండలం బస్వాపురం గ్రామానికి చెందిన రాసాల మల్లేశ్, సునీత దంపతుల చిన్నకుమారుడు అఖిలేష్ యాదవ్ (17) అనే మరో విద్యార్థి కూడా ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఒక్క పరీక్ష మాత్రమే జీవితం అనుకుని అర్ధాంతరంగా ప్రాణాలొదిలారు ఈ యువకిశోరాలు. ఫెయిల్ అయితే మళ్లీ సప్లిమెంటరీ పరీక్షలు రాయొచ్చు. చదువే కష్టం లేకపోతే నచ్చినపని చేస్తూ బతకొచ్చు. అంతేగానీ లేనిపోని భయాలతో ఇలా ప్రాణాలొదిలి మీపైనే ప్రాణాలు పెట్టుకున్న కన్నోళ్లకు కడుపుకోత మిగల్చడం న్యాయం కాదు. ఓసారి ఆలోచించండి..



ఈరోజు జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో జరిగిన హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి గారు తన ఓటు హక్కును వినియోగించు కున్నారు. - హైదరాబాద్

## అమానవీయ చర్య : ఎస్.వి సుబ్బయ్య



హైదరాబాద్, నినాదం: జమ్మూ కశ్మీర్ పర్యాటకులపై దాడి వార్త దిగ్భ్రాంతి కలిగించిందని,ఇది అమానవీయ చర్య అని గ్రాడ్యుయేట్ న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఎస్.వి సుబ్బయ్య పేర్కొన్నారు. ఈ దాడికి సంతాపంగా సిటీ సివిల్ కోర్ట్ హైదరాబాద్ ప్రాంగణంలో ఉద్యోగులతో కలిసి పుష్ప దాడిలో మృతి చెందిన వారికి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎస్.వి సుబ్బయ్య మాట్లాడుతూ జమ్మూ కశ్మీర్ లోని పహల్గాంలో సాయుధ మూకలు పాల్పడిన ఆగాగానికి చర్యను భారత జాతి ముక్తకంఠంతో ఖండిస్తున్నారు. కార్యక్రమంలో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పహల్గాం మృతులకు కొవ్వొత్తులతో నివాళి

మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 23(నినాదం న్యూస్): జమ్మూ కశ్మీర్ లోని పహల్గాం పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని సింగాపూర్ మాజీ సర్పంచ్ మద్దెర్ల రాజేంద్రబాబ్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం క్రొవ్వొత్తుల ర్యాలీ బస్టాండ్ వద్ద మృతులకు కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిల్గాం దాడిలో పలువురు మరణించడం అత్యంత బాధాకరమన్నారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఉపేందర్, శ్రావణ్, రాజు పాల్గొన్నారు.




**SHRIRAM Finance**

**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

(ఇంతకుముందు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా పిలువబడేది)
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, బ్రాంచ్ ఆఫీస్: నెం. 44, ఎస్.డి రోడ్డు, సికింద్రాబాద్.

**రూల్ 8(3) స్వాధీనతా ప్రకటన**

**గమనిక:** చెన్నైలోని NCLT యొక్క ఉత్తర్వు ప్రకారం "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్"తో విలీనమై, తదుపరిగా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్"గా మార్చబడినది, ఇది 13.11.2022 నుండి అమలులోకి వచ్చింది, 09.11.2022 నాటి అనుగుణంగా ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్ ప్రకారం మార్పు చేయబడినది. ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టము) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్)లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** (SFL) వారు దిగువ సంతకము చేసిన అధీకృత అధికారి జారీ చేసిన డిమాండ్ నోటీసులలోని దిగువ పట్టికలో తెలిపిన రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలను కోరియున్నారు.
కానీ సదరు రుణగ్రహీత రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, (SFL) యొక్క అధీకృత అధికారి దిగువ సంతకముదారుచే ఆమోదించబడిన ప్రకారం ఈ చట్టం మరియు నిబంధనలలోని సెక్షన్ 14 ప్రకారం గౌరవనీయులైన చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్, నాంపల్లి వారి ఉత్తర్వుల ద్వారా దిగువ వివరించిన తనఖా పెట్టిన ఆస్తులను **23 ఏప్రిల్, 2025**న భౌతికముగా స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| రుణగ్రహీత పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం |
|---|---|
| **1) దీపేష్ బాంకర్ అలియాస్ దీపేష్ దినేష్ కుమార్ బాంకర్ తండ్రి దినేష్ కుమార్ సి బాంకర్,** వయస్సు: 49 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, ఓ/ఓ. మెస్సర్స్ భరత్ స్టీల్ ఇండస్ట్రీస్, రాణిగంజ్, సికింద్రాబాద్, ఇంటి నెం. 1-1-22, ఎస్‌డి రోడ్, సికింద్రాబాద్-500003, ఫోన్: 9849000963. **2) మేఘ దీపేష్ బాంకర్ భర్త దీపేష్ దినేష్ కుమార్ బాంకర్,** వయస్సు: 48 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, ఇంటి నెం. 1-1-22, ఎస్‌డి రోడ్, సికింద్రాబాద్-500003. ఫోన్: 9392494733. **3) శ్రావణ్ కుమార్ మాదపు తండ్రి వెంకట రామారావు,** వయస్సు: 50 సంవత్సరాలు, వృత్తి: హోదా, సీనియర్ వైస్ ప్రెసిడెంట్-ఆపరేషన్స్, ఓ/ఓ. ఇంటెక్ సాఫ్ట్‌వేర్ ప్రైవేట్ లిమిటెడ్, రాజ్ భవన్ రోడ్, సోమాజిగూడ, నివాసం: ప్లాట్ నెం. 85, దుర్గా విహార్ కాలనీ, తిరుమలగిరి, సికింద్రాబాద్-500015, ఫోన్: 9246538824. | రూ. **71,63,064/-** (రూపాయలు డెబ్బై ఒక్క లక్ష అరవై మూడు వేల అరవై నాలుగు మాత్రమే) రుణ ఖాతా నెం. SECU5TF1703300016 కి సంబంధించి ఏదైనా ఉంటే తదుపరి వడ్డీ |

**స్థిరాస్తి యొక్క వివరణ: షెడ్యూల్ ఆస్తి:** ఆస్తి యజమాని పేరు: దీపేష్ బాంకర్ అలియాస్ దీపేష్ దినేష్ కుమార్ బాంకర్. హైదరాబాద్, అమీర్‌పేట్, ధరంకరం రోడ్డు వద్ద మున్సిపల్ నెం. 7-1-51లో మొత్తం 963 చ॥గ॥ల విస్తీర్ణములోని "మొఘల్ మర్యాద అపార్ట్‌మెంట్" నందు మొత్తం భూమి నుండి 44.33 చ॥గ॥ల అవిభాజ్యవాటా కలిగి ఉండి కార్ పార్కింగ్‌తో సహా 1145 చ॥అ॥ల విస్తీర్ణము కలిగిన 3వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 302, మున్సిపల్ నెం. 7-1-51/ఎం/302 కలిగిన యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ ప్రదేశం, **దక్షిణం:** కారిడార్ & స్టెయిర్‌కేస్, **తూర్పు:** ఖాళీ ప్రదేశం, **పడమర:** ఫ్లాట్ నెం. 301.

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా ఎస్ఎఫ్ఎల్ వారి అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తిని చట్టపరముగా భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు మరియు ఈ నోటీసు స్వీకరణ తరువాత ఎస్ఎఫ్ఎల్ వారి వ్రాతపూర్వక ముందస్తు అనుమతి లేకుండా ఈ నోటీసులో రెఫర్ చేయబడిన పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకము ద్వారా బదిలీ చేయుట, లీజు ఇచ్చుట మరియు ఇతరత్రా లావాదేవీలు నిర్వహించుట/అన్యాక్రాంతం చేయుట నుండి రుణగ్రహీతలు లేదా ఎవరైన వ్యక్తులు నిషేధించబడినారు.

ప్రదేశం: అమీర్‌పేట
తేది: 23.04.2025
సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్



**HINDUJA HOUSING FINANCE**

**HINDUJA HOUSING FINANCE LIMITED**

రిజిస్టర్డ్ ఆఫీస్: 27-ఎ, డెవలప్డ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600 032, తమిళనాడు,
ఇ-మెయిల్: auction@hindujahousingfinance.com

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీస్. ఈ దిగువ తెలిపిన రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు అయిన మీరు మీ యొక్క స్థిరాస్తి/ల లు తనఖా ఉంచడం ద్వారా హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్ నుండి ఆస్తి సదుపాయం/లకు బదులుగా గృహ రుణాన్ని పొందియున్నారు. తిరిగి చెల్లించుటలో మీరు విఫలమైనందున మీ రుణాలు నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడినవి. చెల్లించవలసిన బకాయిలు రాబట్టుకోవడానికి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీస్ చివరిగా తెలిసిన చిరునామాకు పంపించబడినది. అయితే, అవి అందజేయబడకుండా తిరిగి వచ్చినవి. అందువలన మీకు ప్రత్యామ్నాయ సర్వీస్‌గా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3(1)తో చదువుకొనే చట్టం యొక్క సెక్షన్ 13(2) ప్రకారం ఈ విషయాన్ని ప్రచురించడమైనది. రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు, హామీదారులు, సెక్యూరిటీలు, చెల్లించవలసిన బకాయిలు, సెక్షన్ 13(2) క్రింద పంపిన డిమాండ్ నోటీస్ మరియు క్లెయిం చేయబడిన మొత్తం యొక్క వివరాలు ఈ దిగువ ఇవ్వబడినవి.

| క్ర సం | రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు), హామీదారు(లు) | డిమాండ్ ప్రకటన తేది & బకాయి మొత్తం |
|---|---|---|
| 1 | **AP/HDB/SRPT/A000000066. 1. శ్రీ పొదిల వినోద్ తండ్రి నాగార్జున, 2. శ్రీ పొదిల ఉత్తేజ భర్త వినోద్,** నివాసం: ఇం.నెం. 4-56, అంతారం గ్రా॥, పెన్‌పహాడ్ మం॥, సూర్యాపేట జిల్లా, తెలంగాణ, ఇండియా-508213. | 24.02.2025 & 23.02.2025 నాటికి రూ. 43,12,439/-, ఎన్‌పిఏ తేది: 06.02.2025; రుణము మొత్తం రూ. 42,00,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఇండియా-501505, తెలంగాణ, హైదరాబాద్, ఎస్ఆర్ఓ పెద్ద అంబర్‌పేట్, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా క్రింద, రంగారెడ్డి జిల్లా, పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ క్రింద, అబ్దుల్లాపూర్‌మెట్ రెవెన్యూ మం॥, పెద్ద అంబర్‌పేట్ గ్రా॥ వద్ద సర్వే నెంలు. 533, 535, 536 మరియు 537లలో 120 చ॥గ॥లు లేదా 100.35 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 50 (దక్షిణ భాగము)లో బిల్టప్ ఏరియా 910 చ॥అ॥లలో ఆర్‌సిసి రూఫ్‌తో పూర్తైన ఇం.నెం. 2-175/4 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 50 ఉత్తర భాగము, దక్షిణం: పొరుగువారి భూమి, తూర్పు: ప్లాట్ నెం. 51, పడమర: 30 వెడల్పు రోడ్డు. | |
| 2 | **AP/HDB/MBNR/A000000564. 1. శ్రీ సునీత అబ్బవత్తిని, భర్త శ్రీరాములు, 2. శ్రీ శ్రీరాములు అబ్బవత్తిని, తండ్రి అర్జునయ్య,** సర్వే నెం. 57/ఎ/2, ప్లాట్ నెం 40, విద్యా నగర్ కాలనీ, వార్డ్ నెం. 16, కల్వకుర్తి టౌన్, నాగర్ కర్నూల్ జిల్లా, తెలంగాణ-509324 అదేవిధంగా ఇరువురి నివాసం: ఇం.నెం. 3-791, రాచూర్ గ్రామం, వెల్దండ మండలం, నాగర్‌కర్నూల్ జిల్లా, తెలంగాణ-509320. | 24.02.2025 & 23.02.2025 నాటికి రూ. 14,98,890/-, ఎన్‌పిఏ తేది: 06.02.2025; రుణము మొత్తం రూ. 15,00,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: పిన్‌కోడ్-509324, తెలంగాణ రాష్ట్రం, నాగర్‌కర్నూల్ జిల్లా, కల్వకుర్తి టౌన్ & మం॥ వద్ద సర్వే నెం. 57/ఎ/2లో 100 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 40 ఉత్తర భాగములోని గృహము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 30 అడుగుల రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 40 దక్షిణ భాగము, తూర్పు: ప్లాట్ నెం. 41, పడమర: 30 వెడల్పు రోడ్డు. | |
| 3 | **AP/VKB/VKBD/A000000022. 1. శ్రీ చిన్న మొగులప్ప జంగిలి తండ్రి మొగులప్ప, 2. శ్రీమతి లావణ్య జంగిలి భర్త చిన్న మొగులప్ప,** నివాసం: ఇం.నెం. 2-4, నందిపహాడ్, పల్లెర్ల పోస్ట్, మద్దూర్ మం॥, నారాయణ్‌పేట్, తెలంగాణ-509411. | 24.02.2025 & 21.02.2025 నాటికి రూ. 12,15,578/-, ఎన్‌పిఏ తేది: 06.02.2025; రుణము మొత్తం రూ. 11,90,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ నారాయణ్‌పేట్ పరిధిలోని ఇండియా-509411, తెలంగాణ, నారాయణ్‌పేట్ జిల్లా, మద్దూర్ మం॥, నందిపహాడ్ గ్రా॥ వద్ద అసెస్‌మెంట్ నెం. 691, 77.3 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. ఇం.నెం. 6-10/2 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: మల్లేష్ యొక్క ఇల్లు, దక్షిణం: రోడ్డు, తూర్పు: జంగిలి గోవిందు యొక్క ఇల్లు, పడమర: జంగిలి రాములు యొక్క ఖాళీ స్థలం. | |
| 4 | **AP/HDB/TRKP/A000000057. 1. శ్రీ సల్మాన్ ఎండి, 2. శ్రీ అన్వర్ మొహమ్మద్ తండ్రి సర్వార్, 3. బెహుమ్ మహమ్మద్, 4. మొహమ్మద్ జాఫర్, 5. మొహమ్మద్ జిలాని,** నివాసం: ఇం.నెం. 3-28/11, యాదగర్‌పల్లె (వెస్ట్) గ్రా॥, కీసర మం॥, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ-501301 | 24.02.2025 & 23.02.2025 నాటికి రూ. 10,63,469/-, ఎన్‌పిఏ తేది: 06.02.2025; రుణము మొత్తం రూ. 11,50,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఇండియా-501301, తెలంగాణ, హైదరాబాద్, ఎస్.ఆర్.ఓ. కీసర క్రింద, రంగారెడ్డి జిల్లా, కీసర మం॥, యాద్గర్‌పల్లి గ్రామపంచాయతీ, యాద్గర్‌పల్లి వెస్ట్ గ్రా॥ వద్ద సర్వే నెం. 21లో మొత్తం విస్తీర్ణం 87 చ॥గ॥లు లేదా 72.73 చ॥మీ॥లలో 68 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 03 మరియు 19 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 4 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 20 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 2, తూర్పు: పొరుగువారి భూమి, పడమర: పొరుగువారి భూమి. | |
| 5 | **AP/HDB/KOSG/A000000023. 1. శ్రీ సాయప్ప ధండెం @సాయిలు తండ్రి బిచ్చప్ప, 2. శ్రీమతి ఎల్లమ్మ ధండెం,** ఇం.నెం. 4-20/3, హరిజనవాడ, పోతిరెడ్డి పల్లి గ్రా॥, కొస్గి మం॥, నారాయణ్‌పేట్ జిల్లా, తెలంగాణ-509339 | 24.02.2025 & 23.02.2025 నాటికి రూ. 10,07,891/-, ఎన్‌పిఏ తేది: 06.02.2025; రుణము మొత్తం రూ. 10,00,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఇండియా-509339, తెలంగాణ, నారాయణ్‌పేట్ జిల్లా, కొస్గి మం॥, కొస్గి గ్రా॥, సర్వే నెం. 126/ఎ/1, 242 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ ఏరియాలోని ఇం.నెం. 1-10/ఎ/1 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: బండల ఈశ్వరయ్య భూమి, దక్షిణం: మైపాల్ రెడ్డి భూమి, తూర్పు: పాపిరెడ్డి భూమి, పడమర: మెయిన్ రోడ్డు. | |
| 6 | **AP/HDB/MBNR/A000000813. 1. చంద్ర శేఖర్ పిట్టెల తండ్రి వెంకటయ్య, 2. శ్రీమతి వెంకటేశ్వరమ్మ పిట్టల భర్త చంద్ర శేఖర్,** నివాసం: ఇం.నెం. 1-1-9/14/బి, న్యూ మోతీ నగర్, మహబూబ్‌నగర్ టౌన్ మరియు జిల్లా, తెలంగాణ, ఇండియా-509001. | 24.02.2025 & 21.02.2025 నాటికి రూ. 10,23,028/-, ఎన్‌పిఏ తేది: 06.02.2025; రుణము మొత్తం రూ. 10,00,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ మహబూబ్‌నగర్ పరిధిలోని ఇండియా-509001, తెలంగాణ, మహబూబ్‌నగర్ టౌన్ మరియు జిల్లా, బోయపల్లి గ్రా॥, న్యూ మోతీ నగర్ వద్ద సర్వే నెం. 220లో మొత్తం ప్లాట్ ఏరియా 175.00 చ॥గ॥లు, నిర్మాణ ఏరియా 146.31 చ॥మీ॥ల గల ఇం.నెం. 1-1-9/14/బి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: పి. వెంకటేశ్వరమ్మ యొక్క ప్లాటు, దక్షిణం: పి. బాలమ్మ యొక్క ప్లాటు, తూర్పు: 6 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: 1.6 సేరి. | |
| 7 | **AP/HDB/MBNR/A000000792. 1. శ్రీ అబ్దుల్ అమీర్ మొహమ్మద్, 2. శ్రీమతి రహీమ బేగం, 3. శ్రీ అబ్దుల్ మజీద్,** నివాసం: ఇం.నెం. 1-132, ఉర్కొండపేట గ్రా॥, ఉర్కొండ మం॥, నాగర్‌కర్నూల్ జిల్లా, తెలంగాణ, ఇండియా-509320. | 24.02.2025 & 21.02.2025 నాటికి రూ. 9,42,137/-, ఎన్‌పిఏ తేది: 06.02.2025; రుణము మొత్తం రూ. 9,40,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఇండియా-509320, తెలంగాణ, నాగర్‌కర్నూల్ జిల్లా, ఉర్కొండ మం॥, ఉర్కొండ గ్రా॥ వద్ద 282.00 చ॥గ॥ల విస్తీర్ణములోని ఇం.నెం. 1-132 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 3 అడుగుల సేరి లేన్, దక్షిణం: అబ్దుల్ రహీంకు చెందిన ఇల్లు, తూర్పు: రోడ్డు, పడమర: అబ్దుల్ రహీంకు చెందిన ఇల్లు. | |
| 8 | **AP/HDB/LBNG/A000000142. 1. శ్రీ రాయప్ప బిజ్జారం తండ్రి సాయప్ప, 2. శ్రీమతి బిజ్జారం అంజిలమ్మ @చిన్న అంజిలమ్మ భర్త రాయప్ప,** నివాసం: ఇం.నెం. 20-77, బిజ్జారం దగ్గర, బావులు, కొస్గి గ్రా॥ & మం॥, మహబూబ్‌నగర్, తెలంగాణ, ఇండియా-509339. | 24.02.2025 & 21.02.2025 నాటికి రూ. 8,98,555/-, ఎన్‌పిఏ తేది: 06.02.2025; రుణము మొత్తం రూ. 10,00,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఇండియా-509210, తెలంగాణ, కొస్గి మున్సిపాలిటీ, కొస్గి మం॥, నారాయణపేట జిల్లా, కొస్గి గ్రా॥ వద్ద సర్వే నెం. 1740లో ప్లాట్ ఏరియా విస్తీర్ణము 210.00 చ॥గ॥లు, నిర్మించిన ఏరియా 641.20 చ॥అ॥ల గల ఇం.నెం. 20-78/ఎ/1 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: రోడ్డు, దక్షిణం: పెద్ద భీమప్ప యొక్క ఇల్లు, తూర్పు: రోడ్డు, పడమర: ఇతరుల ఖాళీ భూమి. | |
| 9 | **AP/HDB/MBNR/A000000426. 1. శ్రీ మౌలాలి పింజారి తండ్రి అబ్దుల్ నబి, 2. శ్రీమతి బడెమ్మ పింజారి భర్త అబ్దుల్ నబి, 3. శ్రీమతి నజీమ బేగం,** నివాసం: ఇం.నెం. 3-101, హిందూపూర్ గ్రా॥, కృష్ణ మం॥, నారాయణ్‌పేట్ జిల్లా, తెలంగాణ, ఇండియా-509352. | 24.02.2025 & 21.02.2025 నాటికి రూ. 9,11,102/-, ఎన్‌పిఏ తేది: 06.02.2025; రుణము మొత్తం రూ. 10,00,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ మక్తాల్ పరిధి క్రింద ఇండియా-509352, తెలంగాణ, నారాయణ్‌పేట్ జిల్లా, కృష్ణ మం॥, హిందూపూర్ గ్రామ కంఠం మరియు గ్రా॥ వద్ద బ్లాక్ నెం. 03, 142.22 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ఇం.నెం. 3-101 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ఏరియా, దక్షిణం: సేరి, సుగప్పకు చెందిన భూమి, తూర్పు: మొహమ్మద్ అలి యొక్క ఇల్లు, పడమర: ఖాన్‌సాబ్ యొక్క ఇల్లు. | |
| 10 | **AP/HDB/SGRD/A000000133. 1. శ్రీ రమేష్ మ్యాతారి తండ్రి నర్సయ్య, 2. శ్రీమతి విట్ట బాయి మ్యాతారి,** నివాసం: ఇం.నెం. 2-32, సిర్గాపూర్ గ్రా॥ & మం॥, నారాయణ్‌ఖేడ్, సంగారెడ్డి, తెలంగాణ, ఇండియా-502287. | 24.02.2025 & 21.02.2025 నాటికి రూ. 7,98,735/-, ఎన్‌పిఏ తేది: 06.02.2025; రుణము మొత్తం రూ. 7,90,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ నారాయణ్‌ఖేడ్ పరిధి, ఇండియా-502287, తెలంగాణ, నారాయణ్‌ఖేడ్, సంగారెడ్డి, సిర్గాపూర్ గ్రా॥ & మం॥ వద్ద మొత్తం ఏరియా విస్తీర్ణం 875 చ॥అ॥లు లేదా 97.22 చ॥గ॥లు లేదా 81.28 చ॥మీ॥లలో (ఆర్.సి.సి) బిల్టప్ ఏరియా 360 చ॥అ॥లు లేదా 40 చ॥గ॥లు లేదా 33.44 చ॥మీ॥లు, ఖాళీ ప్రదేశం ఏరియా 515 చ॥అ॥లు లేదా 57.22 చ॥గ॥లు లేదా 47.84 చ॥మీ॥లు గల ఇం.నెం. 2-32 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: సిసి రోడ్డు, దక్షిణం: 3 అడుగుల సేరి & బి. రాములు యొక్క ఇల్లు, తూర్పు: 3 అడుగులు సేరి & ఎం. రాజు యొక్క ఇల్లు, పడమర: సిసి రోడ్డు. | |
| 11 | **AP/HDB/LBNG/A000000569. 1. శ్రీ అర్జున్ కత్తుల తండ్రి గాలయ్య, 2. శ్రీమతి శాలిని కత్తుల,** నివాసం: ఇం.నెం. 1-1-ఎస్1-1554, లింగంవారిగూడెం, నారాయణపురం, సర్వాయిల్ గ్రా॥, నారాయణపూర్, తెలంగాణ, ఇండియా-508253. | 24.02.2025 & 21.02.2025 నాటికి రూ. 5,13,757/-, ఎన్‌పిఏ తేది: 06.02.2025; రుణము మొత్తం రూ. 5,01,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ చౌటుప్పల్ పరిధి క్రింద, ఇండియా-508253, తెలంగాణ, యాదాద్రి జిల్లా, నారాయణపూర్ మం॥, లింగవారి గూడెం హామ్లెట్‌లోని సర్వాయిల్ గ్రా॥ వద్ద 73 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ఇం.నెం. 1-1-ఎస్1-1554 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 12 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: కత్తుల లక్ష్మయ్య యొక్క ఇల్లు, తూర్పు: కత్తుల మల్లయ్య యొక్క ఇల్లు, పడమర: కత్తుల కిష్టయ్య యొక్క ఇల్లు. | |
| 12 | **AP/HDB/HYDB/A000000447. 1. రవీందర్ కుమార్ మిట్టాయి తండ్రి నరసింహ, 2. ఎం. సరిత భర్త రవీందర్ కుమార్,** నివాసం: ఇం.నెం. 1-7-131/39, హరి నగర్, ముషీరాబాద్, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా-500020. | 24.02.2025 & 25.02.2025 నాటికి రూ. 15,51,717/-, ఎన్‌పిఏ తేది: 06.02.2025; రుణము మొత్తం రూ. 10,50,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ చిక్కడపల్లి పరిధి క్రింద, తెలంగాణ, హైదరాబాద్, జమిస్తాన్‌పూర్, దాయిరహరినగర్ వద్ద 54 చ॥గ॥ల విస్తీర్ణము మరియు కామన్ ప్యాసేజ్ విస్తీర్ణము 10 చ॥గ॥లలోని ఇం.నెం. 1-7-131/39 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: కామన్ ప్యాసేజ్, దక్షిణం: రాజయ్య యొక్క ఇల్లు, తూర్పు: రోడ్డు, పడమర: కామన్ ఏరియా & 1-7-131/19/ఎ యొక్క పోర్షన్. | |
| 13 | **AP/HDB/SRPT/A000000200. 1. శ్రీమతి చామకూరి కళ్యాణి భర్త సుధీర్, 2. శ్రీ చామకూరి సుధీర్ తండ్రి శ్రీరాములు,** నివాసం: ఇం.నెం. 3-153, పోలుమల్ల గ్రా॥, మద్దిరాల మం॥, సూర్యాపేట జిల్లా, తెలంగాణ-508221. | 24.02.2025 & 25.02.2025 నాటికి రూ. 6,82,223/-, ఎన్‌పిఏ తేది: 06.02.2025; రుణము మొత్తం రూ. 10,50,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ సూర్యాపేట పరిధి క్రింద, తెలంగాణ, సూర్యాపేట జిల్లా, మద్దిరాల మం॥, పోలుమల్ల రెవెన్యూ గ్రా॥ వద్ద 133 చ॥గ॥ల విస్తీర్ణములోని ఇం.నెం. 2-109 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: చామకూరి సురేష్ యొక్క ఇల్లు, దక్షిణం: చిలివేరి రమేష్ యొక్క స్థలం, తూర్పు: గ్రామ పంచాయతీ సిసి రోడ్డు, పడమర: ఆలేటి మల్లారెడ్డి యొక్క స్థలం. | |
| 14 | **AP/GAJ/GAJL/A000000098. 1. పద్మ మర్రోజు భర్త సీతారాములు, 2. మర్రోజు గోపిచంద్ తండ్రి సీతారాములు, 3. మర్రోజు ఉష శ్రీ తండ్రి సీతారాములు,** నివాసం: ఇం.నెం. 2-4-579, న్యూ నాగోల్, కొత్తపేట, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా-500035 మరియు 3 యొక్క నివాసం: ఇం.నెం. 1-1-456/1/2, నెహ్రూ నగర్, వార్డు నెం. 33, సూర్యాపేట టౌన్ & జిల్లా, తెలంగాణ-508213. | 24.02.2025 & 25.02.2025 నాటికి రూ. 50,59,954/-, ఎన్‌పిఏ తేది: 05.11.2024; రుణము మొత్తం రూ. 47,50,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ సూర్యాపేట పరిధి క్రింద, తెలంగాణ, సూర్యాపేట టౌన్ & జిల్లా, వార్డు & బ్లాక్ నెం. 1, నెహ్రూ నగర్, మధారం ఏరియా వద్ద 274 చ॥గ॥ల విస్తీర్ణములోని ఇం.నెం. 1-1-456/1/1 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: మర్రోజు పద్మ యొక్క స్థలం, దక్షిణం: బోయినపల్లి లక్ష్మణ్ రావు యొక్క ఇల్లు, తూర్పు: 15 అడుగుల రోడ్డు, పడమర: పి. వెంకట్రామి రెడ్డి యొక్క ఇల్లు. | |
| 15 | **AP/HDB/MBNR/A000001011. 1. శ్రీ చెన్నయ్య గౌడ్ ఈడిగి తండ్రి సవారి మొగులయ్య గౌడ్, 2. రాధమ్మ ఈడిగి భర్త చెన్నయ్య గౌడ్,** నివాసం: ఇం.నెం. 3-79, కదంపల్లి గ్రా॥, కొస్గి మం॥, నారాయణ్‌పేట్ జిల్లా, తెలంగాణ, ఇండియా-509339. | 24.02.2025 & 25.02.2025 నాటికి రూ. 8,55,303/-, ఎన్‌పిఏ తేది: 06.01.2025; రుణము మొత్తం రూ. 8,40,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ నారాయణ్‌పేట్ పరిధి క్రింద, తెలంగాణ, నారాయణ్‌పేట్ జిల్లా, కొస్గి మం॥, కదంపల్లి గ్రా॥ వద్ద 118.4 చ॥గ॥ల విస్తీర్ణములోని ఇం.నెం. 3-79 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: శ్రీనివాస్ గౌడ్ యొక్క ఇల్లు, దక్షిణం: 20 అడుగుల రోడ్డు, తూర్పు: రోడ్డు & సావరప్ప ప్లాటు, పడమర: వెంకటయ్య గౌడ్ యొక్క ఇల్లు. | |
| 16 | **AP/MHB/DVKD/A000000023. 1. శ్రీ ఇర్షద్ జజ్జల్ తండ్రి ఇక్బాల్, 2. షమీం భాను భర్త ఇక్బాల్,** నివాసం: ఇం.నెం. 3-03, చిన్నపోర్ల గ్రా॥, ఊట్కూర్ మం॥, నారాయణ్‌పేట్ జిల్లా, తెలంగాణ, ఇండియా-509311. | 24.02.2025 & 25.02.2025 నాటికి రూ. 10,24,527/-, ఎన్‌పిఏ తేది: 05.12.2024; రుణము మొత్తం రూ. 10,00,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ నారాయణ్‌పేట్ పరిధి క్రింద, తెలంగాణ, నారాయణ్‌పేట్ జిల్లా, ఊట్కూరు మం॥, చిన్నపోలు గ్రా॥ వద్ద 335.45 చ॥గ॥ల విస్తీర్ణములోని ఇం.నెం. 3-03 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 6 అడుగులు రోడ్డు, దక్షిణం: మెయిన్ రోడ్డు, తూర్పు: గాజుల యూసుఫ్ ఖాళీ భూమి, అజ్మాపూర్ జావేద్ ఇల్లు & దారి, పడమర: ఇక్బాల్ హుస్సేన్ ఇల్లు & ఇతరుల భూమి. | |
| 17 | **AP/MHB/DNWD/A000000004. 1. శ్రీమతి స్వప్న అక్కి భర్త శ్రీనయ్య, 2. శ్రీ శ్రీనయ్య అక్కి తండ్రి రాములు,** నివాసం: ఇం.నెం. 2-23, జూపల్లి గ్రా॥, వెల్దండ మం॥, నాగర్‌కర్నూలు జిల్లా, తెలంగాణ, ఇండియా-509324. | 24.02.2025 & 17.12.2024 నాటికి రూ. 12,00,309/-, ఎన్‌పిఏ తేది: 05.12.2024; రుణము మొత్తం రూ. 12,00,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ జడ్చర్ల పరిధి క్రింద, తెలంగాణ, మహబూబ్‌నగర్ జిల్లా, జడ్చర్ల, బదేపల్లి, సాయినగర్ కాలనీ వద్ద బ్లాక్ నెం. 13, సర్వే నెం. 102లో 150 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 167 భాగములోని సగం పూర్తైన గృహము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 166, దక్షిణం: ప్లాట్ నెం. 167లో మిగిలిన భాగము, తూర్పు: 20 అడుగుల రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 163. | |
| 18 | **AP/HDB/MBNR/A000001035. 1. శ్రీ జమాల్ మొహమ్మద్ తండ్రి సలీం మొహమ్మద్, 2. శ్రీమతి సబ్రీన్ బేగం, భర్త జమాల్ మొహమ్మద్,** నివాసం: ఇం.నెం. 13-123/1/ఎ/1, సర్వే నెం. 453/ఎ1, ప్లాట్ నెం. 21 & 21ఎ, శ్రీ వెంకటేశ్వర కాలనీ, కొత్తకోట టౌన్, వనపర్తి, తెలంగాణ, ఇండియా-509381 మరియు ఇరువురి మరియొక్క నివాసం: ఇం.నెం. 12-169, కొత్తకోట టౌన్, విద్యానగర్ కాలనీ, వనపర్తి, తెలంగాణ, ఇండియా-509381. | 24.02.2025 & 17.12.2024 నాటికి రూ. 38,48,375/-, ఎన్‌పిఏ తేది: 05.12.2024; రుణము మొత్తం రూ. 37,50,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ వనపర్తి పరిధి క్రింద, ఇండియా-509352, తెలంగాణ, వనపర్తి జిల్లా, కొత్తకోట టౌన్, వెంకటేశ్వర కాలనీ వద్ద సర్వే నెం. 453/ఎ1లో 140 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 21/ఎలో 1260 చ॥అ॥ల ఆర్‌సిసి ప్లింత్ ఏరియా కలిగిన ఇం.నెం. 13-123/2/ఎ/1 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 31, దక్షిణం: ఇతరుల భూమి,తూర్పు: ప్లాట్ నెం. 22/ఎ, పడమర: 15 అడుగుల వెల్పు రోడ్డు. పార్ట్-2: ఎస్ఆర్ఓ వనపర్తి పరిధి క్రింద, ఇండియా-509352, తెలంగాణ, వనపర్తి జిల్లా, కొత్తకోట టౌన్, వెంకటేశ్వర కాలనీ వద్ద సర్వే నెం. 453/ఎ1లో 140 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 21 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 20, దక్షిణం: ప్లాట్ నెం. 21/ఎ, తూర్పు: ప్లాట్ నెం. 22, పడమర: 15 అడుగుల వెల్పు రోడ్డు. | |
| 19 | **AP/HDB/NLGD/A000000110. 1. శ్రీమతి కల్లూరి జ్యోతి భర్త శ్రీనివాస్, 2. కల్లూరి శ్రీనివాస్ తండ్రి మల్లయ్య,** నివాసం: ఇం.నెం. 246, ఎల్లారెడ్డిగూడ, నల్గొండ, దేవరకొండ, తెలంగాణ, ఇండియా-508001. | 25.03.2025 & 25.03.2025 నాటికి రూ. 6,18,500/-, ఎన్‌పిఏ తేది: 06.02.2025; రుణము మొత్తం రూ. 7,60,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ నల్గొండ పరిధిలోని ఇండియా-508254, నల్గొండ జిల్లా, తెలంగాణ, నార్కట్‌పల్లి మం॥, ఎల్లారెడ్డిగూడెం గ్రా॥ వద్ద సర్వే నెం. 888, నివాస జోన్ వెలుపల ప్లాన్ ప్రకారం కుదించబడిన మొత్తం ఏరియా 196 చ॥గ॥లు దానికి సమానమైన 163.88 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 53లోని భూమి మరియు భవనము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెంలు. 49 & 55, దక్షిణం: 30 అడుగుల వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం. 54, పడమర: ప్లాట్ నెం. 48. | |
| 20 | **AP/HDB/HYDB/A000000573. 1. రామకృష్ణ చల్లగాలి తండ్రి కోటం రాజు, 2. శ్రీమతి అంజనాదేవి చల్లగాలి, భర్త రామ కృష్ణ,** నివాసం: ఇం.నెం. 24-32, అశోక్ నగర్, రామచంద్రాపురం, హైదరాబాద్, తెలంగాణ-502032. | 25.03.2025 & 25.03.2025 నాటికి రూ. 59,67,939/-, ఎన్‌పిఏ తేది: 06.02.2025; రుణము మొత్తం రూ. 60,00,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ శేరిలింగంపల్లి పరిధిలోని తెలంగాణ రాష్ట్రం-500133, రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మం॥ & జిహెచ్ఎంసి సర్కిల్, తారానగర్ గ్రా॥ వద్ద సర్వే నెం. 15లో 103.00 చ॥గ॥లు లేదా 86.10 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 6లోని సూపర్ బిల్టప్ ఏరియా 1800 చ॥అ॥లు (గ్రౌండ్ ఫ్లోర్ 900 చ॥అ॥లు మరియు మొదటి అంతస్తు 900 చ॥అ॥లు) నిర్మించబడిన పిల్లర్ల యొక్క ఆర్‌సిసి రూఫ్ నివాస ఇండిపెండెంట్ ఇంటి నెం. 2-31/8/3/6 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారి భూమి, దక్షిణం: 30 అడుగుల వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం. 7, పడమర: ప్లాట్ నెం. 5. | |
| 21 | **AP/HDB/SRPT/A000000330. 1. శ్రీ మొండికత్తి సతీష్ తండ్రి గోపయ్య, 2. శ్రీమతి మొండికత్తి ఝాన్సీ భర్త సతీష్,** నివాసం: ఇం.నెం. 4-82, కాసరాబాద్ గ్రా॥, సూర్యాపే, తెలంగాణ, ఇండియా-508213. | 18.03.2025 & 13.03.2025 నాటికి రూ. 7,57,598/-, ఎన్‌పిఏ తేది: 05.03.2025; రుణము మొత్తం రూ. 7,50,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ సూర్యాపేట పరిధిలోని ఇండియా-508233, తెలంగాణ, సూర్యాపేట మం॥ మరియు జిల్లా, కాసరాబాద్ గ్రా॥ వద్ద 302 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన కొత్తగా నిర్మిస్తున్న ఇం.నెం. 8-34 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: జిపి సిసి రోడ్డు, దక్షిణం: జిపి సిసి రోడ్డు, తూర్పు: సిరిపంగి కిరణ్ యొక్క ఇల్లు, పడమర: బంకు శ్రీను యొక్క ఇల్లు. | |
| 25 | **AP/HDB/SRPT/A000000035. 1. శ్రీ వటం బాలరాజు తండ్రి సోమ నర్సయ్య, 2. శ్రీమతి వటం ఝాన్సీ భవాని భర్త బాలరాజు,** నివాసం: ఇం.నెం. 8-48, ఆదర్శ నగర్ కాలనీ, తిరుమలగిరి మం॥, సూర్యాపేట, తెలంగాణ, ఇండియా-508223. | 18.03.2025 & 13.03.2025 నాటికి రూ. 18,95,295/-, ఎన్‌పిఏ తేది: 05.03.2025; రుణము మొత్తం రూ. 19,00,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ సూర్యాపేట పరిధిలోని ఇండియా-508233, తెలంగాణ, సూర్యాపేట జిల్లా, 4వ బ్లాకు, గొల్లబజార్, తిరుమలగిరి గ్రా॥ వద్ద సర్వే నెంలు. 432/ఎ, 431, 433/ఇ, 432/3, 431, 433/ఇ, 432/ఎ, 431, 438లలో 200 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 206లోని సగం పూర్తైన ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 25 అడుగుల రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 213, తూర్పు: ప్లాట్ నెం. 205, పడమర: ప్లాట్ నెం. 207. | |
| 26 | **AP/HDB/SGRD/A000000053. 1. శ్రీమతి జయమ్మ నీరడి భర్త వినయ్ సాగర్, 2. శ్రీ వినయ్ సాగర్ నీరడి తండ్రి రామయ్య, 3. శ్రీ వినోద్ నీరడి,** నివాసం: ఇం.నెం. 1-75, నందికంది గ్రా॥, సదాశివ్‌పేట్ మం॥, ఆదిలాబాద్, సంగారెడ్డి, వాటర్‌ట్యాంక్ దగ్గర, తెలంగాణ, ఇండియా-502306. | 18.03.2025 & 13.03.2025 నాటికి రూ. 6,56,530/-, ఎన్‌పిఏ తేది: 05.03.2025; రుణము మొత్తం రూ. 8,00,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ సదాశివ్‌పేట్ పరిధిలోని ఇండియా-502306, తెలంగాణ, సంగారెడ్డి జిల్లా, సదాశివ్‌పేట్ మం॥, వాటర్ ట్యాంక్ దగ్గర, నందికంది గ్రా॥ వద్ద 124 చ॥గ॥ల విస్తీర్ణములోని 270 చ॥అ॥ల బిల్టప్ ఏరియా కలిగిన ఇం.నెం. 2-4 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: సలాఉద్దీన్ యొక్క ఇల్లు, దక్షిణం: 3 అడుగుల వెడల్పు లేన్ & వీర మల్లయ్య గౌడ్ యొక్క ఖాళీ ప్లాటు, తూర్పు: 15 వెడల్పు జిపి రోడ్డు, పడమర: ఎస్. శ్రావన్న యొక్క ఇల్లు (7-23). | |
| 27 | **AP/HDB/NLGD/A000000314. 1. శ్రీ జటావత్ భీంసింగ్ తండ్రి రావూజ, 2. శ్రీమతి జటావత్ విజయ భర్త భీంసింగ్,** నివాసం: ఇం.నెం. 1-298, చింతపల్లి తాండ, పెద్దవూర, తెలంగాణ, ఇండియా-508266. | 18.03.2025 & 13.03.2025 నాటికి రూ. 5,11,010/-, ఎన్‌పిఏ తేది: 05.03.2025; రుణము మొత్తం రూ. 7,00,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ నిడమనూర్ పరిధిలోని ఇండియా-508266, తెలంగాణ, నల్గొండ జిల్లా, పెద్దవూర మం॥, చింతపల్లి గ్రామ పంచాయతీవద్ద 366.6 చ॥గ॥ల విస్తీర్ణములోని ఇం.నెం. 1-298 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: సిసి రోడ్డు, దక్షిణం: జటావత్ బాలు యొక్క స్థలం, తూర్పు: జటావత్ భాస్కర్ యొక్క ఇల్లు, పడమర: జటావత్ రాంసింగ్ యొక్క ఇల్లు. | |
| 28 | **AP/HDB/MBNR/A000000822. 1. శ్రీ శివకుమార్ మల్లెపూలు @శివకుమార్ మల్లెపోగు తండ్రి నర్సింలు, 2. శ్రీమతి నాగమ్మ మల్లెపోగు భర్త శివకుమార్,** నివాసం: ఇం.నెం. 1-121, గోప్లాపూర్ గ్రా॥, జడ్చర్ల టౌన్, మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణ, ఇండియా-509301. | 18.03.2025 & 13.03.2025 నాటికి రూ. 10,27,642/-, ఎన్‌పిఏ తేది: 05.03.2025; రుణము మొత్తం రూ. 10,00,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ జడ్చర్ల పరిధిలోని ఇండియా-509301, తెలంగాణ, మహబూబ్‌నగర్ జిల్లా, జడ్చర్ల టౌన్, గోప్లాపూర్ గ్రా॥, మొత్తం ప్లాట్ ఏరియా 117.77 చ॥గ॥లు, నిర్మాణ ఏరియా 98.47 చ॥మీ॥లలోని ఇం.నెం. 1-121/1 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: జిపి రోడ్డు, దక్షిణం: గుర్రాల బాల మైసమ్మ యొక్క ఇల్లు, తూర్పు: మల్లెపోగు నర్సింలు యొక్క ఇంటి నెం. 1-121, పడమర: ఈర్లపల్లి రాములమ్మ యొక్క ఇల్లు. | |
| 29 | **AP/HDB/MBNR/A000000578. 1. శ్రీ ప్రవీణ్ కుమార్ చాపలి తండ్రి నాగరాజు, 2. శ్రీ నాగరాజు చాపలి తండ్రి భీమప్ప, 3. శ్రీమతి జయమ్మ చాపలి భర్త నాగరాజు,** నివాసం: ఇం.నెం. 1-1-9/17/బి/5/ఎ/1, మోతీనగర్, మహబూబ్‌నగర్ టౌన్ మరియు జిల్లా, తెలంగాణ, ఇండియా-509001 | 18.03.2025 & 13.03.2025 నాటికి రూ. 7,17,222/-, ఎన్‌పిఏ తేది: 05.03.2025; రుణము మొత్తం రూ. 7,50,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ మహబూబ్‌నగర్ పరిధిలోని ఇండియా-509001, తెలంగాణ, మహబూబ్‌నగర్ టౌన్ మరియు జిల్లా, మోతీ నగర్ వద్ద 120 చ॥గ॥లు విస్తీర్ణములోని ఇం.నెం. 1-1-9/17/బి/5/ఎ/1 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 1, దక్షిణం: ప్లాట్ నెం. 3, తూర్పు: జె. సురేందర్ యొక్క ప్లాటు, పడమర: 20 వెడల్పు రోడ్డు. | |
| 30 | **AP/HDB/MBNR/A000000482. 1. శ్రీ రాజేశ్వర్ ముక్తుంకారి తండ్రి బసోజి, 2. శ్రీమతి ఎం. శ్రీదేవి భర్త రాజేశ్వర్,** నివాసం: ఇం.నెం. 1-7-218/6/డి, న్యూ గంజ్, కొత్తచెరువు రోడ్, మహబూబ్‌నగర్ టౌన్ మరియు జిల్లా, తెలంగాణ, ఇండియా-509001 | 18.03.2025 & 13.03.2025 నాటికి రూ. 8,22,663/-, ఎన్‌పిఏ తేది: 05.03.2025; రుణము మొత్తం రూ. 10,00,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ మహబూబ్‌నగర్ పరిధిలోని ఇండియా-509001, తెలంగాణ, మహబూబ్‌నగర్ జిల్లా, మహబూబ్‌నగర్ మం॥ మరియు మున్సిపాలిటీ వద్ద సర్వే నెం. 996/ఎఎలో 122 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 2లోని ఇం.నెం. 1-7-218/6/డి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 1, దక్షిణం: ప్లాట్ నెం. 3, తూర్పు: జె. సురేందర్ యొక్క ప్లాటు, పడమర: 20 వెడల్పు రోడ్డు. | |
| 31 | **AP/HDB/LBNG/A000000578. 1. శ్రీ నాగేష్ చింతల తండ్రి శ్రీరాములు, 2. శ్రీమతి మహేశ్వరి చింతల భర్త నాగేష్,** నివాసం: ఇం.నెం. 1-98ఎ, ప్యారారం, యాదాద్రి భువనగిరి టౌన్ & జిల్లా, తెలంగాణ, ఇండియా-508116. | 18.03.2025 & 13.03.2025 నాటికి రూ. 14,76,136/-, ఎన్‌పిఏ తేది: 05.03.2025; రుణము మొత్తం రూ. 15,00,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ భువనగిరి పరిధిలోని ఇండియా-508116, తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, బొమ్మలరామారం మం॥, ప్యారారం గ్రా॥ వద్ద 87 చ॥గ॥ల విస్తీర్ణములోని ఇం.నెం. 1-94 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 05 వెడల్పు రోడ్డు, దక్షిణం: చింతల యాదగిరి యొక్క ప్లాటు, తూర్పు: 10 వెడల్పు రోడ్డు, పడమర: చింతల కిష్టయ్య యొక్క ఇల్లు. | |
| 32 | **AP/HDB/LBNG/A000000471. 1. శ్రీమతి లత మేరుగు భర్త క్రిష్ణ @కృష్ణ గౌడ్, 2. శ్రీమతి కృష్ణ మేరుగు @కృష్ణ గౌడ్ మేరుగు తండ్రి సదానందం గౌడ్,** నివాసం: ఇం.నెం. 6-17, జగదేవ్‌పూర్ గ్రా॥ & మం॥, మెదక్ జిల్లా, తెలంగాణ, ఇండియా-502281. | 18.03.2025 & 13.03.2025 నాటికి రూ. 8,27,732/-, ఎన్‌పిఏ తేది: 05.03.2025; రుణము మొత్తం రూ. 8,50,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ గజ్వేల్ పరిధిలోని ఇండియా-502281, తెలంగాణ, జగదేవ్‌పూర్ గ్రా॥ & మం॥ వద్ద అన్ని ఏరియాల విస్తీర్ణము 797.94 చ॥అ॥లు లేదా దానికి సమానమైన 88.66 చ॥గ॥లలోని ఇం.నెం. 6-70 (గ్రామకంఠం) యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: సిసి రోడ్డు, దక్షిణం: దండే కిష్టయ్య యొక్క ఖాళీ స్థలం, తూర్పు: సిసి రోడ్డు, పడమర: మెరుగు మంజుల యొక్క ఇల్లు. | |
| 33 | **AP/HDB/KOSG/A000000080. 1. శ్రీ రమేష్ నేనావత్ తండ్రి హరీష్ చందర్ నాయక్, 2. శ్రీమతి దేవమ్మ నేనావత్ భర్త రమేష్, 3. హరిచందర్ నాయక్,** నివాసం: ఇం.నెం. 3-1, పిసి తాండ, కొస్గి మం॥, నారాయణ్‌పేట్ జిల్లా, తెలంగాణ, ఇండియా-509339. | 18.03.2025 & 13.03.2025 నాటికి రూ. 12,38,239/-, ఎన్‌పిఏ తేది: 05.03.2025; రుణము మొత్తం రూ. 12,50,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ కొస్గి పరిధిలోని ఇండియా-509339, తెలంగాణ, నారాయణ్‌పేట్ జిల్లా, కొస్గి మం॥, ముస్రియా గ్రా॥ వద్ద సర్వే నెం. 260ఇ/4/2లో 242 చ॥గ॥ల విస్తీర్ణములోని నివాస భవనము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: సిసి లింగ్యా నాయక్ యొక్క ఖాళీ స్థలము, దక్షిణం: వాల్వ్యా నాయక్ యొక్క ఖాళీ స్థలం, తూర్పు: హరిచందర్ నాయక్ యొక్క ఖాళీ స్థలం, పడమర: సుబ్యా నాయక్ యొక్క ఇల్లు మరియు రోడ్డు. | |
| 34 | **AP/HDB/KKTP/A000000005. 1. శ్రీ పూజారి రాము గౌడ్, తండ్రి పి. బాలయ్య, 2. శ్రీమతి పూజారి శ్రావణి భర్త రాము గౌడ్,** నివాసం: ఇం.నెం. 5-90, సంపన్ బోలె గ్రా॥, జగన్ గూడ, శామీర్‌పేట్ మం॥, లాల్గాడి మలక్‌పేట్, తెలంగాణ, ఇండియా-500078. | 18.03.2025 & 10.03.2025 నాటికి రూ. 9,35,167/-, ఎన్‌పిఏ తేది: 05.03.2025; రుణము మొత్తం రూ. 9,70,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ శామీర్‌పేట్ పరిధిలోని ఇండియా-500078, తెలంగాణ, హైదరాబాద్, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, షామీర్‌పేట్ మం॥, జగ్గన్‌గూడ గ్రామ పంచాయతీ వద్ద, సంపన్‌బోలె గ్రా॥ వద్ద సర్వే నెం. 254/భాగములో 71 చ॥గ॥లు లేదా 59.35 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఇం.నెం. 6-52 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: పూజారి శ్రీకాంత్ యొక్క ఖాళీ స్థలం, దక్షిణం: 16 వెడల్పు రోడ్డు, తూర్పు: పూజారి శ్రీకాంత్ యొక్క ఖాళీ స్థలం, పడమర: పి. మహేష్ యొక్క ఖాళీ స్థలం. | |
| 35 | **AP/HDB/HYDB/A000000931. 1. శ్రీ పాల్త్య రాములు తండ్రి తూక్య, 2. శ్రీమతి పాల్త్య సుశీల భర్త రాములు,** నివాసం: ఇం.నెం. 3-1ఎ, నేరెళ్లకుంట తాండ, చెరుపుముందలి తాండ గ్రా॥, కుల్కచెర్ల మం॥, వికారాబాద్ జిల్లా, తెలంగాణ, ఇండియా-509335. | 18.03.2025 & 10.03.2025 నాటికి రూ. 6,99,380/-, ఎన్‌పిఏ తేది: 05.03.2025; రుణము మొత్తం రూ. 9,00,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ పరిగి పరిధిలోని ఇండియా-509335, తెలంగాణ, వికారాబాద్ జిల్లా, కుల్కచెర్ల మం॥, చెరుపుముందలి తాండ గ్రా॥, అంతరం గ్రామపంచాయతీ, నేరెళ్లకుంట తాండ వద్ద అసెస్‌మెంట్ నెం. 327775000501, మొత్తం విస్తీర్ణం 169.62 చ॥గ॥లు, 141.82 చ॥మీ॥లు, ఆర్‌సిసి రూఫ్ ప్లింత్ ఏరియా 847.87 కలిగిన ఇం.నెం. 3-1ఎ యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: చిన్న గోబ్రియ యొక్క ఖాళీ స్థలం, దక్షిణం: పాల్త్య సుందర్ నాయక్ యొక్క ఖాళీ స్థలం, తూర్పు: పాల్త్య తూక్య యొక్క ఖాళీ స్థలం, పడమర: గ్రామ పంచాయతీ రోడ్డు. | |

ప్రదేశం: తెలంగాణ, తేది: 24.04.2025,
సం/- అధీకృత అధికారి, హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.

పైన పేర్కొన్న రుణగ్రహీత/లు సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలోపు బకాయిలను చెల్లించాలని సూచించబడింది. విఫలమైన యెడల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద పైన పేర్కొన్న తేదీ నుండి నోటీసు జారీ చేసిన 60 రోజుల గడువు ముగిసిన తరువాత తదుపరి చర్యలు తీసుకోబడతాయి.

## ఇంటర్ ఫలితాల్లో కేజీబీవీ విద్యార్థుల ప్రతిభ






**ఆళ్లపల్లి ఏప్రిల్ 23 నినాదం న్యూస్ :** ఇంటర్ ఫలితాల్లో కేజీబీవీ అనంతోగు కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మార్కులు సాధించారని కేజీబీవీ ఎస్.ఓ. కళాశాల ప్రిన్సిపల్ సరోజిని బుధవారం విద్యార్థులను అభినందించారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో బైపీసీలో ప్రథమ మౌనిక 369/470 ద్వితీయ దుర్గ శ్రీ 330/500 ఇంటర్ సెకండ్ ఇయర్ లో ఎంపీసీలో ప్రథమ తహసిన్ 828/1000, ద్వితీయ బైపీసీలో పెటే 799/1000 మార్కులతో మండల స్థాయి ఉత్తీర్ణత సాధించారని ఆమె ఓ ప్రకటనలో తెలిపారు.

## పహల్గాం మృతులకు నివాళులు అర్పించిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



**కరీంనగర్, ఏప్రిల్ 23(నినాదం న్యూస్):** సమాజంలో శాంతి సామరస్యానికి ప్రతి ఒక్కరు చేయూతనిందించాలని అల్ఫోర్స్ విద్యా సంస్థలు అధినేత డా.వి. నరేందర్ రెడ్డి స్థానిక కరీంనగర్ జిల్లా కేంద్రం. భగత్ నగర్ లోని అల్ఫోర్స్ బాలికల జూనియర్ కళాశాల ప్రాంగణంలో పహల్గామ్ మృతులకు సంతాప సూచకంగా నిర్వహించిన కార్యక్రమానికి హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉగ్రవాదుల దాడి పిరికి చర్య అని అమాయకులను బలి చేయడం దుశ్చర్య అని చాలా విచారకరమని చెప్పారు. అభివృద్ధి చెందుతున్నటువంటి భారతదేశంలో ఈ విధమైన సంఘటనలు అభివృద్ధికి ఆటంకంగా మారుతుందని, ప్రతి ఒక్కరూ ముఖ్యంగా యువత ఇటువంటి చర్యలను తిప్పి కొట్టాలని సైనికులకు బాసటగా నిలిచి దేశ రక్షణకు అన్ని వేళలో సిద్ధంగా ఉండాలని చెప్పారు.భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పురావృతం కాకుండా జాతీయస్థాయిలో కీలకంగా వ్యవహరిస్తున్నటువంటి జాతీయ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ మరిన్ని కఠిన తరమైన చర్యలను రూపొందించాలని, భారతదేశానికి రక్షణ కవచంగా అన్నివేళలో సేవలందించడానికి మేము సైతం అంటూ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వృద్ధుల కుటుంబాలకు,మృతుల కుటుం బాలకు మేము అండగా ఉంటామని తెలుపుతూ మృతులకు సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఉద్దేశంతో కొవ్వొత్తులను వెలిగించి నివాళులర్పించారు. కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పహల్గాం" ఉగ్రదాడి తీవ్ర విచారకరం

- మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి
- దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి
- ఉగ్ర దాడిని ఖండించిన ఐఎంఏ హుజరాబాద్ అసోసియేషన్



**జమ్మికుంట, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్):** జమ్మూ కాశ్మీర్ లోని "పహల్గాం"లో జరిగిన ఉగ్రదాడిని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హుజూరాబాద్ అధ్యక్షుడు డాక్టర్ అంకం సుధాకర్, సెక్రటరీ డాక్టర్ ఊడుగుల సురేష్ తీవ్రంగా ఖండించారు. అదే విధంగా దాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అంకం సుధాకర్ మాట్లాడుతూ అభం శుభం తెలియని,విదేశీయులు, పర్యాటకులు మరణించడం దురదృష్టకరమని,భారత ప్రభుత్వం తక్షణమే దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# భూ వివాదాల సమస్యలకు భూ భారతి- కొత్త ఆర్ఓఆర్ చట్టంతో సంపూర్ణ పరిష్కారం

- రైతులు, భూ యాజమానులు సంతోషంగా ఉండేలాగా అధికారులు కృషి చేయాలి
- మధిర మండల కేంద్రంలో భూ భారతి - కొత్త ఆర్ఓఆర్ చట్టం పై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో పాల్గొన్న కలెక్టర్

**ఖమ్మం, ఏప్రిల్23( నినాదం న్యూస్ ):** భూ భారతి - కొత్త ఆర్ఓఆర్ చట్టంతో అపరిష్కృత భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చేసి భూ యాజమానులు, రైతులు సంతోషంగా ఉండేలాగా అధికార యంత్రాంగం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.బుధవారం మధిర పట్టణం లోని రిక్రియేషన్ క్లబ్‌లో మధిర మండలానికి సంబంధించి భూ భారతి – కొత్త ఆర్ఓఆర్ చట్టంపై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భూముల పై జరుగుతున్న వివాదాలను తొలగించి, పారదర్శకంగా ఉన్న భూ సమస్యలకు భూ భారతి చట్టంతో పరిష్కారం లభిస్తుందని తెలిపారు. భూములకు సంబంధించిన సమాచారం, జిపిఎస్ ప్రక్రియతో మరొక సారి సర్వే చేపట్టి పూర్తి సరిహద్దులు చేసి భూ యాజమాన్యం నిర్ధారించడం జరుగుతుందని వివరించారు.ప్రజల భూ సమస్యలకు పరిష్కారం చేయడానికి చక్కని అవకాశం భూభారతి చట్టంతో రావడం హర్షణీయమని అన్నారు. భూముల విషయంలో ఎలాంటి సమస్యలు పరిష్కరించుకోవడానికి కొత్త చట్టం ద్వారా ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. భూ సమస్యలపై గతంలో కోర్టులను ఆశ్రయించేవారని, నేడు కోర్టులను ఆశ్రయించకుండానే షెడ్యూల్ అప్పై ను ఏర్పాటు చేసి భూమి విలువ ఐదు లక్షలు లోపు ఉన్న పక్షంలో ఆర్డీవో స్థాయి, ఐదు లక్షలకు పైగా ఉన్న పక్షంలో కలెక్టర్ స్థాయి అధికారులు సమస్యను పరిష్కరించేలాగా చట్టం రూపొందించబడిందని తెలిపారు.మండల తహసీల్దార్లు, సబ్ రిజిస్ట్రార్ అధికారులు రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగిస్తున్నారని, ఇకనుండి చేసే రిజిస్ట్రేషన్ లను అన్ని పరిశీలించిన అనంతరమే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముగుస్తుందని తెలిపారు. గతంలో ధరణిలో కొన్ని లోపాలుండడం వల్ల భూ సమస్యలు పరిష్కారం కాలేదని, ఇప్పుడు ప్రభుత్వం రూపొందించిన భూ భారతిలో వాటిని సరి చేసిందన్నారు. భూ భారతిలో రెవెన్యూ రికార్డులను సరిగ్గా నిర్వహిస్తారని, ప్రతి సంవత్సరం భూముల రికార్డులను తహసీల్దార్ కార్యాలయంలో భద్ర పరుస్తామన్నారు. ఇప్పుడు అమలు చేస్తున్న భూభారతిలో సైతం ఎలాంటి లోపాలున్నా తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ కోరారు.న్యాయబద్ధంగా భూమి కలిగిన ప్రతిఒక్కరికి భూ భద్రత, భూ హక్కుల రక్షణ కల్పించి అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం కల్గిగే విధంగా ఈ చట్టాని క్షేత్రస్థాయిలో అధికార యంత్రాంగం పని చేస్తుందని కలెక్టర్ తెలిపారు.



సాదా బైనామా దరఖాస్తులకు పూర్తి స్థాయిలో విచారణ చేసి, సంబంధిత అందరికీ నోటీసులు జారీచేసి, ప్రక్రియ పూర్తి చేస్తామని అన్నారు. కోర్టులకు దరఖాస్తు చేసుకోవడానికి, న్యాయ సహాయం పొందడానికి చర్యలు చేపడతామన్నారు. భూ సమస్య దరఖాస్తులు చేసేప్పుడు తప్పులు చేస్తున్నట్లు, వీటిని నివారించడానికి దరఖాస్తుదారులకి సహాయం కొరకు కలెక్టరేట్‌లో సహాయక కేంద్రాన్ని ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఆర్డీవో, మండల తహసీల్దార్ కార్యాలయాల్లో సహాయక కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, భూ భారతి – కొత్త ఆర్.ఓ.ఆర్ చట్టం గురించి, చట్టంలోని కీలక అంశాలు, రికార్డుల సవరణలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియ, సాదా బైనామా క్రమబద్ధీకరణ, మ్యుటేషన్, భూధార్ కార్డు, గ్రామ రెవెన్యూ రికార్డ్స్/ఖాతాలు, సమగ్ర అధికారి, అప్పీల్ వ్యవస్థ, సేవల వివరణ పై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. రైతుల సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో మధిర మండల తహసీల్దార్ రాంబాబు, మున్సిపల్ కమిషనర్ సంపత్, అదనపు డీఆర్డీవో నూరొద్దీన్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్, అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# స్టేట్ మార్కులతో కాకతీయ ప్రభంజనం

**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్) :** ఇంటర్ ఫలితాల్లో కాకతీయ విద్యా సంస్థల విద్యార్థుల స్టేట్ మార్కులతో తమ సత్తా చాటారని కాకతీయ విద్యా సంస్థల చైర్మన్ సీహెచ్.విజయ లక్ష్మీ తెలిపారు. ఇంటర్ సెంకడ్ ఇయర్ ఫలితాల్లో సఫా అఖీల్ ఎంపీసీలో 992/1000 మార్కులతో స్టేట్ మూడో ర్యాంకు, త్రిషా చౌదరి 991/1000మార్కులతో స్టేట్ ఐదో ర్యాంకు, ఆయేషా ఫాతిమా ఎంపీసీలో 988/1000 మార్కులతో స్టేట్ ఏడో ర్యాంకు, ఎం.లోకేష్ ఎంపీసీలో 987/1000 మార్కులతో స్టేట్ ఎనిమిదో ర్యాంకు, టి.శ్రీలేఖ ఎంపీసీలో 987/1000 మార్కులతో స్టేట్ ఎనిమిదో ర్యాంకు సాధించారని తెలిపారు. అంతుల్ హది హెఫ్రినా బైపీసీలో 992/1000 మార్కులతో స్టేట్ మూడో ర్యాంకు, జునరియ అంబర్ బైపీసీలో 992/1000 మార్కులతో స్టేట్ మూడో ర్యాంకు, సోహా సనలియా బైపీసీలో 988/1000 మార్కులతో స్టేట్ ఎనిమిదో ర్యాంకు సాధించారని




పేర్కొన్నారు. అన్మోల్ సర్వత్ ఎంఈసీలో 983/1000 స్టేట్ ర్యాంకు, ఎస్.వేధిక సీఈసీలో966/1000 మార్కులతో స్టేట్ ర్యాంక్ సాధించారని తెలిపారు.

ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాలలో బి.కావ్యశ్రీ ఎంపీసీలో 467/470 మార్కులతో స్టేట్ రెండో ర్యాంకు, ఎం.హర్షత ఎంపీసీలో 466/470 మార్కులతో స్టేట్ మూడో ర్యాంకు, టి.నిత్యశ్రీ ఎంపీసీలో 466/470 మార్కులతో స్టేట్ మూడో ర్యాంకు, ఎం.ముదుల 466/470 మార్కులతో స్టేట్ మూడో ర్యాంకు, బి.లాస్యశ్రీ 466/470 మార్కులతో స్టేట్ మూడో ర్యాంకు, కె.కీర్తి 465/470 మార్కులతో స్టేట్ నాలుగో ర్యాంకు, ఎం.అశ్రిత 465/470 మార్కులతో స్టేట్ నాలుగో ర్యాంకు సాధించారని తెలిపారు. హనియా ఉమేమా బైపీసీలో 435/440 మార్కులతో స్టేట్ మూడో ర్యాంకు, వి.ఇందు 435/440 మార్కులతో స్టేట్ మూడో ర్యాంకు, టుబా ఫాతిమా 434/470మార్కులతో స్టేట్ నాలుగో ర్యాంకు,రింషాఅనం434/470 మార్కులతో స్టేట్ నాలుగోర్యాంకు,వై.శ్రీనిత్య434/440 మార్కులతో స్టేట్ నాలుగో ర్యాంకు సాధించినట్లు తెలిపారు.

# విద్య ప్రదాత విగ్నేష్ గౌడ్

- మెరిట్ మార్క్స్ సాధించిన విద్యార్థులకు ప్రైజ్ మనీ.
- అభినందించిన ఆర్డీవో, ఎంఈఓ, తహసిల్దార్, సిఐ.

**చేవెళ్ల ఏప్రిల్ 23(నినాదం న్యూస్):**

విద్య నిగూఢ గుప్తమగు
విత్తము, రూపము పూరుషాళికిన్
విద్య యశస్సు, భోగకరి,
విద్య గురుండు విదేశ బంధుడన్
విద్య విశిష్ట దైవతము,
విద్యకు సాటి ధనంబు లేదిలన్,
విద్య నృపాల పూజితము,
విద్య నెఱుంగని వాడు మర్త్యుడే..?

ఈ పద్యం చదువుకు ఉన్న విశిష్టతను తెలుపుతుంది. ప్రపంచంలో చదువుకు సాటి అయిన ధనమే లేదు. దొంగలు దోచుకోలేనిదన్న సారాంశం. విద్య విలువ తెలిసిన బిఆర్ఎస్ నాయకులు విగ్నేష్ గౌడ్ ఇంటర్ ఫలితాలు విడుదలైన నేపథ్యంలో చేవెళ్ల మండల కేంద్రంలో మెరిట్ మార్కులు సాధించిన ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలోని విద్యార్థులకు బుధవారం స్థానిక విద్యా వనరుల కేంద్రంలో నగదు రూపంలో ప్రైజ్ మనీ అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చేవెళ్ల ఆర్డిఓ చంద్రకళ, తహసిల్దార్ బి. కృష్ణయ్య గౌడ్, ఎంఈఓ పురన్ దాస్, సీఐ భూపాల్ శ్రీధర్ పాల్గొని విద్యార్థులను పేరెంట్స్ కళాశాల ప్రిన్సిపల్స్ సమక్షంలో శాలువాతో సన్మానించి ప్రైజ్ మనీ అందజేశారు.అనంతరం ఆర్డీవో చంద్రకళ



మాట్లాడుతూ,అమ్మాయిలు అంటే సమాజంలో దేంట్లో తక్కువ కాదని ఆధునిక సమాజంలో చులకన భావం ఉందని దాన్ని తలకిందులు చేసే విధంగా చదువు విద్యార్థినిలు ప్రతిభ సాధిస్తున్నారని కొనియాడారు. ఏ విజయం... ఏ ఓటమి... అంతిమము కాదని జీవితం అంటేనే ఓ పోరాటమని స్పష్టం చెశారు. ప్రతిభ సాధించిన విద్యార్థినిలు తమ కెరియర్ ముగిసేంతవరకు పెళ్లి అంశం రానీయకూడదని అలానే పేరెంట్స్ కూడా పెళ్లి ప్రస్థానం తెకూడదని చెప్పారు. ప్రతిభకు పదునెట్టి నీట్ సివిల్స్ పై దృష్టి సాధించాలని వైద్యులుగా, ఆఫీసర్ హోదాలో సమాజ సేవకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. చదువు విలువ తెలిసి ఎప్పటికప్పుడు విద్యార్థులకు ఆర్థిక చేయూతనందిస్తున్న నాయకులు విగ్నేష్ గౌడ్ ను వారు అభినందించారు.సివిల్ సర్వీసులో రాణిస్తున్న వారు వెనుకబడిన గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన వారేనని ప్రభుత్వ పాఠశాల కళాశాలలో చదివిన పునాదే వైద్యరంగం, సివిల్స్ లో వారిని నిలబెట్టిందన్నారు. ప్రస్తుత సమాజంలో కొందరు కార్పొరేట్ విద్యను ప్రోత్సహిస్తున్నారని కార్పొరేట్ వ్యవస్థ ఎంత విస్తరించిన ఒక స్థాయిలో ఆగిపోతుందని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థుల ప్రతిభకు అవధులు లేవని ఉద్బోధించారు. నేడు విద్యార్థులు చదువుపై నిర్లక్ష్యం వహిస్తున్నారని తద్వారా తుది ఫలితాలలో రాణించలేకపోతున్నారని ఇది సరైన పద్ధతి కాదన్నారు. తల్లిదండ్రుల ఆశయ సాధనకు సమాజ శ్రేయస్సుకు అందరూ చదువులో రాణించాల న్నారు. చదువుతారనే సమాజంలో మార్పు వస్తుం దని చెప్పారు. వివిధ కళాశాల ప్రిన్సిపల్ విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు .

## జమ్మూ కాశ్మీర్ పహల్గాం ప్రాంతంలో హిందువులపై ఉగ్రదాడి హేయమైన చర్య

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్ ):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట బిజెపి అధ్యక్షుడు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 22న జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్ ప్రాంతంలో చోటుచేసుకున్న దారుణమైన ఉగ్రవాద దాడిని నిరసిస్తూ, ఆ దాడిలో మృతి చెందిన వారికి సంతాపంగా నిజాంపేట్ లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం నుండి హనుమాన్ టెంపుల్ వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి కొల్లి మాధవి, బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ మొన్న వెస్ట్ బెంగాల్, నిన్న జమ్మూ కాశ్మీర్లో పహల్గామ్ లో హిందువుల పై జరిపిన ఉగ్రవాద దాడి హేయమైన చర్య అని తీవ్రంగా ఖండించారు. ఏదో ఒక ప్రాంతంలో దేవాలయాల పై ముఖ్యంగా నిన్న జరిగిన సంఘటనలో గుర్తింపు కార్డులను పరిశీలిస్తూ కేవలం హిందూ పర్యాటకుల పైన పాకిస్తాన్ కేంద్రంగా కార్యాకలాపాలు కొనసాగిస్తున్న ఉగ్రవాదులు లష్కర్ ఈ తోయిబా అనుబంధ సంస్థ ద రెసిస్టెన్స్ ఫ్రంట్ (ఉగ్రవాదులు జరిపిన దాడిలో సుమారు 28 మంది హిందూ పర్యాటకులు మృతి చెందిన సంఘటన దేశంలోని ప్రతి ఒక్కరిని కలిసి వేసిందన్నారు. ఈ ఉగ్రవాద





దాడులను ప్రతి రాజకీయ పార్టీ ఖండించవలసిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు. సర్వమత సమ్మేళనం మానవులంతా సమానంగా చూసే పవిత్ర భారతదేశంలో హిందూ మతం కింద ఎన్ని కులాలు ఉన్నా ఒకే దేశం ఒకే మతంగా ఏర్పడి హిందూ సనాతన ధర్మం పై, హిందువుల పై జరుగుతున్న దాడులను తిప్పి కొట్టడానికి హిందువులంతా ఐక్యమత్యం కావాల్సిన ఆవశ్యకతను వారు వివరించారు. మతోన్మాదం తో హిందువుల పై జరుగుతున్న దాడులను ఎదుర్కోవడానికి కేంద్రంలో ని ప్రభుత్వానికి సంపూర్ణమైన మద్దతు తెలియజేయడమే కాకుండావెస్ట్ బెంగాల్, పాకిస్తాన్‌లో ఉగ్రవాదులను పెంచి ఉగ్రవాద సంస్థల పై వెంటనే కఠిన చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ప్రాంతాలకు పార్టీలకు మతాలకు అతీతంగా ప్రతి హిందువు పాల్గొని సంఘీభావం తెలియజేయాలని వారు కోరారు. దాసి నాగరాజు,, గజ్జల సంతోష్, రచ్చ చక్రధర్,రవి యాదవ్, పద్మ ప్రసాద్,సచిన్, సతీష్ కృష్ణ, సురేష్ కూన ప్రసాద్, వెంకటేష్ ముదిరాజ్, నరసింహారెడ్డి,మల్లేష్ గౌడ్, సిద్ధూ, సాయికిరణ్, రఘు, కార్తీక్ మరియు వివిధ హిందూ సంఘాల ప్రతినిధులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆడబిడ్డలతోనే సృష్టి మనుగడ

- ఆడపిల్ల జన్మించిన తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి స్వీట్ బాక్స్ అందించి, శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్



**ఖమ్మం, ఏప్రిల్23( నినాదం న్యూస్):** మానవ సృష్టి మనుగడ ఆడబిడ్డలతోనే సాధ్యం అవుతుందని, ఆడబిడ్డ ఇంటికి అదృష్టంగా భావించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.ఆడపిల్లలు జన్మించిన తల్లిదండ్రులు భారంగా కాకుండా వరంలా భావించాలని, ఆడపిల్ల పుట్టడం అదృష్టమని తెలుపుతూ ప్రతి బుధవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న లిమా పాప – మా ఇంటి మణిదీపంలి కార్యక్రమంలో భాగంగా మధిర మండలం దెందుకూరు గ్రామంలోని ఎస్.కె సుహనా, సమీర్ దంపతులకు 23 మార్చి, 2025న ఆడపిల్ల పుట్టిన విషయం తెలిసి, వారి ఇంటికి బుధవారం నాడు జిల్లా కలెక్టర్ వెళ్లి పాప తల్లి దండ్రులతో పాటు అత్తా, మామలను కలిసి స్వీట్ బాక్స్, ఫ్రూట్స్, సర్టిఫికెట్ అందించి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఆడబిడ్డ కుటుంబానికి అమ్మగా ఉంటుందని, అన్ని బంధాలకు మాతృ ప్రేమ పంచేవారని అన్నారు. సమాజంలో అమ్మాయి పుడితే అదృష్టంగా భావించాలని కలెక్టర్ సూచించారు.ఆడబిడ్డలను గొప్పస్థానంలో ఎదిగేందుకు ఎవరికి తక్కువకాకుండా పెంచాలని, మనం ఆశించే మార్పు మన ఇంటి నుండే ప్రారంభించాలని తెలిపారు.జిల్లాలో ఏ ఇంట్లో ఆడపిల్ల పుట్టినా జిల్లా అధికారులు వెళ్లి తల్లిదండ్రులకు స్వీట్ బాక్స్ ఇచ్చి, మంచి సందేశం అందించాలని, మహాలక్ష్మి ఇంట్లో పుట్టినందుకు శుభాకాంక్షలు తెలిపాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, సిపిఓ ఏ. శ్రీనివాస్, మధిర తహసీల్దార్ రాంబాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


## ఎస్ఆర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారు



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్) :** ఎస్ఆర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారని తెలంగాణ, ఆంధ్ర డీజీఎం గోవర్ధన్ రెడ్డి అన్నారు. ఇంటర్ ఫలితాలు రెండో సంవత్సరం విద్యార్థులు ఎంపీసీ లో రాష్ట్ర స్థాయి మార్కులు 993 బి వైష్ణవి, 992 తహుర ఫాతిమా, 990 హన్సిక, ఈ విధంగా 980 ఆపై మార్కులతో 127 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి ప్రతిభను కనబరిచారని తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను ఏ హర్షిని, ఎన్ దినేష్, సుప్పల శ్రీజ, శ్రీనిధి రెడ్డి 468 మార్కులు సాధించారు, అదేవిధంగా కే సంజన, మునిగంటి హరిణి, గుజ్జ రాజశ్రీ, దేశెట్టి వర్షిత్, గాండ్ల అఖిలేష్, హిమశ్రీ 467 మార్కులు సాధించారు. ఈ విధంగా 460 కి పైగా 91 మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కులను సాధించారని, విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచారని తెలంగాణ, ఆంధ్ర డీజీఎం గోవర్ధన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిభ కనబరుచుటకు విద్యార్థులలో ఉన్న ప్రతిభను సృజనాత్మకతను వెలికి తీసేందుకు విద్యార్థులకు అనుభవజ్ఞులైన అధ్యాపకులచే క్రమశిక్షణతో విద్యాభ్యాసం చేయడం జరిగిందని, దానివల్లనే ఇంతటి చక్కటి ఫలితాలను సాధించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జ్ శ్రీకాంత్, కళాశాల ప్రిన్సిపల్ హనుమంతరావు, శ్రీధర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి అధ్యాపకులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డ్స్ అందజేత

**-పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబూలాల్**



**ఆళ్లపల్లి ఏప్రిల్ 23 నినాదం న్యూస్ :** మండల పరిధిలోని మర్కోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు వేసవి సెలవులు నేపథ్యంలో లాస్ట్ డే పని దినం సందర్భంగా పేరెంట్స్ టీచర్స్ పీటీఎం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబూలాల్ మాట్లాడుతూ... విద్యార్థులు వేసవి సెలవులు నేపథ్యంలో ఇంటి దగ్గరే విద్యార్థులు ఉంటూ చదువుకోవాలని ఎండకు విద్యార్థులను బయటికి పంపించకుండా విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. తదనంతరం సైన్స్ అండ్ మ్యాథమెటిక్స్ జిల్లాస్థాయిలో గెలుపొందిన జస్వంత్, నవదీపిక విద్యార్థులకు వారి ప్రతిభను చూపినందుకు ప్రోగ్రెస్ కార్డు సర్టిఫికెట్, పాఠశాల విద్యార్థులకు గ్రేడింగ్ మార్కులను బట్టి వారి ప్రతిభను చూపుతూ ప్రోగ్రెస్ కార్డ్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఎస్ హెచ్ఎం పాఠశాల ప్రధానోపాధ్యాయులు అగ్గి రామకృష్ణ, ఉపాధ్యాయులు చిన్నేశ్వరరావు, హరినాథ్, చందరావు, బన్సిలాల్, సురేష్, వేణుగోపాల్, రమేష్, శారదమని, సిఆర్పి సునీత, తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు చేసుకోవాలి

- నేలకొండపల్లి మండలం బుద్ధారం, గువ్వలగూడెం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను తనిఖీ చేసిన నోడల్ అధికారిణి రాజేశ్వరి

**ఖమ్మం,ఏప్రిల్23( నినాదం న్యూస్):** భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకోవాలని ఎస్డీసి, పాలేరు నియోజకవర్గ నోడల్ అధికారిణి ఎం. రాజేశ్వరి తెలిపారు. సోమవారం నేలకొండపల్లి మండలం బుద్ధారం, గువ్వలగూడెం గ్రామాలలో చేపట్టిన రెవెన్యూ సదస్సులను నియోజకవర్గ నోడల్ అధికారిణి తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ, నిర్వహిస్తున్న రిజిస్టర్లు, దరఖాస్తుదారులకు ఇస్తున్న రశీదు, ఏ ఏ సమస్యలపై దరఖాస్తులు వస్తున్నది పరిశీలించారు. సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకుంటున్న రైతులతో సమస్యలు అడిగి తెలుసుకుని, భూ భారతి చట్టంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ నోడల్ అధికారిణి మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతి లో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా



సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చన్నారు. భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని ఇంచార్జ్ కలెక్టర్ తెలిపారు. భూధార్ కార్డుల జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి, ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందన్నారు హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉంది రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని నోడల్ అధికారిణి అన్నారు. బుద్ధారం గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు సంబంధించి 69, గువ్వలగూడెం గ్రామానికి సంబంధించి 63 దరఖాస్తులు అధికారులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులకు అధికారులు రశీదులు అందజేశారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ తఫజ్జుల్ హుస్సేన్, నాయబ్ తహసీల్దార్ ఇమ్రాన్, ఆర్ఐ లు శ్రీనివాస్, రవి, అధికారులు పాల్గొన్నారు.

# ఏపీ పది ఫలితాల్లో మెరిసిన ప్రభుత్వ స్కూల్ విద్యార్థిని..



**అమరావతి, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్) :** పదో తరగతి పరీక్ష ఫలితాలలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని సత్తా చాటింది. నరసరావుపేటలోని జిల్లా కారంపూడి మండలం ఒప్పిచర్లకు చెందిన విద్యార్థిని పావని చంద్రిక 10వ తరగతిలో 598 మార్కులు సాధించింది. ప్రభుత్వ స్కూల్‌లో చదివి 600 మార్కులకు గాను 598 మార్కులు సాధించిన పావని చంద్రికను జిల్లా విద్యాశాఖ అధికారులకు మెచ్చుకున్నారు. విద్యార్థిని పావని చంద్రికతో పాటు ఆమె తల్లిదండ్రులు, పాఠశాల హెడ్‌మాస్టర్లను జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి పిలిచి సన్మానించి స్వీట్లు తినిపించారు జిల్లా డీఈఓ చంద్రకళ. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది మంచి ఫలితాలు వచ్చినట్టు తెలిపింది. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తున్నానని తెలిపారు. తనను అధికారులు మెచ్చుకోవడం పట్ల విద్యార్థిని పావని హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా పావని మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాలలో తనకు 598 మార్కులు రావడం చాలా సంతోషంగా ఉందంది. తన అమ్మమ్మ, స్కూల్ టీచర్లు, స్కూల్ హెడ్‌మాస్టర్ కృషి వల్లే తాను ఈ మార్కులు సాధించినట్టు తెలిపింది. తల్లిదండ్రులకు దూరంగా ఉన్నప్పటికీ తన అమ్మమ్మ తనను ఎంతో జాగ్రత్త తీసుకుని చదివించిందని తెలిపింది. భవిష్యత్తులో తాను ఐఏఎస్ కావాలని అనుకుంటున్నానని..ఐఏఎస్ చదవడానికి ప్రభుత్వం సహకరిస్తే తప్పకుండా విజయం సాధిస్తానని విద్యార్థిని పావని చెప్పుకొచ్చింది.

# వారం రోజుల్లో పెళ్లి.. అంతలోనే



**కర్నూలు, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్) :** అయ్యో ఆటో ఆపండి అయ్యా.. అక్కడ చనిపోయింది నా కొడుకు అయ్యా.. ఆ బండి నా కొడుకుది.. ఆ అంగి నా కొడుకుది అయ్యా.. అక్కడ నా కొడుకే పడిపోయినట్టున్నాడు.. ఆటో ఆపండి అయ్యా.. అంటు ఆ తల్లి ఆటో ఆపి పరిగెత్తుకుంటూ వెళ్లి కొడుకును చూసి భోరుమన్నది. వారం రోజుల్లో పెళ్లి కావల్సి కొడుకు విగతజీవిగా పడి ఉండడంతో ఆ తల్లి కన్నీరు మున్నీరు అయింది. కర్నూలు జిల్లా పాములపాడు మండలం కంబాలపల్లె వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో నాగేంద్ర మృతి చెందాడు. తన పెళ్లి పత్రికలు పంచడానికి వెళ్లి వస్తూ.. ప్రమాదవశాత్తు బస్సును ఓవర్టేక్ చేయడం పోయి, ఎదురుగా వస్తున్న బొలెరో వాహనాన్ని ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. అయితే ఈ ప్రమాద సంఘటన జరిగిన ఐదు నిమిషాలలోపే వెనకాల ఆటోలో తల్లి వ్యాపార నిమిత్తం వెళ్లి వస్తూ, ఆ రోడ్డు సైడ్ కొడుకు పడి ఉండడాన్ని గమనించింది. అయ్యో.. ఆటో ఆపండి.. అక్కడ నా కొడుకు లాగే ఉన్నాడంటూ ఆటో ఆపి వెళ్ళింది. అక్కడికి వెళ్లి చూడగా తన కొడుకు విగతజీవిగా పడి ఉండడంతో ఆ తల్లి తల్లడిల్లిపోయింది. పెళ్లి పత్రికలు పంచి వస్తాను.. సాయంత్రం పెళ్లి బట్టలకు పోదామని, తిరిగి రాని లోకాలకు వెళ్లిన కొడుకు చూసి ఆ తల్లి రోదనలు అక్కడున్న వారందరినీ కన్నీరు పెట్టించింది. ఆత్మకూరు పట్టణానికి చెందిన నాగసుబ్బమ్మ, కాంతారావు దంపతుల రెండవ కుమారుడైన నాగేంద్ర స్థానికంగా చిరు వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. మహానంది మండలం గాజులపల్లె గ్రామానికి చెందిన యువతితో నాగేంద్రకు వివాహం నిశ్చయమైంది. ఏప్రిల్ 30వ తేదీన ఆత్మకూరు పట్టణంలో పెళ్లి జరగాల్సి ఉంది. అంతలోనే పాములపాడు మండల కంబాలపల్లె గ్రామం వద్ద రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో పెళ్ళికొడుకు నాగేంద్ర అక్కడికక్కడే మృతి చెందాడు. బొలెరో వాహనం బైక్ ఢీ కొట్టడంతో, బైక్‌పై ప్రయాణం చేస్తున్న ఆత్మకూరు పట్టణానికి చెందిన నాగేంద్ర మృతి చెందాడు. మృతుడు నాగేంద్ర తన పెళ్లి పత్రికలను పంచి వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. వారం రోజుల్లో పెళ్లి జరగాల్సి ఉండగా పెళ్లి కొడుకు ప్రమాదంలో మృతి చెందడంతో లబోదిబోమంటున్నారు కుటుంబ సభ్యులు.

# మూడు నియోజకవర్గాలపై ఫోకస్..

**నేడు జగన్ కీలక సమావేశం**



**కడప, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్):** వైఎస్సార్ జిల్లా ప్రొద్దుటూరు, తిరుపతి రూరల్, జిల్లా వెంకటగిరి మున్సిపాలిటీలు, అనంతపురం జిల్లా కంబదూరుపై మాజీ సీఎం జగన్ ఫోకస్ పెట్టారు. ఇందులో భాగంగా ఆయా ప్రాంతాల పార్టీ నేతలతో సమావేశం నిర్వహించనున్నారు. ఈ మేరకు తాడేపల్లి వైసీపీ కార్యాలయంలో భేటీ కానున్నారు. పార్టీ బలోపేతంపై దిశానిర్దేశం చేయనున్నారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో వరుస సమావేశాలలో భాగంగా వైఎస్సార్ జిల్లా ప్రొద్దుటూరు, తిరుపతి జిల్లా వెంకటగిరి మున్సిపాలిటీలు, అనంతపురం జిల్లా కంబదూరు, తిరుపతి రూరల్ వైఎస్సార్‌సీపీ నేతలతో సమావేశం కానున్నారు. ఈ సమావేశానికి ఎంపీపీలు, మున్సిపల్ చైర్ పర్సన్లు, మున్సిపల్ వైస్ ఛైర్ పర్సన్లు, కౌన్సిలర్లు, ఎంపిటీసీలను ఆహ్వానించారు. వీరితో పాటు ఆయా జిల్లాలకు సంబంధించిన పార్టీ ముఖ్య నాయకులు కూడా హాజరుకానున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఓటమితో తీవ్ర నిరాశలో ఉన్న పార్టీ నాయకుల్లో వైసీపీ అధినేత జగన్ ధైర్యం నింపుతున్నారు. మరో నాలుగేళ్లు కళ్లు మూసుకుంటే ఎన్నికలు వస్తాయని, ఈ సారి గెలుపు తమదేనని, అప్పటి వరకు అందరూ పార్టీ కోసం పని చేయాలని సూచిస్తున్నారు. ఇప్పటికే పలు నియోజకవర్గాల నేతలతో ఆయన భేటీ అయ్యారు. స్థానికంగా పార్టీ బలోపేతం కోసం పని చేయాలని, వారికి మంచి అవకాశాలుంటాయని సూచించారు. గురువారం కూడా ఆయా నియోజకవర్గాల నేతలతో జగన్ కలవనున్నారు. పార్టీ బలోపేతం, వచ్చే ఎన్నికల్లో గెలుపుపై దిశానిర్దేశం చేయనున్నారు.

**ICICI Home Finance**

కార్పొరేట్ ఆఫీస్: ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి టవర్, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి (ఈస్ట్), ముంబయి-400059, ఇండియా.
బ్రాంచ్ ఆఫీస్: ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి, డా॥ ఎన్.వి. రమేష్ కాంప్లెక్స్, 13-1, 51, మెయిన్ రోడ్, కాకినాడ, ఆంధ్రప్రదేశ్-533001.

**స్థిరాస్తుల అమ్మకం కొరకు ప్రకటన (రూల్ 8(6) నిబంధనలను చూడుము)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6)తో చదువబడుతూ స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.
ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేసిన మరియు ICICI హోమ్ ఫైనాన్స్ కంపెనీలిమిటెడ్, అధీకృత అధికారి ద్వారా స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి దిగువ ఇవ్వబడిన సంక్షిప్త వివరాల ప్రకారం **"ఎక్కడ ఎలా ఉందో, ఏది ఎలా ఉందో అది అలానే" మరియు అక్కడ ఏదైతే ఉందో అది అలానే"** ప్రాతిపదికన విక్రయించబడుతుందని సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)లకు తెలియజేయడమైనది.

| క్ర. సం | రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీతలు /గ్యారంటారులు/న్యాయవారసులు పేరు, రుణ ఖాతా నెం. | తెలిపిన తాకట్టు రుణభారాలు ఏవైన ఉంటే వాటితో సెక్యూర్డ్ ఆస్తి(లు) వివరాలు | బకాయి మొత్తం | రిజర్వు ధర / బయానా | ఆస్తి తనిఖీ తేది & సమయం | వేలం తేది & సమయం | వేలం తేదీకి ఒక రోజు ముందు | SARFAESI దశ |
|---|---|---|---|---|---|---|---|---|
| (A) | (B) | (C) | | | | | | |
| 1 | రామచంద్ర ట్రేడర్స్ (రుణగ్రహీత) ద్వారంపూడి మాణిక్యం (సహ-రుణగ్రహీత1), గవరయ్యమ్మ కర్రి (సహ-రుణగ్రహీత2) రామచంద్రా రెడ్డి మేడపాటి (సహ-రుణగ్రహీత3) వెంకట లక్ష్మీ మేడపాటి (సహ-రుణగ్రహీత4) రుణ ఖాతా నెం. NHKKN00001221033 | ఐటం నెం. 1: గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్ నెం. 1685/2000. ఎస్ఆర్ఓ బిక్కవోలు, తూర్పు గోదావరి జిల్లా, పెదపూడి మం॥, గొల్లలమామిడాడ గ్రా॥, ఆర్.ఎస్.నెం. 514/ఏ, 329 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన పాత డి.నెం. 5-137, కొత్త డి.నెం. 5-147 గల స్థలం యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 51 అడుగులు లేదా 15.55 మీటర్ల కర్రి వీర రాఘవ రెడ్డి యొక్క మిల్లు గోడ, దక్షిణం: 51 అడుగులు లేదా 15.55 మీటర్ల శ్రీ శ్రీనివాస ట్రేడింగ్ కంపెనీ యొక్క గోడ, తూర్పు: 58 అడుగులు లేదా 17.67 మీటర్ల కర్రి రామచంద్రా రెడ్డి యొక్క స్థలం, పడమర: 58 అడుగులు లేదా 17.67 మీటర్ల రాజావీధి. ఐటం నెం. 2: గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్ నెం. 1698/2000. ఎస్ఆర్ఓ బిక్కవోలు, తూర్పు గోదావరి జిల్లా, పెదపూడి మం॥, గొల్లలమామిడాడ గ్రా॥, ఆర్.ఎస్.నెం. 514/1, పాత డి.నెం. 5-137, కొత్త డి.నెం. 5-147, 587 చ॥గ॥ల విస్తీర్ణములోని స్థలం యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 58 అడుగులు లేదా 17.67 మీటర్ల కర్రి వీర రాఘవ రెడ్డి యొక్క రైస్ మిల్లు గోడ, దక్షిణం: 58 అడుగులు లేదా 17.67 మీటర్ల భీమన సుభా చంద్ర బోస్ యొక్క స్థలం, తూర్పు: 91 అడుగులు లేదా 27.88 మీటర్ల సబ్బెల్ల వీర రాఘవరెడ్డి యొక్క భూమి, పడమర: 91 అడుగులు లేదా 27.88 మీటర్ల స్థలం & ఈ సంఖ్యలో 1 & 2 పార్టీల ఇల్లు. | రూ. 5,05,20,708.00 (19 ఏప్రిల్ 2025 నాటికి) | రూ. 4,55,92,325/- / రూ. 45,59,233/- | 23 మే, 2025న ఉ. 11.00 గం॥ల నుండి మ. 03.00 గం॥ల వరకు | 30 మే, 2025న మ. 02.00 గం॥ల నుండి మ. 03.00 గం॥ల వరకు | 29 మే, 2025 | లాంఛనప్రాయ స్వాధీనత |
| | | ఐటం నెం. 3: గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్ నెం. 134/2006. ఎస్ఆర్ఓ బిక్కవోలు, తూర్పు గోదావరి జిల్లా, పెదపూడి మం॥, గొల్లలమామిడాడ గ్రా॥, ఆర్.ఎస్.నెం. 514/1, 467 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన టైల్డ్ ఇంటి డి.నెం. 5-136 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 70 అడుగుల రొంగల అప్పారావు, దక్షిణం: 70 అడుగులు తాడి ఆదిరెడ్డి యొక్క స్థలం, తూర్పు: 60 అడుగులు కర్రి వీర రాఘవరెడ్డి యొక్క మిగిలిన స్థలం, పడమర: 60 అడుగుల రాజావీధి. | | రూ. 1,71,10,650/- / రూ. 17,11,065/- | | | | |
| | | ఐటం నెం. 4: (1వ ప్రతి): గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్ నెం. 3471/2011. ఎస్ఆర్ఓ బిక్కవోలు, తూర్పు గోదావరి జిల్లా, పెదపూడి మం॥, గొల్లలమామిడాడ గ్రా॥, ఆర్.ఎస్.నెం. 514/1, 440 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన టైల్డ్ ఇంటి డి.నెం. 5-136/1 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 64 అడుగుల కొంత మేరకు రొంగల అప్పారావు, దక్షిణం: 68 అడుగులు తాడి ఆదిరెడ్డి యొక్క స్థలం, తూర్పు: 60 అడుగులు సబ్బెళ్ళ కృష్ణా రెడ్డి మరియు ఇతరుల స్థలం, పడమర: 60 అడుగులు అవ పార్టీ యొక్క గోడ. ఐటం నెం. 4: (2వ ప్రతి): గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్ నెం. 3471/2011. ఎస్ఆర్ఓ బిక్కవోలు, తూర్పు గోదావరి జిల్లా, పెదపూడి మం॥, గొల్లలమామిడాడ గ్రా॥, ఆర్.ఎస్.నెం. 514/1, 48 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన టైల్డ్ ఇంటి డి.నెం. 5-136/1 యావదాస్తి, సరిహద్దులు: ఉత్తరం: 55 అడుగుల ఇతరుల స్థలం, దక్షిణం: 58 అడుగుల రొంగల్ అప్పారావ్ యొక్క స్థలం, తూర్పు: 08 అడుగుల సబ్బెళ్ళ కృష్ణా రెడ్డి మరియు ఇతరుల స్థలం, పడమర: 07 రాజావీధి. | | రూ. 1,80,49,525/- / రూ. 18,04,953/- | | | | |

సదరు వేలమును మా వేలం ఏజన్సీ వాల్యు ట్రస్ట్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ (URL Link-https://BidDeal.in) ద్వారా ఆన్‌లైన్ వేలం నిర్వహించబడును. తనఖాదారులు పైన తెలిపిన ప్రకారం **తేది: 29 మే, 2025 సా. 5.00 గం॥లలోగా** మొత్తం బకాయిలు ప్లస్ తదుపరి వడ్డీతో చెల్లించుటకు ఇదే తుది అవకాశమును ఈ నోటీసు ద్వారా తెలియజేస్తూ, విఫలమైనచో సెక్యూర్డ్ ఆస్తిని షెడ్యూల్ ప్రకారం అమ్మబడును.
ఔత్సాహిక బిడ్డర్లు ధరావత్తు సొమ్ము (ఇఎండి) RTGS/డిమాండ్ డ్రాఫ్ట్ (DD) రూపంలో (కాలం-ఇరిఫర్ చేయండి) **ICICI హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్,** ఈ ఆర్టికల్ పైనతెలిపిన బ్రాంచ్ కార్యాలయము చిరునామాలో **తేది: 29 మే, 2025 సా. 4.00 గం॥లలోగా** దాఖలు చేయవలెను. అంతేగాక ఔత్సాహిక బిడ్డర్లు రిజిస్ట్రేషన్ ఫారం & బిడ్ నియమ నిబంధనల ఫారంల పై సంతకం చేసి **ICICI హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** పేరున ఈ ఆర్టికల్ పైన తెలిపిన బ్రాంచ్ కార్యాలయము చిరునామాలో **తేది: 29 మే, 2025 సా. 5.00 గం॥లలోగా** దాఖలు చేయవలెను. ధరావత్తు సొమ్మును ఏదేని జాతీయ/షెడ్యూల్డ్ బ్యాంక్‌లో డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) తీసి "ICICI Home Finance Company Ltd"-Auction" పేరుతో ఈ ఆర్టికల్ పైన తెలిపిన బ్రాంచ్ కార్యాలయము చిరునామా వద్ద చెల్లుబాటు అయ్యేటట్లుగా తీసి దాఖలు చేయవలెను.
తదుపరి టెండర్లు దాఖలు లేదా అమ్మకము యొక్క నియమ నిబంధనలు, తనిఖీకి సంబంధించి ఏవైన స్పష్టతల కొరకు **ICICI హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** వారి **9920807300**కు సంప్రదించవలెను.
ఎటువంటి తదుపరి కారణములు తెలియజేయకుండా ఏవైన లేదా అన్ని బిడ్లను నిరాకరించుటకు అధీకృత అధికారి పూర్తి హక్కులు కలవు. అమ్మకము యొక్క వివరణాత్మక నియమ నిబంధన కొరకు https://www.icicihfc.comను సందర్శించండి.
**తేది: 24.04.2025, ప్రదేశం: తూర్పు గోదావరి**
అధీకృత అధికారి, ICICI హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
**CIN Number: U65922MH1999PLC120106**

# అమాయక పర్యాటకులపై కిరాతకమైన చర్య

- మాజీ ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ సంచలన వ్యాఖ్యలు



**అమరావతి, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్) :** పహల్గామ్ ఉగ్రవాద దాడిని వైయస్ఆర్ సీపీ పీఏసీ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ తీవ్రంగా ఖండించారు. అమాయక పర్యాటకులపై కిరాతకమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ సమైక్యతను దెబ్బతీసే ఉగ్రవాద చర్యలను ఎట్టి పరిస్థితుల్లో కూడా సహించరాదన్నారు. పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు చేపట్టిన ఈ దాడిని దేశ శాంతి భద్రతలను భంగపరిచే చర్య అని మండిపడ్డారు. ఈ దాడికి మతాలు, రాజకీయాలు, లేదా ఏ ఇతర భేదాలను పైకి తీసుకోకుండా, దేశవ్యాప్తంగా అందరు ఐక్యంగా పోరాడాలని హఫీజ్ ఖాన్ పిలుపునిచ్చారు. ఈ దాడిలో మరణించిన బాధిత కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బాధితులకు తగిన న్యాయం జరిగే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. క్షతగాత్రులందరూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ దారుణ దాడికి తగిన శిక్షలు కల్పించేందుకు సంబంధిత అధికారులపై ఒత్తిడి పెంచాలని హఫీజ్ ఖాన్ వ్యాఖ్యానించారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం




**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్):** గోపాల్ పేట్ మండల కేంద్రంలోని హరిజనవాడ కాలనీకి చెందిన యాపచెట్టు సదానందం అనారోగ్యం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న సామాజిక సేవకులు కర్రోళ్ళ స్వప్న భాస్కర్ మానవతా దృక్పథంతో స్పందించి బుధవారం మృతుడి భార్యకు రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆ కుటుంబానికి ఆయన సంతాపం, సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యాపచెట్టు ఓంకార్, రాజశేఖర్, యాపచెట్టు సామేల్, దేవన్న, రాజన్న, స్వామి, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రామదేవతల విగ్రహ ప్రతిష్టాపన



**మహాముత్తారం, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం గండికామారం గ్రామంలోని ఆలయంలో హనుమాన్, వినాయక, శివలింగ విగ్రహాలు ప్రతిష్టాపనతో పాటు భూలక్ష్మి, భువనేశ్వరా మహాలక్ష్మి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహిం చారు. బుధవారం వేదపండితుల సమక్షంలో విగ్రహాల ప్రతిష్టాపనను కన్నులపండువగా నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. కాగా దాతల సహకారంతో ఆలయ నిర్మాణంతో పాటు విగ్రహాల ప్రతిష్ట చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఆలయ నిర్మాణానికి రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు రూ.50,016, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శైలజ దంపతులు రూ.50,016లు విరాళంగా అందించారని వారు తెలిపారు. హనుమాన్ గుడి నిర్మాణానికి విగ్రహ ప్రతిష్ట కి భూలక్ష్మి ప్రతిష్టకు విరాళాలు అందించిన రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శైలజ దంపతులతో పాటు విరాళాలు అందించిన దాతలకు గండి కామారం గ్రామ ప్రజల పక్షాన ఆలయ కమిటి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆసుపత్రిని తనిఖీచేసిన డీఎంహెచ్ఓ సాంబశివరావు



**నర్సంపేట, ఏప్రిల్ 23 (నినాదం):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు ఆయు ష్మాన్ ఆరోగ్యం మంది రాలను బుధవారం మహేశ్వరం నర్సంపేట లలో ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని,మాతా శిశు సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీలు ప్రోత్సహించాలని కోరినారు. అనవసరమైన సిజేరియన్లు జరగకుండా గర్భిణీలకు వారి కుటుంబీకులకు సాధారణ ప్రసవాలపై అవగాహన కల్పించాలని తెలిపినారు. ప్రత్యేకంగా నిర్వహిస్తున్న ఇమ్మైజేషన్ క్యాచ్‌అప్ ప్రోగ్రాములో వ్యాధి నిరోధక టీకాలు అందించాలని కోరినారు. సంక్రమిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధులు నిర్ధారణ పరీక్షలు చేయించి తగు చికిత్సలు అందించాలని సూచించారు. ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండడానికి ప్రయత్నం చేయాలన్నారు. ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినట్లయితే వెంటనే వైద్య సిబ్బంది ద్వారా తగు చికిత్సలు తీసుకోవాలన్నారు. ప్రజలు అవసరం అయితే బయటికి వెళ్లాలని వెళ్లిన సమయంలో తలకు రూమాలుగాని పూర్తిగాని ధరించాలని తెలిపాలన్నారు. వడదెబ్బకు గురి అయిన వ్యక్తి వెంటనే ఇంటిలోని నిమ్మరసం, గంజి, కొబ్బరినీళు ,,మజ్జిగ తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారులు డాక్టర్ అరుణ్ కుమార్, డాక్టర్ శ్రవణ్ కుమార్,ఆరోగ్య పర్యవేక్షకులు రామలింగయ్య, ఎల్డి కంప్యూటర్ నాగరాజు, మరియు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విదేశాల సుందరీమణుల పర్యటనకు ఏర్పాట్లు పూర్తిచేయాలి

- కలెక్టర్ దివాకర టి.ఎస్.
- రామప్పలో ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



**ములుగు ప్రతినిధి, (నినాదం):** వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు మే 14న ములుగు జిల్లా పర్యటనకు వస్తున్న నేపథ్యంలో అందుకు సంబంధించిన అన్నీ ఏర్పాట్లు పూర్తి చేసి కార్యక్రమం విజయవంతంగా సాగే విధంగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. బుధవారం వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలోని రామప్ప ఆలయం, హరిత హోటల్, ఇంటర్ప్రిటేషన్ సెంటర్ లలో జరుగుతున్న ఏర్పాట్లను ఆయన క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజధాని హైదరాబాద్ నగరంలో నిర్వహించే ప్రపంచ సుందరీ పోటీలలో పాల్గొనే వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు హైదరాబాద్ నుండి ములుగు పర్యటనలో భాగంగా రామప్ప దేవాలయంను సందర్శించనున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో రామప్ప పరిసర ప్రాంతాన్ని స్వాగత ఆర్చ్, ఆలయంను లైటింగ్ తో సుందరికరించి, గ్రీనరీ పెంచాలని, స్వాగత ఏర్పాట్లు, కాకతీయ కట్టడాలను ప్రపంచవ్యాప్తంగా తెలియజేయడానికి విదేశీ పర్యటకులకు అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో మొదటిసారిగా ప్రపంచ సుందరి పోటీలు నిర్వహిస్తున్న సందర్భంగా ఆయా దేశాల సుందరీమణులను పర్యాటక ప్రాంతాలకు తీసుకురావడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన వివరించారు. ప్రపంచ దేశాల పర్యాటకులను ఆకట్టుకునే విధంగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రపంచానికి యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం చారిత్రక విశేషాలను తెలియజేసేందుకు లభించిన ఈ అవకాశాన్ని విజయవంతంగా నిర్వహించాలన్నారు. కార్యక్రమం నిర్వహణ ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, పర్యాటక అభివృద్ధి సంస్థ అధికారులు, పురావస్తు శాఖ అధికారులు, జిల్లా అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, మండల అధికారులు, షో బోట్ ఈవెంట్ ప్రతినిధి, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో శ్రీచైతన్య ఒకేషనల్ కళాశాల ప్రభంజనం

- విద్యార్థులను అభినందించిన కళాశాల యాజమాన్యం



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్):** వనపర్తి జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర, జిల్లా స్థాయి ర్యాంకులు సాధించి విజయ దుందుభి మోగించారు. ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరం ఫలితాలు మంగళవారం విడుదలయ్యాయి. ఈ కళాశాల విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు. ఎంపి హెచ్ డబ్ల్యు (ఎఫ్) ద్వితీయ సంవత్సరంలో ఎన్.శిరీష 973/1000 మార్కులతో రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించింది. కే.శిరీష 955/1000, ఎన్. రోజా 950/1000 మార్కులు సాధించి జిల్లాలో మంచి పేరు తెచ్చారు. ఎంపి హెచ్ డబ్ల్యు (ఎఫ్) మొదటి సంవత్సరంలో ఎస్. నవ్య 491/500, కే.తేజస్విని 489/500, కే.హరిణి 486/500, మార్కులతో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారు. ఎమ్మెల్టీ సెకండ్ ఇయర్ లో ఏం.అజయ్ 969/1000 మార్కులు సాధించి కళాశాల టాపర్ గా నిలిచారు. ఎమ్మెల్టీ ఫస్ట్ ఇయర్ లో ఎస్.ప్రదీప్ 476/500, ఎస్. సంతోష్ 470/500 మార్కులు సాధించి కళాశాల టాపర్ గా నిలిచారు. శ్రీ చైతన్య ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతి ఏడాది ఇంటర్ ఫలితాల్లో రాష్ట్ర, జిల్లా స్థాయి ర్యాంకులు సాధిస్తూ అందరి ప్రశంసలు పొందుతున్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించి మంచి ప్రతిభను కనబరిచిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ ప్రభులింగం, డైరెక్టర్ ఎండి.చాంద్ పాషా, బి.రామ్ రెడ్డి, కళాశాల సిబ్బంది అభినందించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఎండి.చాంద్ పాషా మాట్లాడుతూ ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరం ఫలితాల్లో రాష్ట్ర, జిల్లా స్థాయి మార్కులు సాధించడం వారి తల్లిదండ్రులకు, కళాశాలకు గర్వకారణమని అన్నారు. భవిష్యత్తులో తొందరగా స్థిరపడడానికి ఒకేషనల్ విద్యను విద్యార్థినీ, విద్యార్థులు ఎంచుకోవడం సంతోషకరమని వారన్నారు. కళాశాలలో లెక్చరర్లు పట్టుదల, శ్రద్ధతో విద్యను బోధించడం వల్ల విద్యార్థులు ఈ ఫలితాలు సాధించారని, విద్యార్థులు ఇష్టంతో చదివి పరీక్షలు రాయడం వల్ల ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని ఆయన చెప్పారు

## ఇంటర్‌లో ర్యాంకు సాధించిన విద్యార్థినిని..

# సన్మానించిన అఖిలపక్ష ఐక్యవేదిక




**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్):** ఇంటర్మీడియట్ లో 995/1000 మార్కులతో స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించిన చరిత అనే విద్యార్థినిని బుధవారం అఖిలపక్ష ఐక్యవేదిక ఆధ్వర్యంలో సన్మానించారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని జాగృతి కాలేజీలో చదువుతున్న పెబ్బేరు పట్టణానికి చెందిన నాగరాజు కుమార్తె ఎం.చరిత 995/1000 మార్కులు సాధించింది. కార్పొరేట్ కాలేజీలకు దీటుగా జాగృతి కళాశాల విద్యార్థిని 995 మార్కులు సాధించి స్టేట్ ర్యాంకు తెచ్చుకుంది. ఈ సందర్భంగా అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్ మాట్లాడుతూ వనపర్తి జాగృతి కళాశాలలో చదివిన చరిత అనే అమ్మాయి రాష్ట్రస్థాయి మార్కులు సాధించడం వనపర్తికే గర్వకారణమని చెప్పారు. వనపర్తి జిల్లా కేంద్రంలో ఉన్న కళాశాలల్లో చదివిన విద్యార్థులు మంచిర్యాంకులు సాధించారని వారిని కూడా సన్మానం చేయడం జరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో విద్యార్థులు మరిన్ని ర్యాంకులు సాధించి వనపర్తి కాదు.. విద్యాపర్తి అని నిరూపించాలని సతీష్ యాదవ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జాగృతి కళాశాల ప్రిన్సిపాల్ అంబటి వినోద్ కుమార్, కళాశాల యాజమాన్య సభ్యులు శ్యామ్, భాస్కర్, సత్యనారాయణ, ఆయా పార్టీల నాయకులు వెంకటేశ్వర్లు, కొత్త గొల్ల శంకర్, గౌనికాడి యాదయ్య, బొడ్డుపల్లి సతీష్, శివకుమార్, పుట్టపాక బాలు, పాషా తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ దావఖానలో ప్రసవాలు జరిగే విధంగా చూడాలి


- మరిపెడ ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ రవి



**దోర్నకల్/మరిపెడ ఏప్రిల్ 23(నినాదం న్యూస్):** మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది తో సమీక్షా నిర్వహించామని డాక్టర్ గుగులోతు రవి తెలిపారు.వారు మాట్లాడుతూ ప్రతి గర్భిణీ స్త్రీ ప్రభుత్వ దవాఖానలో మొదటి మూడు నెలలో పేర్లను నమోదు అయ్యే చేసుకునే విధంగా,ప్రభుత్వ దవాఖానలోనే ప్రసవాలు జరిగేటట్టు,ప్రతి బుధవారం మరియు శనివారాలలో జరిగే పిల్లలకు ఇచ్చే వాక్సిన్ క్రమం తప్ప కుండా ఇచ్చి విధంగా చూసుకుని ఆన్లైన్ లో నమోదు చేయాలన్నారు. అదే విధంగా టీబి జబ్బు ఉన్నవారిని గుర్తించి క్రమం తప్పకుండా మందులు వాడేలా చూడాలన్నారు.ఆసంక్రిమిక వ్యాధులైన బిపి,షుగర్ ఉన్నవారికి మందులు అందజేయాలన్నారు. తెలంగాణ డైగ్నోస్టిక్ కి క్రమం తప్పకుండా రక్త నమూనాలు పంపాలన్నారు.ప్రతి మంగళవారం, శుక్రవారం నాడు డ్రై డే పాటించాలన్నారు.ఆరోగ్య కేంద్రాలలో మందులు మరియు ఓఆర్ఎస్ ద్రావణాలు అందుబాటులో ఉండాలని,వడదేబ్బ తగలకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని కోరడమైనది.ఈ కార్యక్రమం మంగమ్మ,సూపెర్వైసోర్ కృష్ణ, సుదర్శన్,మాధవి,లక్ష్మి,పల్లె దవాఖాన సిబ్బంది అఖిల,ఉపేంద్ర, సిరి,ఝాన్సీ,సతీష్,సాయిశ్రీ, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## తాగి డ్రైవింగ్ చేస్తే... ఇక జైలే..

- ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ హెచ్చరిక



**కోదాడ,ఏప్రిల్23 (నినాదం న్యూస్):** మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తులకు జరిమానాతో పాటు ఒకరోజు జైలు శిక్ష విధించినట్లు బుధవారం కోదాడ పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ తెలిపారు. జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు మంగళవారం రాత్రి కోదాడ పట్టణంలోని రంగా థియేటర్ సెంటర్ వద్ద వాహనాల తనిఖీలు చేపట్టారు..ఇందులో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తూ ఇద్దరు పట్టుబడినట్లు ఎస్సై మల్లేష్ తెలిపారు. పట్టుబడిన వారిని బుధవారం కోర్టులో హాజరు పరచగా ఒకరికి ఒక్క రోజు జైలు శిక్ష రూ.2000 జరిమానా, అదేవిధంగా మద్యం సేవించిన ఒక్కరికి రూ.2000/- జరిమానా విధిస్తూ జడ్జి తీర్పు వెలువరించినట్లుగా తెలిపారు.

# లిటిగేషన్ సమస్యలను భూ భారతి పరిష్కరిస్తుంది

- సరిహద్దులు పారదర్శకంగా జరిగేలా బుధార్
- అవగాహన సదస్సులో కలెక్టర్ గౌతమ్





**మేడ్చల్ మల్కాజిగిరి,ఏప్రిల్23,(నినాదం న్యూస్):** ఎంతోమంది మేధావులు నిపుణులు అనుభవజ్ఞులు లీగల్ ఎక్స్పర్ట్స్ ఎన్నో విధాలుగా ఆలోచించి ప్రజలకు రైతులకు మేలు జరగాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఈ భూ భారతి చట్టాన్ని రూపకల్పన చేయడం జరిగిందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. బుధవారం మేడిపల్లి మండలం లోని పిర్జాదిగూడ గ్రామంలోని మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలోని మీటింగ్ హాల్లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ గౌతమ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతుల సందేహాలను నివృత్తి పరుస్తూ తెలిసి తెలియక జరిగిన తప్పులను సవరించే ఆప్షన్ ఈ భూభారతిలో ఉందని ఆర్ డి ఓ కు అధికారాలు ఈ చట్టంలో కల్పించడం జరిగిందన్నారు. రైతులెవరు ఆందోళన చెందవద్దని వారి సమస్యలను ఈ భూభారతిలో పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. భూ లిటిగేషన్ సమస్యలను కూడా భూభారతిలో పరిష్కరించే అవకాశం ఉందన్నారు. భూ సరిహద్దులు పారదర్శకంగా జరిగేలా బుధార్ కూడా ఈ భూభారతిలో ప్రభుత్వం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఒకే సమయంలో రిజిస్ట్రేషన్ మ్యూట్రేషన్ చేసే విధంగా ఆప్షన్ ఉందన్నారు. విరాసత్ మెడిటేషన్ చేయాలంటే తప్పకుండా సంబంధికులకు నోటీసులు జారీ చేసి పరిశీలించిన అనంతరం చేస్తామన్నారు. ప్రతి సమస్యకు రైతులు అప్పీల్ చేసుకునే అవకాశం ఈ భూభారతి చట్టం లో ఉందని కలెక్టర్ తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ భూభారతి చట్టం ద్వారా రెవెన్యూ అధికారుల పై బాధ్యత మరింత పెరిగిందన్నారు. ప్రభుత్వం అనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన ఆర్ఓఆర్ చట్టాన్ని తెచ్చిందని, ధరణి స్థానంలో కొత్తగా భూ భారతి వ్యవస్థను అమలు చేస్తున్నట్లు తెలిపారు. భూ భారతి 2025 చట్టంలో 23 సెక్షన్లు 18 నిబంధనలున్నాయని తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ రైతులకు న్యాయబద్ధమైన మార్గం కల్పిస్తోందని తెలిపారు. ఇంటి స్థలాలు, ఆబాది, వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డులతో వ్యవస్థను సమగ్రంగా అభివృద్ధి చేయడంతో పాటు, భవిష్యత్తులో పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని అదనపు కలెక్టరు తెలిపారు.

## ఇంటర్మీడియట్ విద్యార్థులను అభినందించిన సొంటిరెడ్డి పున్నారెడ్డి



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్):** మంగళవారం ప్రభుత్వం వెలువరించిన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష ఫలితాలలో గాజులరామారం విద్యార్థులు తమ సత్తా చాటారు.వారిలో కె.అవినాష్ 468/470 మార్కులు సాధించగా సిహెచ్ మధుమిత 466/470 మార్కులు, ఎల్. నీతు 492/ 500 మార్కులు సాధించి విజయ దుందుభి మోగించారు. రాష్ట్ర టి పి సి సి ప్రధాన కార్యదర్శి, శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, ఛైర్మన్ సొంటి రెడ్డి పున్నారెడ్డి విద్యార్థులను అభినందించారు. అనేకమంది విద్యార్థులకు ఆదర్శం గా నిలవాలని సూచించారు. ఈ సందర్భం గా తల్లి తండ్రుల శ్రమ ను పొగడి విద్యార్థులను ఘనం గా సత్కరించారు.

## దేవాలయాల అభివృద్ధికి పాటుపడతా..

- ఎమ్మెల్యే కె.పీ.వివేకానంద



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 128 చింతల్ డివిజన్ రోడమేస్త్రీ నగర్ లో కొలువై ఉన్న మధుర మీనాక్షి దేవస్థానం పునరుద్ధరణ, కుంభాభిషేకం, కలశ ప్రతిష్ఠ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కె.పీ.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధికి నిరంతరం పాటు పడతానని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలపై అమ్మవారి చల్లని చూపు ఉండాలని, ప్రజలు సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండేలా దీవించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మన్నే రాజు, పరుష శ్రీనివాస్ యాదవ్, నాగరాజ్ యాదవ్, కె.పి.వెంకటేష్ గౌడ్, శేఖర్ రావు, ఆకుల ప్రభాకర్, గడ్డం రాజు, కృష్ణ, అంజి, మాసస్వామి, లింగం, డీజీఆర్, కృష్ణ, తంగవేలు, చంద్ర, శ్రీకాంత్ మరియు స్థానికులు, భక్తులు పాల్గొన్నారు.

## జమ్ము కాశ్మీర్లో ఉగ్రవాదుల దాడి అమానుషం

- ఐ.ఎఫ్.టి.యు. జాతీయ కన్వీనర్ షేక్ షావలి



**జవహర్‌నగర్, ఏప్రిల్ 23 ( నినాదం న్యూస్):** జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలోని పహల్గాం, బైసారన్ లో మంగళవారం రోజు పర్యాటకులపై లష్కర్ ఏ తోయిబా అనుబంధ సంస్థ రెసిస్టేన్స్ ఫ్రంట్ అనే ఉగ్రవాద సంస్థ జరిపిన కాల్పులను భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఇఫ్టూ) తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని జాతీయ కన్వీనర్ షేక్ షావలి తెలిపారు. 28 మందిని పొట్టన పెట్టుకొని, 20 మంది తీవ్ర గాయలకు కారణమైన మతోన్మాద ఉగ్రవాదుల చర్యలు ఏ రూపంలో ఉన్న తీవ్రంగా ఖండించాలని ఈ సంఘటనను ప్రజలు, ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా ఖండించాలని విజ్ఞప్తి చేశారు. మతం ముసుగులో ఇలాంటి అమానుష, దుర్మార్గమైన రెచ్చగొట్టే చర్యలతో ఉన్మాద, పైశాచిక దాడులకు పాల్పడుతున్న ఉగ్ర మూకలకు వ్యతిరేకంగా యావత్ ప్రజానీకం సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా షేక్షావలి మాట్లాడుతూ ఉగ్ర దాడిలో మరణించిన కుటుంబాలకు తీవ్ర సంతాపాన్ని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు, ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాలను అన్నిరకాలుగా ఆదుకోవాలని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పర్యాటకులకు సరైన భద్రతా సౌకర్యాలను కల్పించడంలో విఫలమైన కేంద్ర మంత్రి అమిత్ షా నైతిక బాధ్యత వహించి, రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటనను ప్రజాస్వామ్యవాదులు మేధావులు తీవ్రంగా ఖండించాలని పిలుపునిచ్చారు. ఇటువంటి సంఘటనలు మళ్లీ జరగకుండా కేంద్ర ప్రభుత్వం తక్షణం చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మరకత శ్రీ లక్ష్మీ గణపతికి విశేషపూజలు



**అల్వాల్, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్):** అల్వాల్ పట్టణంలోని కానాజిగూడ డైరీ ఫామ్ రోడ్డులో వెలిసిన ప్రపంచ ప్రసిద్ధ మరకత శ్రీ లక్ష్మీ గణపతి స్వామివారికి బుధవారం సందర్భంగా ప్రత్యేక హోమంలో అర్చనలు నిర్వహించిన ఆలయ వ్యవస్థాపకులు కార్యనిర్వాకులు డాక్టర్ మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి. పతనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవలనే నవమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ఎలాంటి విఘ్నాలు క ల గకుండా నిర్వహించామని అందరూ సహకరించారని అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ ఆలయ అభివృద్ధికి పాటుపడాలని భక్తులను కోరారు.

## బీఆర్ఎస్ రజతోత్సవ సభకు భారీగా తరలించాలి

- కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి




**అల్వాల్, ఏప్రిల్ 23( నినాదం న్యూస్):** 27న వరంగల్ ఎల్కతుర్తి క్రాస్ రోడ్ లో నిర్వహించే బిఆర్ఎస్ రజితోత్సవ బహిరంగ సభకు బి ఆర్ ఎస్ శ్రేణు లు భారీగా తరలించాలని కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి అన్నారు.రజితోత్సవ వేడుకల 27న జెండావిష్కరణ కొరకు దిమ్మెలను గులాబీ రంగులతో తీర్చిదిద్దారు. అల్వాల్ సర్కిల్ పరిధిలోని దిమ్మలను గులాబీ రంగులతో ముస్తాబు చేసిన కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బిఆర్ఎస్ రజతోత్సవ వేడుకలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని జయప్రదం చేయాలని చలో వరంగల్ అంటూ కార్యకర్తలు ఉత్సాహంగా ముందుకు సాగాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యాదగిరి గౌడ్, రాపర్తి చంద్రశేఖర్, అరవింద్, శ్రీనివాస్, మహేష్ ,సాజిద్, సతీష్, మహిళలు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**నాచారం, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్) :** నాచారం డివిజన్ రవీంద్ర నగర్ లోని సాయిబాబా దేవాలయంలో నూతనంగా అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట చేయడం జరిగింది. అలాగే నవగ్రహాల ప్రతిష్ట కూడా చేయడం జరిగింది. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, మల్లేష్ యాదవ్, నరసింహ, దామోదర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, హరికిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి సహకరించండి

- బీహెచ్ఈఎల్ యాజమాన్యానికి విన్నవించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**జిన్నారం/ పటాన్ చెరు ఏప్రిల్ 23 (నినాదం న్యూస్):** రామచంద్రపురం డివిజన్ పరిధిలో బిహెచ్ఇఎల్ భూములకు సంబంధించి నెలకొన్న వివాదాలపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కోరుతూ బిహెచ్ఇఎల్ ఈడి భరణి రాజాకు పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. బుధవారం బీహెచ్ఈఎల్ పరిశ్రమలోని అడ్మిన్ కార్యాలయంలో రామచంద్రాపురం డివిజన్ సంబంధించిన ప్రజాప్రతినిధులు, పుర ప్రముఖులతో కలిసి యాజమాన్యంతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశమయ్యారు. ప్రధానంగా.. ఈఎస్ఐ చర్చి సమీపంలో గల బీరప్ప గుడిని బిహెచ్ఇయల్ పరిశ్రమ భూమిలో ఉందంటూ సంబంధిత అధికారులు తొలగించడం జరిగిందని తెలిపారు. దీంతో పాటు బాంబే కాలనీ సమీపంలో ప్రహరీకి అనుకొని గత దశాబ్దాల కాలంగా స్థానిక పాడి రైతులు పశువుల కొటాలు వేసుకుని జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. వీటిని సైతం తొలగించాలని ఇటీవల బెల్ అధికారులు నోటీసులు అందించారని యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లారు. రాయసముద్రం చెరువు సమీపంలో గల మసీదు నిర్మాణం సైతం బెల్ పరిధిలో ఉందంటూ అధికారులు ఇటీవల తాకీదులు జారీ చేశారని పేర్కొన్నారు. పై మూడు అంశాల్లో యాజమాన్యం వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా బీరప్ప గుడి అంశంలో కూల్చివేసిన స్థానంలో తిరిగి దేవాలయం నిర్మించడంతోపాటు విగ్రహాలు ఏర్పాటు చేయాలని కోరారు. పాడి రైతుల అంశంలో మానవీయ కోణంలో స్పందించాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన బెల్ ఈడి భరణి రాజా.. త్వరలోనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, కురుమ సంఘం అధ్యక్షులు నరసింహ, పుర ప్రముఖులు ఊరెళ్ళ రాజు, ఐలేష్, కరిక సత్యనారాయణ, అంజన్న, యాదగిరి, గోవింద్, మల్లేష్, కుమార్, నరసింహ, లక్ష్మణ్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే కర్తవ్యం

- ఎమ్మెల్యే కె.పి.వివేకానంద



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే బి.ఆర్.ఎస్.పార్టీ విప్ కే.పి.వివేకానంద పెట్ బషీరాబాద్ లోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజలను నేరుగా కలిసి వారి నుంచి సమస్యలు స్వీకరించారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలు, విజ్ఞప్తులను ఎమ్మెల్యే కు వినిపించారు. ఎమ్మెల్యే వారి సమస్యలపై సమీక్షించి వాటి పరిష్కారానికి తగిన సూచనలు, ఆదేశాలు అధికారులకు ఇచ్చారు.అలాగే పలువురు స్థానికులు వివిధ శుభ కార్యక్రమాలకు ఆహ్వానాలు అందజేశారు.

# భూభారతితో భూ సమస్యలకు పరిష్కారం




- కలెక్టర్ నారాయణరెడ్డి

**రంగారెడ్డి, ఏప్రిల్ 23 (నినాదం) :** భూభారతి చట్టంతో భూ సమస్యలు పరిష్కారం జరుగుతుందని, భూ భారతి చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతీ మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని కలెక్టర్ నారాయణ రెడ్డి తెలిపారు. బుధవారం రంగారెడ్డి జిల్లా హయాత్ నగర్ ఎంపీడీఓ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన భూభారతి చట్టం అవగాహన సదస్సులో కలెక్టర్ నారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూ భారతి చట్టం-2025 ను ఈ నెల 14న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి నాడు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. చట్టం పై ప్రజలకు, రైతులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ధరణి స్థానంలో కొత్తగా భూభారతి (భూమి హక్కుల చట్టం) తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఇందులో అన్ని రకాల అప్లికేషన్స్ ఉన్నాయని, హక్కుల రికార్డులలో తప్పుల సవరణ చేసుకోవచ్చని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం జరుగుతుందని సూచించారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ, పాసు పుస్తకాలలో భూమి పటం, భూముల సమస్యలు పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉంటుందని తెలిపారు. తహసీల్దార్ చేసిన మ్యుటేషన్లపై లేదా జారీచేసిన పాసుపుస్తకాలపై అభ్యంతరాలు ఉంటే ఆర్డీఓ కు అప్పీలు చేసుకోవచ్చని, ఆర్డీఓ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే జిల్లా కలెక్టర్ కు అప్పీలు చేసుకోవచ్చని, కలెక్టర్ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. భూదార్ కార్డుల జారీ, రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ చట్టంలో ఏమైనా అభ్యంతరాలు, అనుమానాలు ఉంటే నివృత్తి చేసుకోవచ్చని అన్నారు. సాదా బైనామాలు, వారసత్వంగా వచ్చిన భూములపై 30 రోజుల్లోగా విచారణ చేయడం జరుగుతుందని, ఒకవేళ అట్టి గడువులోగా విచారణ చేయని పక్షంలో రిజిస్ట్రేషన్ అయినట్లుగా భావించవచ్చని తెలిపారు. ప్రజలు ఈ చట్టం పై అవగాహన ఏర్పర్చుకోవాలని, వారికి ఉన్న భూ సంబంధిత సమస్యల పరిష్కారం కోసం మే మొదటి వారం నుండి గ్రామాలలో సదస్సులు నిర్వహించేందుకు వచ్చే అధికారులకు అర్జీలు సమర్పించవచ్చని సూచించారు. అంతకుముందు సరూర్ నగర్ మున్సిపల్ వార్డులో నిర్వహించిన భూభారతి చట్టం-2025 అవగాహన సదస్సులో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ పాల్గొని రైతులకు భూభారతి చట్టంలోని కీలక అంశాల గురించి పవర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ధరణి సమయంలో రైతులు భూ సమస్యలకు చాలా ఇబ్బందులు పడేవారని అట్టి సమస్యలను రెవెన్యూ అధికారుల దృష్టికి తెస్తే వారు ఏం చేయలేని పరిస్థితిలో ఉండేవారని గుర్తు చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్ఓఆర్ చట్టం భూభారతి చట్టం-2025 ద్వారా రైతులకు సులభతరమైన న్యాయమైన సేవలు అందిస్తామన్నారు. రెవెన్యూ సదస్సుకు హాజరైన రైతులు అడిగిన ప్రశ్నలకు అదనపు కలెక్టర్, కలెక్టర్ సమాధానాలు ఇవ్వడం జరిగినది. ఈ సదస్సులలో కందుకూర్ ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, సరూర్ నగర్ మున్సిపల్ కమిషనర్, ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంత్ రెడ్డి, స్థానిక అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..

- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**నాచారం, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్) :** తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే 3 కోట్ల రూపాయల నిధులతో శ్రీనివాస్ నగర్, భవాని నగర్ మరియు మార్కండేయ నగర్, కమల నగర్ లో రోడ్డు బాక్స్ డ్రైన్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, కుమార స్వామి, లక్ష్మి నారాయణ పటేల్, మనేమ్మ , యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభకు రావాలని ఆహ్వానపత్రం అందజేత



**నాచారం, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్):** ఏ ఎస్ రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జమ్మిగడ్డ లో ఇంటింటికి తిరుగుతూ బొట్టు పెడుతూ బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ ఆహ్వాన పత్రంను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి అందజేశారు. ఏప్రిల్ 27 న వరంగల్‌లో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ విజయవంతం కావాలని ఇంటిటికి తిరుగుతూ బొట్టు పెడుతూ బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు తప్పకుండ రావాలని ఇంటింటికి ఆహ్వాన పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వచ్చి సభను విజయవంతం చేయాలని, తెలంగాణ ప్రజల కోసం పాటుపడేది బిఆర్ఎస్ పార్టీ అని, కేసీఆర్ వస్తేనే మళ్ళీ తెలంగాణ బాగుపడ్తుంది అని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం వస్తేనే ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని, కేసీఆర్ పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయని, మళ్ళి తెలంగాణలో కేసీఆర్ పాలనే రావాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిత్యవసర సరుకులు పంపిణీ



**జవహర్‌నగర్, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్):** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సుక్కమ్మ బస్తీలో కేఎల్ఆర్ జన్మదిన వేడుకలు జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు టీ. కాలేశా ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలేశా మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రియతమ నాయకులు మేడ్చల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు ప్రస్తుత మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సామాజిక స్పృహ కలిగిన మహోన్నత వ్యక్తి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి 69వ జన్మదిన వేడుకలు పేదల మధ్య జరుపుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. అనంతరం కాలేషా అతని సతీమణి షర్మిల ఆధ్వర్యంలో సామాన్య పేద మధ్యతరగతి ప్రజలకు నిత్యవసర సరుకులతోపాటు ఉచితంగా బట్టలను పంపిణీ చేశారు. కేఎల్ఆర్ 69వ జన్మదినం సందర్భంగా అన్నదానాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో బస్తీ వాసులు, పేద మహిళలు, వృద్ధులు, కుటుంబ సభ్యులలో షేక్ ముర్తాజా, హైదర్ షేక్, అజ్మతుల్ హైదర్, నూర్ లైన్, ఫాతిమా, సాధన బేగం, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్ఖానా బస్తీల్లో పర్యటించిన ఎమ్మెల్యే

- అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు చేయాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే శ్రీగణేష్



**మేడ్చల్ మల్కాజిగిరి, ఏప్రిల్23,(నినాదం న్యూస్):** కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ కంటోన్మెంట్ హెల్త్ అండ్ శానిటైజేషన్ సూపరింటెండెంట్ మహేందర్ తో పాటు వివిధ శాఖలకు చెందిన అధికారులతో కలిసి కారా?నా బస్తీలలో పర్యటించారు. కంటోన్మెంట్ అభివృద్దే లక్ష్యంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ చేపడుతున్న బస్తీపర్యటనలో భాగంగా గత శనివారం 19 వ తేదీన వార్డు 3, కారా?నా లో నిర్వహించిన బస్తీ పర్యటనలో స్థానికులతో మాట్లాడి అండర్ గ్రౌండ్ డ్రేనేజీ, సిసి రోడ్లు, నాలా, తాగునీటి సరఫరా, విద్యుత్ సమస్యలను గుర్తించారు. ఈ సమస్యలను పరిష్కరించడానికి సంబంధిత అధికారులతో కలిసి మరో మారు బస్తీలలో పర్యటిస్తానని స్థానికులకు ఎమ్మెల్యే హామి ఇచ్చారు. ఇచ్చిన హామిని నిలబెట్టుకుంటూ బుధవారం వివిధ శాఖలకు చెందిన అధికారులతో కలిసి ఎమ్మెల్యే శ్రీగణేష్ కారా?నా బస్తీలలో పర్యటించటం జరిగింది. అండర్ గ్రౌండ్ డ్రేనేజీ, సిసి రోడ్ల నిర్మాణం, ఓపెన్ నాలా సమస్యలు, నీటి సరఫరా, విద్యుత్ స్తంభాల సమస్యలపై వెంటనే అధికారులతో చర్చించి వాటి పరిష్కారానికి కావలసిన నిధుల అంచనాలను తయారు చేయాలని, సమస్యల పరిష్కారానికి వేగంగా పనిచేయాలని ఆదేశించారు. ఇచ్చిన మాట మీద నిలబడి తమ సమస్యలను పరిష్కరించడానికి అధికారులతో కలిసి ఎమ్మెల్యే తమ ప్రాంతంలో పర్యటించడం పట్ల కారా?నా వాసులు హర్షం వక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు కంటోన్మెంట్ హెల్త్ అండ్ శానిటైజేషన్ సూపరింటెండెంట్ మహేందర్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఉత్తమ విద్యార్థులకు సన్మానం




**చేవెళ్ల, ఏప్రిల్ 23( నినాదం న్యూస్):** చేవెళ్ల ఆదర్శ పాఠశాల జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ లో ఉత్తమ చాటిన శృతిలయ MPC 468/470, భార్గవి MEC 492/500, వర్షిత CEC 490/500, గాయత్రి MPC 465/500 విద్యార్థులను చేవెళ్ల పిఏసిఎస్ చైర్మన్ దేవర సమత వెంకట్ రెడ్డి,మాజీ సర్పంచ్ బండారి శైలజాఆగిరెడ్డిలు శాలువతో సన్మానించి పై చదువుల కోసం తమవంతుగా ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణ రెడ్డి గారు విద్యార్థులను అభినందించి మునుముందు పై చదువులు చదవాలని శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ మద్యల శ్రీనివాస్, పి ఎస్ ఎస్ డైరెక్టర్లు పైండ్ల మధుసూదన్ రెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ చిన్నప్ప రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# భూ భారతితో పొరపాట్ల సవరణకు అవకాశం

### అవగాహన సదస్సులో కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, ఏప్రిల్23(నినాదం న్యూస్):** రైతుల భూములకు సంబంధించి పాస్ పుస్తకాల్లో పొరపాట్ల సవరణకు భూభారతి చట్టంలో అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన తెలంగాణ భూభారతి చట్టం (భూమి హక్కుల రికార్డు చట్టం)-2025 పై బుధవారం చొప్పదండిలోని జీఆర్ఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు వారి భూముల పై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు పరిష్కారం భూభారతి చట్టం ద్వారా లభించనుందని అన్నారు. రాష్ట్రంలోని 4 మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ చట్టం అమలు చేస్తున్నారని, తదుపరి భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. ఆధారాలతో దరఖాస్తు చేస్తే పాస్ పుస్తకాల్లోని తప్పులను సవరిస్తామని తెలిపారు. ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరం ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి వచ్చేదని అన్నారు. భూ సమస్యలు పరిష్కరిస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వుల పై ఏవైనా అభ్యంతరాలు ఉంటే భూ భారతి చట్టాలు ప్రకారం అప్పీలు చేసుకునే అవకాశం కూడా ఉందని అన్నారు.

గతంలో తహసిల్దారు పరిష్కరించే చిన్న, చిన్న సమస్యలు కూడా కలెక్టర్ దగ్గరికి వచ్చేవని, వేల సంఖ్యలో దరఖాస్తులు రావడం వల్ల పరిష్కరించడంలో జాప్యం జరిగేదని తెలిపారు. భూభారతి ద్వారా కింది స్థాయికి అధికారులకు కూడా బాధ్యతలు అప్పగించారని దీనివల్ల భూమికి సంబంధించిన చిన్న సమస్యలు మండల స్థాయిలోని సత్వరం పరిష్కారాం అవుతున్నాయి,ధరణిలో సవరణకు, సమస్యల పరిష్కారానికి, కింది స్థాయి అధికారులకు ఎటువంటి అధికారాలూ లేనందున వేల సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్ ఉండేవని, ఆరు నెలల క్రితం అధికారాలు విభజించడం ద్వారా సమస్యలు త్వరగా పరిష్కారం అవుతున్నాయని అన్నారు. కరీంనగర్ రెవెన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్ మాట్లాడుతూ భూభారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే భూభారతిలో మూడంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నవీన్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, వ్యవసాయ అదనపు సహాయ సంచాలకులు ప్రియదర్శిని, మండల ప్రత్యేక అధికారి తిరుపతిరావు, ఇప్ప శ్రీనివాస్ రెడ్డి పద్మాకర్ రెడ్డి, రెవిన్యూ, వ్యవసాయ, పంచాయతీ అధికారులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## నేడు భూ భారతి పై అవగాహన సదస్సు

**మల్యాల, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూ భారతి చట్టం గురించి అవగాహన సదస్సు గురువారం మండలంలోని ముత్యంపేట రెడ్డి ఫంక్షన్ హాలులో నిర్వహిస్తున్నట్లు మల్యాల తాసిల్దార్ మునీందర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక చొప్ప దండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ హాజరవుతారని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజలను తాసిల్దార్ కోరారు.

## కాలేజీ టాపర్‌గా నిలిచిన మేడిపల్లి సంజన



**జమ్మికుంట, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్) :** కాల్వ శ్రీరాంపూర్ మండలం లోని మల్యాల కస్తూరిబాయి గురుకుల కళాశాలలో చదువుతూ ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షా ఫలితాలలో కాలేజీ టాపర్ గా నిలిచిన మేడిపల్లి సంజన. మేడిపల్లి కోమల విజేందర్ దంపతుల కూతురు చిన్నప్పటినుండి చదువులో ఉత్తమ ఫలితాలు సాధిస్తూ ముందుకు వెళుతుంది. మొదటి నుంచి ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్న సంజన మంగళవారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాలలో 899 మార్కులు సాధించి కాలేజీ టాపరుగా నిలిచింది. జమ్మికుంట మండలం కోరపల్లి ప్రభుత్వ పాఠశాలలో 8 9 10 తరగతిలో చదివిన సంజన ఇంటర్మీడియట్ కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని కస్తూరిబాయి కళాశాలలో సీటు సాధించి కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి 899 మార్కులు సాధించి కన్న తల్లిదండ్రులకు విద్యాబుద్ధులు నేర్పించిన గురువులకు మంచి పేరు తీసుకుని వచ్చింది. సంజన ను కుటుంబ సభ్యులతో పాటు బంధువులు కళాశాల అధ్యాపక బృందం అభినందించారు.

## శివాలయంలో అన్నదానం



**జమ్మికుంట, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్):** జమ్మికుంట పట్టణ భారతీయ జనత పార్టీ నాయకుడు, హిందూ ధర్మ పరిరక్షకుడు సమాజ సేవలో ముందు ఉంటూ నిరంతరం ప్రజల పక్షం ఉండే నాయకుడు పొనగంటి రవికుమార్, (పీజేఆర్) పెళ్లి రోజు సందర్భంగా బుధవారం జమ్మికుంట పట్టణంలోని శివాలయంలో కరీంనగర్ వెలిశాలలో వృద్ధుల అనాధ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మీ సేవలో నేను ఎప్పటికీ ఉండాలని ఆశీర్వదించాలని అదేవిధంగా ఎప్పటికీ సమాజ సేవలో ఉండాలని కోరుకున్నటువంటి మహనీయుడు పొనగంటి రవి కుమార్ అని పలువురు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల రాజేందర్, ఉడుగుల మహేందర్, ఆకుల పోశయ్య, బొజ్జ శరత్ కుమార్, సిరియాల విజయ్, సిరిపురం రమేష్, పొనగంటి రాజు తదితరులు పాల్గొన్నారు.

## పుస్తకాన్ని నమ్మిన వారికి ఉజ్వల భవిష్యత్తు

### శాతవాహన యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రవి కుమార్



**కరీంనగర్, ఏప్రిల్ 23(నినాదం న్యూస్):** పుస్తకాన్ని నమ్ముతూ స్మార్ట్ ప్రణాళికలతో ఇష్టంగా కష్టపడి చదివిన యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని శాతవాహన యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య రవి కుమార్ అన్నారు. ఈ రోజు లీడ్ ఇండియా నేషనల్ క్లబ్ సౌజన్యంతో కరీంనగర్ జిల్లా పరిషత్ గ్రంధాలయ సంస్థ ఆవరణలో నిర్వహించిన ప్రపంచ పుస్తకం, కాపీరైట్ దినోత్సవ సమావేశంలో ముఖ్య అతిథులుగా హాజరైన మాట్లాడుతూ డిజిటల్ యుగపు యువత ఏకాగ్రత భంగం చేయుటలో స్మార్ట్ ఫోన్స్ ప్రధాన అవాంతరాలుగా నిలుస్తున్నాయని, అంతర్జాలంలో పరిమిత కాలం గడుపుతూ, పుస్తక పఠనానికి అధిక సమయం కేటాయించాలని సూచించారు. ఎంత సేపు చదివామని ముఖ్యమే అయినప్పటికీ ఎంత జ్ఞానం సమపార్జించామనేదే ప్రధానమని గుర్తు చేశారు. మనం ఎంచుకున్న లక్ష్యాలను చేరే వరకు విశ్రమించవద్దని, పోరాటంలో గెలుపు తీరాలను ముద్దాడే వరకు మన ప్రయత్నంలో కసి ఉండాలని అన్నారు. సభాధ్యక్షత వహించిన లీడ్ ఇండియా నేషనల్ క్లబ్ అధ్యక్షులు లయన్ కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, నమ్మిన దైవం, కన్న తల్లితండ్రులు, బోధించిన గురువులు, పుస్తకాల ముందు తల వంచిన వారు జీవితంలో ఉన్నత స్థాయికి తప్పక ఎదుగుతారని పేర్కొన్నారు. పుస్తకాలు మన జీవితకాల నేస్తాలని, నిత్య విద్యార్థి వలె జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. లీడ్ ఇండియా కోశాధికారి అనుముల దయాకర్ మాట్లాడుతూ, జ్ఞాన సమపార్జనకు పుస్తక పఠనమే ప్రధాన మాధ్యమం అని, పుస్తకాన్ని నమ్మిన వారికి తుదకు మంచే జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లీడ్ ఇండియా బాధ్యులు మిట్టపల్లి మహేందర్, లైబ్రేరియన్ సరిత, పోటీ పరీక్షలకు తయారు అవుతున్న యువతీ, యువకులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

### విజేత పిల్లల హాస్పిటల్ ప్రారంభోత్సవంలో ప్రణవ్



**జమ్మికుంట, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్) :** హుజురాబాద్ పట్టణంలో బుధవారం విజేత పిల్లల హాస్పిటల్ ను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్. హుజురాబాద్ పట్టణంలో జమ్మికుంట రోడ్డులో కన్యకా పరమేశ్వరి ఆలయం ఎదురుగా ఏర్పాటుచేసిన విజేత పిల్లల హాస్పిటల్‌ను బుధవారం ప్రణవ్ సందర్శించగా హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ ఎలుక దేవేందర్ రెడ్డి ఎడవెల్లి విజేందర్ రెడ్డి ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ, కార్పొరేట్ స్థాయిలో విజేత పిల్లల హాస్పిటల్ హుజరాబాద్ లో ఏర్పాటు చేయడం శుభసూచకమని వైద్యం కోసం వచ్చే వారిని ప్రేమతో పలకరిస్తూ నాణ్యమైన మెరుగైన వైద్యాన్ని అందించి అందరి ప్రశంసలు పొందాలని ఆయన హాస్పిటల్ యాజమాన్యానికి సూచించారు. హుజురాబాద్ పట్టణంలో పిల్లల కొరకు ప్రత్యేక వైద్యశాల ఏర్పాటు చేయడం అభినందనీయమని 24 గంటల పాటు వైద్య సేవలు అందించడం అభినందనీయమని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ మాట్లాడుతూ, పసిపిల్లల జీవితాల్లో వెలుగులు నింపాలని హుజురా బాద్ పట్టణంలో అన్ని హంగులతో విజేత పిల్లల హాస్పిటల్ ను ఏర్పాటు చేయడం జరిగిందని మెరుగైన వైద్య సేవలు అందించడంలో మేము ముందు వరుసలో ఉంటామని వారు పేర్కొన్నారు. 24 గంటల డాక్టర్ వైద్య సేవలతో పాటు అంబులెన్స్ సర్వీస్ అందుబాటులో ఉంటుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు సాయిని రవి జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్‌లో అద్భుతమైన ఫలితాలు సాధించిన తేజస్ కాలేజీ విద్యార్థులు

### తేజస్ డిఫెన్స్ అకాడమి చైర్మన్ సిహెచ్ సతీష్ రావు




**కరీంనగర్, ఏప్రిల్ 23(నినాదం న్యూస్):** మంగళవారం రోజున ప్రకటించిన ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరం ఫలితాలలో తేజస్ జూనియర్ కాలేజీ విద్యార్థులు అదుభతమైన ఫలితాలు సాధించరాని కంపస్ లో బుధవారం రోజున జరిగిన విలేకరుల సమావేశంలో చైర్మన్ సతీష్ రావు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,జూనియర్ ఇంటర్ జె. శ్రీవర్ధన్ ఏంపిసి లో 446మార్కులు సాధించారాని,సీనియర్ ఇంటర్ ఏంపిసిలో 993 మార్కులు,ఏ పర్శురాములు 969 బైపిసిలో, సిఈసిలో ఏం మనోజ్ కుమార్ 929 మార్కులు సాధించుడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఎంపీసీ, బైపీసీ, సీఈసి గ్రూపులలో మా జూనియర్ కాలెజి నుండి ప్రతి సంవత్సరం రాష్ట్రస్థాయి మార్కులు సాదించడం జరుగుతుందని ఈ సంవత్సరం కూడా రాష్ట్ర స్థాయి మార్కులు సాదించడం జరిగింది. విద్యతో పాటు, మా తేజస్ అకాడమీ లో కాంపిటీటివ్ సిలబస్ నేర్పిస్తూ, 2000కి పైగ విద్యార్థులను డిఫెన్స్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలు సాదించదమైనది, 2025-26 ఈ విద్యా సంవత్సరం నుండి బాలికల కొరకై ఇంటర్‌తోపాటు డిఫెన్స్ ఉద్యోగాలు కోచింగ్ ఐఐటీ, నీట్ కోచింగ్ ప్రారంబించడం జరిగుతుంది. మా అకాడమీ లో అన్ని రకాల ఆట స్థలాలు కబడ్డి, ఖోఖో, బాస్కెట్ బాల్, క్రికెట్. వాలిబాల్ అన్ని రకాల స్పోర్ట్స్ కై గ్రౌండ్స్, కోర్ట్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఒత్తిడి లేని చదువులతో ఉత్తమమైన మార్కులు, అత్యదిక ఉద్యోగాలు సాదించి. తెలంగాణ లోనే అత్యదిక ఫలితాలు సాదించడం జరిగిందని సతీష్ రావు తెలిపారు.

# ఉగ్రమూకల దాడి పై భగ్గుమన్న బీజేవైఎం

- మతం అడిగి మారణకాండ సృష్టించిన ఉగ్రవాదుల దాడి అత్యంత హేయనీయం
- బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు దురిశెట్టి సంపత్



**కరీంనగర్, ఏప్రిల్ 23(నినాదం న్యూస్):** జమ్మూ కాశ్మీర్లో ని పహల్గాం ఉగ్రదాడిపై భారతీయ జనతా యువమోర్చా కరీంనగర్ జిల్లా శాఖ భగ్గుమంది. బుధవారం రోజున కరీంనగర్‌లోని తెలంగాణ చౌక్ ఉగ్ర మూకల దాడిని నిరసిస్తూ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు దురిశెట్టి సంపత్ మాట్లాడుతూ,జమ్మూ కాశ్మీర్లో ప్రజలు ప్రశాంతంగా ఊపిరి పీల్చు కుంటున్న తరుణంలో వహల్గాం ఘటన తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందన్నారు. మతం అడిగి మరీ మారణకాండ సృష్టించడం, పేర్లు అడిగి, ఖురాన్ సూక్తులు చెప్పించి, ముస్లిం కాదని నిర్ధారించుకొని మరీ కాల్చడం అత్యంత హేయనీయమన్నారు. ఉగ్రముకల దాడి ఇదొక క్రూరమైన, అమానవీయమని , పర్యా టకులను అమాయక పౌరులను, ప్రజలను లక్ష్యంగా చేసుకొని దాడులకు పాల్పడడం పిరికిపంద చర్య అని తెలిపారు. ఉగ్రవాదుల చర్యను బీజేవైఎం కరీంనగర్ జిల్లా శాఖ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు చెప్పారు. దాడి ఘటనలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఇలాంటి దొంగ దెబ్బలతో భారతీయుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయ లేరని పేర్కొన్నారు. ఉగ్రవాదులు చేసిన దాడులకు మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. అమాయకుల ప్రాణాలను బలిగొన్న ఉగ్రవాదుల పట్ల భారత ప్రభుత్వం కఠినచర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్ర మంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అవినాష్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు తోట సాయి, సంపత్, అనిల్, అజయ్, పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ ఉప్పారపల్లి శ్రీనివాస్,నాగసముద్ర ప్రవీణ్, శశికుమార్,జిల్లా కార్యదర్శిలు విజయ్, కుమార్,ఈసంపల్లి మహేశ్,జిల్లా అధికార ప్రతినిధిలు రమేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు సమర సింహరెడ్డి, శివారెడ్డి, సంపత్,జోన్ అధ్యక్షులు పొన్నాల రామ్, వంశీకృష్ణ, సతీష్, వినయ్, కరుణాకర్ ,ప్రవీణ్, రాజ్, అజయ్, చందు, వినయ్, వెంకటేష్‌లు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర దొంగల ముఠా సభ్యుల అరెస్టు

### ముఠాలోని ఇద్దరిని అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు
### రూరల్ ఏసీపీ శుభం ప్రకాష్ ,ఐపీఎస్



**కరీంనగర్, ఏప్రిల్ 23(నినాదం న్యూస్):** కరీంనగర్ కమిషనరేట్ కొత్తపల్లి పోలీసులు, కన్నపు దొంగతనాలకు పాల్పడుతున్న మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన, అంతర్రాష్ట్ర ముఠాకు చెందిన ఇద్దరు దొంగలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. గత సంవత్సరం జూలై నెలలో కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గుంటూరుపల్లి గ్రామంలో తాళం వేసి ఉన్న ఇంటిలో చొరబడి 2,25,000 విలువైన బంగారు ఆభరణాలు దొంగిలించబడ్డాయి. అదేవిధంగా, కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్కాపూర్ రోడ్డు, పివిఆర్ గార్డెన్స్ సమీపంలో కే రాజేంద్రప్రసాద్ ఇంటి తాళాలు పగలగొట్టి మద్యం సీసాలతో పాటు, హీరో హొండా మోటార్ సైకిల్‌ను అపహరించారు. ఈ ఘటనలపై సమాచారం అందుకున్న వెంటనే కరీంనగర్ రూరల్, కొత్తపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఐపీఎస్ ఆదేశాల మేరకు, రూరల్ ఏసీపీ శుభం ప్రకాష్ ఐపీఎస్ పర్యవేక్షణలో, కొత్తపల్లి ఎస్ హెచ్ ఓ ట్రైనింగ్ ఐపీఎస్ వసుంధర మార్గదర్శకత్వంలో విచారణ ముమ్మరంగా సాగింది. ఈ సందర్భంగా రూరల్ ఏసీపీ శుభం ప్రకాష్ ఐపీఎస్ మాట్లాడుతూ, దర్యాప్తులో నిందితులు మధ్యప్రదేశ్ రాష్ట్రం, ధార్ జిల్లాకు చెందిన ప్రదీప్ (29), విక్రమ్, హత్రు సింగ్ (41), జితేన్‌గా గుర్తించబడ్డారని తెలిపారు. వీరిపై కొత్తపల్లి, కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్లలో రెండు కేసులు నమోదు చేయబడ్డాయి. ప్రధాన నిందితుడైన ప్రదీప్‌ను గత మార్చి నెలలో అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని, ఈ కేసులో మరో నిందితుడైన హత్రుసింగ్ (41) మధ్యప్రదేశ్‌లోని ధార్ జిల్లా నరవాలిలో ఉన్నాడని సమాచారం రావడంతో, కొత్తపల్లి ఎస్సై సాంబమూర్తి సిబ్బందితో కూడిన ప్రత్యేక బృందం అక్కడికి వెళ్లి మంగళవారం నాడు అతడిని అరెస్టు చేసి కరీంనగర్‌కు తీసుకు వచ్చారు.

కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించడంతో జైలుకు తరలించారు. మరో ఇద్దరు నిందితులు విక్రమ్, మరొక ప్రదీప్ ఇంకా పరారీలో ఉన్నారని, వారిని పట్టుకోవడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయని రూరల్ ఏసిపి శుభం ప్రకాష్ తెలిపారు. నింది తులను పట్టుకోవడంలో కృషిచేసిన కొత్తపల్లి ఎస్సైసాంబమూర్తి అతని సిబ్బంది అయిన శ్రీనాథ్, అబ్దుల్ ఖదీర్, షరీఫ్, సాంబ రెడ్డి మరియు దేవేందర్‌లను రూరల్ ఏసిపి ప్రత్యేకంగా అభినందించారు.

## పహల్గామ్ ఘటన పట్ల యువజన కాంగ్రెస్ నిరసన

### అధ్యక్షులు పంజాల కృపాసాగర్



**కరీంనగర్, ఏప్రిల్ 23(నినాదం న్యూస్):** జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో అమాయక పర్యాటకులపై జరిగిన ఘోరమైన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తు. కరీంనగర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పంజాల కృపాసాగర్, పట్టణ అధ్యక్షుడు ఉప్పరి విశాల్ ఆధ్వర్యంలో గీతా భవన్ చౌక్‌లో నిరసన కార్యక్రమం. చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ దాడి మోడీ ప్రభుత్వం. వారి నిఘా సంస్థల యొక్క ఘోరమైన వైఫల్యాన్ని స్పష్టంగా తెలియజేస్తోంది. పర్యాటకులు సురక్షితంగా లేని పరిస్థితులు అత్యంత ఆందోళన కలిగిస్తున్నాయి అని యువజన కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమీర్ అజ్జు సమక్షంలో జరిగిన ఈ నిరసన ద్వారా ఈ క్రూరమైన ఉగ్రవాద చర్యను తీవ్రంగా ఖండిస్తు, మోడీ ప్రభుత్వం నిఘా సంస్థల వైఫల్యాన్ని ఎత్తి చూపుతు, ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన అమాయక బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి మాడుగుల ప్రవీణ్, ,కరీంనగర్ రూరల్ మండల ప్రెసిడెంట్ గట్టు ప్రశాంత్ ,అసెంబ్లీ ఉపాధ్యక్షులు జెర్రిపోతులవాసు,అసెంబ్లీ ప్రధాన కార్యదర్శులు కొయ్యడి వేణు , జాకియుద్దీన్,ముషారఫ్ ,గాలి అనిల్ ,టౌన్ ఉపాధ్యక్షులు ప్రేమ్ నాయక్ , కాడే ప్రశాంత్ ,సమ్రాట్ ,జే సాయి కృష్ణ ,అరుణ్ , దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

## శిక్ష కంటే పునరావాసమే ముఖ్యం

### యాంటీ డ్రగ్స్ కమిటీ సమావేశంలో చర్చ



**జమ్మికుంట, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్):** తప్పటడుగులు వేసే యువతను శిక్షించడము కంటే వారికి పునరావాసం కల్పించడం ముఖ్యమని విద్యార్థులు అభిప్రాయం వ్యక్తం చేశారు. జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ, పీజి కళాశాలలో బుధవారం కళాశాల యాంటీ డ్రగ్స్ కమిటీ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డా. బి.రమేష్ అధ్యక్షతన విద్యార్థులకు పనిష్మెంట్ (శిక్ష) వర్సెస్ రీహబిలిటేషన్ (పునరావాసం) అనే అంశం పై డిబెట్ (చర్చ) కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు రెండు బృందాలుగా ఏర్పడి ఉత్సాహంగా చర్చను చేపట్టారు. డ్రగ్స్ సరఫరా చేసేవారిని, డ్రగ్స్ కు బానిసలైనవారిని శిక్షించాలని, డ్రగ్స్ మత్తులో యువత అనేక నేరాలకు పాల్పడుతున్నారని, వారిని చట్ట ప్రకారంగా శిక్షించాలని ఒక వర్గం అభిప్రాయం వ్యక్తం చేయగా, రెండవ వర్గం విద్యార్థులు స్నేహితుల వల్లనో, ఇతరుల వల్లనో క్షణికావేశానికీ గురై డ్రగ్స్ కు బానిసలైనా యువకులను శిక్షించడం వల్ల వారి భవిష్యత్తు దెబ్బతింటుందని వారికి పునరావసం కల్పించి కొత్త జీవితాన్ని కల్పించడమే ఉత్తమమని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.బి. రమేష్, యాంటీ డ్రగ్స్ కమిటీ కో-ఆర్డినేటర్ సి. రాజకుమార్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా. రవి, ఎల్. రవిందర్, కిరణ్ కుమార్, సాయి కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యం



**మల్యాల, ఏప్రిల్ 23( నినాదం న్యూస్):** మండలంలోని లంబాడి పల్లి, కొంపల్లి గ్రామంలో బుధవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రం స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించారు .తక్కలపల్లి ప్రాథమిక సహకార సంఘం పరిధిలోని లంబాడి పల్లి కొంపల్లి రైతుల విజ్ఞప్తి మేరకు నూతన వరి ధాన్యం కొనుగోలు కేంద్రానికి పోస్టింగ్ అడిషనల్ కలెక్టర్ బిఎస్ లతా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షుడు దొంగ ఆనందరెడ్డి, సింగల్ విండో చైర్మన్ తోట్ల చంద్రశేఖర్ ,మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లీశ్వరి శ్రీనివాస్ గౌడ్, జిల్లా యువజన కాంగ్రెస్, అధ్యక్షుడు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్ ,శనిగరపు తిరుపతి, ముత్యాల నరసింహారెడ్డి, గడి కొప్పుల రమేష్ ,కంచర్ల లక్ష్మణ చారి, ముప్పారపు సాగర్ ,మేక లక్ష్మణ్ ,మరాఠి లక్ష్మీనారాయణ ,ఎడిపల్లి చంద్రయ్య, తూకుంట్ల నరసింహారెడ్డి ,గుర్రం వెంకన్న, తాళ్ల హరినాథ్, రవీందర్ రెడ్డి, కర్ణాకర్ ,బివి రమణ తదితరులు పాల్గొన్నారు.

## 25న భూ భారతి పై అవగాహన సదస్సు

### ప్రజలు ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొనాలి
### తహసిల్దార్ రమేష్ బాబు



**జమ్మికుంట, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి పై అవగాహన సదస్సును ఈనెల 25వ తేదీన జమ్మికుంట పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసినట్లు జమ్మికుంట తహసిల్దార్ జి రమేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈనెల 25వ తేదీన భూ భారతి పై సందేహాల నివృత్తి కొరకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కార్యక్రమానికి తాజా మాజీ ప్రజాప్రతినిధులతో పాటు రైతులు ప్రజలు భారీ ఎత్తున హాజరై భారతి చట్టంపై అవగాహన చేసుకోవాలని ఏమైనా సందేహాలు ఉన్న ఇక్కడ నివృత్తి చేసుకోవాలని ఆయన సూచించారు. జమ్మికుంట పాత మున్సిపల్ కార్యాలయంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి ఒక్కరూ హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## జమ్మూ కాశ్మీర్ దాడిని ఖండిస్తున్నాం

### జేడీఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి



**జమ్మికుంట, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్):** జమ్మూ కాశ్మీర్ పహల్గాం లో జరిగిన ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని జేడీఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి అన్నారు. ఉగ్రదాడిలో చనిపోయిన వారి కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని ఈ ఘటనకు పాల్పడిన ఉగ్రవాదులపై కేంద్రం ఉక్కు పాదం మోపాలని దేశ పౌరులకు భద్రతతో కూడిన భరోసా అందించాలన్నారు. దేశ సరిహద్దుల్లో కట్టుదిట్టమైన భద్రతను పెంచాలని మృతులకు సంతాపం తో పాటు వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని వాసు వడ్లూరి ప్రకటించారు.

## పెరుగు తిన్న వెంటనే
# నీళ్లు తాగితే.?



పెరుగు తినడం ఆరోగ్యానికి చాలా మంచిది. వేసవిలో పెరుగు తినడం వల్ల శరీరం హైడ్రేటెడ్‌గా ఉంటుంది. మరీ ముఖ్యంగా ఎండాకాలంలో పెరుగును సూపర్ ఫుడ్స్ చెబుతారు. పెరుగులో కాల్షియం, లాక్టిక్ ఆమ్లం, విటమిన్ బి12 వంటి అనేక పోషకాలు ఉన్నాయి. అయితే పెరుగు తిన్న తర్వాత నీళ్లు తాగితే ఏమవుతుందో తెలుసా? పెరుగు తిన్న వెంటనే నీరు తాగడం హానికరమని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇది కడుపు ఆమ్లాన్ని పలుచన చేస్తుందని అంటున్నారు. పెరుగు తిన్న వెంటనే నీళ్లు తాగితే కడుపు నొప్పి, ఉబ్బరం వంటి జీర్ణ సమస్యలు వస్తాయనీ నిపుణులు చెబుతున్నారు.

పెరుగు తిన్న వెంటనే నీళ్లు తాగితే ప్రోబయోటిక్ లక్షణాలు తగ్గిపోతాయి. దీంతో పెరుగు వల్ల కలిగే ప్రయోజనాలు తగ్గిపోతాయని చెబుతున్నారు. అందుకే ఆహారం తినే సమయంలో పెరుగు తినండి,



వెంటనే నీళ్లు తాగకండి అని చెబుతున్నారు.. అంతేకాదు.. పెరుగు తిన్న వెంటనే పండ్లు, చేపలు, గుడ్లు, వేయించిన ఆహారాలు, ఊరగాయలు, టీ, కాఫీ, ఉల్లిపాయలు తినకూడదని చెబుతున్నారు. పెరుగు తిన్న తర్వాత కనీసం అరగంట సేపు నీరు తాగకూడదని నిపుణులు చెబుతున్నారు. పెరుగును సాయంత్రం, రాత్రి సమయంలో తినకూడదు. తింటే జలుబు, దగ్గు సమస్యలు వచ్చే అవకాశాలు ఉంటాయి.

పెరుగులో విటమిన్ సి ఉంటుంది. కాబట్టి వేసవిలో ప్రతిరోజు ఒక కప్పు పెరుగు తింటే రోగనిరోధక శక్తి పెరుగుతుంది. పెరుగు విటమిన్ సి కి మంచి మూలం. ఇది రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడుతుంది. పెరుగుని తినడం వల్ల సీజనల్ వ్యాధులను నివారించవచ్చు. రోగనిరోధక శక్తి కోసం రోజూ కాల్షియం అధికంగా ఉండే పెరుగు తినడం ద్వారా మీ ఎముకలను బలోపేతం చేసుకోవచ్చు. ఎముకలు బలహీనపడ కుండా నిరోధించడంలో పెరుగు సహాయపడుతుంది. ఎముకలు బలంగా ఉంటాయి.

## పెరుగు తింటే..!



సాధారణంగా చాలా మంది మధ్యాహ్నం టైమ్‌లో హెవీగానే తింటరు. కూరలు ఎక్కువగా కలుపుకుంటారు. దీని వల్ల కడుపు బరువుగా ఉంటుంది. కొన్నిసార్లు ఇది జీర్ణమవ్వడానికి టైమ్ పడుతుంది. అయితే, అలాంటప్పుడు పెరుగుతు తీసుకుంటే ఇందులోని ప్రోబయోటిక్స్ జీర్ణక్రియకి హెల్ప్ అవుతాయి.

అధిక బరువు..
పెరుగు తినడం వల్ల మన ఇమ్యూనిటీ పెరుగుతుంది. దీనిని సరిగ్గా తీసుకుంటే ఒత్తిడి హార్మోన్ కార్టిసాల్ తగ్గుతుంది. దీంతో బరువు, ఊబకాయం తగ్గుతుంది. ఇందులోని ప్రత్యేక గుణాలు సూక్ష్మక్రిముల నుండి మనల్ని కాపాడే ఇమ్యూనిటీని పెంచుతాయి. యోని ఇన్ఫెక్షన్స్‌ని దూరం చేస్తాయి.

ఇలా తినొద్దు..
అదే విధంగా, చాలా మంది పెరుగు, పండ్లతో కలిపి తీసుకుంటారు. ఇలా సిట్రస్ ఫ్రూట్స్‌తో కలిపి తీసుకోవడం వల్ల అసిడిటీ పెరుగుతుంది. పెరుగుని ఆకుకూరలతో కూడా కలిపి తినొద్దు. దీని వల్ల పోషకాలను బాడీ గ్రహించలేదు. .

## ఈ నీరు అమృతం కన్నా
# పవర్‌ఫుల్..



### రోజూ ఓ గ్లాస్ తాగితే ఆ సమస్యలకు బ్రహ్మాస్త్రమే..

బార్లీలో ఎన్నో పోషకాలు దాగున్నాయి.. అందుకే.. బార్లీని గరిబోళ్ల సంజీవని అంటారు.. ఆయుర్వేదంలో దీనిని అద్భుతమైన ఔషధంగా పేర్కొంటారు.. బార్లీ ఆరోగ్యానికి చాలామంచిది.. ఇది శరీరానికి ఎన్నో పోషకాలు అందించడంతోపాటు.. చల్లగా ఉంచుతుంది. ముఖ్యంగా ఎండాకాలంలో బార్లీ నీరు రెగ్యులర్‌గా తాగడం వల్ల ఎన్నో ప్రయోజనాలను పొందవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.. శరీరాన్ని చల్లగా ఉంచడంతోపాటు.. నిర్విషీకరణ చేయడానికి సహాయపడుతుంది. ఈ బార్లీ పానీయం డైలీ ఉదయం తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏంటో తెలుసుకోండి.



**బార్లీ నీరు తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు**

జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది: బార్లీ నీరు ఫైబర్ యాంటీ ఆక్సిడెంట్లు వంటి పోషకాలతో నిండి ఉంటుంది. గ్యాస్, గుండెల్లో మంటతో బాధపడేవారు క్రమం తప్పకుండా ఈ బార్లీ నీటిని తాగవచ్చు. ఇందులో ఫైబర్ ఉంటుంది.. ఇది జీర్ణ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, మలబద్ధకం సమస్యలను తగ్గించడానికి సహాయపడుతుంది.

**డీహైడ్రేషన్ ప్రమాదం నుంచి కాపాడుతుంది:**



వేసవిలో డీహైడ్రేషన్ ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ఈ సమయంలో బార్లీ నీటిని తాగడం ద్వారా మీరు ఈ సమస్యను నివారించవచ్చు. అంతేకాకుండా, ఈ డీటాక్స్ పానీయం వేడి వాతావరణంలో కూడా శరీరాన్ని చల్లగా ఉంచడంలో సహాయపడుతుంది.


**మూత్రపిండాలు క్లీన్ అవుతాయి:**

బార్లీ నీరు తాగడం వల్ల శరీరం నుండి అన్ని హానికరమైన పదార్థాలు తొలగిపోతాయి. ఇది మూత్రపిండాలలో ఏదైనా హానికంమైన పదార్థాలు పేరుకుపోకుండా నిరోధిస్తుంది. ఇది మూత్రపిండాల్లో రాళ్లు, ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. బార్లీలోని యాంటీ ఆక్సిడెంట్లు శరీరాన్ని వివిధ వ్యాధుల నుండి రక్షిస్తాయి.

**బరువు తగ్గుతుంది**

బరువు తగ్గడానికి ఉదయం మధ్యాహ్నం జిమ్‌కు వెళ్లేవారు ఇప్పుడు బార్లీ నీటిని క్రమం తప్పకుండా తాగవచ్చు. బార్లీ చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్లను గ్రహిస్తుంది. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది.

**రక్తపోటు అదుపులో ఉంటుంది:**



మీరు అధిక రక్తపోటుతో బాధపడుతున్నప్పటికీ బార్లీ నీటిని తాగవచ్చు. బార్లీ నీరు అధిక రక్తపోటును అదుపులో ఉంచుతుంది. దానితో పాటు, మీరు తీసుకునే ఉప్పు పరిమాణాన్ని తగ్గించాలి. దీనివల్ల మూత్రపిండాల ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. డయాబెటిస్ లో మేలు చేస్తుంది: బార్లీలో ఫైబర్ ఉండటం వల్ల, ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. అంటే డయాబెటిస్ తో బాధపడేవారు బార్లీ నీటిని తీసుకోవచ్చు.. అంతేకాకుండా, బార్లీ తక్కువ గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటుంది.. కాబట్టి ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు ప్రయోజనకరంగా ఉంటుంది.

### బార్లీ నీటిని ఇలా తయారు చేసుకోండి..




భారతదేశంలో బార్లీ ట్రెండ్ కొత్తది కాదు. కానీ ఈ ధాన్యాన్ని ఉపయోగించి డీటాక్స్ నీటిని తయారు చేసే పద్ధతి కొంచెం ఆధునికమైనది. కానీ చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఒక గ్లాసు నీటిలో ఒక చెంచా బార్లీ గింజలు లేదా పొడి వేసి రాత్రంతా నానబెట్టండి. మరుసటి రోజు ఉదయం, ఆ నీటిని మరిగించి, ఆ తర్వాత తాగాలి.

## అందాన్ని పెంచే
# పువ్వులు

కొన్ని ప్రత్యేకమైన పూలు మన ఆరోగ్యాన్ని, అందాన్ని పెంచడంలో సహాయపడతాయి. ఈ పూలను స్మూతీల్లో, టీల్లో లేదా వంటల్లో జోడించటం ద్వారా మీరు ఆరోగ్యంతో పాటు చర్మాన్ని కూడా మెరుగుపరచుకోవచ్చు. ప్రతి పువ్వు అందాన్ని పెంచడానికి ప్రత్యేకమైన గుణాలను కలిగి ఉంటుంది. వాటిలో కొన్ని ముఖ్యమైన పూల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.



గులాబీ



గులాబీ పువ్వులు చర్మానికి హైడ్రేషన్‌ని అందిస్తాయి. వీటి సహజ లక్షణాలు చర్మాన్ని తడిగా ఉంచి అందాన్ని రెట్టింపు చేస్తాయి. గులాబీ పువ్వులతో బాదం పాల స్మూతీ తయారు చేసి తాగడం ద్వారా చర్మం మరింత కాంతివంతంగా మారుతుంది. అలాగే గులాబీ పూలలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మానికి పోషణను అందిస్తాయి.

లావెండర్



లావెండర్ పూలు చర్మానికి శాంతియుత ప్రభావాన్ని చూపుతాయి. ఇవి చర్మం పై ఉన్న వాపులను తగ్గిస్తాయి. అలాగే చర్మానికి మృదువైన శుభ్రతను కూడా అందిస్తాయి. ఈ పూలను స్మూతీల్లో కలిపి ఉపయోగించడం ద్వారా చర్మాన్ని ప్రకాశవంతంగా ఉంచడంలో సహాయపడతాయి.

క్యాలెండులా (బంతిపూలు)



క్యాలెండులా పువ్వులు నారింజ రంగులో ఉంటాయి. వీటిలో య సాంటీ ఆక్సిడెంట్లు అధి, కంగా ఉంటాయి. ఇవి గాయాలను త్వరగా మాన్పించడంలో, చర్మంపై ఉండే మచ్చలను తగ్గించడంలో సహాయపడతాయి. క్యాలెం డులా పువ్వులు చర్మం మెరుగుపడటానికి సహాయపడుతాయి.

చామంతి
చామంతి పువ్వులు కూడా అందాన్ని పెంచే పూలలో ఒకటి. వీటితో తయారైన స్మూతీలు చర్మానికి చాలా మంచివి. ఈ పువ్వులు ముఖంపై ఉన్న వాపును తగ్గించి ముఖం మీద ప్రకాశం పెంచుతాయి. చామంతి పువ్వులలో ఉండే పోషకాలు చర్మం ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి.

నాస్టూర్టియం



నాస్టూర్టియం పువ్వులు స్మూతీల్లో జోడించ డానికి మంచి పువ్వులు. వీటిలో విటమిన్ సీ , ఐరన్ అధికంగా ఉంటాయి. ఈ పువ్వులు చర్మాన్ని మరింత మెరుగు పరచడానికి సహాయపడతాయి. వీటిని తినడం వల్ల చర్మం మరింత కాంతివంతంగా ఆరోగ్యంగా మారుతుంది.

శంఖు పువ్వులు
శంఖు పువ్వులు కూడా ఆరోగ్యానికి చాలా మంచివి. వీటితో బ్లూ టీ తయారు చేసి తాగితే చర్మ ఆరోగ్యం మెరుగవడంతో పాటు శరీరానికి కూడా అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలు అందుతాయి. శంఖు పువ్వుల సహాయంతో చర్మం శక్తివంతంగా, మెరుగ్గైన టోన్ లో కనిపిస్తుంది.
ఈ పూలతో ఇలా మీరు మీ చర్మాన్ని అందంగా మార్చుకోవచ్చు. ప్రతి పువ్వు శరీరంలోని ఇన్ఫ్లమేషన్‌ను తగ్గించి, చర్మాన్ని తేమగా, మృదువుగా ఉంచడంలో సహాయపడుతుంది.



**మందారం**

మందారం పూలలో విటమిన్ సీ అధికంగా ఉంటుంది. ఇది చర్మాన్ని కాంతివంతం చేయ డంలో సహాయపడుతుంది. మందారం పూల ను టీలో వేసి తాగడం వల్ల ముఖం మెరు గుపడుతుంది. ఇవి చర్మంపై శుభ్రమైన, ప్రకాశవంతమైన టోన్‌ని ఇచ్చేందుకు సహాయపడుతాయి.

# భారీగా దిగొచ్చిన బంగారం ధరలు..

**దాదాపు రూ.3వేలు తగ్గిన పసిడి**

దిల్లీ: అంతర్జాతీయ పరిణామాలతో దేశీయ మార్కెట్‌లో ఆల్‌టైమ్ గరిష్ఠానికి చేరిన బంగారం ధర బుధవారం కాస్త దిగొచ్చింది. 10 గ్రాముల పుత్తడి ధర దాదాపు రూ.3వేలు తగ్గింది. బుధవారం 11 గంటల సమయంలో బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల పసిడి ధర రూ.98,700గా ఉంది. అటు వెండి ధర కూడా స్వల్పంగా తగ్గింది. బులియన్ మార్కెట్‌లో కిలో వెండి ధర రూ.98,720గా ఉంది.

మంగళవారం నాటి మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజీ ట్రేడింగ్‌లో జూన్ నెల డెలివరీ కాంట్రాక్ట్ ధర ఇంట్రాడేలో రూ.99,358 వద్ద సరికొత్త రికార్డును తాకిన సంగతి తెలిసిందే. బుధవారం ఈ ధర కూడా తగ్గుముఖం



పట్టింది. నేడు రూ.96,500 వద్ద ప్రారంభమైన ఈ ధర.. ఇంట్రాడేలో రూ.95,457 వద్ద కనిష్ఠాన్ని తాకింది. అంతర్జాతీయ మార్కెట్‌లోనూ ఔన్సు బంగారం ధర 3,320.40 డాలర్లు పలికింది. నిన్న ఈ ధర 3,467 డాలర్లు దాటింది.

చైనాతో వాణిజ్య ఒప్పందంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సానుకూల వ్యాఖ్యలు చేయడంతో అగ్రరాజ్య మార్కెట్లు లాభాలను దక్కించుకున్నాయి. డాలర్ విలువ కూడా బలపడుతోంది. ఈ పరిణామాలన్నీ బంగారం ధరపై ప్రభావం చూపించాయని నిపుణులు చెబుతున్నారు. "వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడం, అంతర్జాతీయ మార్కెట్లు పసిడి ధరను ప్రభావితం చేస్తున్నాయి. సాంకేతికంగా చూస్తే.. రానున్న రోజుల్లో పుత్తడి మరింత దిగి రావొచ్చు" అని కేడియా అడ్వైజరీ డైరెక్టర్ అజయ్ కేడియా అభిప్రాయం వ్యక్తం చేశారు. మరోవైపు ఏప్రిల్ 30న అక్షయతృతీయ నాటికి బంగారం ధరలు తగ్గకపోతే అమ్మకాలపై ప్రభావం పడే అవకాశం ఉందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

# ఏడో రోజూ లాభాల్లో.. 80 వేల మార్క్ దాటిన సెన్సెక్స్

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా ఏడోరోజూ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు ఉన్నా.. మన మార్కెట్లు మాత్రం రాణించాయి. భవిష్యత్‌లో జరిగే వాణిజ్య చర్చల్లో చైనా దిగుమతులపై సుంకాలు తగ్గిస్తామని ట్రంప్ పేర్కొనడం, వడ్డీ రేట్ల విషయంలో విభేదిస్తున్న ఫెడ్ చీఫ్ జెరోమ్ పోవెల్‌ను తొలగించే ఉద్దేశమేదీ తనకు లేదంటూ ఆయన ప్రకటించడం మార్కెట్ సెంటిమెంట్‌ను బలపరిచింది. దేశీయంగా ఐటీ షేర్లలో కొనుగోళ్ల మద్దతు కనిపించింది. బ్యాంకింగ్ షేర్లలో లాభాల స్వీకరణ కనిపించింది. ఈ క్రమంలో సెన్సెక్స్ మళ్లీ 80వేల మార్క్ ఎగువన ముగిసింది. సెన్సెక్స్ ఆరంభంలోనే 80 వేల మార్కును అందుకుంది. 80,142.09 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 79,595.59) లాభాల్లో ప్రారంభమైంది. ఆ తర్వాత కాస్త ఒడుదొడుకులకు లోనైనా.. మళ్లీ పుంజుకొంది. ఇంట్రాడేలలో 80,2454 వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 520.90 పాయింట్ల లాభంతో 80,116.49 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 161.70 పాయింట్ల లాభంతో 24,328.95 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 24 పైసలు బలహీన పడి 85.43గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా, టాటా మోటార్స్, ఇన్ఫోసిస్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి.



హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఎస్‌బీఐ, యాక్సిస్ బ్యాంక్, ఐటీసీ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 68.25 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు కాస్త తగ్గుముఖం పట్టి 3239 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

నినాదం మార్కెట్

### ఏఐ ఆధారిత ఉద్యోగాలకు గిరాకీ

**ముంబయి:** దేశీయ ఉద్యోగ విపణిలోకృత్రిమ మేధ (ఏఐ)కు ప్రాధాన్యం పెరుగుతోందని టీమ్‌లీజ్ ఎడ్‌టెక్ నివేదిక వెల్ల డించింది. ఏఐసంబంధిత ఉద్యో గాలకు తాజా ఉత్తీర్ణుల (ఫ్రెషర్స్)ను ఎంపిక చేసుకునేం దుకు ఉద్యోగసంస్థలు ముందు కొస్తున్నాయని పేర్కొంది. 2025 జనవరి-జూన్‌లో 74 శాతానికి పైగా కంపెనీలు ఫ్రెషర్స్ ను నియమించుకునేందుకు సిద్ధంగా ఉన్నాయని 'కెరీర్ అవుట్‌లుక్' నివేదికలో టీమ్‌లీజ్ ఎడ్‌టెక్ తెలిపింది. దేశ వ్యాప్తంగా 649 యజమాన్య సంస్థలను సర్వే చేసి ఈ నివేదికను రూపొందించినట్లు వివరించింది.

**పట్టా కాదు.. నైపుణ్యమే కీలకం**

కంపెనీల నిర్వాహకులు డిగ్రీ పట్టాల ఆధారంగా నియామకాలు చేయదలచుకోవడం లేదు. డేటా విజువలైజేషన్, క్లౌడ్ కంప్యూటింగ్, రోబోటిక్స్ వంటి రంగాల్లో నైపుణ్యాలున్న వారికే ప్రాధాన్యం ఇస్తున్నారు. 'ఫ్రెషర్లు అధిక ప్రభావవంత ఉద్యోగాల్లోకి అడుగుపెట్టడానికి, పరిశ్రమల్లో ఆవిష్కరణలకు కీలక చోదకులుగా మారడానికి ఈ మార్పు అద్భుతంగా ఉపయోగ పడుతుంద'ని టీమ్‌లీజ్ ఎడ్‌టెక్ హెడ్ ఆఫ్ ఎంప్లాయిబిలిటీ బిజినెస్ అండ్ సీఓఓ జైదీప్ కేవాల్‌రమణి వెల్లడించారు. ఇ-కామర్స్, టెక్నాలజీ అంకురాల నిర్వాహకుల్లో 70% మంది కూడా తాజా ఉత్తీర్ణులను నియమించుకోవాలని యోచిస్తున్నారు. తయారీ రంగంలో 66%, ఇంజినీరింగ్-మౌలిక సదుపాయాల రంగంలో 62% మంది నిర్వాహకులూ ఫ్రెషర్స్‌ను నియమించుకోవాలని చూస్తున్నారని నివేదిక వెల్లడించింది .బెంగళూరు, ముంబయి, చెన్నై వంటి నగరాలు కీలక ఉపాధి కేంద్రాలుగా ఉన్నాయి. ఈ నగరాల్లో నియామక అవకాశాలు వరుసగా 78%, 65%, 57 శాతంగా ఉన్నాయి. రోబోటిక్ ప్రాసెస్ ఆటోమేషన్, పర్ఫార్మెన్స్ మార్కెటింగ్, నెట్‌వర్క్ సెక్యూరిటీ, ఫైనాన్షియల్ రిస్క్ అనాలిసిస్‌ను అర్థం చేసుకునే ప్రతిభను కంపెనీలు కోరుకుంటున్నాయి. అవసరమైన టెక్నాలజీ టూల్స్‌లో ప్రొడక్టివిటీ అండ్ కొలాబరేషన్ టూల్స్ (83%), ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ సాఫ్ట్‌వేర్ (73%), డేటా విజువలైజేషన్ టూల్స్ (64%)కు యజమానులు ప్రాధాన్యం ఇస్తున్నారు.

# జనతా గ్యారేజ్‌లా తెలంగాణ భవన్

తెలంగాణ ప్రజల గుండె ధైర్యం గులాబీ జెండా అని చెప్పారు. రాష్ట్రంలో ఏ వర్గ ప్రజలకు కష్టమొచ్చినా తెలంగాణ భవన్‌కు వస్తున్నారని అన్నారు. జనతా గ్యారేజీ మాదిరిగా ప్రజల కోసం పనిచేస్తున్న పార్టీ బీఆర్ఎస్ అని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రజలందరూ గులాబీ జెండాకు జై కొడుతున్నారని చెప్పారు. రజతోత్సవ సభకు వరంగల్ వేదిక కావడం గర్వకారణమని కేటీఆర్ అన్నారు. ఎల్కతుర్తి సభకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా వెయ్యి ఎకరాల్లో పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేశామని చెప్పారు. 30-40 వేల వాహనాలు వచ్చినా ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు. 10 లక్షల వాటర్ బాటిల్స్, మజ్జిగ ప్యాకెట్లు, వెయ్యికి పైగా వైద్య బృందాలు, 20 అంబులెన్స్‌లు ఏర్పాటు చేశామని చెప్పారు. ఇంత చక్కటి ఏర్పాట్లు చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంటు మీద నమ్మకం లేదని కేటీఆర్ అన్నారు. అందుకే సభ కోసం 200 జనరేటర్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులందరూ సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ చరిత్రలోనే ఎల్కతుర్తి సభ భారీ బహిరంగ సభగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను చూడాలె%ొ% ఆయన మాట వినాలని ప్రజలు ఉర్రూతలు ఊగుతున్నారని అన్నారు. బండి ఎనక బండి గట్టి పద్ధతిలో పెద్ద ఎత్తున సూర్యాపేట రైతన్నలు వస్తున్నారని తెలిపారు. సభ కోసం 2వేల మంది వాలంటీర్లు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ నెల 27న 12796 గ్రామ పంచాయతీల్లో గులాబీ జెండాలు ఎగురవేయాలని పిలుపునిచ్చారు. కదం తొక్కిన ఉత్సాహంతో ఛలో వరంగల్ సభకు చేరుకుందామని అన్నారు. కాంగ్రెస్ అరాచక పాలనను వరంగల్ సభలో ఎండగడుదామని అన్నారు. 11 ఏళ్లుగా బీజేపీ తెలంగాణకు అన్యాయం చేస్తుందని కేటీఆర్ విమర్శించారు. కేసీఆర్ సందేశాన్ని గులాబీ సైనికులు ప్రతి గ్రామానికి చేర్చాలని సూచించారు. రజతోత్సవ సభను విజయవంతం చేసుకుందాం అని టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. బుధవారం మండలం లోని చింతలపల్లిలో ఈ నెల 27న బిఆర్ఎస్ పార్టీ నిర్వహించబోయే రజతోత్సవ సభ ప్రాంగణాన్ని నాయకులతో కలిసి పరిశీలించారు. ముందుగా కాశ్మీర్లో టెర్రరిస్టుల దాడిలో మృతి చెందిన టూరిస్టులకు సంతాపం తెలుపుతూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ, టీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కేసీఆర్ నాయకత్వములో 24 సంవత్సరాల క్రితం ఉద్యమ సంస్థగా ఏర్పడి 14 సంవత్సరాల ఉద్యమ కాలంలో దేశ వ్యాప్తంగా బలం కూడగట్టుకుంది అన్నారు. 2001 ఏప్రిల్ 27 నాడు పురుడు పోసుకుంది దేశంలో ఎన్నో పార్టీలు పుట్టాయి. కనుమరుగు అయ్యాయి. కానీ 24 సంవత్సరాలు పూర్తి చేసుకొని ముందుకు పోతున్నాం. తెలుగు రాష్ట్రాల్లో నిలదొక్కుకుని ఉన్నవి రెండే రెండు పార్టీలు ఒకటి ఎన్టీఆర్ గారి నాయకత్వంలో తెలుగుదేశం , మరోటి ఉద్యమ నాయకుడు కేసీఆర్ ఏర్పాటు చేసిన టీఆర్ఎస్ పార్టీ. ఒక జనతా గ్యారేజ్ లా హైడ్ర భాదితులు,యూనివర్సిటీ విద్యార్థుల గొంతుతో, లాగచెర్ల బాధితులకు అండగా మళ్ళీ ఉద్యమం మొదలు పెట్టడం కోసం ప్రజలు సిద్ధంగా ఉన్నారు. 30 నుండి 40 వేల వాహనాలు వచ్చిన 1000 ఎకరాల పార్కింగ్ స్థలం ఏర్పాటు చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. భారీ ఎత్తున ప్రజలు రాబోతున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా పకడ్బందీగా సభ ప్రాంగణానికి దగ్గర్లోనే పార్కింగ్ స్థలం ఏర్పాటు చేశాం. వేసవి కాలం కాబట్టి 10 లక్షల మజ్జిగ ప్యాకెట్లు,10 లక్షల మంచి నీటి ప్యాకెట్లు, అలాగే వడ దెబ్బ తగిలితే ఏదైనా అవసరం వుంటే 100 మంది వైద్య బృందాన్ని, అంబులెన్సులను ఏర్పాటు చేసుకున్నాం. అలాగే తాత్కాలిక టాయిలెట్లు కూడా ఏర్పడి చేస్తున్నాము. అన్నారు. కాంగ్రెస్ గవర్నమెంట్ కాబట్టి కరెంట్ సప్లై మీద నమ్మకం లేదు, అందుకని 200 జనరేటర్లతో ప్రత్యేక పవర్ సప్లై కొరకు సిద్ధం చేశామని కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి వీరిని నమ్ముకుంటే ఏదో రకంగా మోసం చేస్తారని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు కష్టపడి సభ ప్రాంగణాన్ని సిద్ధం చేస్తున్నారని వారికి కృతజ్ఞతలు అని అన్నారు. ఇప్పుడు సూర్యాపేట నుండి ఎడ్ల బండ్లు ఇక్కడికి బయలుదేరాయని అక్కడ రైతన్నలు జిల్లా కేంద్రం నుండి పెద్ద ఎత్తున తరలి వస్తున్నారని ఈరోజు సాయంత్రం వరకు వచ్చే అవకాశం ఉందని అన్నారు. ఉద్యమ స్ఫూర్తిని చాటుతూ కేసీఆర్ పై ప్రేమతో ఇక్కడికి వస్తున్నారని అన్నారు. ఎవరు కూడా వాహనాల రాకపోకల్లో చాలా జాగ్రత్తగా రావాలని ఇలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండాలని కోరారు. .కేసీఆర్ బహుశా నాలు గున్నర గంటలకు ఇక్కడికి చేరుకుంటారని, అయిదు ఆరు గంటల మధ్యలో సభ మొదలవుతుందని తెలిపారు. కెసిఆర్ హెలికాప్టర్ ద్వారా వస్తున్నారని సమయానికి వస్తారు కాబట్టి, మనం కూడా సమయానికి వచ్చేలా ప్రణాళికలు చేసుకోవాలని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. 27 నాడు ఎక్కడికి అక్కడ గులాబీ జెండాలో ఎగురవేసి వరంగల్ సభకు తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు కేసీఆర్ కరోనా సమయంలో ఏం చెప్తారు అని ఎలాగైతే ఉత్సాహంగా ప్రజలు ఎదురు చూసారో ఇప్పుడు మరోసారి అదే ఉత్సాహంతో కెసిఆర్ ఏం మాట్లాడతారు చూడడం కొరకు ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు .రజతోత్సవం కాబట్టి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసుకుంటున్నాం .ఇప్పటివరకు యంత్రాంగం సహకరించింది సహకరిస్తుందని అనుకుంటున్నాం, ఎందుకంటే ప్రజలను ఎత్తి కొట్టడానికి ఏదో రెచ్చగొట్టడానికి కాకుండా శాంతియుతంగా సభను పెట్టుకుంటున్నాం అని అన్నారు. ఆయన వెంట టిఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు వినయ్ భాస్కర్, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మదుసూద నా చారి, సత్యవతి రాథోడ్, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి,చల్ల రాజేశ్వర్ రెడ్డి, రాజయ్య, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్, తదితరులున్నారు.

# భూ భారతి చట్టం పేద రైతులకు ఒక వరం

- ఎమ్మెల్సీ దండే విఠల్

కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 23(నినాదం న్యూస్) : రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం పేద రైతులకు ఒక వరమని ఎమ్మెల్సీ దండే విఠల్ అన్నారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం నూతన రెవెన్యూ చట్టంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఎమ్మెల్సీ తోపాటు జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, జాయింట్ కలెక్టర్ డేవిడ్, కాగజ్నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దండే విఠల్ మాటాడారు. నూతన చట్టంతో ధరణి లో అన్యాయంగా నష్ట పోయిన రైతుకు న్యాయం జరుగుతుందన్నారు. ప్రజల నుంచి అభిప్రాయాలను క్రోడీకరించి భూసమస్యల శాశ్వత పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని రూపొందించిందని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పేరుతో రెవెన్యూ చట్టాన్ని నిర్వీర్యం చేసిందని విమర్శించారు. రెవెన్యూ వ్యవస్థను సరిదిద్దేందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి భూ భారతి చట్టాన్ని అమలులోకి తెచ్చారని, భూమి హక్కులు రైతులకే ఉండాలని స్పష్టం చేశారన్నారు. రైతు కుటుంబం నుంచి వచ్చిన రేవంత్ రెడ్డి రైతు కమిషన్‌ను ఏర్పాటు చేశారన్నారు. ధరణి సమస్యలు భూ భారతితో తొలగిపోతాయన్నారు. గతంలో మాజీ ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ లక్షల ఎకరాల భూములను పేదలకు పంపిణీ చేశారని గుర్తు చేశారు. 2017 డిసెంబరులో భూ రికార్డుల ప్రక్షాళన చేసిన ధరణి రైతులకు శాపంగా మారి, రెవెన్యూ వ్యవస్థ ఛిన్నాభిన్నం అయ్యిందని ఆరోపించారు. అనంతరం పేద లబ్ధిదారుడు పెద్దల శంకర్, సుగుణ దంపతుల ఇంటిలో సన్న బియ్యం తో భోజనం ఆరగించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.




## శ్రీరాంపూర్ ఓసీలో చోరీకి దొంగల యత్నం

- అప్రమత్తమైన సెక్యూరిటీ సిబ్బంది



మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 23(నినాదం న్యూస్) : శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ లో చోరీకి దొంగలు యత్నించారు. సెక్యూరిటీ సిబ్బంది అప్రమత్తం కావడంతో దొంగలు పరారయ్యారు. మంగళవారం సాయంత్రం శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ ద్వారం ముందు దొంగలు ఇనుప సామాగ్రిని ఆటోలో పెడుతున్నారు. ఈ సమయంలోనే బొలెరో వాహనంలో రౌండింగ్ నిర్వహిస్తున్న సెక్యూరిటీ సిబ్బంది వారిని గమనించారు.ఎలాగైనా చోరీకి పాల్పడుతున్న దొంగలను పట్టుకోవాలని ప్రయత్నించారు. ఓసి రైల్వే ట్రాక్ వెనక నుండి నడుచుకుంటూ వెళ్ళగా గమనించిన దొంగలు ఇనుప సామాగ్రిని,ఆటోను అక్కడే వదిలి పరారయ్యారు. దీంతో పట్టుకున్న ఇనుప సామాగ్రిని, ఆటోను ఎస్ అండ్ పిసి కార్యాలయానికి తరలించారు. అప్రమత్తంగా వ్యవహరించి సెక్యూరిటీ సిబ్బందినీ పలువురు అభినందించారు.

## చెన్నూరులో డ్రోన్లతో పెట్రోలింగ్ నిర్వహించిన ఏసీపీ

చెన్నూరు, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్) : బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. చెన్నూరు పట్టణంలో బుధవారం డ్రోన్ పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో మద్యంపై నిషేధం ఉండడంతో బహిరంగంగా మద్యం సేవించరాదని సేవించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ రోజు డ్రోన్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని అన్నారు మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా. పరిణమిదని మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం డ్రోన్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని జైపూర్ ఏసిపి తెలిపారు. పట్టణంలో తిరుగుతున్న ద్విచక్ర వాహనాలు త్రిబుల్ రైడింగ్ వాహనాలను ఆపి జరిమానా విధించారు ఈ కార్యక్రమంలో జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు చెన్నూరు పట్టణ సీఐ దేవేందర్ రావు ఎస్ ఐ సుబ్బారావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 23(నినాదం న్యూస్) : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమనేపల్లి మండలం లోని రైతు వేదికలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి రైతులు పాలాభిషేకం చేశారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం నూతనంగా చేసిన భూ భారతి 2025 చట్టం అమలు చేసినందుకు మండల రైతాంగంతో కలిసి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్సీ తో కలిసి పాలాభిషేకం చేశారు. ముఖ్యమంత్రికి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, జిల్లా ఇన్చార్జ్ మంత్రి సీతక్కకి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మండల నాయకులు రైతులు పాల్గొన్నారు.

## జమ్మూకాశ్మీర్‌లో హిందువులపై దాడికి నిరసనగా బీజేపీ రాస్తారోకో

- ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం

పెద్దపల్లి, ఏప్రిల్ 23(నినాదం) : జమ్మూకాశ్మీర్ ఆనంతనాగ్ జిల్లాలో కేవలం హిందువులపై జరిగిన ఉగ్రదాడులకు నిరసనగా బీజేపీ రాష్ట్రప్రధాన కార్యదర్శి, పెద్దపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ దుగ్యాల ప్రదీప్ కుమార్ సూచనల మేరకు పెద్దపల్లి పట్టణ, రూరల్ మండల శాఖల ఆధ్వర్యంలో పెద్దపల్లి కమాన్ చౌరస్తాలో రాస్తా రొఖో నిర్వహించి ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. హిందువులను చంపడం హేయమైన చర్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో పెంజర్ల రాకేష్, వేల్పుల రమేష్, తంగేడ రాజేశ్వర్ రావు, శిలారపు పర్వతాలు, పొల్సాని సంపత్ రావు, మేకల శ్రీనివాస్, వొల్లే తిరుపతి, కావేటి రాజగోపాల్, ఈర్ల శంకర్, రాజన్న పటేల్, ఎర్రోళ్ల శ్రీకాంత్, ఉప్పు కిరణ్, గుడ్ల సతీష్, పడాల శ్రీధర్, పూదరి హరీష్, పూరేళ్ల రాజేశం, చొప్పరి కృష్ణ, మధుకర్, కుక్క అంజి, శివ సాయి, బద్రి దేవేందర్ పటేల్, చెలుకల లింగయ్య, మేకల రాజు, జె.సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## కౌటాల ఎస్సైగా జి.విజయ్, కెరమెరి ఎస్సైగా ఎన్.మధుకర్






కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 23(నినాదం న్యూస్) : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కౌటాల, కెరమెరి పోలీస్ స్టేషన్ల లో పనిచేస్తున్న ఎస్సైలు బదిలీ అయ్యారు. గతంలో కెరమెరిలో పనిచేసిన ఎస్సై గుంపుల విజయ్ కౌటాలకు బదిలీ కాగా, కౌటాలలో ఇంతకాలం పనిచేసిన ఎన్. మధు కర్ కెరమెరికి బదిలీ అయ్యారు. వీరిద్దరూ బుధ వారం ఆయా పోలీస్ స్టేషన్ల లో బాధ్య తలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ఆయా పోలీస్ స్టేషన్ల లో పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐలకు పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు.

## అంబేద్కర్ ఆశయాలకు వెన్నుపోటు పొడిచింది కాంగ్రెస్ పార్టీయే

- అంబేద్కర్‌కు నిజమైన వారసుడు నరేంద్రమోదీ
- భారతరత్న ఇవ్వాలని సిఫారసు చేసింది బీజేపీయే
- దళితమోర్చ రాష్ట్రాధ్యక్షుడు శ్రీధర్, మాజీ ఎమ్మెల్యే గుజ్జుల

పెద్దపల్లి, ఏప్రిల్23 (నినాదం): అంబేద్కర్ ఆశయాలకు వెన్నుపోటు పొడిచింది కాంగ్రెస్ పార్టీయేనని,అంబేద్కర్ కు నిజమైన వారసుడు నరేంద్ర మోడీ యేనని,ప్రత్యక్ష ఎన్నికల్లో రెండుసార్లు అంబేద్కరును ఓడించి,ఆయనను అనేక అవమానాలకు గురిచేసిన విదేశీ బానిసత్వాన్ని పునికిపుచ్చుకున్న కాంగ్రెస్ పార్టీకి అంబేద్కర్ పేరెత్తే అర్హత లేదని భారతీయ జనతా పార్టీ దళిత మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి అన్నారు.రాజ్యాంగ అవగాహన సదస్సులో భాగంగా రంగంపల్లిలోని సాయిగార్డెనులో అంబేద్కర్ జయంతి ఉత్సవ జిల్లా కన్వీనర్ పల్లె సదానందం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఇరువురు మాట్లాడుతూ, రాజ్యాంగబద్ధంగా పరిపాలన సాగిస్తున్న ఏకైక పార్టీగా బిజెపి చరిత్ర సృష్టించిందని పేర్కొన్నారు.అంబేద్కర్ వ్యక్తిత్వాన్ని ప్రపంచానికి చాటేలా పార్లమెంటులో ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేయడం,పంచ్ తీర్థ్ పేరుతో పర్యాటక స్థలాలను నిర్మించడం, స్మృతివనాలను నెలకొల్పడం వంటి అద్భుతమైన పనులు ప్రధాని నరేంద్రమోదీ చేతిలో రూపుదిద్దుకున్నాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో రాజ్యాంగానికి తూట్లు పొడిచి,సొంత అజెండాను అమలు చేసి,రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడిందని తెలిపారు.ప్రస్తుతం అదే పార్టీకి చెందిన రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని కాపాడాలంటూ నోటు పుస్తకాన్ని చూపిస్తూ ఆందోళన చేపట్టడం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు. తమ ఇంటి పనిమనిషిని అంబేద్కరుపై పోటీకి దించి ఓడించిన నీచపు ఘనతను కాంగ్రెస్ పార్టీ మూటగట్టుకుందని మండిపడ్డారు. అంబేద్కరుకు భారతరత్న ఇవ్వాలని లోకసభలో సిఫారసు చేసిన బిజెపిపై విషంచిమ్మడం కాంగ్రెసుకు అలవాటయ్యిందని దుయ్యబట్టారు. పశ్చిమ బెంగాలులో రాజ్యాంగంపై దాడి జరుగుతోంటే,దళితులు, గిరిజనుల మానప్రాణాలను జిహాదీ ముస్లీములు దోచుకుంటుంటే పల్లెత్తు మాట మాట్లాడని రాహుల్ గాంధీ రాజ్యాంగ పరిరక్షణ గురించి మాట్లాడతం దయ్యాలు వేదాలు వల్లించినట్లుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితుల పట్ల,అంబేద్కరు పట్ల కాంగ్రెస్ పార్టీ నిజస్వరూపం బయటపడుతోందని,త్వరలోనే ఆ పార్టీకి సమాధి కట్టడం ఖాయమని ఇరువురు విమర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి,కంకణాల జ్యోతిబసు, మచ్చ విశ్వాస్,మిట్టపల్లి సతీష్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య,ఎమ్మార్పీఎస్ నాయకులు సిరిసిల్ల శంకర్,అరికెల లక్ష్మణ్,పర్శ సమ్మయ,వెల్లంపల్లి శ్రీనివాస్,జంగ చక్రధరరెడ్డి,బెజ్జంకి దిలీప్ కుమార్,శివంగారి సతీష్, మొలుగూరి రాజవీరు, మోర మనోహర్,రమేష్,నారాయణస్వామి, కరుణాకర్,ఓదేలు,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.




## ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన చెన్నూరు విద్యార్థిని : రాష్ట్రస్థాయిలో 2వ ర్యాంకు



చెన్నూరు ఏప్రిల్ 23(నినాదం న్యూస్): ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో చెన్నూరు కు చెందిన విద్యార్థిని సత్తా చాటింది. చెన్నూరు పట్టణానికి చెందిన సుధాకర్ గౌడ్ కుమార్తె సంజన ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో 470 మార్కు లకు 467 మార్కులు ...సాధించి రాష్ట్రస్థాయిలో రెండవ స్థానంలో నిలిచింది. తన విజయానికి తల్లిదండ్రుల ప్రోత్సాహమే విజయ రహస్యమని ఆమె పేర్కొన్నారు. దీంతో స్థానికులు ఆమెను అభినందించారు.



## ఇంటర్ ఫలితాల్లో ఐపీఎస్ పాఠశాల పూర్వ విద్యార్థుల ప్రభంజనం




సుల్తానాబాద్, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్) : మంగళవారం విడుద లైన ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయఫలితాల్లోవివిధ కళాశాలలో చదువుతు న్న ఐపీఎస్ పాఠశాల పూర్వ విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కులు సాధించి విజయ దుందుభి మోగించారు. సుల్తానాబాద్ స్థానిక ఇండియన్ ప బ్లిక్ పాఠశాలలో లయన్స్ క్లబ్, ఇండియన్ పబ్లిక్ పాఠశాల సంయుక్తంగా ఇంటర్ ఫలితాల్లో అత్య ధిక మా ర్కులు సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు.ఈ సందర్భం గా పాఠశాల చైర్మన్ సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ, లయన్స్ క్లబ్ జిల్లా కో-ఆర్డినేటర్ మా టేటి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలలో మంచి ఫలితాలను సాధించినందుకు గర్విస్తూ తల్లిదండ్రుల ఆశలు ఆశ యాలను నెర వేర్చాలని కోరారు. భవిష్యత్తులో చక్కటి ప్రతిభ పాట వాలు ప్రదర్శిస్తూ, ఉత్తమ పౌరులుగా సమా జం గర్వించే విధంగా తయారవ్వాలని ఆకాంక్షించారు.మార్కులు సాధించిన విద్యార్థులలో బి శ్రీనిధి 458, శశి కుమార్ 467, సాయి విష్ణు 464, సాయి అవినాష్465, బి అభిరామ్ 467, డి శ్రీజ 466, ఏ రోహిత్ 451, అమూల్య 471, శ్రీ సంజ న465, జి సాయినాథ్ రెడ్డి 455, విశ్వతేజ 468,పి స్వేచ్ఛ 990, శివకుమార్ 978, సుశాంత్ 977, ఓ కావ్య972 ఉన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యా యులు,లయన్స్ క్లబ్ సభ్యులు ఆడెపు సదానందం, పెరు మండ్ల హర్ష చక్రవర్తి, చకిలం వెంకటేశ్వర్లు, నాగమల్ల ప్రశాంత్, దావల్ల నరేందర్ తో పాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్‌లో కాశ్మీర్ మృతులకు నివాళులర్పించిన బీజేపీ శ్రేణులు

సుల్తానాబాద్, ఎప్రిల్ 23(నినాదం న్యూస్) : కాశ్మీర్లో జరిగిన మారణ హోమాన్ని సుల్తానాబాద్ మున్సిపాలిటీ బీజేపీ శ్రేణులు ముక్త కంఠంతో ఖండించారు.బుధవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మృతులకు ని వాళులర్పించారు.మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా బి జెపి శ్రేణులు మాట్లాడుతూ, దేశంలో పాకిస్తాన్ ఉ గ్రవాదులు దేశ ప్రజల పై దాడి చేస్తే ఊరుకునేలేద ని హెచ్చరించారు. ఇలాంటి అసాంఘిక శక్తులపై మోడీ ప్రభుత్వం ఉక్కు పాదం మోపుతుందని పే ర్కొన్నారు.అమాయక ప్రజలను పొట్టన పెట్టుకు న్న తీవ్ర వాదులను అంతంచేయాలని, మరణిం చిన కుటుంబాలకు నివాళులర్పించారు. ఈ కా ర్యక్రమంలో బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు కూకట్ల నాగరాజు,బిజెపి యువ నాయకుడు కందునూరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీకి చిక్కినా ఎస్ఆర్ఎస్పీ అధికారులు





సుల్తానాబాద్, ఎప్రిల్ 23(నినాదం న్యూస్): లంచం తీసుకుంటూ ఎస్సా ర్ఎస్పీకి చెందిన ఇద్ద రు అధికారులు ఏసిబి వలలో చిక్కారు. బుధవా రం పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ ఎస్సారెస్పీ కా ర్యాలయంలో ఏసిబి డిఎస్పి రమణమూర్తి ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి, 20 వేల రూపాయ లు లంచం తీసుకుంటుండగా సుల్తానాబాద్ ఎస్సారెస్పీ డివిజన్ 6 సూపరిటెండెంట్ శ్రీధర్ , సీని యర్ అసిస్టెంట్ సురేష్ లు పట్టుబడ్డారు. అదే కా ర్యాలయంలో పని చేస్తున్న ఇజాజ్ అనే ఉద్యోగి సిక్ లీవ్ పెట్టగా అది ధ్రువీకరించేందుకు గాను 20 వేల రూపా యలు లంచం అడగ్గా బాధితుడు ఏ సిబి అధికారులను ఆశ్రయించాడు, ఆరు నెలల నుండి రికార్డు అసిస్టెంట్ ఉద్యోగికి మూడు నెలల మెడికల్ రియంబర్స్మెంట్ జీతం ఇవ్వకుండా ఇ బ్బందులకు గురి చేస్తు న్నారని మనోవేదనకు గురై ఏసీబీ అధికారులను ఆశ్రయించినట్లు ఇజాజ్ తె లిపారు.ఈ సందర్భంగా ఏసిబి అధికారులు దా డులు నిర్వహించి ఇద్దరు అధికారులను అదు పు లోకి తీసుకున్నట్లు ఏసిబి డిఎస్పి రమణమూర్తి తెలిపా రు. ఈ దాడుల్లో డిఎస్పీ వెంట సిఐలు కృష్ణ , చందర్ తదితరులు ఉన్నారు.

## పకడ్బందీగా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి

- జిల్లా అదనపు కలెక్టర్ వేణు



మంథని ఏప్రిల్ 23 (నినాదం న్యూస్): వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పకడ్బందీగా వరి ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ వేణం ఆదేశించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి., మంథని ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మంథని మండలం గుంజపడుగు, అంగ్లూరు, మంథని ఏఎంసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ వేణు జిల్లా సహకార అధికారి శ్రీమాలతో కలిసి బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శుభ్రపర్చి ఆరబెట్టిన, 17శాతం తేమ వచ్చిన ధాన్యాన్నే తూకం వేయాలని సూచించారు. అంతేగాకుండా కేంద్రాల్లో ఉన్న వరి ధాన్యాన్ని వెనువెంటనే తూకం వేసి రైస్ మిల్లులకు తరలించడంతో పాటు వెంటనే ట్యాబ్ లో నమోదు చేయాలని సూచించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో హమాలీలు, సెంటర్ నిర్వాహకులు, రైతులు సమన్వయంతో మెలిగి వరి ధాన్యం కొనుగోళ్లు ప్రశాంతంగా జరిగేలా చూడాలని అన్నారు. ఆయన వెంట ఏడిఏ అంజని, రెవెన్యూ డివిజనల్ అధికారి సురేష్, తహశీల్దార్ కుమారస్వామి, సహకార శాఖ అధికారి బి.నరేష్, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, సంఘ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరానికి అనూహ్య స్పందన




మంథని ఏప్రిల్ 23 (నినాదం న్యూస్) : కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో బుధవారం మంథని మండలం, చిన్న ఓదెల గ్రామ మున్నూరు కాపు కులస్తులకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిభిరాన్ని మున్నూరు కాపు సంఘం ఎడ్ల పద్మ బాపు ప్రారంభించారు. ఈ శిబిరంలో 120 మందికి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ దీక్షిత్ వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి షుగర్, బీపీ, 2డి ఎకో పరీక్షలు చేపట్టి రోగనిర్ధారణ చేశారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ మారుమూల గ్రామీణ ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఈ ఉచిత మెగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మెడి కవర్ ఆసుపత్రిలో 24 గంటల పాటు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ఈ శిబిరంలో మెడికవర్ మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, బొంగోని హరీష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



చెన్నూర్ ఏప్రిల్ 23 (నినాదం న్యూస్) : జైపూర్ మండలంలోని టేకుమట్ల లో ప్రాథమిక వ్యవసాయ సహకార ససంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రిక్కుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి రైతు సంక్షేమమే ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు.17 కంటే తక్కువ మాయిశ్చర్ ఉండేటట్లు చూసుకొని ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించాలన్నారు.,రైతులు వరి ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను వినియోగించుకొని ప్రభుత్వం అందించే గిట్టుబాటు ధరను పొందాలని సూచించారు.మేలైన మొదటి రకం వరి ధాన్యానికి రూ 2320, రెండవ రకం ధాన్యానికి రూ 2300, ఒక క్వింటాల్ కంటికి ప్రభుత్వాన్ని నిర్ణయించిన ధరలను అంతేకాకుండా సన్న రకం ధాన్యానికి 500 బోనస్ ప్రకటించినట్లు తెలిపారు. ధాన్యం విక్రయించిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేటట్లు ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎండి ఫయాజుద్దీన్,మాజీ వైస్ ఎంపిపి సత్యనారాయణ రావు ,వ్యాపార వేత్త ముక్త శ్రీనివాస్, బల్ల వెంకటేష్, పాత ప్రశాంత్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ రైతులు సెంటర్ ఇంచార్జి శ్రీశాంత్, తదితరులు పాల్గొన్నారు.





# పుష్కర పనులపై పర్యవేక్షణ చేయాలి

- పది రోజుల్లో పనుల ప్రగతిని సాధించాలి
- భక్తులకు ఇబ్బందుల్లేకుండా ఏర్పాట్లు చేయాలి
- దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/మహాదేవపూర్ (నినాదం):** ప్రసిద్ధి గాంచిన కాళేశ్వర క్షేత్రంలో జరిగే సరస్వతీ పుష్కరాలకు సంబంధించిన పనులు పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని, పనులను క్యాజువల్ గా తీసుకోకుండా సీరియస్ గా తీసుకుని పూర్తి చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. బుధవారం కాళేశ్వరం వద్ద సరస్వతి పుష్కర పనులను సంగీత నాటక అకాడమీ ఛైర్మన్ అలేఖ్య పుంజాల, దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఆమె పరిశీలించారు. అనంతరం ఈఓ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో శాఖల వారిగా పనుల ప్రగతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరిశీలించారు.

పనులు పూర్తి చేయుటపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న 10 రోజులు చాలా ముఖ్యమని తెలిపారు. ప్రతి రోజు పనులలో ప్రగతి రావాలని ఆదేశించారు. ప్రతి రోజు పనుల ప్రగతి, పనులు వాట్సప్ గ్రూపులో పోస్ట్ చేయాలని సూచించారు. సరస్వతి విగ్రహం ఏర్పాటు మే మొదటి వారం వరకు పూర్తి చేయాలని దేవస్థానం ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. సమయం సమీపిస్తుందని పనుల్లో వేగం పెంచాలని, రేయింబవళ్లు పనులు జరిగితే తప్ప పనులు పూర్తి కావని, ఆశించిన స్థాయిలో వేగంగా పనులు జరగడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. మే మొదటి వారం వరకు 7 హారతి ప్లాట్ ఫార్మ్ కుడా పూర్తి చేయాలని తెలిపారు. ఘాట్, సరస్వతి విగ్రహం, సత్రం పనులు, సాంస్కృతిక కార్యక్రమాలు తదితర పనులు పర్యవేక్షణకు జిల్లా అధికారులను ప్రత్యేక పర్యవేక్షణ అధికారులుగా నియమించి నిరంతరం పనులను పర్యవేక్షణ చేయు విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మే 10 వరకు అన్ని పనులు పూర్తి కావాలని, ఇంజినీరింగ్ అధికారులు పనులు పూర్తి చేయుటకు టైం షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని ఆదేశించారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న కార్యక్రమమని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని అన్నారు. విఐపి ఘాట్ వద్ద శాశ్వత మరుగుదొడ్లు, షవర్స్, భక్తులు బట్టలు మార్చుకునే గదులు 12 వరకు ఫుల్ షేప్ లో పూర్తి చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. భక్తులు నది వరకు వెళ్ళడానికి అనువుగా అప్రోచ్ రోడ్డు నిర్మించాలని, వేసవి దృష్ట్యా నదిలోకి భక్తులు వెళ్ళడానికి అనువుగా అనువుగా క్వయర్ మాట్ ఏర్పాటు చేయుటలో అవగాహన లేకుండా ఎందుకు చెప్తున్నారని పీఆర్ ఈఈపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విఐపి ఘాట్ వద్ద అదనంగా తాత్కాలిక మరుగుదొడ్లు నిర్మాణం చేపట్టాలని ఆర్ డబ్ల్యూఎస్ ఈఈకి సూచించారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ తరలించడానికి 4 వాహనాలు సిద్ధంగా ఉంచాలని, గోతిలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ వేసి పూడ్చాలని సూచించారు. విఐపి ఘాట్ వద్ద లైటింగ్ పనులు 10వ తేదీ వరకు పూర్తి చేయాలని అన్నారు. విఐపి ఘాట్ వద్ద 100 కెవి సబ్ స్టేషన్ ఏర్పాటుతో పాటు 125 కెవి జనరేటర్ సిద్ధంగా ఉంచాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. విఐపి ఘాట్ వద్ద సూచన చేసిన ప్రకారం మొక్కలు నాటాలని మే 10 వరకు పూర్తి చేయాలని దేవస్థానం అధికారులను ఆదేశించారు. ఘాట్ పైన చలువ పందిళ్లు వేయాలని సూచించారు. ఏదేని సమస్య ఉంటే తెలుపాలన్నారు. ఈ పరిశీలనతో జిల్లా ఎస్పి కిరణ్ ఖరే, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, దేవాదాయ శాఖ ఆర్జేసి రామకృష్ణ రావు, విద్యుత్తు శాఖ ఎస్ ఈ మల్చూర్ నాయక్, ఇరిగేషన్ ఎస్ఈ సత్యనారాయణ, డిపిఓ నారాయణ రావు, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, దేవాదాయ శాఖ ఈఈ కనక దుర్గా ప్రసాద్, పీఆర్ ఈఈ వెంకటేశ్వర్లు, ఆర్ డబ్ల్యు ఎస్ ఈ ఈ నిర్మల, ఇరిగేషన్ ఈఈ తిరుపతి రావు, ధార్మిక అడ్వైజర్ గోవింద రాజు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పిల్లలకు పౌష్టికాహారంపై అవగాహన అవసరమే

- ప్రధానోపాధ్యాయులు నూనావత్ రాజు



**కోరుట్ల, ఏప్రిల్ 23:** బాల్యం నుండే బడీడు పిల్లలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించడం అవసరమే నని కోరుట్ల గడి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూనావత్ రాజు అన్నారు. పోషణ పక్షోత్సవాల్లో భాగంగా బుధవారం మహిళా భివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మెట్ పల్లి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వ ర్యంలో కోరుట్ల ప్రభుత్వ పాఠశాలలో పోషణ జాతరలో భాగంగా పిల్లలకు చిరుధాన్యాలపై అవగాహన కల్పించి వ్యాస రచన పోటీలు నిర్వహించి ప్రథమ, ద్వితీయ బహుమతులు ఆర్. హని ్క, దేశవేణి ధరణికి ప్రధానం చేశారు. పోషణ జాతరలో భాగం గా ఏర్పాటు చేసిన పిల్లల పెరుగుదల పర్యవేక్షణ, చేతుల పరిశు భ్రత, మిషన్ భగీరథ నీటి ప్రాధాన్యతపై అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్లు చింత అరుణ, శీలం హిమగిరి, అన్నం లక్ష్మి, వకుళభరణం ప్రేమలత, కే.ప్రస ్నలక్ష్మి, రేంజర్ల రాజమణి, పోతుగంటి పద్మ పాల్గొన్నారు.

# ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు కలెక్టర్ అభినందన



**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 23(నినాదం న్యూస్):** ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ వార్షిక ఫలితాలలో జిల్లా విద్యార్థులు ప్రతిభ చాటారని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఇంటర్మీడియట పరీక్షా ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించి మందమర్రి తెలంగాణ ఆదర్శ పాఠశాల జూనియర్ కళాశాల విద్యార్థులను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో ఎం.పి.సి.లో అనూష (987), హర్షిత (982), బీపీసీలో వైశాలి (986), హాసిని (973), సీఈసీ లో ప్రతిమ దేవి (932), కె.శ్రీనిధి (927) మార్కులు సాధించారని తెలిపారు. భవిష్యత్తులో వార్షిక పరీక్షల ఫలితాలలో మంచిర్యాల జిల్లాను రాష్ట్రంలో ముందంజలో ఉంచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి తెలంగాణ ఆదర్శ పాఠశాల %ఢ% జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సారా తస్నీమ్, సంబంధిత అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

NINADAM CINEMA




## మొదటిసారి ప్రయత్నించాను.. కానీ ఈ అనుభవం విలువైనది

సంక్రాంతి పండుగ సందర్భంగా సంక్రాంతి వస్తున్నాం సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చి బ్లాక్ బస్టర్ హిట్ తన ఖాతాలో వేసుకుంది హీరోయిన్ ఐశ్వర్య రాజేష్. ఈ బ్యూటీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అక్కర్లేదు. తెలుగు సినిమాలతో పాటు, తమిళ, మలయాళం సినిమాల్లో కూడా కీలక పాత్రల్లో నటించి తెలుగు ప్రేక్షకుల మెప్పు పొందుతుంది. ఐశ్వర్య ముఖ్యంగా తెలుగులో భారీగా అవకాశాలు దక్కించుకుంటుందని చెప్పుకోవచ్చు. ఐశ్వర్య అద్భుతమైన నటనకు ఇప్పటికే నాలుగు సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్, ఒక కౌన్స కృష్ణమూర్తి, ఫేమస్ లవర్, రిపబ్లిక్ వంటి చిత్రాల్లో నటించి ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది. ముఖ్యంగా ఈ ఏడాది సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో జనాల్లో మరింత క్రేజ్ సొంతం చేసుకుంది. ఈ సినిమాలో టాలీవుడ్ సీనియర్ నటుడు వెంకటేష్.. అలాగే మీనాక్షి చౌదరి ముఖ్య పాత్రలో నటించారు. వెంకటేష్‌కు భార్యగా ఐశ్వర్య రాజేష్ అద్భుతమైన ప్రదర్శన కనబర్చింది. ఇదంతా పక్కన పెడితే... ఈ హీరోయిన్ తరచూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటుందన్న విషయం తెలిసిందే. వృత్తిపర, వ్యక్తిగత విషయాల్ని పంచుకుంటూ అభిమానులతో టచ్‌లో ఉంటుంది. తాజాగా ఐశ్వర్య రాజేష్ సోషల్ మీడియా వేదిక అయిన ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ పోస్ట్ పెట్టింది. ప్రస్తుతం ఈ నటి హాలీడేస్‌ను ఎంజాయ్ చేస్తున్నట్లు తెలుస్తోంది.

## 'మహాభారతం' సినిమాతో వచ్చేస్తున్న మరో స్టార్ హీరో..



బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ ఇటీవల 'సికందర్' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఎఆర్ మురుగదాస్ దర్శకత్వం వహించిన ఈ మూవీలో రష్మిక మందన్న హీరోయిన్‌గా నటించగా.. సత్యరాజ్, కాజల్ అగర్వాల్, శర్మన్ జోషి తదితరులు ప్రధాన పాత్రల్లో కనిపించి మెప్పించారు. ఇక రిలీజ్‌కు ముందే ప్రమోషనల్ కంటెంట్‌తో ఈ సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ కాగా.. భారీ అంచనాల మధ్య మార్చి 30న థియేటర్‌లలో రిలీజైంది. ఇక మొదటి షోతోనే యావరేజ్ టాక్ తెచ్చుకున్న చిత్రం బాక్సాఫీస్ వద్ద పరాజయంపాలైంది. దీంతో సల్మాన్ తీవ్ర నిరుత్సాహం వ్యక్తం చేస్తున్నారు. తర్వాత చేసే సినిమాలతో అయినా తమ స్టార్ హీరో హిట్ కొడతాడా లేడా అని సందిగ్ధంలో మునిగిపోయారు. ఈ క్రమంలోనే సల్మాన్ ఖాన్ నెక్ట్స్ ప్రాజెక్ట్‌పై ఓ ఇంట్రెస్టింగ్ బజ్ వినిపిస్తుంది.



## లేడీ ఓరియెంటెడ్ చిత్రంలో జాన్వీ కపూర్

బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ 2018లో 'ధడక్' చిత్రంతో ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చింది. తన నటన, అందంతో ఆడియన్స్‌లో మంచి గుర్తింపు తెచ్చుకున్న ఈమె.. అనతికాలంలోనే స్టార్‌డమ్‌ను సొంతం చేసుకుని ప్రజెంట్ వరుస చిత్రాలు చేస్తూ ఫుల్ బిజీగా ఉంటుంది. ఇక 'దేవర' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన ఈ అమ్మడు ప్రజెంట్ రామ్ చరణ్ 'పెద్ది' సినిమాలో నటిస్తుంది. బుచ్చిబాబు సనా దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ మూవీ షూటింగ్ ఇప్పటికే స్టార్ట్ అయినట్లు తెలుస్తుంది. అలాగే.. 'దేవర పార్ట్ 2'లో నటిస్తుంది ఈ బాలావుడ్ బ్యూటీ. ఇదే కాకుండా.. రీసెంట్‌గా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ సినిమాలో కూడా చాన్స్ అందుకున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు వస్తుండగా.. దీనిపై అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రాలేదు. ఇలా తెలుగు, హిందీ అని తేడా లేకుండా వరుస చిత్రాలతో బిజీగా ఉన్న జాన్వీ కపూర్.. ఇప్పుడు లేడీ ఓరియెంటెడ్ చిత్రంపై కూడా ఫోకస్ పెట్టిందట. ఈ సినిమాతో జాన్వీ తమిళం లోకి అడుగుపెట్టబోతున్నట్లు సమాచారం. ఇదొక వెబ్ సిరీస్ అని తెలుస్తుండగా.. పా రంజిత్ దీనికి దర్శకత్వం వహిస్తున్నట్లు టాక్. ఈ వెబ్ సిరీస్ ఈ జూలై నుంచే ప్రారంభం కానుందని తమిళ వర్గాల నుంచి టాక్ వినిపిస్తుండగా.. దీనిపై త్వరలో అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రానున్నట్లు టాక్. ఇక జాన్వీ తమిళ ఎంట్రీకి కూడా సిద్ధం అవుతుందనే వార్త ప్రజెంట్ సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తూ ఆల్ ది బెస్ట్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు.



## 40 ఏళ్ల తర్వాత తెరపైకి రియాల్టీ స్టోరీ..

కన్నడ నటి యామీ గౌతమ్ 'నువ్విలా' చిత్రంతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత అల్లు శిరీష్ సరసన 'గౌరవం', తరుణ 'యుద్ధం' వంటి చిత్రాల్లో నటించినప్పటికీ అంతగా గుర్తింపు తెచ్చుకోలేక పోయింది. దీంతో బాలీవుడ్ పై ఫోకస్ పెట్టిన ఈ బ్యూటీ.. ప్రజెంట్ అక్కడ వరుస చిత్రాలు చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఈ క్రమంలోనే గతేడాది 'ఆర్టికల్ 370' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చి హిట్ అందుకుంది. ఆదిత్య సుహాస్ జంభ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ మూవీలో యామీతో పాటు ప్రియమణి, రాజ్ అర్జున్, స్కంద సంజీవ్ ఠాకూర్ తదితరులు ప్రధాన పాత్రల్లో నటించి మెప్పించారు. ఇప్పుడు 'షాబానో బేగం' చిత్రంతో బిజీగా ఉంది. ఇది 1985లో జరిగిన నిజ సంఘటనల ఆధారంగా తెరకెక్కుతోన్న సినిమా. భారతదేశంలో అత్యంత ప్రసిద్ధమైన అండ్ వివాదాస్పద తీర్పులలో ఒక్కటైన మహమ్మద్ అహ్మద్ ఖాన్ వర్సెస్ షాబానో బేగం కేసును ఇప్పుడు 40 ఏళ్ల తర్వాత తెరపైకి తీసుకొస్తున్నాడు డైరెక్టర్ సుపర్ణ వర్మ ఇందులో ఇమ్రాన్ హష్మి యామీ గౌతమ్ ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా.. యామీ షాబాలో బేగం పాత్రలో నటిస్తుండగా.. ఆమె మాజీ భర్త మహమ్మద్ ఖాన్ పాత్రలో ఇమ్రాన్ నటిస్తున్నాడు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన మొదటి షెడ్యూల్ కంప్లీట్ అయినట్లు తెలుస్తుంది. 40 సంవత్సరాల క్రితం జరిగిన ఓ నిజ సంఘటన ఆధారంగా తెరకెక్కుతున్న ఈ కథలో యామీ ఓ శక్తివంతమైన మహిళ పాత్రలో నటిస్తుండగా.. ఈ సినిమాపై సినీ ప్రేమికులతో పాటు ఫ్యాన్స్‌లో ఎంతో ఆశక్తి నెలకొంది. కాగా.. 1978లో, ఐదుగురు పిల్లల తల్లి అయిన 62 ఏళ్ల షా బానోతో తన భర్త మొహమ్మద్ అహ్మద్ ఖాన్ ఏకపక్షంగా ట్రిపుల్ తలాక్ ద్వారా విడాకులు తీసుకున్నాడు. పోరాటం తర్వాత సుప్రీంకోర్టు 1985లో ఆమెకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది.



## వారి సహకారంతోనే అది సాధ్యం అయింది..

పాన్ ఇండియా హీరోయిన్ వైరల్ కామెంట్స్

చిత్రంతో ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చింది కన్నడ బ్యూటీ శ్రీనిధి శెట్టి ఇక మొదటి సినిమాతో పాన్ ఇండియా రేంజ్‌లో హిట్ అందుకున్న ఈ అమ్మడు.. కేజీఎఫ్-2 తర్వాత తన గ్రాఫ్ మరింత పెంచుకుంది. ఇప్పుడు నేచురల్ స్టార్ నాని సరసన 'హిట్-3' నటిస్తుంది. ఈ సినిమాతో తెలుగు ఇండస్ట్రీకి పరిచయం కాబోతున్న ఈ అమ్మడు.. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొని తెలుగు భాష నేర్చుకోవడంపై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది. నేచురల్ స్టార్ నాని డైరెక్టర్ శైలేష్ కొలను కాంబోలో వస్తున్న లేటెస్ట్ మూవీ 'హిట్-3'. హిట్ ఫ్రాంచైజీలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటిస్తుంది. నాని సొంత బ్యానర్ వాల్ పోస్టర్ సినిమాతో కలిసి యూనిమస్ ప్రొడక్షన్స్‌పై ప్రశాంతి తిపిర్నేని నిర్మిస్తున్నా ఈ సినిమా నుంచి ఇప్పటికే వచ్చిన టీజర్ ఫస్ట్ లుక్ వంటి అప్‌డేట్ ఆకట్టుకున్నాయి. దీంతో ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో భారీ అంచనాల ఉన్నాయి. ఇక భారీ అంచనాల మధ్య ఈమూవీ మే 1న గ్రాండ్‌గా థియేట్రికల్ రిలీజ్‌కు సిద్ధంగా ఉండటంతో.. ప్రమోషన్స్‌లో జోరు పెంచిన చిత్ర బృందం వరుస ఇంటర్వ్యూస్‌లో పాల్గొంటూ సందడి చేస్తున్నారు. ఇందులో భాగంగా.. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శ్రీ నిధి శెట్టి మాట్లాడుతూ.. 'తెలుగు ఇండస్ట్రీలఅడుగుపెట్టినప్పుడు కాస్త భయం అనిపించింది. అయితే నానితో కలిసి పని చేయడం స్టార్ట్ చేశాక చాలా కంఫర్ట్‌గా ఫీల్ అయ్యాను. ఇక తెలుగు నేను 70శాతం నేర్చుకున్నాను. తెలుగులో కొన్ని పదాలు పలికినప్పుడు వాటి పదాలు చాలా బాగా అనిపిస్తాయి. నాని, మా మూవీ టీమ్ సహాయంతో తెలుగు మరింత వేగంగా నేర్చుకోగలిగాను. వారి సహకారంతోనే ఇది ఇంత త్వరగా సాధ్యం అయింది' అంటూ చెప్పుకొచ్చింది.



s Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741